# విషయ సూచిక


| | |
|---|---|
| మా పరిచయం | 03 |
| మా ప్రచురణ కార్యక్రమం | 10 |
| కొత్త పుస్తకాలు | 18 |
| త్వరలో వెలువడనున్న పుస్తకాలు | 19 |
| భారతదేశము-ప్రజలు | 21 |
| తరుణ భారతి గ్రంథమాల | 25 |
| లోకోపయోగ విజ్ఞానమాల | 28 |
| లోకోపయోగ సమాజ విజ్ఞానమాల | 31 |
| జాతీయ జీవిత చరిత్ర | 34 |
| ఇండియా @ 75 | 49 |
| నెహ్రూ బాల పుస్తకాలయం | 50 |
| ద్వి భాషా పుస్తకమాల | 128 |
| జానపద విజ్ఞానమాల | 133 |
| సృజనాత్మక విద్య గ్రంథమాల | 134 |
| ఆసియా / పసిఫిక్ సహప్రచురణ కార్యక్రమం | 135 |
| నవ సాక్షర గ్రంథమాల | 136 |
| నిరంతర విద్య గ్రంథమాల | 150 |
| అంతర భారతీయ పుస్తకమాల | 153 |
| నవలేఖన మాల | 172 |
| ఆఫ్రో-ఆసియా దేశాల ప్రచురణలు | 173 |
| విశ్వసాహిత్యం | 174 |
| వివిధ పుస్తకాలు | 174 |
| ప్రధానమంత్రి 'యువ' పుస్తకాలు | 177 |
| బ్రెయిలీ పుస్తకాలు | 180 |
| నే.బు.ట్ర. బుక్ క్లబ్ వివరాలు | 181 |


: గమనిక :

పుస్తక సూచిక లోని కొన్ని పుస్తకాల అలభ్యాలు. కొనుగోలు సమయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు మాత్రమే సరఫరా చేయబడతాయి. ధరలు పుస్తక పునర్ముద్రణ సమయంలో మారుతూ ఉంటాయి. పుస్తకాల సరఫరా, అమ్మకం సమయంలో కేవలం అందుబాటులో ఉన్న పుస్తకాలకు అప్పటి ధరలు మాత్రమే వర్తిస్తాయి, సరఫరా చేయబడతాయి.

# TELUGU CATALOGUE - 2026

Published by the Diretor, National Book Trust, India
5 Institutional Area, Vasant Kunj,
New Delhi - 110070

Website : www.nbtindia.org.in

Typeset at Manu Graphics, Hyderabad - 500 020
and printed at Chandu Press, Delhi - 110 092.

# మా పరిచయం

నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా (ఎన్.బి.టి) ఉత్తమ గ్రంథ ప్రచురణ, ప్రజల్లో పఠనాసక్తి పెంపొందించడానికి 1957లో భారత ప్రభుత్వం స్థాపించిన స్వతంత్ర సంస్థ. విద్యా మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం ఆధీనంలోని నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా దేశవ్యాప్తంగా పుస్తక సంస్కృతిని పరివ్యాప్తం చేయడం, పఠనాసక్తిని ప్రోత్సహించడం భారతీయ గ్రంథాలను విదేశాలలో ప్రోత్సహించడం, ప్రచారం చేయడం, రచయితలకు, ప్రకాశకులకు ఆర్థికసహాయం చేయడం, బాల సాహిత్యాన్ని ప్రోత్సహించడం చేస్తోంది.

**ప్రచురణ**

సమాజంలో అన్ని వర్గాల వారికి మరియు కొత్తగా అక్షరాస్యులైన వయోజనులు, పిల్లలతో సహా అన్ని వయోవర్గాల వారికి సామాన్య విజ్ఞానంతో పాటు సరదాగా చదువుకోవడానికి పనికివచ్చే గ్రంథాలను మేము ప్రచురిస్తాం. సరసమైన ధరలు నిర్ణయించబడిన గ్రంథాలు, కథాసాహిత్యం, కథేతర సాహిత్యాలను ఇంగ్లీషుతో పాటు దాదాపు అన్ని ప్రముఖ భారతీయ భాషల్లో, వివిధ శీర్షికలలో గ్రంథాలను ప్రచురిస్తున్నాం. అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, కశ్మీరీ, కొంకణి, మళయాళం, మరాఠీ, నేపాలి, ఒరియా, పంజాబీ, రాజస్థానీ, భోజ్‌పురి, సింధీ, తమిళం, తెలుగు, ఉర్దూ మొదలగు భాషల్లో గ్రంథాలు ప్రచురితమయ్యాయి. ఇవేకాక ఎంపిక చేయబడ్డ బాలసాహిత్యాన్ని భిల్లు, గోండీ, సంతాలి భాషలతో పాటు ఈశాన్య భారత భాషలైన నాగ, బుటియా, బారో, గారో, ఖాసి, కోక్‌బోరోక్, లప్చా, లింబూ, మిజింగ్, మిజో మరియు నెవారీ మొదలైన భాషలలో పుస్తక ప్రచురణను తలపెట్టాము. అన్నీ భారతీయ భాషల్లో ప్రచురణలు చేయాలన్న లక్ష్యం దిశగా మా ప్రయత్నమే ఈ ప్రచురణ కార్యక్రమం.

ఎంతో ముఖ్యమైనవైనప్పటికీ, నిర్లక్ష్యం చేయబడ్డ ప్రత్యేక గ్రంథాల ప్రచురణ అంటే పాపులర్ సైన్సు పుస్తకాలు, సాంకేతిక పరిజ్ఞానం లేని ప్రజా సామాన్యం చదవుకోదలిచే ఇతర సమాచార గ్రంథాలు, పర్యావరణ విజ్ఞానం వంటి గ్రంథాల

ప్రచురణ మా ప్రాధాన్యం. ప్రతి భాషలో, మౌలిక గ్రంథాలు, అనువాదాలు, సంస్కరించబడిన ఉత్తమ గ్రంథాల పునర్ముద్రణ వంటివి చేపట్టి, అన్ని భారతీయ భాషల్లోంచి అనువాదాలు, మూల గ్రంథాలు ఇంకా ఎన్నో అమూల్య గ్రంథాల పుణర్ముద్రణ చేపడుతున్నాం.

## గ్రంథాలకూ, గ్రంథ పఠనానికీ ప్రోత్సాహం

దేశమంతటా, పుస్తక మేళాలను, ప్రదర్శనలనూ ఏర్పాటు చేయడం ద్వారా గ్రంథాలనూ, గ్రంథ పఠనాభ్యాసాన్ని ప్రోత్సహించడంలో మేము ప్రధానపాత్ర నిర్వహిస్తున్నాం. దీనికి తోడు ప్రయివేట్–పబ్లిక్ రంగ ప్రచురణ సంస్థల వారు సరసమైన ధరలకు–భాషాపరంగానూ, విషయ పరంగానూ ప్రచురించిన పెక్కు గ్రంథాలను ఎన్నికచేసి వాటికి ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నాం. వీటిలో గ్రామీణ ప్రాంతాలలో కొత్తగా అక్షరాస్యులైన వారికి పనికి వచ్చే పుస్తకాల ప్రదర్శనలు కూడా ఉన్నాయి.

- పుస్తక వికాస కార్యక్రమాల్లో భాగంగా దేశవ్యాప్తంగా పుస్తక మేళాలు, పుస్తక మహోత్సవాలు జరుపుతున్నాం. ఇప్పటి వరకు 40కి పైగా జాతీయ పుస్తక మేళాలు, 300 పైగా ప్రాంతీయ పుస్తక మేళాలు నిర్వహించాం.
- మేము నిర్వహిస్తున్న న్యూ ఢిల్లీ విశ్వ పుస్తక మేళా ఆఫ్రో–ఆసియా ఖండంలోనే అతి పెద్ద పుస్తక మహోత్సవం.
- విదేశాల్లో జరిగే వివిధ అంతర్జాతీయ పుస్తక మహోత్సవాల్లో మేము భారత దేశం తరుపున పాల్గొంటున్నాం.
- పుస్తకం ప్రజల చెంతకు చేరాలి, పాఠకునికి అందుబాటులోకి రావాలనే ఉద్దేశ్యంతో సంచార పుస్తక విక్రయశాలల ద్వారా (మొబైల్ వ్యాన్లు) పుస్తక విక్రయాలను చేస్తున్నాం.
- దేశవ్యాప్తంగా 74,000 పైగా 'బుక్ క్లబ్' సభ్యులును నమోదు చేశాం.
- రచయితలకు పుస్తక ప్రచురణ సహాకారాన్ని అందిస్తున్నాం.
- పుస్తక వికాస కార్యక్రమాల్లో భాగంగా పుస్తకాలు, వివిధ సందర్భాలు, అంశాలపై సదస్సులు, కార్యశాలలు నిర్వహిస్తున్నాం.
- దేశంలోని అన్ని ప్రాంతాలతో పాటు ప్రత్యేకంగా ఈశాన్య భారత దేశంలో పుస్తక వికాసం, పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడం కోసం మేము ప్రత్యేకంగా సదస్సులు, సమావేశాలు, సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.

ట్రస్టు పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడంతో పాటు జాతీయ, ప్రాంతీయ మరియు గ్రామీణ స్థాయిలో ప్రతి సంవత్సరం పుస్తక మేళాలు, మహోత్సవాలను నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు జాతీయ పుస్తక మేళాలు అహమదాబాద్, ఇండోర్, కోల్‌కతా, చెన్నయ్, ఛండీఘడ్, జైపూర్, నాగ్‌పూర్, తిరువనంతపురం, లక్నో, న్యూ ఢిల్లీ, పాట్నా, బెంగళూరు, భోపాల్, ముంబాయి మరియు హైదరాబాదు మొదలుగా దేశవ్యాప్తంగా మరెన్నో నగరాల్లో నిర్వహింప బడ్డాయి. వీటితో పాటుగా బాలల పుస్తక మేళాలు, ప్రాంతీయ పుస్తక మేళాలు దేశవ్యాప్తంగా జరపబడ్డాయి. ఈ మేళాల్లో బాలల కార్యక్రమాలతోపాటు, రచయితలతో మాఖాముఖిలతో పాటు పుస్తకావిష్కరణ సభలు, చర్చలు, సెమినార్లు, కార్యశాలలు నిర్వహిస్తున్నాము.

నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా ద్వారా ప్రతి సంవత్సరం న్యూఢిల్లీలో 'న్యూ ఢిల్లీ విశ్వ పుస్తక మేళా' ఏర్పాటు చేస్తున్నాం. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయబడ్డ పుస్తక ప్రదర్శనలన్నీ ఒక ఎత్తు, న్యూ ఢిల్లీలో ప్రతియేడు జరిగే విశ్వ పుస్తక మేళా మరొక ఎత్తు. న్యూ ఢిల్లీ విశ్వ పుస్తక మేళా ప్రారంభమై యాభై సంవత్సరాలు దాటాయి. 34వ విశ్వ పుస్తక మేళా 10-18 జనవరి, 2026 తేదీల్లో భారత్ మండపం, న్యూ ఢిల్లీలో జరుగనుంది.

పుస్తక వికాసం, ప్రచారం దిశగా ఎప్పటికప్పుడు కొత్త కొత్త కార్యక్రమాలు నిర్వహిస్తున్న మేము దేశవ్యాపంగా సంచార పుస్తక విక్రయశాలల ద్వారా అన్ని ప్రాంతాలకు పుస్తకాలు చేరేటట్టు చూస్తున్నాం. మన దేశంలోని, అన్ని నగరాలు, పట్టణాలు, గ్రామాలు, తండాలు వంటి ప్రాంతాలకు సంచార పుస్తక ప్రదర్శన వాహనాలు వెళ్తాయి. 1992 నుండి ఇప్పటి వరకు 15,000 లకు పైగా సంచార పుస్తక ప్రదర్శనలను దేశవ్యాప్తంగా (మొబైల్ వ్యాన్ ఎగ్జిబిషన్) ఏర్పాటు చేశాం.

## వ్యవస్థాపక దినోత్సవ ప్రసంగాలు

నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా అగస్టు 1, 1957న ఏర్పాటు చేయడం జరిగింది. ట్రస్టు వ్యవస్థాపన దినోత్సవాల్లో భాగంగా 56 వ వ్యవస్థాపన దినోత్సవం నుండి 'వ్యవస్థాపనా దినోత్సవ ప్రసంగం'ను నిర్వహిస్తున్నాం. వివిధ రంగల్లో నిష్ణాతులైన ప్రముఖులచేత ఈ ప్రసంగ కార్యక్రమాన్ని జరుపుతున్నాం. పుస్తక ప్రచురణ, వికాసం మొదలగు అనేక అంశాలపై ఆయా రంగాల్లో నిష్ణాతులైన వ్యక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమకాలీన పుస్తక, ప్రచురణ రంగానికి సంబంధించిన అంశాలపై ప్రసంగిస్తున్నారు.

## ఎన్.ఎ.పి.ఆర్.డి.వై.

నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా యువతలో పఠన సంస్కృతిని పెంపొందించేందుకు ప్రణాళికను రూపొందించింది (నేషనల్ ఆక్షన్ ప్లాన్ ఫర్ రీడర్‌షిప్ డెవలప్‌మెంట్ ఎమాంగ్ ద యూత్). ఇందులో భాగంగా 15–25 సంవత్సరాల మధ్యనున్న యువతరాన్ని 2025 వరకు పూర్తిస్థాయిలో పాఠకులుగా తయారుచేయాలన్న లక్ష్యంతో దీనిని ప్రారంభించాం. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా గ్రామీణ, నగర యువతలో *'నేషనల్ యూత్ రీడర్‌షిప్ సర్వే'*ను చేపట్టాం. ఈ కార్యక్రమం నేషనల్ కౌన్సిల్ ఫర్ అప్లయిడ్ ఎకనమిక్ రీసెర్చ్‌లో భాగంగా పఠన సంస్కృతి వికాసం కొరకు యువతరానికి కావాల్సిన అవసరాలవంటి వాటిపట్ల ఈ సర్వే దృష్టిని సారించింది. ఈ సర్వే వివరాలను ట్రస్టు పుస్తకంగా ప్రచురించింది.

ఇందులో భాగంగా రెండవ సర్వేగా *'యూత్ ఆఫ్ నార్త్–ఈస్ట్ ఇండియా: డెమోగ్రాఫిక్స్ అండ్ రీడర్‌షిప్'* పుస్తకాన్ని సమగ్ర సర్వే ద్వారా వివరాలు సేకరించి ప్రచురించింది.

## విదేశాల్లో భారతీయ గ్రంథాల ప్రచారం

విదేశాలలో భారతీయ గ్రంథాలను గురించి విరివిగా ప్రచారం చేయడం కోసం మేము అంతర్జాతీయ పుస్తక ప్రదర్శనలలో పాల్గొనడమే కాకుండా అనేకమంది భారతీయ ప్రచురణ కర్తలు ప్రచురించిన వాటిలో ఎంపిక చేసిన గ్రంథాల ప్రదర్శనలను, ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికన్ దేశాలలో ఏర్పాటు చేస్తున్నాం. 1970 నుండి ఇప్పటి దాకా మేము 350కి పైగా వివిధ అంతర్జాతీయ పుస్తక మేళాల్లో పాల్గొన్నాం. ఫ్రాంక్‌ఫర్ట్, బొలొనా, జింబాబ్వే, టోక్యో, కోలంబో, బాంకాక్, కౌలాలంపూర్, సింగపూర్, మనీలా, గౌదలహర, లండన్, షార్జా, కరాచి మొదలైన అనేక అంతర్జాతీయ పుస్తక మేళాల్లో ప్రతియేడు పాల్గొంటున్నాం.

2003–04 సంవత్సరం భారతదేశానికి గర్వకారణమైన సంవత్సరం. ఈ సంవత్సరానికిగాను యునెస్కో–అంతర్జాతీయ పుస్తక ప్రచురణ సంఘం దేశ రాజధాని ఢిల్లీని విశ్వపుస్తక రాజధానిగా ఎంపికచేసి గౌరవించాయి. మరో గొప్ప విషయం ఏమిటంటే అలెగ్జాండ్రియా, మాడ్రియా తర్వాత ఈ విశిష్ట గౌరవాన్ని దక్కించుకున్న మూడవ నగరం ఢిల్లీ. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా ద్వారా నోడల్ ఏజెన్సీని ఏర్పరిచి పుస్తకాలకు సంబంధించిన కార్యక్రమాలు, సెమినార్లు నిర్వహించింది.

మరో గౌరవప్రదమైన విషయం, 2006లో ఫ్రాంక్‌ఫర్ట్ పుస్తక ప్రదర్శనలో భారతదేశం అతిథ్య దేశంగా ఎన్నిక కాబడింది. ప్రపంచ పుస్తక ప్రదర్శనల్లో జర్మనీలో జరిగే ఫ్రాంక్‌ఫర్ట్ పుస్తక ప్రదర్శన పెద్దది. ప్రతియేటా జరిగే ఈ ప్రదర్శనలో పుస్తక ముద్రణ, సాంకేతిక జ్ఞానం, పరిజ్ఞానాన్ని బట్టి ఒక దేశాన్ని అతిథ్య దేశం (గెస్ట్ ఆఫ్ హానర్)గా ఎంపిక చేస్తారు. కాగా 2006లో ఆ గౌరవం భారతదేశానికి దక్కింది. ఇప్పటి వరకు ప్రపంచంలో ఈ గౌరవాన్ని రెండుసార్లు అందుకున్న ఏకైక దేశం భారతదేశం ఒక్కటే. మొదటిసారి 1986లో, రెండోసారి 2006లో ఈ గౌరవాన్ని దక్కించుకుంది.

## బాల సాహిత్య ప్రచురణకు ప్రోత్సాహం

వివిధ దేశ భాషల్లో బాలసాహిత్య ప్రచురణల ప్రగతిని గమనించడానికీ, సమన్వయ పరచడానికీ, ప్రణాళికలను తయారు చేయడానికీ, ప్రచురించడానికీ తోడ్పడే నిమిత్తం ట్రస్టు 'నేషనల్ సెంటర్ ఫర్ చిల్డ్రన్స్ లిటరేచర్' పేరుతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. బాల సాహిత్య గ్రంథాలయం, పుస్తకాల జాబితాల తయారీకి తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు ఈ కేంద్రం కార్యశాలలు, పుస్తక ప్రదర్శనలు, ఇతర వికాస కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంది. పాఠశాలల స్థాయిలో విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించడం కోసం ఇది రీడర్స్ క్లబ్‌లు (పాఠక్ మంచ్) స్థాపనను ప్రోత్సహిస్తున్నది. నేషనల్ సెంటర్ ఫర్ చిల్డ్రన్స్ లిటరేచర్ ద్వారా నేషనల్ బుక్ ట్రస్ట్ పాఠక మండలి బులెటన్‌ను హిందీ, ఇంగ్లీషు భాషల్లో వెలువరిస్తున్నది.

## రచయితలు, ప్రచురణ కర్తలకు ఆర్థిక సహాయం

ఉన్నత విద్యాభ్యాసానికి వినియోగపడే ఉత్తమ గ్రంథాలను ప్రచురించి సరసమైన, సహేతుకమైన ధరలకు అందించడాన్ని ప్రోత్సహించడం కోసం మేము పాఠ్య గ్రంథాలకు, సంప్రదింపు పుస్తకాల రచయితలకు, ప్రచురణకర్తలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఉత్తమ గ్రంథాల ప్రచురణకు సబ్సిడి ఇచ్చే పథకం క్రింద అత్యవసరమైన, ఇతరత్రా లభించని ప్రామాణిక పాఠ్యగ్రంథాలతో బాటు విద్యార్థులకు అందుబాటులోలేని విపరీతమైన హెచ్చు ధరలకు మాత్రమే లభించే గ్రంథాల రచననూ, ప్రచురణనూ ప్రోత్సహించడం కోసం సబ్సిడి యిస్తున్నాం.

వీటిల్లో చాలా భాగం ఆంగ్ల గ్రంథాలే కావడంతో ఆంగ్ల భాషా గ్రంథాలను పరిమితంగా అంటే మరీ ముఖ్యమైన వాటినే ఇక ముందు నుంచి ఈ ప్రణాళిక ప్రకారం ఆమోదించాలనీ, భారతీయ భాషలలో గ్రంథ ప్రచురణను విస్తృతంగా ప్రోత్సహించాలనీ మేము నిర్ణయించుకున్నాం. అలాగే పాఠకులలో ఆలోచనలను

రేకెత్తించగలిగిన కథేతర సాహిత్య ప్రచురణను భారతీయ భాషలలో విస్తృతంగా ప్రోత్సహించడానికి వీలుగా ఈ పథకం విస్తృతం చేయబడింది.

## విదేశీ ప్రచురకర్తలకు ఆర్థిక సహాయం

భారతీయ సాహిత్యాన్ని విదేశాల్లో ప్రాచుర్యాన్ని తేవడం కొరకు ట్రస్టు నూతనంగా 'ఆర్థిక సహాయ కార్యక్రమం'ను ప్రారంభించింది. దీని ద్వారా ఆంగ్లంతో పాటు అన్ని భారతీయ భాషల్లో ప్రచురించబడిన సాహిత్యాన్ని వివిధ విదేశీ భాషల్లో అనువాదం చేసే ప్రచురణకర్తలను ఈ కార్యరకమంలో భాగంగా ప్రోత్సహించడం జరుగుతుంది. ఇందులో కథ, కథేతర సాహిత్యాలు, శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞానంతో పాటు బాలసాహిత్యాలను చేర్చడం జరిగింది.

## జాతీయ పుస్తక వారోత్సవాలు

ఏటా నవంబర్ 14 నుంచి 20 వరకు, మేము చొరవ తీసుకుని జాతీయ పుస్తక వారోత్సవాల్ని విద్యా సంస్థలు, ప్రచురణ సంస్థలు, సాహిత్య సంస్థలు స్వచ్ఛంధ సంస్థల సహకారంతో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నాము. వాటిలో పుస్తకాలకు సంబంధించిన కార్యక్రమాలు, పోటీలు, పుస్తక ప్రదర్శన, సదస్సులు, పుస్తక సంస్కృతి వికాసానికి ఉపయోగపడే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

## పుస్తక ప్రచురణలో శిక్షణా తరగతులు

పుస్తక పరిశ్రమ అభివృద్ధికి దోహద చర్యగా పుస్తక వికాసం, ప్రచురణ మరియు పుస్తక విక్రయశాలల్లో పనిచేస్తున్న వారికోసం, ప్రతిభావంతులైన యువకులు ఈ వృత్తిపట్ల ఆసక్తిని కనబరిచేందుకు వారి కోసం ప్రచురణ వ్యాపార పరిచయం కోసం శిక్షణా తరగతులను కొత్త ఢిల్లీలో నిర్వహిస్తున్నాము. 1996 నుండి నిర్వహిస్తున్న 'బుక్ పబ్లిషింగ్ కోర్స్' తరగతులు ఢిల్లీతో పాటు పనాజి, కాన్‌పూర్, నాసిక్, కోల్‌కతా, అలీఘర్, అగర్తల, తిరువనంతపురం, భువనేశ్వర్, అహ్మదాబాద్, అయిజ్వాల్, హైదారాబాద్ విజయవాడలలో నిర్వహించబడ్డాయి.

## పుస్తక వికాస కేంద్రాలు

పుస్తకం అందరికి అందుబాటులోకి రావాలన్న సంకల్పంలో భాగంగా నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా దేశవ్యాప్తంగా పుస్తక వికాస కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్, చెన్నై, కటక్, గౌహతి, అగర్తల, పట్నా మరియు కొచ్చిలో ఈ కేంద్రాలు ప్రస్తుతం నెలకొల్పబడ్డాయి. ఈ పుస్తక వికాస కేంద్రాల్లో పుస్తక విక్రయశాలలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పుస్తక వికాస కేంద్రాల్లో

పుస్తకాల విక్రయశాలలతో పాటు పుస్తకావిష్కరణ సభలు, సాహిత్య గోష్టులు, రచయితలతో సమావేశాలు వంటి సాహిత్య కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతోంది. వికాస కేంద్రంకు అనుబంధంగా సంచార పుస్తక విక్రయశాలలు ఏర్పాటు చేసి చుట్టు పక్కల ప్రాంతాలకు మొబైల్ వ్యాన్ ద్వారా పుస్తకాలను అందించే ఏర్పాటు చేయడం జరిగింది.

## ఈ- బుక్స్

నేషనల్ బుక్ ట్రస్టు ఇండియా నేటి ఆధునిక అవసరాలకు తగినట్టుగా ట్రస్టు ప్రచురణల్లో ఎక్కువగా ప్రాచుర్యం పొందిన, అమ్మకమవుతున్న పుస్తకాలను ఈ– బుక్స్ రూపంలో అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యంగా ఇది విదేశాల్లో నివసిస్తున్న భారతీయ సంతతిని మరియు సాంకేతికంగా అభివృద్ధిసాధించిన నేటి యువతను దృష్టిలో పెట్టుకుని ఈ శీర్షికను ప్రారంభించడం జరిగింది.

## నే.బు.ట్ర బుక్ క్లబ్

పాఠకులు, పుస్తకాలు తరచుగా కొనుగోలు చేసే పుస్తక ప్రియులకోసం ట్రస్టు బుక్ క్లబ్‌ను నిర్వహిస్తోంది. 100 రూపాయల సభ్యత్వ రుసుముతో వ్యక్తులను, 500 రూపాయలతో సంస్థలను ఈ బుక్ క్లబ్‌లో శాశ్వత సభ్యులుగా చేర్చుకుని వారికి ప్రతి కొనుగోలుపై 20% శాతం ప్రతేక తగ్గింపును అందిస్తోంది. అంతేకాక వి.పి.పి ద్వారా పుస్తకాలు తెప్పించుకునే వారికి పోస్టు ఖర్చులలో తగ్గింపు లభిస్తుంది. వీటితోపాటు సభ్యులందరికి ట్రస్టు ప్రచురిస్తున్న ఇంగ్లీషు మరియు హిందీ భాషల సమాచార పత్రికలు పంపించబడతాయి.

# మా ప్రచురణ కార్యక్రమం

మేము కొన్ని నిర్ణీత శీర్షికల ద్వారా మా పుస్తక ప్రచురణ, వికాస కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నాము. వాటి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

**భారతదేశము - ప్రజలు**

ఈ శీర్షిక క్రింద రకరకాల భౌతిక వాతావరణంలో, భిన్న సంస్కృతులతో వివిధ వృక్ష-జంతు వర్గాలతో భారతదేశపు ఆకర్షణీయ వ్యక్తిత్వానికి రూపురేఖలు కల్పిస్తున్న వివరణకు సంబంధించిన గ్రంథాలు ప్రచురించ బడుతున్నాయి. ఈ గ్రంథాలన్నింటిని సరళంగా సాంకేతిక క్లిష్టత లేని భాషలో ఆయా విషయాలలో నిష్ణాతులైన రచయితలు రూపొందించారు. ఇవి ఆయా విషయాలు తెలియని పాఠకులకు సప్రమాణమైన, సాధికారమైన తాజా సమాచారాన్ని అందించి అలరిస్తూ ఉంటాయి.

**తరుణ భారతి గ్రంథమాల**

18 (+) వయోవర్గానికి చెందిన యువ పాఠకుల కోసం, ముమ్ముందు వారికి జీవితంలో ఎదురయ్యే ఆర్థిక, సాంఘిక, రాజకీయ లక్ష్యాలను గురించి, సమస్యలను గురించి, అనుసరణీయమైన ఆశయాలను గురించి వివరంగా తెలియజెప్పే గ్రంథాలను ప్రచురించడమే ఈ శీర్షిక లక్ష్యం. సాహస గాథలు, యాత్రా విశేషాలు, వృత్తి విద్యావకాశాల వివరాలను వివరించి చెప్పే గ్రంథాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించ బడుతున్నాయి.

**లోకోపయోగ విజ్ఞానమాల** (పాపులర్ సైన్స్)

సామాన్య, సగటు విద్యావంతులకు తమ పరిసర ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి తోడ్పడే గ్రంథాలను ఈ శీర్షిక క్రింద ప్రచురిస్తున్నాము. ఇవి విజ్ఞానశాస్త్రం సాధించిన ప్రగతిని, నిత్య జీవితంలో విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, దాని పాత్రలను, వీలైనచోట్లలో వైజ్ఞానిక రంగంలో భారతదేశం సాధించిన అభివృద్ధిని అవగాహన చేసుకోవడానికి పాఠకులకు ఎంతో తోడ్పడతాయి. ఈ గ్రంథాలు అన్నీ అందరూ సులభంగా అర్థం చేసుకోగల సరళసుందర శైలిలో రచించబడినవే

కాకుండా, నిత్య జీవితానుభవాల నుంచి సామ్యాలు, కథలూ, ఛాయా చిత్రాలు, రేఖా చిత్రాలు, బొమ్మలతో యథోచితంగా కథనంలో అంతర్భాగాలుగా పొందుపరచ బడుతున్నాయి.

**లోకోపయోగ సమాజ విజ్ఞానమాల** (పాపులర్ సోషల్ సైన్స్)

ఈ శీర్షికను సామాజిక శాస్త్రాలకు సంబంధించిన అవగాహన, విజ్ఞానం, సామాన్యునికి అందాలన్న ఉద్దేశంతో ప్రారంభించడం జరిగింది. నడుస్తున్న కాలానికి సంబంధించిన లింగ వివక్షత, దళితులు, ఆదివాసీల సమస్య, శాంతి, సంఘర్షణలు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, సామాజిక సాంస్కృతిక అంశాలకు సంబంధించిన సాహిత్యాన్ని ముద్రించడం ఈ శీర్షిక ముఖ్య ఉద్దేశం.

**జానపద విజ్ఞానం-సంస్కృతి**

ఒక ప్రాంత జానపద విజ్ఞానం సాహిత్యం, సంస్కృతి మరో ప్రాంతంలోని వారు తెలుసుకుని తద్వార ఆయా సాహిత్య సంస్కృతులతో పరిచయాన్ని పెంచుకుని తమ వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవాలనే ఉద్దేశంతో ప్రారంభించబడిన శీర్షిక. ఆయా ప్రాంతాల వర్ణనలతో బాటు ప్రజలు, వారి విశ్వాసాలు, పురాణాలు, వాఙ్మయం, మతం, ఆచారాలు, సంప్రదాయాలు, సంతలు, పండుగలు-పబ్బాలు, సంగీతం, నృత్యం, నాటకం, కళలు, చేతివృత్తులు, జానపద సాహిత్యానికి చెందిన గ్రంథాలు ఇందులో ఉన్నాయి. ఇప్పుడు ఈ జానపద విజ్ఞానాన్ని వెసులుబాటు లేని పాత మూసలో పోతపోసినట్టుగా కాకుండా దాన్ని సజీవమైన ఉద్యమంగా పరిచయం చేయాలని నిర్ణయించాము. జానపద సాహిత్యాన్ని, విజ్ఞానాన్ని ఆకర్షణీయంగా పాఠకులకు అందించడమే ఈ శీర్షిక ముఖ్య ఉద్దేశం.

**జాతీయ జీవిత చరిత్ర**

జాతీయ జీవిత చరిత్ర శీర్షిక ప్రధాన లక్ష్యం భారతీయ సమాజం, సాహిత్యం, సంస్కృతి, విజ్ఞానం, అర్థ వ్యవస్థ, రాజనీతిలతో బాటు నవభారత దృక్పథం వికసించడానికి విశేషంగా తోడ్పడిన స్త్రీ, పురుషుల జీవిత చరిత్రలను ప్రచురించడం. ఈ శీర్షిక క్రింద ప్రచురించబడే గ్రంథాలు వాస్తవదృష్టితో సమగ్ర జీవిత చరిత్రను చిత్రించడమే కాకుండా ఆయా మహనీయుల జీవితాల ఆధారంగా తంలో దేశ, కాల పరిస్థితులు విమర్శనాత్మకంగా పరిచయం చేస్తాయి.

**మార్గదర్శక నారీమణులు** స్వాతంత్ర్య సమరం, సాహిత్యం, కళలు, సంస్కృతి, విజ్ఞానశాస్త్రం, సామాజిక మరియు ఆర్థిక, ఇతర రంగాల్లో తమదైన కృషిచేసి ముద్రవేసిన నారీమణుల స్ఫూర్తిదాయక జీవిత గాథలు, విజయాలను జాతీయ

జీవితచరిత్ర అంతర్గతంగా ఏర్పాటు చేసిన ఈ ఉపశీర్షిక ద్వారా తెస్తున్నాం. సామాన్య పాఠకులకోసం అందిస్తున్న ఈ ప్రచురణల్లో జాతి నిర్మాణానికి దోహదపడే సమకాలీన, సామాజిక అంశాలు, భారతీయ కళలు వంటివాటికి చెందిన రచనలు ఈ శీర్షికన వెలువడనున్నాయి.

## స్వీయ చరిత్ర

ఈ శీర్షిక కింద వివిధ రంగాల్లోని విశిష్ట వ్యకులు, ఆయా రంగాల్లో తమ పనుల ద్వారా, కార్యక్రమాల ద్వారా దిశానిర్దేశం చేసిన మార్గదర్శకుల ఆత్మకథలను ప్రచురిస్తున్నాం.

## ఎన్.బి.టి. అరవిందో పుస్తకమాల

శ్రీ అరవిందుల 150వ జయంతి సందర్భంగా అరవిందుల సాహిత్యాన్ని ఇండియా @ 75 శీర్షిక ద్వారా ప్రచురించేందుకు ఈ శీర్షికను ఏర్పరచింది.

## భారతీయ జ్ఞాన పరంపర పుస్తకమాల (బై.కె.ఎస్.)

నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా భారతీయ జ్ఞాన పరంపర పైన ప్రత్యేక శీర్షికను ప్రారంభించనుంది. ఇది తత్త్వశాస్త్రం, సాహిత్య రంగాల్లో సంప్రదాయ దేశీయ జ్ఞానవ్యవస్థలపై మాత్రమే కాకుండా గణితం, విజ్ఞానశాస్త్రం, ఖగోళ శాస్త్రం, యోగా, వాస్తుశిల్పం, వైద్యం, వ్యవసాయం, సాంకేతిక రంగంతో పాటు భాషాశాస్త్రం మరియు క్రీడలపై ఈ శీర్షికన ప్రచురణలు తేనుంది.

## రాష్ట్రీయ బాల పుస్తకాలయం

రాష్ట్రీయ బాల పుస్తకాలయం అనే ఈ సాహిత్య శీర్షిక బాలబాలికలు తమంతట తాము చదువుకుంటూ ఆనందించగలిగిన గ్రంథాల నిక్షేపాన్ని సృష్టించడమే ప్రధానాశయంగా ప్రారంభించబడింది. దేశంలోని వివిధ ప్రాంతాలలో నివసించే పిల్లలందరూ ఏ భాష మాట్లాడేవారైనా వారందరికీ అనేక విషయాలపై అవగాహన కలిగించే పఠన యోగ్యమైన సామాన్య గ్రంథాలను ప్రచురించడం ద్వారా బాలబాలికల్లో దేశ సమైక్యతా భావాన్ని పెంపొందించడం కూడా దీని లక్ష్యం.

ఈ శీర్షిక క్రింద ప్రచురించబడే గ్రంథాలు ఐదు వయోవర్గాలకు చెందిన బాలలో పఠనాసక్తిని పెంపొందించడం కోసం ఉద్దేశించబడినవి. అవి బడికి పోవలసినవారు, 6-8, 9-11, 12-14 వయస్సుగల వారికోసం తయారు చేయబడతాయి. ఈ గ్రంథాలన్నింటికీ బొమ్మలు వేరుగా గీయించబడి ప్రచురిత మవుతాయి. అన్ని పుస్తకాలు రంగులు, తెలుపు-నలుపు, రేఖా చిత్రాలు, ఛాయా

చిత్రాలతో ఎంతో ఆకర్షణీయంగా ముద్రించబడతాయి. బడికి పోవలసిన మరీ చిన్న పిల్లల కోసం తయారు చేయబడే పుస్తకాలలో వాచకం ఏదైనా ఉంటే అవి అనేక రంగుల బొమ్మల చుట్టూ అల్లబడిన కథను వారికి పరిచయం చేస్తాయి.

ఈ శీర్షికలో భాగంగా **వీరగాథ** పేరుతో 9-12 సంవత్సరాల పిల్లల కోసం పరమ వీర చక్ర పురస్కార గ్రహీతలను పరిచయం చేస్తున్నాము.

**'నవతరం కోసం భారతీయ కథలు'** పేరుతో పేర మరో ఉప శీర్షిక కింద పిల్లల కోసం భారతీయ సాహిత్యంలోని ఆధునిక రచనలు పరిచయం చేస్తున్నాం. భారతీయ భాషలతో పాటు, ఆంగ్ల సాహిత్యాన్ని ఈ శీర్షికలో తెస్తున్నాం.

## ఆసియా - పసిఫిక్ సహ ప్రచురణ కార్యక్రమం

ఆసియా దేశాల్లోని పిల్లల కోసం ఆసియా రచయితలచే యునెస్కో ఆధ్వర్యంలో పుస్తకాలను తయారు చేయించడం నిమిత్తం తల పెట్టబడిన విశిష్ట ప్రణాళిక. కొరియాలోని బాలికలు తమ ఊహా ప్రపంచాన్ని శ్రీలంకలో ఉండే బాలబాలికలతో పంచుకోగలగడం తక్కువ విశేషమేమి కాదు. అలాగే భారతీయ, పాకిస్తానీ సంపాదకులు ఒక జట్టుగా కలిసి, మన ఆసియా ఖండంలోని ఇరవై దేశాలలో ఉండే బాలబాలికల కోసం అనువైన పుస్తకాల జాబితాలను తయారుచేయ బూనుకోవడం ఒక గొప్ప ప్రారంభమే అవుతుంది. టెహరాన్ నుంచి టోక్యో వరకూ గల రకరకాల బాలబాలికల జన సముదాయాలు ఒక్కటై, మొత్తం ప్రపంచంలో ఉండే పిల్లలందరూ కాకపోయినా, కనీసం ఈ ఖండంలో పిల్లలందరూ చదువుకోగల్గిన విధంగా రంగుల చిత్రాలతో అర్థవంతమైన పదజాలంతో ఉండే విధంగా బాల సాహిత్యాన్ని తయారు చేయబూను కోవడం విశేషం. ఈ మహాఖండంలోని వారందరికీ ఏక వారసత్వాన్ని అందుబాటులోకి తెచ్చి వారి మనస్సులను కలిపే మహాసేతు నిర్మాణానికి తొలి చర్య ఈ గ్రంథాల ప్రచురణ. నేటి ఆసియాలో జరుగుతున్న అత్యుత్తమ సంఘటన ఇది.

## సృజనాత్మక విద్య గ్రంథమాల

ఈ శీర్షిక ముఖ్య ఉద్దేశ్యం ప్రాథమిక, పూర్వ ప్రాథమిక విద్యా వ్యవస్థలో నూతనంగా వస్తున్న పద్ధతులు, వాటి ప్రయోగాలకు అవసరమైన విధానాలకు సంబంధించిన పుస్తకాలను ముద్రించడం. ఈ పుస్తకాలన్నీ ఉపయోగకరమైన చక్కని సమాచారాన్ని అందించడమేకాక పద్ధతులను ఉపాధ్యాయులు, విద్యార్థుల క్షేత్రస్థాయి లోని అవసరాలు, సాధక బాధకాలు దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా రూపొందించ బడ్డాయి.

**నవ సాక్షర గ్రంథమాల**

ఈ శీర్షిక క్రింద ప్రచురించబడే పుస్తకాలలో ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక ప్రజల తోడ్పాటుతో ఏర్పాటు చేయబడిన కార్యశాలలో రూపొందినవే. ఈ శీర్షిక క్రింద గ్రంథాలను రూపొందించే బాధ్యత నిపుణులైన రచయితలకు అప్పగించబడింది. ఆ రచయితలు అనువైన గ్రంథాలను ఎంచుకుని వాటిని అనుసరించడమో, సంగ్రహించడమో చేసి ఈ గ్రంథాలను సిద్ధం చేస్తారు. కొత్తగా అక్షరాస్యులైన వారి అవసరాలకు అనుగుణంగా, వారికి అర్థమయ్యే భాషలో, వారికి సుపరిచితమైన జాతీయాలు, పదజాలం ఉపయోగించి వ్రాసి, కార్యక్షేత్రంలో వాటి ఉపయోగాన్ని, ప్రయోగాన్ని పరీక్షిస్తారు. ఈ పుస్తకాలన్నీ కూడా పూర్తిగా బొమ్మలతో, సారాంశంతో నిండి ఉంటాయి.

చిన్న కథలు, జీవిత చరిత్రలు, చిన్న చిన్న నవలికలు, జానపద గాథలు, సమకాలీన సమస్యలపై రచనలు, నిత్యజీవితంలో ఉపకరించే సమాచారం పొందుపరచి తయారు చేసిన గ్రంథాలు, కొత్తగా అక్షరాస్యులైన వారు తమంతట తామే చదివి ఆనందించే సులభ సుందరమైన శైలిలో తయారుచేయబడతాయి.

**నిరంతర విద్య గ్రంథమాల**

ఇందులో గ్రామీణ పాఠకుల కోసం పుస్తకాలు రచింపబడి, సంక్షిప్తం చేయబడి, సంకలనం చేయబడి ప్రచురించబడతాయి. అన్ని భారతీయ భాషలలో గ్రామీణ పాఠకులు చదువుకోనేవి, వారికి ఇష్టమైన గ్రంథాలు ప్రచురించడమే ఈ శీర్షిక ముఖ్యఉద్దేశం. ఈ పుస్తకాలు ముఖ్యంగా జాతీయోద్యమం, దేశభక్తి గీతాల సంకలనాలు, జాతీయ సంస్కృతి, రాజనీతి, పరిశ్రమలు, వ్యవసాయం మొదలైన వాటికి సంబంధించినవి. ఇవే కాక మహనీయుల జీవిత చరిత్రలు, భారతీయ సాహిత్యంలోని ప్రముఖ నవలలు, రచనలు ఇందులో సంక్షిప్తంచేసి ప్రచురింప బడతాయి. ఈ పుస్తకాలలో చిత్రాలు ఉండి సారాంశంతో నిండి ఉంటాయి.

**అంతర భారతీయ పుస్తకమాల** (ఆదాన్–ప్రదాన్)

ఈ శీర్షిక క్రింద చేసిన ప్రచురణల ప్రత్యేకత ఏమంటే అది దేశంలోని భిన్న ప్రాంతాలలో వెలసిన నిర్మాణాత్మకమైన సారసత్వాన్ని అన్యభాషీయులకు పరిచయం చేయడం ద్వారా దేశ సమైతను సాధించడం. ఈ గ్రంథాలన్నీ చాలా సుప్రసిద్ధ మైనవి. ముఖ్యంగా ఒక భాషలో ప్రచురించిన నవలలు, చిన్న కథలు వాటి అనువాదాల ద్వారా మిగతా భారతీయ భాషల్లో మాట్లాడే వారందరూ చదివి ఆనందించడానికి వీలుగా ప్రచురించబడతాయి. ఈ 'ఆదాన్–ప్రదాన్' శీర్షిక క్రింద సమకాలీనుల రచనలు ప్రచురించ బడుతున్నవి. భారతీయ భాషలలో

వెలువడిన ఉత్తమ ప్రాచీన సారస్వత గ్రంథాలన్నీ 'క్లాసిక్' అన్న ప్రత్యేక శీర్షిక క్రింద ప్రచురించబడుతున్నాయి.

**భారతీయ సాహిత్యం**

ప్రఖ్యాతి చెందిన సమకాలీన భారతీయ రచయితల రచనలు వివిధ భారతీయ భాషల్లో ఈ శీర్షికలో భాగంగా ప్రచురిస్తున్నాం.

**హిందీ నవయుగ అగ్రధూతలు**

19–20 వ శతాబ్దాలలో హిందీ భాషా సాహిత్యాల పునరుజ్జీవనానికి కృషి చేసిన సాహిత్యకారుల రచనలను పరిచయం చేయడవ ఈ శీర్షిక ఉద్దేశ్యం. ఇందులో అందుకోసం కృషిసలిపిన వారి రచనలు ప్రచురించబడుతున్నాయి.

**విశ్వ సాహిత్యం**

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత, భారతీయ భాషలలో రచించబడిన కొన్ని నవలను ప్రత్యేకంగా ఎంచుకుని వాటిని ఆంగ్లంలోకి అనువదింపచేసి, వాటిని దేశ, విదేశాలలో ఉన్న ఆంగ్ల పాఠకుల కోసం, మన రచయితలకు అంతర్జాతీయ ఖ్యాతిని సంపాదించి పెట్టడం కోసం, వీలు వెంబడి ఇతర విదేశీ భాషలలో ప్రచురణను ప్రోత్సహించడం కోసం ప్రచురిస్తున్నాం. ఒక్కొక్క దేశ భాషలో వెలువడిన, ప్రత్యేకంగా ఎంపిక చేసిన కథా గుచ్ఛాలను ఆంగ్లభాషలోకి అనువదింపజేసి ప్రచురిస్తున్నాం. వీటికి తోడు ఆసియా, ఆఫ్రికా మరియు లాటిన్ అమెరికన్ దేశాల సాహిత్య గ్రంథాలను ప్రత్యేక సంపుటాలుగా ప్రచురించాలనే ప్రతిపాదన కూడా మా ఆలోచనలో ఉంది.

**భారతీయ డయాస్పొర అధ్యయనం**

ఈ శీర్షికలోని పుస్తకాలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి, వివిధ ప్రాంతాల్లో ఉన్న భారతీయ ప్రవాసుల విషయాలు, వారివారి సముదాయాల కార్యకలాపాలు కేంద్రంగా వెలువడుతున్నాయి. ఇందులో భాగంగా విభిన్న సంస్కృతుల కలయిక వలన ఆవిర్భవించిన వివిధ పద్ధతులు, సాహిత్యం, సమాజ శాస్త్రం, సంస్కృతిని అధ్యనంచేసే క్రమంలో సంస్కృతీకరణ తదితర అంశాల అధ్యయనానికి ఇది దోహద పడగలదు. ఈ దిశగా ట్రస్ట్ వేసిన ముందడుగు ఈ శీర్షిక.

**ఆఫ్రో - ఆసియా దేశాల సహ ప్రచురణలు**

ఈ శీర్షికలోని పుస్తకాలు ఆధునికోత్తర ప్రపంచ దేశాలైన ఆఫ్రిక–ఆసియా దేశాల బలమైన సాంస్కృతిక, రాజకీయ, సాంఘిక మరియు ఆర్థికంగా ఎదుగుతున్న స్థితిగతుల్లో సమానపోలిక గలిగిన విషయాల అధ్యయనానికి సంబంధించిన

ప్రచురణలను చూడవచ్చు. ప్రపంచీకరణ నేపథ్యంలో సాంకేతిక విజ్ఞానం, వ్యాపారం, వ్యవసాయం, విద్య, పరస్పర సహకారాలు, ఆరోగ్యం, రాజకీయాలు మొదలైన విషయాల్లో నిత్యం జరుగుతున్న మార్పులు, ఎదుర్కొంటున్న సాధక బాధకాలు మొదలయిన వాటిపై మార్పులకై ఈ శీర్షిక కేంద్రీకరించ బడింది.

**ఇతర పుస్తకాలు**

ఈ పైన పేర్కొన్న శీర్షికలలో వేటి క్రిందకూ రాని ప్రముఖ గ్రంథాలు, రచనలు ఇతర పుస్తకాలు అనబడే శీర్షిక క్రింద ప్రచురించబడతాయి. స్వతంత్ర భారత దేశం అవతరణ స్వర్ణోత్సవాల సందర్భంగా గ్రామీణ పాఠకుల కోసం భారతీయ భాషలన్నింటితో కలిపి 50 పుస్తకాలతో పుస్తకమాలను మేము ప్రచురించాము.

**బ్రెయిలి పుస్తకమాల**

బ్రెయిలీలో ట్రస్టు వివిధ శీర్షికల నుంచి ఎంపికచేసిన కొన్ని పుస్తకాలను అంధులు చదువుకునేందుకు ఈ శీర్షిక కింద ప్రచురిస్తోంది.

**స్వర్ణజయంతి సంకలనాలు**

ట్రస్టు తన స్వర్ణ జయంతిని పురస్కరించుకుని వివిధ భారతీయ భాషల్లో కథ, కవిత్వం, నాటకం మొదలైన ప్రక్రియల్లో సంకలనాలను ప్రచురిస్తోంది. స్వాతంత్ర్యానంతరం వచ్చిన భారతీయ భాషా సాహిత్యాపై ఈ సంకలనాలు ప్రత్యేకంగా కేంద్రీకరించబడ్డాయి.

**లోకోపయోగ పుస్తకమాల (పాపులర్ రీడర్స్ సీరిస్)**

నేటి పాఠకులకు అవసరమైన అన్ని విషయాలకు సంబంధించిన వివరణాత్మక, విశ్లేషనాత్మక మరియు సూచనాత్మక పుస్తకాలను ఈ శీర్షికన ప్రచురిస్తున్నాము. విజ్ఞాన శాస్త్రం, చరిత్ర సినిమా, అనువాదాలు, సాహిత్యం మరియు కళ మొదలగు విభిన్న అంశాలు ఈ పరిధిలో వస్తాయి. ఇవే కాకుండా నేటి రాజకీయ, సామాజిక స్థితిగతులు, అంశాలపై వివరణాత్మక చర్చల సారాంశాలు కూడా భాగమే.

**ఈశాన్య భారతీయ అధ్యయనమాల**

భారతదేశంలోని ఈశాన్య ప్రాంతం ఎన్నో అద్భుతాలకు నిలయం. అక్కడి ప్రజల భాషా, సంస్కృతీ, సంప్రదాయాలు విలక్షణమైనవి. మూసలో వచ్చిన రచనల నేపథ్యంలో కాక ఈ శీర్షిక ఈశాన్య భారతీయ రచనలను ప్రధాన వాహికవైపు తీసుకువచ్చే దిశగా కృషిచేస్తోంది. వివిధ అంశాలైన ఈశాన్య భారత ప్రజలు, ప్రాంతం, భాషా, సంస్కృతి, సంప్రదాయాలు మరియు సాహిత్యం వంటి వాటిని ప్రతిభింభించే రచనలు ఈ శీర్షిక క్రిందికి వస్తాయి.

### ద్వి భాషా పుస్తకమాల

నూతన విద్యా విధానం–2020 మార్గదర్శకాలకు అనుగుణంగా ఆంగ్లం, హిందీ భాషలతో కలిపి వివిధ భారతీయ భాషల్లో ద్వి భాషా పుస్తకాల ప్రచురణ చేపట్టాం. ఇందులో భాగంగా పిల్లల కోసం 'తెలుగు–ఆంగ్లం'లో ద్వి భాషా పుస్తకాలు ప్రచురించబడ్డాయి. పిల్లలకు పాఠ్యపుస్తకాలతో పాటు అనుబంధ పుస్తకాలుగా అందించడం, బహు భాషల భారతీయ సంస్కృతిని పరిచయం చేయడం కోసం ఈ ద్వి భాషా పుస్తకాలు రూపొందించబడ్డాయి.

### కరోనా అధ్యయన పుస్తకమాల

కరోనా అధ్యయర పుస్తకమాల పేరుతో నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా నూతన శీర్షికను ప్రారంభించింది. సాధారణ పాఠకులకు కరోనాకు సంబంధించిన వివిధ సమాచారాన్ని అందించడం ఈ శీర్షిక ముఖ్య ఉద్దేశ్యం. పలువురు మనోవైజ్ఞానిక శాస్త్రవేత్తలు, కౌన్సిలర్లు నిర్వహించిన సర్వేలో భాగంగా ఈ పుస్తకాలు రూపొందించ బడ్డాయి. విద్యార్థులు, తల్లితండ్రులు, యువకులు, గృహిణులు, వృద్ధులు, నవ యువకులు, కరోనా బాధిత కుటుంబాలు, ఉద్యోగులు, దివ్యాంగులు మొదలగు వారిపై ఎటువంటి ప్రభావాన్ని చూపిందో చర్చించడం జరిగింది.

### ఇండియా @ 75

ఇది నూతనంగా ప్రారంభించబడిన శీర్షిక. 1947 నుండి భారత దేశాన్ని సమగ్ర వికాస దిశగా నడిపించేందుకు కారణమైన వ్యక్తులు, నగరాలు, ప్రాంతాలు, సంఘటనలు, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలు మొదలగు వాటిపై ప్రధానంగా దృష్టిపెట్టడం జరిగింది. ఇందులో భాగంగా ప్రాచీన విజ్ఞానం, నూతన ఆధునిక, వైజ్ఞానిక దృష్టి వంటివాటికి సంబంధించినవి ఇందులో ఉంటాయి.

ఈ ప్రచురణలు పాఠకులు (12 సం నుండి) సులభంగా చదువుకునే విధంగా రూపొందిచబడ్డాయి.

### ప్రధానమంత్రి 'యువ' పుస్తకమాల

యువతరాన్ని పుస్తక పఠనంతో పాటు రచనా రంగంవైపు ప్రోత్సహించాలని, వారిని రచయితలుగా చూడాలన్న సంకల్పంతో ప్రధాన మంత్రి యువ మెంటర్ షిప్ స్కీంలో భాగంగా ఈ శీర్షిక ఏర్పాటు చేయడం జరిగింది. రాజ్యాంగ గుర్తించిన భారతీయ భాషల్లో 75 మంది యువ రచయితలను ఎంపిక చేసి, రచన, ఇతర అంశాల్లో వారికి మార్గదర్శనం చేసి, వివిధ అంశాలపై యువతరం రాసిన పుస్తకాలను ఈ శీర్షిక ద్వారా ప్రచురించాం.

# కొత్త పుస్తకాలు

**1. జిడ్డు కృష్ణమూర్తి**
JIDDU KRISHNAMURTHI
మండువ రాధ – పిడూరి రాజశేఖర్
₹ 260.00 ISBN 978-93-6719-521-5

**2. నలుగురు సిసీంద్రీలు**
NALUGURU SICINDREELU
ముంజులూరి కృష్ణకుమారి చిత్రాలు: పి.ఎస్. బాబు
₹ 70.00

**3. రింకు – టింకు**
RINKU - TINKU
ముంజులూరి కృష్ణకుమారి చిత్రాలు: పి.ఎస్. బాబు
₹ 55.00 ISBN 978-93-5743-297-9

**4. అంజు**
ANJU
అమరవాది నీరజ చిత్రాలు: గోపాలకృష్ణ
₹ 55.00 ISBN 978-93-5491-322-8

**5. సర్వేపల్లి రాధాకృష్ణన్**
SARVEPALLY RADHAKRISHNAN
డా. నాగసూరి వేణుగోపాల్

**6. నీలం సాక్సులు**
BLUE SOCKS
డా. హారిక చెరుకుపల్లి

## త్వరలో వెలువడనున్న పుస్తకాలు

1. **ఆఖరి దేవుడు**
ANTIM ESHWAR
ప్రతిభా రాయ్ అనువాదం : జయశ్రీ మోహన్ రాజ్

2. **పనియే దైవం**
MEHNAT KI KAMAYI KA SUKH
దర్శన్ సింగ్ ఆష్ట్ అనువాదం: షేక్ అబ్దుల్ హకీమ్ జానీ

3. **నాన్న** BABA
బ్రతిన్ దే అనువాదం: డా. నలిమెల భాస్కర్

4. **పరుగో పరుగు...** BAGH SUNY BAGH
జయంతి రంగనాథన్ అనువాదం: మంచిపల్లి గోపీనాథ్ 'సత్య'

5. **భారతీయ చిత్రకళలో పక్షులు–జంతువులు**
BIRDS AND ANIMALS IN INDIAN ART
గీతిక జైన్ అనువాదం: శాకమూరి శ్రీనివాస్

6. **తీయని పండ్లు**
RIPE AND READY
సుకుమార్ రే అనువాదం: డా. పత్తిపాక మోహన్

7. **రాహుల్ అద్భుత బ్యాట్**
RAHUL AND HIS DREAM BAT
కెన్ స్పిల్‌మాన్ అనువాదం: డా. కందేపి రాణీ ప్రసాద్

8. **ఇక ఎదురేలేదు** NO STOPPING
సితేష్ అలోక్ అనువాదం: స్వర్ణ కిలారి

**9. తొందరపాటు కప్ప**

UTAVLA MENDAK

చందన్ యాదవ్ అనువాదం: డా. పత్తిపాక మోహన్

**10. డొక్కా సీతమ్మ**

DOKKA SEETAMMA

డా. అయ్యగారి సీతారత్నం

**11. గాంధీజీ, అయన శిష్యులు**

GANDHI AND HIS DICIPLES

జయంత్ పాండ్యా, అనువాదం: డా. జె. చెన్నయ్య

# భారతదేశము - ప్రజలు
## (India-The Land and the People)

**1. ఉద్యాన పుష్పములు**
GORDEN FLOWERS
విష్ణు స్వరూప్
అనువాదం : జి. నరసింహం పు. 268 ₹ 30.00
పూల మొక్కలు పెంచే వారికి, ఔత్సాహికులకు, వివిధ జాతుల పూలను, తోటలలో వాని ప్రయోజనాలను, పెంచే విధానాన్ని పరిచయం చేయటమే దీని ఆశయం. విష్ణు స్వరూప్ రచించారు. జి. నరసింహం దీనిని తెలుగులోకి అనువదించారు.

**2. మనము–మన ఆహారము**
YOUR FOOD AND YOU
కె.టి. అచ్చయ్య
అనువాదం : ఇల్లిందల సరస్వతీదేవి (2010) పు. 116 ₹ 35.00
సమధాతువులు గల ఆహారం ఎలా వుండాలో, ఆహారంలోని నిషేధాలు, హాని, శుభ్రత మొదలైన అందరికి ఉపయోగ కరమైన, విజ్ఞానమయ విషయ వివరణ ఈ పుస్తకంలో ఉంది. కె. అచ్చయ దీనిని రచించారు. ప్రముఖ రచయిత ఇల్లిందల సరస్వతీదేవి అనువాదం చేశారు.

ISBN 81-237-5917-3

**3. పెంపుడు జంతువులు**
DOMESTIC ANIMALS
హర్బన్స్ సింగ్
అనువాదం : లక్ష్మణ్ణ (2023) పు. 180 ₹ 155.00
భారతదేశంలో ఎనుములు, ఆవులు, మేకలు, గొఱ్ఱెలు, గుర్రాలు, కంచర గాడిదలు, ఒంటెలు అనేక విధములైన పెంపుడు జంతువులు ఏరకంగా తోడ్పడుతున్నాయో, ఆధునిక పద్ధతుల సహాయంతో వాటి అభివృద్ధిపై రచయిత ఈ గ్రంథంలో చక్కగా సూచించారు.

**4. సామాన్య వృక్షాలు**
COMMON TREES
హెచ్. సాంతపౌ

అనువాదం : వి. పాండురంగరావు పు. 126 ₹ 21.00

ఈ భూమండలం మీద జంతుజాలం, పశుపక్ష్యాదులతో పాటు ఎన్నో వేల రకాల చెట్లు ఉన్నాయి. అందులోను మన దేశంగురించి చెప్పనవసరం లేదు. భారత దేశంలో సుపరిచితములైన కొన్ని చెట్లను గురించి సామాన్య ప్రజలకు తెలియజేయాలన్నదే ఈ బొమ్మల పుస్తకం ఉద్దేశ్యం ఆశయం. ఈ పుస్తకాన్ని సాంతాపౌ రచించారు.

**5. సంగీత వాయిద్యాలు**

MUSICAL INSTRUMENTS

*బి. సి. దేవ*

అనువాదం : ఎమ్. సూర్యనారాయణమూర్తి పు. 128 ₹ 30.00

సంగీత వాయిద్యాలు కేవలం సంగీతానికి పనికివచ్చే పరికర జంత్రాలు కావు. సాంఘిక జీవితంలో అవినాభావంగా పెనవేసుకుపోయిన సాంస్కృతిక చిహ్నాలు. ఒక్కో వాయిద్యం వెనుక ఒక్కొ చరిత్ర ఉంది. దానిని తేట తెల్లంగా, సంక్షిప్తంగా వివరించబడింది ఈ గ్రంథంలో.

ISBN 81-237-0717-7

**6. దక్షిణ భారతంలో దేవాలయాలు**

TEMPLES OF SOUTH INDIA

*కె. ఆర్. శ్రీనివాస్*

అనువాదం : వి. పాండురంగారావు (2020) పు. 154 ₹ 50.00

భారతీయ సాంస్కృతిక విలువల్ని ప్రతిబింబించే వాస్తు శిల్పకళలో ప్రసిద్ధమైంది దేవాలయం. ఇది మన జీవితానికి, ఆరాధనకి జీవ గర్రవంటిది. దక్షిణ భారత వాస్తు శిల్పం, వాస్తు నిర్మాణంలో శిల్పం. రాతి నిర్మాణాన్ని బొమ్మలతో సహా సవిస్తరంగా వివరిస్తుంది ఈ పుస్తకం.

ISBN 81-237-0635-5

**7. భారతీయ భోజన పదార్థాలు, ప్రక్రియలు**

EVERYDAY INDIAN PROCESSED FOODS

*కె. టి. అచ్చయ్య*

అనువాదం : ఎ. లక్ష్మీనారాయణ (1993) పు. 228 ₹ 49.00

నిత్యం భుజించే ఆహార పదార్థాలైన గోధుములు, పాలు, నూనెలతో బాటు ఆధునిక పద్ధతులతో తయారుచేసే ప్రాసెస్ చేయబడ్డ ఆహార పదార్థాలైన బ్రెడ్,

బిస్కట్, జామ్, ఊరగాయలు, వనస్పతి, చాక్‌లెట్లు, ఇడ్లీలు, పాలతో చేసే తీపి పదార్థాలు, వీటితో ఉన్న సాంకేతిక, శాస్త్రీయ విధానాలు చెప్పడం జరిగింది.

ISBN 81-237-0460-7

**8. భారతీయ చిత్రకళ**

INDIAN PAINTING

*సి. శివరామ మూర్తి*

అనువాదం : సంజీవ్ దేవ్ (2023) పు. 124 ₹ 175.00

ప్రాచీన కాలం నుంచి ఈనాటి వరకూ అభివృద్ధి చెందన భారతీయ చిత్రకళ చరిత్రని కొద్ది పుటలలో కుదించటం సాధ్యం కానిపని. అయినప్పటికి ఈ చిన్న పుస్తకంలో ఆ చరిత్రని సవిస్తారంగా చిత్రించటం జరిగింది. పి. శివరామమూర్తి విద్వాంసుడు, శిల్పి. ఈ గ్రంథం భారతీయ చిత్రకళ విశిష్ఠతను వివరిస్తుంది. దీనిని చిత్రకారులు సంజీవ్ దేవ్ అనువాదం చేశారు.

ISBN 978-81-237-2118-7

**9. భారతదేశ జాతీయ సంస్కృతి**

THE NATIONAL CULTURE OF INDIA

*ఎస్. ఆబిద్ హుస్సేన్*

అనువాదం : వకుళాభరణం రామకృష్ణ (2024) పు. 204 ₹ 160.00

భారతీయ జీవన సరళిలో ప్రతిరంగంలోనూ విస్తారమైన విభిన్నత ఉన్నా అందులో అంతర్లీనంగా ఏకత్వముంది. ఈ సిద్ధాంతాన్ని ఎంతో పాండిత్య ప్రకర్షతో ఈ గ్రంథం వివరిస్తుంది. గ్రంథకర్త భారత దేశాన్ని, చరిత్రను మలచిన ఉద్యమాలను కాలక్రమానుగతంగా పేర్కొన్నాడు. ఈనాడు దేశంలో ఉన్న అనేక విచ్ఛిన్నకర ధోరణులను ఇందులో ప్రస్తావిస్తూనే భవిష్యత్తుపై ఆశాభావంతో ఈ గ్రంథాన్ని ముగించాడు రచయిత.

ISBN 81-237-2151-4

**10. పక్షులు**

COMMON BIRDS

*సాలీం అలీ, లాయిక్ ఫతే అలీ*

అనువాదం : ఎస్.ఎల్. నరసింహారావు (2023) పు. 173 ₹ 210.00

పక్షులంటే ఏమిటో నిర్వచించడం సులభమే. ప్రపంచంలో ఈ ఒక్క జీవులకే ఈకలుంటాయి. స్థూల దృష్టికి పక్షులన్నింటికి ఒకే లక్షణాలున్నట్టు కనబడుతుంది. వలస ఫక్షులలో చాలావరకు ఎగిరేవే. అవి గుడ్లు పెడతాయి. కాని సూక్ష్మదృష్టితో

పరిశీలించినట్లయితే మనకు వీటిలో ఎక్కువ తెగలున్నట్లు తెలుస్తుంది. భారతీయ పక్షుల పరిశీలనపై అంతర్జాతీయ గుర్తింపు కలిగిన సాలిమ్ అలీ మరియు శ్రీమతి లయిక్ ఫతే అలీ కలిసి దీనిని రచించారు. తెలుగులోకి రచయిత, అనువాదకులు ఎస్.ఎల్. నరసింహరావు అనువదించారు.

ISBN 978-81-237-5190-0

**11. పూలచెట్లు**

FLOWERING TREES

*ఎం.ఎస్. రంధావా*

అనువాదం : విద్వాన్ విశ్వం (2024) పు. 204 ₹ 215.00

పూలచెట్లు అనే ఈ పుస్తకం సామాన్య పాఠకులను ఉద్దేశించి వ్రాయబడింది. దీనిని డా.ఎం.ఎస్. రంధావా రచించారు. భారత దేశంలో సామాన్యంగా కనిపించే పూలచెట్లను గూర్చిన వర్ణన మాత్రమేకాక, ఇంటి వద్ద, నగరాలలో ప్రకృతి పరిసరాలకు అనుగుణంగా ఎలా మలచుకోవాలో కూడా వివరంగా చెప్ప బడినాయి. అంతేకాక ఇవి ఛండీఘడ్‌లో ప్రయోగాత్మకంగా పరిశీలించి చూసినవి. దేశాన్ని సుందరతరం చేసే ఆశయంతో చెట్లను, పుట్టలను పెంచేందుకు ఈ పథకం అవసరమైంది.

ISBN 978-81-237-5240-2

**12. భారతదేశంలో ప్రభుత్వ పాలన**

PUBLIC ADMINISTRATION IN INDIA

*పద్మా రాంచంద్రన్*

అనువాదం : డా. వకుళాభరణం లలిత (2024) పు. 296 ₹ 200.00

ఈ గ్రంథం భారత దేశంలో ప్రభుత్వ పాలన చరిత్రను ప్రాచీన కాలం నుండి ఈనాటి వరకు తెలుపుతుంది. ఇది ముప్పై ఐదు సంవత్సరాల రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ అనుభవాలతో రాసిన ప్రభుత్వోద్యోగి అంతర్‌దృష్టికి సంబంధించిన పుస్తకం. భారతదేశంలోని ప్రభుత్వ పాలన గురించి విపులంగా తెలుసుకునేందుకు ఇది కరదీపిక. ప్రభుత్వ పాలన ఆచరణాత్మకంగా బోధించేందుకు ఈ గ్రంథం సులభగ్రాహ్యం. ప్రభుత్వోద్యోగాల్లో చేరబోయే విద్యార్థులకు మార్గదర్శక గ్రంథం. దీనిని సీనియర్ ఐ.ఏ.యస్ అధికారి పద్మా రాంచంద్రన్ రచించారు.

ISBN 978-81-237-5197-9

## తరుణ భారతి గ్రంథమాల
## (Young India Library)

**1. బాలలకోసం బుద్ధకథ**

BUDHA FOR THE YOUNG

ఎస్. భట్టాచార్య

అనువాదం : ఆర్వియార్ (2005) పు. 80 ₹ 25.00

ఎప్పుడో 2500 ఏళ్ళనాడు గతించిన బుద్ధుని జీవితం ఇవాళ మనకి ఏం ఉపయోగం? ఈ విషయం మనకి మనమే నిర్ణయించుకోవాలి. అందుకు తగ్గ అవకాశం యివ్వాలి. అందుకనే ఈ పుస్తకం. ఈ గ్రంథం బుద్ధుని మాటల్లోనే ఆయన జీవితాన్ని, ఉపదేశాన్ని, సర్వమానవ సమానత్వాన్ని తెలియజేస్తుంది. ఈనాటికి బుద్ధిని ఉపదేశాలు ప్రచారంలో ఉన్నాయి. యువత బుద్ధుని గురించి తెలుసుకునేందుకు చక్కగా ఉపయోగపడుతుంది.

ISBN 978-81-237-2498-0

**2. ప్రజాస్వామ్యం : 80 ప్రశ్నలు–జవాబులు**

DEMOCRACY: 80 Questions and Answers

*డేవిడ్ భీథమ్, కెవిన్ బోయిల్*

అనువాదం : వి.వి.బి. రామారావ్ (2010) పు. 106 ₹ 35.00

ప్రజాస్వామ్యం అంటే ఏమిటి? దానిని ఎందుకు విలువైనదిగా చూడాలి? వ్యక్తిగత హక్కులకి ప్రజాస్వామ్యానికి ఏమి సంబంధం? అధిక సంఖ్యాపాలన ఎప్పుడూ ప్రజాస్వామ్యంగా భావిద్దామా? మనకి రాజకీయ పార్టీలు ఎందుకు ఉన్నాయి. కొన్ని ఎన్నికల ప్రవృత్తులు మరికొన్నిటి కంటే ఎక్కువ ప్రజాస్వామికమైనవా? జాతీయవాదం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం మార్కెట్ ఆర్థిక వ్యవస్థల పరస్పర సంబంధం ఏమి? ప్రజాస్వామ్యాన్ని మెరుగుపరచడం ఎలా? సామాన్య ప్రజలకు అది ఏమైనా తేడా చూపుతుందా? అంశాలను చర్చించిన పుస్తకం. ప్రజాస్వామ్యం సిద్ధాంతాన్ని, ఆచారాన్ని తెలుసుకొనగోరే వారందరికీ చాలా విలువైనది.

ISBN 81-237-3011-0

**3. టోటో చాన్**

TOTTO CHAN

*టెట్సుకో కొరియనాగి*

అనువాదం : వాసిరెడ్డి సీతాదేవి (2023) పు. 154 ₹ 145.00

‘ఇప్పుడు నువ్వు ఈ స్కూలు విద్యార్థినివి’ అన్నాడు హెడ్ మాస్టర్ టోటోచాన్‌ని. ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు ఆ చిన్నారికి. ఎప్పుడెప్పుడు తెల్లవారుతుందా అని ఎదురు చూసింది ఆ అమ్మాయి. అంతకు ముందెప్పుడూ అలా ఎదురు చూడలేదు. చిన్నారి టోటోచాన్‌కి ఆ టోమో స్కూలు చాలా బాగా నచ్చింది. ఆ స్కూలు వాతావరణం అంటే ఆ స్కూలు పిల్లలందరికి మహా ఇష్టం. పిల్లల దుస్తుల మీద, పాఠాల మీద కాక, వారి భోజనాల మీదనే ఎక్కువ శ్రద్ధ చూపించే ఆ హెడ్ మాస్టరంటే వాళ్ళకి మరీ ఇష్టం. ఇదంతా స్నేహశీలి, కల్పనా చతురుడు అయిన హెడ్ మాస్టర్ వల్లనే సాధ్యపడింది. జపాన్‌లో లోకప్రియత్వాన్ని చూరగొన్నది.

ISBN 978-93-5491-3030-1

**4. మానవాధికారాలు: ఒక ఆధార గ్రంథము**

HUMAN RIGHTS: A Source Book

*సంకలనం, సంపాదకత్వం: అర్జున్‌దేవ్, ఇందిరా అర్జున్ దేవ్, సుప్తాదాస్.*

అనువాదం : డా. జె. భాగ్యలక్ష్మి (2005) పు..198 ₹ 70.00

మానవాధికారాలు సార్వజనీనమన్నది నేటి చరిత్ర స్వభావాన్ని ప్రతిఫలింప జేస్తుంది. ‘నేటి ప్రపంచ సమాజంలో అందరూ తప్పనిసరిగా భాగస్తులే’ అనే నేటి ప్రపంచ చరిత్ర లక్షణాలు సూచిస్తున్నాయి. మానవులు అందరూ సమానంగా సృష్టింపబడ్డారు. సామాజిక చేతన ప్రజాస్వామ్యం విలువలు పెంపొదించటం, సామాజిక న్యాయానికి దేశ సమైఖ్యత వివిధ సంస్కృతులను ఏకంచేసే సూత్రాలు కలిగిఉండడం ద్వారానే సాధ్యమవుతుంది. “అన్ని మానవాధికారాలు, అభిన్నము, సార్వజనీనము, పరస్పరరాశ్రితము, పరస్పర సంబంధము కలవి” అనే వియోన్నా ప్రకటనను ఆ సమావేశంలో పాల్గొన్న 171 దేశాల ప్రతినిధులు అందరూ ఆమోదించారు. మానవ హక్కుల ప్రముఖ సత్యాలు, వాటికి సంబంధించిన నేటి సమస్యలు, తర్కాల గురించి తెలియజేప్పే ఒక ఆధార గ్రంథం ఇది.

ISBN 81-237-4371-4

**5. స్వామి వివేకానంద: యువతకు చైతన్య స్ఫూర్తి**

SWAMY VIVEKANANDA : The Eternal Inspiration for the Youth

సందీపన్ సేన్

అనువాదం: గొల్లపూడి కృష్ణకుమారి (2024) పు.66 ₹ 90.00

ఒక అసాధారణమైన, నిత్యనూతనమైన మనిషి జీవనగమనపు సంక్షిప్త కథనం ఇది. కాని స్వామి వివేకానంద గురించి, వారి భావాల గురించి తెలుసుకోవడంలో ఒక ప్రమాదముంది. ఆయన తాత్వికతను మరింత సన్నిహితంగా తెలుసుకుంటే

మిగిలేవి రెండు అవకాశాలే. మొదటిది అతని భావాలను అంగీకరించడం, రెండవది వాటిని తృణీకరించి వాటికన్నీ బలమైన వాటిని ప్రతిపాదించడం. స్వామి వివేకానంద భావాలు సూటిగా, పదునైనవని తెలిపే పుస్తకం ఇది.

ISBN 978-81-237-9083-1

**6. తెరిచిన పుస్తకం**

MAIN KAUN HOON....?

*జీలానీ బానూ*

అనువాదం : మెహక్ హైదరాబాదీ (2024) పు 92 ₹ 105.00

జీలానీ బానూ ఉర్దూ కాల్పానిక సాహిత్యంలో ప్రముఖ రచయిత్రి. తన కథలు, నవలల్లో సమాజాన్ని సమగ్రంగా చిత్రించిన వీరు తన జీవితంలో ఎదురైన అనుభవాలనూ, ప్రత్యక్షంగా చూసిన సంఘటనలనూ ఈ పుస్తకంలో వివరించారు. ప్రత్యేకించి యువ పాఠకుల కోసం ఈ పుస్తకాన్ని రాశారు. ఒక రకంగా ఇది జీలానీ బానో ఆత్మకథ అయినప్పటికీ, మరో రకంగా ఎనమిది పదుల హైదరాబాద్ కథ. నలభయ్యవ దశకం తరువాత హైదరాబాద్ సాహిత్యం, జీవితం, ఉద్యమం, సంస్కృతి వంటివాటికి అద్దం పడుతుందీ పుస్తకం. మెహక్ హైదరాబాదీగా ప్రసిద్ధులైన పి.వి. సూర్యనారాయణమూర్తి దీనిని తెలుగులోకి అనువదించారు.

ISBN 978-81-237-9764-9

**7. నా బాల్యం–నేను ఎదిగిన వైనం**

NAA BAALYAM, NENU YEDIGINA VAINAM

అబ్బూరి ఛాయాదేవి (2024) పు.80 ₹ 110.00

ప్రముఖ రచయిత్రి, సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత అబ్బూరి ఛాయాదేవి బాల్యం నుండి తాను ఎదిగిన క్రమాన్ని చెప్పిన పుస్తకమిది. ఆనాటి తన బాల్యం, చదువు, కుటుంబ నేపథ్యం, సంప్రదాయాల వంటి వాటితో పాటు నలభై యాభయ్యవ దశకంలో ఆడపిల్లల పరిస్థితులన్నపు కూడా యిందులో తన నేపథ్యంగా చెప్పారు. ఆంధ్ర ప్రాంతంతో పాటు ఆనాటి హైదరాబాద్ మరియు ఢిల్లీ సాహిత్య సాంస్కృతిక విషయాలను కూడా ఈ పుస్తకం చర్చించింది.

ISBN 978-93-5491-264-1

**8. ఎగ్జామ్ వారియర్స్**

EXAM WARRIORS

*నరేంద్ర మోదీ*

అనువాదం : స్వాతి శ్రీపాద (2023) పు.262 ₹ 150.00

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రచించిన ఎగ్జామ్ వారియర్స్ సవిస్తారమైన గ్రంథం. ఇది కేవలం విద్యార్థులకే కాదు తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు కూడా ప్రోత్సాహాన్నిచ్చే పుస్తకం. ఉదాహరణలతో, చిత్రాలతో, కృత్యాలు మరియు సూచనలతో, యోగాసనాలతో సమ్మిళితమై సరదాగా సంభాషించినట్టుగా ఉన్న ఈ పుస్తకం పరీక్షల సమయంలో, జీవితంలో ఎదుర్కునే అనేక విషయాల పట్ల ఉత్తమ నేస్తం. బోధనలా కాకుండా వాస్తవికంగా ఆలోచనలు రేకెత్తిస్తూ పోయే ఈ పుస్తకం ప్రపంచ యువతకు, భారత యువతకు అందుబాటులో ఉన్న చక్కని మార్గదర్శి. దీనిని రచయిత్రి, అనువాదకులు స్వాతి శ్రీపాద అనువాదం చేశారు.

ISBN 978-93-5491-823-0

**9. మనసులో మాట, స్ఫూర్తిదాయక వెలుగు బాట: మన్‌కీ బాత్ @ 100**

IGNITING COLLECTIVE GOODNESS: Maannki Baat @ 100

*అనువాదం: డా. రాయారావు సూర్యప్రకాశరావు* (2024) పు. 408 ₹ 560.00

ప్రముఖ రచయిత్రి, సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత అబ్బూరి ఛాయాదేవి బాల్యం నుండి తాను ఎదిగిన క్రమాన్ని చెప్పిన పుస్తకమిది. ఆనాటి తన బాల్యం, చదువు, కుటుంబ నేపథ్యం, సంప్రదాయాల వంటి వాటితో పాటు నలభై యాభయ్యవ దశకంలో ఆడపిల్లల పరిస్థితులన్నెపు కూడా యిందులో తన నేపథ్యంగా చెప్పారు. ఆంధ్ర ప్రాంతంతో పాటు ఆనాటి హైదరాబాద్ మరియు ఢిల్లీ సాహిత్య సాంస్కృతిక విషయాలను కూడా ఈ పుస్తకం చర్చించింది.

ISBN 978-93-5491-264-1

## లోకోపయోగ విజ్ఞానమాల
## (Popular Science)

**1. మీరు మీ ఆరోగ్యము**

YOU AND YOUR HEALTH

*వి.ఎస్. భావే మొ॥ వారు* (సంపాదక వర్గం)

అనువాదం : గాలి బాల సుందరరావు (2004) పు. 488 ₹ 105.00

సామాన్య ప్రజానీకానికి ఉపకరించే రీతిలో ఆరోగ్యాన్ని గురించి సవివరంగా చెప్పే గ్రంథము. ప్రధానంగా సామాన్య ప్రజలకు ఉద్దేశింపబడినా ఆరోగ్య రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరు చదవదగిన పుస్తకం.

ISBN 81-237-1353-3

**2. సాగర శాస్త్రము**

SCIENCE OF THE OCEANS

*ఎ. ఎన్.పి. ఉమ్మర్ కుట్టి*

అనువాదం : బూదరాజు రాధాకృష్ణ (1996) పు.120 ₹ 50.00

అనాది నుంచి మానవులకు సముద్ర పరిచయం ఏర్పడినా, సముద్రం నేటికీ అజ్ఞాతమైందిగా నిలిచిఉంది. మానవుని ఎన్నో ఆక్రమణల తరువాత కూడా మహాసముద్రాలు ఇంకా రహస్యంగానూ, భయాన్ని కలిగించేవిగానూ ఉన్నాయి. సాగర శాస్త్రం గురించిన సామాన్య విషయాలను తెలుపుతూ మన దేశం చుట్టూ ఉన్న సముద్రజలాల్లోని నిధుల గురించి, ప్రజలు సమృద్ధి కోసం వాటిని ఎలా ఉపయోగించుకోవాలో తెలియ జేస్తుంది.

**3. మూర్ఛవ్యాధి**

EPILEPSY

*ఎం.సి. మహేశ్వరి*

అనువాదం : జి. సమరం (2024) పు.88 ₹ 130.00

నేటి ప్రపంచంలో నాడి మండల వ్యాధుల్లో మూర్ఛవ్యాధి అతి ప్రధాన సమస్యగా ఉంది. మూర్ఛవ్యాధికి సంబంధించిన మూఢనమ్మకాలు, దురభిప్రాయాలు, పొరపాటు భావాలు–పట్టణ, గ్రామీణ ప్రజలలోనూ ఒకే రకంగా ఉన్నాయి. ఆరోగ్యానికి హాని కలిగించే సాంఘిక దురభిప్రాయాలు ప్రజల్లో తొలగి పోవడానికి, విజ్ఞానం, రోగ నిర్ధారణ, చికిత్స సమాచారం ఈ పుస్తకంలో చర్చించబడింది.

ISBN 81-237-1910-8

**4. రోబోట్స్–రొబొటిక్స్**

ROBOTS AND ROBOTICS

*ఎం.ఆర్. చిదంబర*

అనువాదం : ఎమ్. సూర్యమోహనరావు (2024) పు.72 ₹ 115.00

ప్రాచీనకాలం నుండి మానవుడు తాను చెప్పిన పనులన్నీ చేయగలిగే మహా బలవంతమైన యంత్ర బానిసలుంటే ఎంత బాగుండునో అని కలలు కనేవాడు. కొందరు మేధావులు అటువంటి వాటిని నిర్మించారు. ఈ యంత్రానికి రొబొటు అని పేరు పెట్టారు. రోబోట్లూ, వాటిలోని రకాలూ, అవి పని చేసే తీరూ, మానవాభ్యుదయ వికాసంలో వాటిపాత్ర ఇందులో వివరించబడ్డాయి.

ISBN 81-237-1909-2

**5. కొన్ని సామాన్య వ్యాధులు**

SOME COMMON ELIMENTS

*అనిల్ అగర్వాల్*

అనువాదం : జమ్మి కోనేటిరావు (2024) పు. 130 ₹ 160.00

జలుబు, విరోచనాలు, మలబద్ధకం, ఎలర్జీ లాంటివి మనందరికి ఎప్పుడో ఒకప్పుడు వచ్చే ఉంటాయి. వాటి బాధను మనం ఊహించే ఉంటాము. అయినా మనకి వీటి గురించిన వివరాలు బాగా తెలియవు. తెలిసికోవాలని మాత్రం ఉంటుంది. ఆ జబ్బులను గురించి మనకి వివరంగా చెప్పడానికి డాక్టర్లకు మాత్రం తీరుబడి ఎక్కడుంది. ఎలా అడుగుతాం? ఈ పుస్తకంలోని వివరణలు చదివితే తెలుస్తుంది అవెంత ఆశ్చర్య కరమైనవో, ఎంత ఆసక్తి కరమైనవో.

ISBN 81-237-3251-0

**6. దేవుళ్ళు, దయ్యాలు విజ్ఞానశాస్త్రం**

ANGELS, DEVIL AND SCIENCE

*పుష్పా ఎం. భార్గవ, చందనా చక్రవర్తి*

అనువాదం : ఆర్వీ రామారావ్ (2023) పు. 282 ₹ 120.00

శాస్త్ర,సాంకేతిక రంగాల్లో అత్యంత అభివృద్ధి చెందిన పది దేశాల్లో భారత్ ఉంది. ఆసక్తికర విషయం ఏమిటంటే పౌరులు శాస్త్రీయస్ఫూర్తి పెంపొందించాలన్న అంశాన్ని రాజ్యాంగంలో చేర్చిన దేశంభారత్ ఒక్కటే. ఆధునిక విజ్ఞానశాస్త్రం అభివృద్ధి చెందుతున్న తీరును, శాస్త్రీయ స్ఫూర్తి కొరవడుతున్న అంశాన్ని పోల్చిచూపి అనేక మూఢ విశ్వాసాలు అశాస్త్రీయమైనవని చెప్పే ప్రయత్నం చేశారు. సమాజంలో శాస్త్రీయ స్ఫూర్తి ప్రాముఖ్యాన్ని, సామాజిక, ఆర్థిక అభివృద్ధి,శాస్త్ర, సాంకేతిక అభివృద్ధిలో అది నిర్వర్తించే పాత్రను ఇందులో చర్చించారు.

ISBN 978-81-237-6528-0

**7. భారతదేశంలో డైనోసార్లు**

DINOSAURS OF INDIA

అశోక్ సాహ్ని

అనువాదం : సి.వి.ఆర్.కె. ప్రసాద్ (2024) పు. 116 ₹ 170.00

ఈ పుస్తకం మనలో చాలా మందికి ఏ మాత్రం తెలిసే అవకాశం లేని భారతదేశంలోని డైనోసార్‌లను గురించి పరిచయం చేస్తుంది. భారతదేశంలో డైనోసార్ల పరిశోధన 1828లో విలియమ్ స్లీమాన్ అనే యువ ఆర్మీ అధికారి జబల్‌పూర్ కంటోన్మెంట్‌లోని బారాసింహ హిల్స్‌లో పెద్ద పెద్ద ఎముకలు, రాయిలా మారిన

కలపను కనిపెట్టడంతో మొదలైంది. అప్పటి నుండి అనేక చిన్నా, పెద్ద డైనోసార్లను భారతదేశంలోని చాలా రాష్ట్రాల నుండి శాస్త్రీయంగా సేకరించడం ప్రారంభమైంది.

ISBN 978-81-237-9696-3

**8. మన జీవితాలను మార్చిన ఆవిష్కర్తలు**

INVENTORS WHO REVOLUTIONISED OUR LIVES

కె.వి. గోపాలకృష్ణన్

అనువాదం : కె.బి. గోపాలం (2024) పు. 230 ₹ 230.00

ఈ పుస్తకంలో తమ పరిశోధనలకు గుర్తింపువివ్వడానికి ముందు గమ్యంపట్ల తీవ్రమైన పట్టుదల, కష్టించి పనిచేసే శక్తి అలాగే తమ శక్తిపాటవాల పట్ల అత్యున్నత విశ్వాసం ప్రకటించిన కొందరు గొప్ప అవిష్కర్తల జీవిత విశేషాలు వివరింపబడ్డాయి. ఈ అగ్రగాముల కృషి కారణంగా మానవాళి చెప్పలేనంత లాభం పొందింది. వీరిలో కొందరు లెక్కలేని అవరోధాలు, కష్టాలు, నిరుత్సాహాన్ని ఎదుర్కొని విజయాలు సాధించారు. వారి జీవిత విశేషాలు ఇందులో ఉన్నాయి.

ISBN 978-81-237-9678-9

## లోకోపయోగ సమాజ విజ్ఞానమాల
## (Popular Social Science)

**1. గౌరవప్రదమైన అభివృద్ధి**

DEVELOPMENT WITH DIGNITY

*అమిత్ బాధురి*

అనువాదం : ఆర్వీ రామారావ్ (2006) పు. 105 ₹ 45.00

స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు అయినప్పటికీ భారత ప్రజానికంలో అధిక సంఖ్యాకులు దుర్భర దారిద్ర్యంలో ఉన్నారు. సరళీకరణ, రాజ్యవ్యవస్థ, నిరంతరం తన బాధ్యతల నుంచి వైదొలగడమే ఈ సమస్యకు సమాధానమా? భారత సైద్ధాంతిక ఆర్థికశాస్త్ర నిపుణుల్లో అగ్రగణ్యుడైన రచయిత అనుసరించాల్సిన మార్గం ఇది కాదని గట్టిగా వాదిస్తున్నారు. ఆర్థికశాస్త్ర నిపుణుల్లో ప్రచులితంగా కనిపించే సాంప్రదాయిక ఆర్థిక ప్రతివాదనల్ని పటాపంచలు చేస్తూ, పౌరులందరికి గౌరవ ప్రదమైన సంపూర్ణ ఉపాధి కల్పించడం ఎలా సాధ్యమో ఇది రుజువు చేస్తుంది.

ISBN 81-237-4726-2

**2. ఉపాధి గ్యారంటీ చట్టం – ఒక ప్రవేశిక**

EMPLOYMENT GUARANTEE ACT: A PRIMER

*నిఖిల్ డే, జీన్ డ్రేజ్, రీతికా ఖేరా*

అనువాదం : బి.బి.జి. తిలక్ (2007) పు.46 ₹ 12.00

జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం 2005 ఎటువంటి చట్టం అంటే అర్హులైన వయోజనులెవరైనా కనీస భృతికి అశిక్షిత శారీరిక శ్రమ చేసేందుకు తయారుగా ఉండి దరఖాస్తు చేసుకొన్న 15 రోజులలోగా ప్రజా సంబంధిత పనుల్లో ఉపాధి పొందే హక్కు కలదు. దరఖాస్తుదారునికి సంవత్సరానికి వంద రోజులు పనిని కల్పించడం ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ISBN 978-81-237-5019-4

**3. భారతదేశ విభజన**

THE PARTITION OF INDIA

*అనితా ఇందర్ సింగ్*

అనువాదం : తెలకపల్లి రవి (2008) పు.107 ₹ 45.00

భారతదేశ విభజన సమస్యను అంతర్జాతీయ కోణంలో విశ్లేషించి, ప్రపంచంలోనే వివిధ భాగాలలో రాజ్యానికి, మతానికి, ఉపజాతులకు లేదా సాంస్కృతిక విభజనలకు సంబంధించిన కారణాలు దేశాల విభజనకు దారితీసిన తీరును వివరిస్తుంది. ప్రపంచ చరిత్రలో అత్యంత సంచలనాత్మక సంఘటనలో భారతదేశ విభజన ఒకటి. బ్రిటీష్ వలస వ్యవస్థకు భరత వాక్యం పలికిన ప్రధాన పరిణామాల్లో 1947 ఆగష్టులో భారత, పాకిస్తాన్‌లకు అధికార బదలాయింపు మొట్టమొదటిది. పైకి మతం ప్రాతిపదికగా కనిపిస్తున్నా వాస్తవంలో బ్రిటీష్ వారి ప్రయోజనాలు భారతీయ రాజకీయ పార్టీల మధ్య తేడాలు కలగలిసి పోయి బ్రిటీష్ ఇండియా విభజనకు దారి తీసిన తీరును కళ్ళకు కడుతుంది.

ISBN 978-81-237-5220-4

**4. మతతత్వ సమస్య**

THE COMMUNAL PROBLEM

*Report of Kanpur Riots Enquiry Committee*

*కాన్పూర్ మతకలహాల విచారణ కమిటి నివేదిక*

అనువాదం : ఆర్వీ రామారావ్ (2008) పు.244 ₹ 70.00

కాన్పూర్ మత కలహాల విచారణ కమిటీ నివేదికను 1933లో ప్రచురించగానే వలసవాద ప్రభుత్వం తక్షణం నిషేధించింది. 1931లో కాన్పూర్‌లో చెలరేగిన

హింసాత్మకమైన మతకహాలపై విచారణ జరపడానికి భారత జాతీయ కాంగ్రెస్ ఆరుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి ఆధునిక భారతదేశంలో మత కలహాల పుట్టుక, విస్తరణ, వాటిని ఎదర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యలపై లోతైన విశ్లేషణతో కూడిన ఒక నివేదికను రూపొందించింది. ఈ నివేదికను ఏడు దశాబ్దాల తర్వాత కూడా ఇప్పుడు ముద్రించినా విస్తృత పఠనాసక్తిని కలిగిస్తుంది. అప్పుడూ, ఇప్పుడూ ఈ నివేదికకు అంతే విలువ ఉంది.

ISBN 978-81-237-5239-6

**5. ఆంధ్రప్రదేశ్‌లో విముక్త జాతులు**

DENOTIFIED TRIBES IN ANDHRA PRADESH

*వకుళాభరణం లలిత* (2009) పు. 190 ₹ 120.00

ప్రపంచంలో మొత్తం ఒక జాతిని 'దొంగలు'గా ముద్రవేసిన దృష్టాంతం ఎక్కడా ఉండి ఉండదు, ఒక్క భారత దేశం తప్ప. మనిషి దొంగగా మారడానికి కారణాలు అన్వేషిస్తే, అవే కారణాలు, పరిష్కార మార్గాలను సూచిస్తాయి. అమాయకులు, అజ్ఞానులను, అవినీతిపరులు, స్వార్థపరులు తమ స్వప్రయోజ నాలకు వాడుకుని వారిని 'దొంగలు'గా ముద్రవేశారు. అంధ్రప్రదేశ్‌లోని నేరస్తుల పునరావాస కేంద్రాలయిన స్టూవర్టుపురం, సీతానగరం, కప్పరాళ్ల తిప్ప, సిద్ధాపురం, భూమన్న గడ్డ, లింగాల, చితల్దేవి మొదలైన సెటిల్మెంటుల్లోని విముక్త జాతులను (మాజీ నేరస్తులను) గురించి, వారి వారి జీవన విధానం, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ఈ గ్రంథం సమగ్రంగా వివరిస్తుంది.

ISBN 978-81-237-5537-3

**6. ప్రపంచీకరణ–అభివృద్ధి**

GLOBALISATION AND DEVELOPMENT

*సునందా సేన్*

అనువాదం : ఆర్వీ రామారావ్ (2024) పు. 120 ₹ 100.00

ఈ గ్రంథం మనకు అనుభవంలోనికి వస్తున్న అభివృద్ధిలేని ఎదుగుదల క్రమాన్ని ఎత్తి చూపుతుంది. ప్రపంచీకరణలో సరళీకృత మార్కెట్లు, సామర్థ్యం వల్ల ఎదుగుదల సాధిస్తాయనీ, ఆ ఎదుగుదల ప్రజానుకూల అభివృద్ధికి దోహదం చేస్తుందన్న సిద్ధాంతాలను ఈ గ్రంథం నిరాకరిస్తుంది. అట్టడుగు నుంచి నియంత్రించే ప్రపంచీకరణ ఉండాలని వాదిస్తారు గ్రంథకర్త. దీనిని, రచయిత అనువాదకులు ఆర్వీ రామారావ్ తెలుగు చేశారు.

ISBN 978-81-237-6246-3

**8. భారతదేశ రైతాంగ స్థితిగతులు**

CONDITION OF INDIAN PEASANTRY

*జి.ఎస్. భల్లా*

అనువాదం : ఆర్వియార్ (2011) పు.190 ₹ 65.00

భారత ప్రభుత్వ గణాంక, ప్రణాళిక అమలు మంత్రిత్వశాఖ జాతీయ నమూనా సర్వే సంస్థ విభాగం రైతుల స్థితిగతుల అంచనా సర్వేని 2003లో నిర్వహించింది. వ్యవసాయ రంగంలో స్థితిగతులు ఎంత ఆందోళన కలిగించేలా వున్నాయో ఈ సర్వే కళ్ళకు కట్టినట్టు వెల్లడించింది. రైతులకి తమ వృత్తి సంతృప్తికరంగా లేదు. వాళ్ళ భవిష్యత్ వ్యవహారాల గురించి వాళ్ళకి అసలు ఏమీ తెలియదు. పరపతి సంఘాలు, అసంఖ్యాక ప్రభుత్వ సంస్థలు వ్యవసాయ రంగంలో తమ విధుల్ని నిర్వర్తించడంలో దారుణంగా విఫలమయ్యాయి. చాలా రైతు కుటుంబాల జీవన ప్రమాణాలు దిగజారుడుగా వున్నాయి. వీటన్నిటినీ ఇందులో పొందుపరిచిన సర్వే ఫలితాలు వెల్లడిస్తాయి.

ISBN 978-81-237-6342-2

## జాతీయ జీవిత చరిత్ర
## (National Biography)

**1. శ్రీ అరవిందులు**

ARABINDO

*నవజాత*

అనువాదం : జె. మంగమ్మ పు.138 ₹ 8.50

భారత స్వాతంత్ర్య కోసం పోరాడిన గొప్ప జాతీయవాది శ్రీ అరవిందులు, ప్రఖ్యాత రచయితగా, కవిగా, యోగిగా ఆయన పేరు పొందారు.

**2. అశుతోష్ ముఖర్జీ**

ASHOTOSH MUKHERJEE

*ఎ.పి. దాసు గుప్త*

అనువాదం : బమిడిపాటి రామగోపాలం (1987) పు.112 ₹ 8.50

బెంగాల్ పులిగా ప్రసిద్ధి చెందాడు ఆశుతోష్. దేశభక్తుడు, ఆధ్యాత్మికవాది, కార్యవాది, స్వాప్నికుడు ఆయన ఇతని జీవితాన్ని వివిధ కోణాల నుండి వర్ణిస్తుంది.

**3. హరినారాయణ్ ఆప్టే**

HARINARAYAN APTE

*ఎం. కరందికర్*

అనువాదం : ఎమ్. నాగభూషణ శర్మ పు. 110 ₹ 12.25

మధ్య తరగతి జీవితాలనీ, వారి సమస్యలనీ, హృద్యంగా వర్ణించిన గొప్ప మరాఠీ నవలా సాహిత్యవేత్త జీవిత చరిత్ర.

**4. హర్షుడు**

HARSHA

*వి.డి. గంగల్*

అనువాదం : రాఘవరావు (2017) పు. 110 ₹ 85.00

హర్షుడు భరతమాత మేటి పుత్రులలో నొకడైన చక్రవర్తి. భారతదేశ చరిత్రలో హర్షుని పేరు మిక్కిలి ప్రసిద్ధి కెక్కింది. శాంతి, యుద్ధం– ఈ రెండు రంగాల్లోనూ సరిసమానమైన కీర్తిని గడించాడు. అతడొక మహా చక్రవర్తి, ధీర వీర సైన్యాధిపతి, సాహిత్య కళాభిమాని, నాటక కర్త, మహనీయ గుణ సంపన్నుడు; ఆకర్షనీయమైన వ్యక్తి. హర్షునితో పాటుగా నీతి, శృంగార, వైరాగ్య శతకముల రచయిత, సుప్రసిద్ధ సంస్కృత కవి భర్తృహరి జీవితాన్ని ఇందులో విశదంగా చిత్రించారు.

ISBN 978-81-237-5923-4

**5. రాణీ లక్ష్మీబాయి**

RANI LAXMIBAI

*బృందావన్ లాల్ వర్మ*

అనువాదం : శ్రీ సరస్వతీ శర్మ (1992) పు. 140 ₹ 13.50

1857 సంవత్సరంలో జరిగిన తొలి స్వాతంత్ర్య పోరాటంలో ఉజ్జ్వల రత్నంగా భాసించిన ఝాన్సీరాణి లక్ష్మీబాయి సాహసగాథ యిది. ఎంతో వీరోచితంగా పోరాడిన యుద్ధ వివరాలు, ఆమె చరిత్ర యిందులో వర్ణించబడ్డాయి.

**6. రామానుజాచార్య**

RAMANUJA CHARYA

*ఆర్. పార్థసారథి*

అనువాదం : జమదగ్ని పు. 98 ₹ 70.00

శ్రీ రామానుజాచార్యులు సాధుశ్రేష్ఠులూ, మహోపదేశకులు. వీరు మన దేశంలో వచ్చిన మత విషయిక, సంఘ సంస్కార విషయక విప్లవంలో ప్రముఖ పాత్ర

వహించారు. వీరి వల్లనే మతం జన సామాన్యానికి అందుబాటులోనికి వచ్చింది. రామానుజులు విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని బోధించారు. భక్తికి అత్యంత ప్రాముఖ్యం ఇచ్చే నవీన వైష్ణవాన్ని స్థాపించారు. ఇందువల్లనే ఆయన తన తరువాత వచ్చిన వల్లభాచార్యులు, ఏక్‌నాథ్, రామదాసు, తుకారాం, జయదేవుడు, చైతన్య ప్రభువు మున్నగు హిందూ సంస్కారులకు మార్గదర్శకులనిపిస్తారు.

ISBN 978–81–237–5921–0

**7. టి. ప్రకాశం**

T. PRAKASHAM

పి. రాజేశ్వరరావు

అనువాదం : ఎస్.ఆర్. చందూర్ (2023) పు. 70 ₹ 90.00

ఆంధ్రకేసరిగా ప్రసిద్ధి చెందిన టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాస్ ప్రెసిడెన్సీలో ముఖ్యమంత్రిగా ఉన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రలుగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి. ఆయన జీవితం, భారత స్వాతంత్ర్య సమరంలో వారి పాత్ర, వీరోచిత పోరాటం, త్యాగాలను విపులంగా వివరించే పుస్తకం. ప్రకాశంగారి అపూర్వ జీవిత కథ ఈ పుస్తకం.

ISBN 978-81-237-9567-6

**8. సర్దార్ వల్లభభాయి పటేల్**

SARDAR VALLABHBAI PATEL

విష్ణు ప్రభాకర్

అనువాదం : చలసాని ప్రసాద్‌రావు (1991) పు.102 ₹ 14.00

సర్దార్ వల్లభాయి పటేల్ స్వాతంత్ర్య పోరాటంలో ఉక్కు మనిషి అని పేరు పొందారు. అయిదు వందలకు పైగా స్వతంత్ర సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన మేధావి. ఆయన జీవితంలో కొన్ని ముఖ్య సంఘటనలను గురించి ఇందులో వివరించబడ్డాయి.

**9. అహల్యాబాయి**

AHALYA BAI

హీరాలాల్ శర్మ

అనువాదం : వేమూరి రాధాకృష్ణమూర్తి (2023) పు. 116 ₹ 100.00

అహల్యాబాయి అలౌకిక గుణాలు, అసాధరణ వీరత్వం యొక్క వివరాలు, ఆమె చేసిన మహాకార్యాలు,ఆమె వ్యక్తిత్వము ఈ గ్రంథంలో సాక్షాత్కరించ బడినాయి.

ISBN 978-81-237-5922-7

**10. చంద్రగుప్త మౌర్యుడు**

CHANDRAGUPTA MAURYA

*లల్లన్‌జీ గోపాల్*

అనువాదం : వేమూరి ఆంజనేయ శర్మ పు.65 ₹ 8.00

చంద్రగుప్త మౌర్యుడు ఒక మహా వ్యక్తి. ఆయన ఎక్కువ భారత భూభాగాన్నిఒక్క పరిపాలన క్రింద తీసుకొని వచ్చాడు. ఆయన జీవిత చరిత్ర ఇది.

**11. మోతిలాల్ ఘోష్**

MOTILAL GOSH

*ఎస్.ఎల్. ఘోష్*

అనువాదం : పి. సుబ్రహ్మణ్య శర్మ పు.130 ₹ 37.00

నేషనలిస్టు దృక్పథంతో స్వేచ్ఛాయుతమైన పత్రికా రచనకు శ్రీకారం చుట్టి స్వతంత్ర్య భారతం ఆవిర్భావానికి కృషి చేసిన వారిలో మోతిలాల్ ఘోష్ ఒకరు. వీరి ద్వారా స్వేఛ్ఛాయుతమైన భారతీయ జర్నలిజానికి పునాదులు ఏర్పడ్డాయి.

ISBN 81-237-0642-3

**12. ఎమ్.ఎన్. రాయ్**

M.N.ROY

*వి.బి.కార్నిక్*

అనువాదం : ఎన్. ఇన్నయ్య (1992) పు.126 ₹ 9.00

నవ్యమానవ వాదమనే రాజకీయ ఉద్యమాన్ని స్థాపించిన విశిష్ట వ్యక్తి జీవిత చరిత్ర యిది. ఉగ్ర జాతీయ వాదిగా బ్రిటిష్ పాలనపై సాయుధ తిరుగుబాట చేసిన మహావ్యక్తి.

**13. చైతన్య**

CHAITANYA

*దిలీప్‌కుమార్ ముఖర్జీ*

అనువాదం : ఎమ్. హనుమచ్ఛాస్త్రి (1993) పు.116 ₹ 30.00

దేశంలో చింతనశక్తి, సంస్కృతి సన్నగిల్లి ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోయిన సమయంలో ఉద్భవించాడు చైతన్య. వైష్ణవ భక్తిమార్గాన్ని ఉత్తేజ పరచి అసంఖ్యాక ప్రజలలో ఆధ్యాత్మిక జాగృతి కలిగించి మానవతా ధర్మాన్ని ఎత్తిచూపిన చైతన్య జీవిత చరిత్ర యిది.

ISBN 81-237-0440-2

**14. డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్**

DR. BABASAHEB AMBEDKAR

*వసంతమూన్*

అనువాదం : చాగంటి తులసి (2010) పు.268 ₹ 60.00

ప్రజలు భారత రాజ్యాంగ రచయిత డా. బాబా సాహేబ్ అంబేద్కరును దళిత నాయకుడుగా తమ హృదయాలలో ప్రతిష్ఠించుకున్నారు. అయితే ఆయన కేవలం దళిత నాయకుడే కాదు. ఆయన ఒక జాతీయ వ్యక్తి. యావత్తు దేశపు సందర్భం లోనూ, భారత దేశ చరిత్ర సందర్భంలోనూ, సమాజం గురించి ఒక మహత్తరమైన ఆలోచనను ప్రసాదించిన మహాపురుషుడు. అంబేద్కర్ విద్వాంసుడు. రచయిత, న్యాయవేత్త, రాజనీతి పారంగతుడు, సంఘసంస్కర్త, విద్యావేత్త, గొప్ప సంఘ సంస్కర్త జీవిత చరిత్ర ఈ చక్కని పుస్తకం.

ISBN 978-81-237-1313-7

**15. దుర్గాభాయి దేశ్‌ముఖ్**

DURGABAI DESHMUKH

*వకుళాభరణం లలిత–రామకృష్ణ* (2010) పు. 102 ₹ 80.00

స్వాతంత్ర్య పోరాటంలో వీర సైనికురాలు, పేరెన్నికగన్న న్యాయవాది, సాంఘిక దురాచారాలకు బలైన వేలాది స్త్రీల కోసం పోరాడిన నవ దుర్గాబాయి చాలా ప్రజ్ఞావంతురాలు. తెలుగునాట స్త్రీ, శిశు సంక్షేమానికి అపూర్వ సేవ చేసి,సామాజిక సేవారంగంలో ఆంధ్ర మహిళా సభ పేరును సువర్ణాక్షరాలతో లిఖింపజేసిన సంఘసేవకురాలి జీవిత చరిత్ర.

ISBN 978-81-237-5919-7

**16. రామలింగ**

RAMALINGA

*పురును బాలకృష్ణన్*

అనువాదం : వి.పురుషోత్తమ్ (1993) పు.100 ₹ 27.00

కవి, ప్రవక్త ఆయన రామలింగ జీవితం అనేక కథలతో కూడకుని ఉంది. ఈ కథలు ప్రజల్ని ఎంతగానో ప్రభావితం చేశాయి. నగ్నసత్యం కన్న అధిక ప్రభావం గల ఈ కథలు రామలింగ జీవితపు లోతుల్ని వెలికి చూపుతాయి.

ISBN 81-237-0441-0

**17. సి. వై. చింతామణి**

C.Y. CHINTAMANI

*రవీంద్రనాథ్ వర్మ*
అనువాదం : బి.ఎస్.ఆర్. కృష్ణ (1998) పు.100 ₹ 23.00
చింతామణి పేరు వినగానే మన జర్నలిజంలోనూ, రాజకీయ రంగంలోనూ ఒక కొత్త అధ్యాయం కనిపిస్తుంది. జీవితాంతం జర్నలిజానికి, రాజకీయ రంగానికి మనస్ఫూర్తిగా, దోషరహితంగా సేవ చేసిన మహనీయుడు. అకళంక దేశభక్తుడు, మానవతావాది, జాతీయవాది. మాతృదేశానికి మనసా, వాచా, కర్మణా అంకితమై సేవచేసిన నిస్వార్థ సేవాతత్పరుని జీవిత చరిత్ర ఇది.

ISBN 81-237-1003-8

**18. సానే గురూజీ**

SANE GURUJI

*యదునాథ్ దత్తే*
అనువాదం : అనిల్ ఎక్బోటే (1995) పు.102 ₹ 26.00
ఆధునిక మహారాష్ట్ర రాష్ట్రంలోని వేళ్ళ మీద లెక్కించదగ్గ మహాపురుషులలో సానే గురూజీ ఒకరు. పేరు ప్రఖ్యాతిగాంచిన రచయితగా ఆయన సుపరిచితులు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన దేశాభిమాని, నిరాశావాదులై మంచి చెడు తెలియక కొట్టుమిట్టాడుతున్న వారికి సానే గురూజీ జీవిత చరిత్ర ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని, మార్గాన్ని చూపుతుంది.

ISBN 81-237-1260-4B

**19. అల్లూరి సీతారామరాజు**

ALLURI SEETARAMARAJU

*మాదల వీరభద్రరావు* (2024) పు.104 ₹ 200.00
స్వాతంత్ర్య వీరుడైన అల్లూరి సీతారామరాజు కవి, గాయకుడు, తపస్వి. దేశభక్తి, త్యాగనిరతి అపూర్వమైనవి. గిరిజనులతో కలిసి మన్య విప్లవాన్ని సాహసోపేతంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ధైర్యంగా బ్రిటిష్‌వారి తుపాకులకు ఎదురునిలిచి ప్రాణాలు అర్పించిన వీరు తెలుగుజాతికి గర్వకారణంగా చరిత్రలో శాశ్వత కీర్తి ప్రతిష్ఠలు పొందాడు.

**20. ముత్తుస్వామి దీక్షితార్**

MUTHUSWAMY DEEKSHITAR

*టి.ఎల్. వెంకటరామ అయ్యర్*
అనువాదం : టి. సత్యనారాయణ మూర్తి (2015) పు.96 ₹ 70.00

ఉత్తమ కళాభిరుచి ఆధ్యాత్మిక ఔన్నత్యానికి ప్రసిద్ధి చెందిన కృతులను రచించిన ముత్తుస్వామి దీక్షితార్ కర్ణాటక సంగీత జగత్తులో అత్యంత పూజనీయుడు. సంస్కృతంలోనూ మరియు ఇతర భాషలలోనూ ఉన్న ఆయన రచనలు, వివిధ విద్వత్ శాఖల్లో ఆయనకున్న పాండిత్య ప్రతిభ గురించి ఉగ్గడిస్తాయి. ఇందులో ఆయనను గురించి సామాన్య పాఠకునికి అర్థమయ్యే రీతిలో రాయబడింది.

ISBN 81-237-1600-8

**21. సత్యేంద్రనాథ్ బోస్**

SATYENDRANATH BOSE

*శాంతిమయ చటర్జీ, ఇనాక్షి చటర్జీ*

అనువాదం : పురాణపండ రంగనాథ్ (1996) పు. 102 ₹ 24.00

అసాధారణ మేధా సంపన్నుడు, అజ్ఞాత శాస్త్రవేత్త సతేంద్రనాథ్ బోస్ విజ్ఞాన శాస్త్రానికి విశిష్ట సేవ చేశారు. సతేంద్రనాథ్ బోస్ ఐన్‌స్టైన్ స్టాటిస్టిక్స్, బోసాన్ పదం ఆయనకు విజ్ఞాన శాస్త్ర చరిత్రలో శాశ్వత స్థానాన్ని కల్పించాయి. వారికి ఒక్క గణిత శాస్త్రంలోనే కాక భౌతిక, రసాయనిక, ఖనిజ శాస్త్రాలలో ఆసక్తి మెండు. ఆయన శాస్త్ర ప్రయోగాలు, వాటి ఫలితాలు, స్నేహ పాత్రత, నమ్రశీలత, జనాకర్షణ శక్తి వర్ణించే జీవిత చరిత్ర యిది.

ISBN 81-237-1901-6

**22. మీర్జా గాలిబ్**

MIRZA GALIB

*మాలిక్ రామ్*

అనువాదం : డి. రామలింగం (1999) పు. 90 ₹ 25.00

మీర్జా గాలిబ్ భారతదేశంలోని ఉత్తమ శ్రేణికి చెందిన ఫారసి మహాకవులలో చిట్టచివరివాడు. ఈయనకు ముందుగాని, లేక ఈయనకు తరువాత గాని ఉర్దూ కవిత్వాన్ని ఆయనవలె ఉన్నత పథాలకు తీసుకువెళ్లినవారు లేరు. గాలిబ్ జీవితం, సాహిత్యం రెండూ మానవుని జ్ఞానరూపమైన భాగం. ఆయన జీవిత చరిత్ర ఈ పుస్తకంలో వివరింపబడింది.

ISBN 81-237-2772-1

**23. నేతాజీ సుభాష్ చంద్రబోస్**

NETAJI SUBASH CHANDRA BOSE

*శిశిర్ కుమార్ బోస్*

అనువాదం : అట్లూరి పురుషోత్తం (1997) పు. 189 ₹ 40.00

ఆజాద్ హింద్‌ఫౌజ్‌ను నిర్మించి బ్రిటిష్ ప్రభుత్వాన్ని, వారి సైన్యాలను గడగడలాడించిన సుభాష్ చంద్రబోస్ భారతీయ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో బహువిలక్షణమైన వ్యక్తి. ఆయన మానవతావాదిగా సాంఘిక విప్లవకారుడుగా, రాజకీయ కార్యకర్తగా పేరు ప్రఖ్యాతి గడించారు. నేతాజీ జీవితాన్నీ, స్వభావాన్నీ, వ్యక్తిత్వాన్నీ ఈ పుస్తకంలో రేఖామాత్రంగా చిత్రించడం జరిగింది.

ISBN 81-237-2150-7

**24. కబీరు**

KABIR

*పరస్‌నాథ్ తివారీ*

అనువాదం : నరసింహ శాస్త్రి (అమరేంద్ర) (1999) పు. 67 ₹ 25.00

మధ్యయుగంలో మనదేశంలో మతపరంగానూ, సహజీవనంలోనూ, అపూర్వ పరివర్తనం కలిగించిన సాధుపుంగవులలో, సంస్కర్తలలో ప్రముఖుల కోవకు చెందిన మనిషి కబీరు. ఆయన మహాభక్తుడు, ఆడంబరాలను, బాహ్యాచారాలను తిరస్కరించి వాటిలో ఉన్న కపట వంచనలను బట్టబయలు చేసిన సంస్కర్త. హిందూ మహమ్మదీయ మతస్తుల మధ్య సేతువుగా సంస్కరణలతో కూడిన దృక్పథంతో,ఆకాలంలో అపార కీర్తిని సంపాదించిన సాధు సత్తముడు కబీరు.

ISBN 81-237-2778-3

**25. గోపబంధు దాస్**

GOPABANDU DAS

*శ్రీరామచంద్ర దాస్*

అనువాదం : ఆర్.ఎస్. సుదర్శనం (2000) పు. 120 ₹ 30.00

ఉత్కళమణిగా ప్రసిద్ధుడు గోపబంధు దాస్. రాష్ట్రాభిమానం, ఒకనాడు సంకుచితమైన అభిమానంగా భాసించిన దాన్ని, జాతి ప్రదానాభినివేశంగా మార్చిన ఒక రాజకీయ వైతాళికుడాయన. గోపబంధు ఆత్మీయులూ, అనుచరులూ చెప్పిన స్మృతుల ఆధారంగా రచించారు. గోపబంధు తన జీవిత సర్వస్వాన్నీ, ఒరిస్సా సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఎలా వినియోగించాడో యిందులో వర్ణించబడింది.

ISBN 81-237-3153-7

**26. స్వామి దయానంద**

SWAMY DAYANANDA

*బి.కె.సింగ్*

అనువాదం : పన్నాల సుబ్రహ్మణ్య భట్టు (2000) పు. 105 ₹ 30.00

స్వామి దయానంద జీవితాన్ని, ఆయన చేసిన పనులని విమర్శనాత్మకంగా వివరించి బేరిజువేసే చిన్న ప్రయత్నమే ఈ పుస్తకం. ఆయన చేసిన అనేకానేక కార్యాలను అవసరమైన దానికంటే ఎక్కువ ప్రశంసించకుండా, అవసరానికి మించి విమర్శించకుండా రచించారు. ఆయన జీవితంలోని ముఖ్యసంఘటనలు, ముఖ్య ఘట్టాలు, ప్రసంగాలతో ఏర్చికూర్చి ఈ పుస్తకంలో వివరించబడినవి.

ISBN 81-237-2997-9

**27. పురందర దాసు**

PURANDARA DASA

*వి. సీతారామయ్య*

అనువాదం : అంతటి నరసింహం (2015) పు. 102 ₹ 30.00

కర్ణాటక హరిదాస శ్రేష్ఠుడు, గాయకుడు, భక్తుడు పురందరదాసు. ఆధ్యాత్మిక చింతనలో ప్రాపంచిక భోగాలను తిరస్కరించాడు. మాటకేమో యిది సులభంగా కనిపిస్తుంది. కానీ, వైరాగ్య జీవితాన్ని జీవించడం చాలా కష్టమైన పని. ఐహిక సుఖాల నుంచి ఇంద్రియాలను మరల్చడం కష్టం. అందుకే పాటు పడవలసి ఉంటుంది. దాన్ని పురందరదాసు తన కీర్తనల్లో వ్యక్తీకరించాడు. ఈ పుస్తకం ఆయన జీవిత చరిత్రను, దృక్పథాన్ని అర్థమయ్యే రీతిలో వివరిస్తుంది.

ISBN 81-237-2996-1

**28. శ్రీ నారాయణ గురు**

SRI NARAYANA GURU

ముర్కోత్తు కున్హప్ప

అనువాదం : ఎ. రమాపతిరావు (2000) పు. 94 ₹ 30.00

శ్రీ నారాయణ గురు భారతదేశ ఋషివర్యులలో అత్యంత విశిష్ట వ్యక్తిత్వ శోభితులు. ఆయన బోధనలు విశ్వజనీనమైనవి, శాశ్వతమైన విలువలు గలవి. ఆయన ప్రవచించిన అత్యంత ప్రసిద్ధ సూక్తి ఒకే కులం, ఒకే మతం, ఒకే దైవం అనేది సమస్త మానవాళికి శిరోధార్యం. సంకుచిత మత పరిధులను అధిగమించి మానవాళి ఉన్నత ఆధ్యాత్మిక స్థాయికి ఎదిగి అతి దగ్గరగా వచ్చి విశ్వమానవ కుటుంబ లక్ష్యంగా పనిచేయాలన్నదే ఆయన సందేశం. ఇది శ్రీ నారాయణ గురుస్వామి జీవితం బాధాగ్రస్త మానవాళికి ఆదర్శగ్రంథంగా నిలిచి వివరిస్తుంది.

ISBN 81-237-3001-1B

**29. టిప్పు సుల్తాన్**

TIPU SULTAN

*బి. షేక్ అలీ*

అనువాదం : కె.ఎస్.ఎస్. శేషన్ (2000) పు.70 ₹ 25.00

టిప్పు సుల్తాను మైసూరు రాజ్యాన్ని సంపన్నమైనదిగా చేయడానికి కృషి చేసిన ప్రాజ్ఞి. భారతదేశంలోని స్వదేశీ రాజులతో కొనసాగించిన పోరాటంలో ఈస్ట్ ఇండియా కంపెనీ ఎదుర్కొన్న అత్యంత ప్రధాన శత్రువు. టిప్పుని ఓడించడానికి బ్రిటీషువారికి రెండు మైసూరు యుద్ధాలు, అనేక సంవత్సరాల కాలం కావలసి వచ్చింది. ఆయన జీవిత చరిత్ర ఈ పుస్తకంలో చక్కగా వివరించబడింది.

ISBN 81-237-3250-3

**30. సిస్టర్ నివేదిత**

SISTER NIVEDITA

*బసుధా చక్రవర్తి*

అనువాదం : రాధా మనోహరన్ (2000) పు.90 ₹ 25.00

తన దేశం, తన ప్రజల నుంచి దూరమయి కొన్ని వేల మైళ్ళ దూరం ప్రయాణించి, మరో దేశం ప్రజల కోసం నిస్వార్థ సేవ చేసిన త్యాగమయి నివేదిత. భారత దేశంలోని పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలన దేశ స్వాతంత్ర్య సముపార్జనతో ఎలా ముడిపడివుందో గ్రహించిన ఆంగ్లవనిత ఆమె. సామాజిక స్పృహ, సాంఘిక బాధ్యత లేకపోతే జాతీయ భావానికి అసలు మనుగడే లేదని సిస్టర్ నివేదిత నొక్కి చెప్పింది. ఆమె జీవితం, సేవానిరతి, ధైర్య సాహసాలను వర్ణిస్తుంది ఈ పుస్తకం.

ISBN 81-237-3154-4

**31. శివాజీ**

SHIVAJI

*సేతుమాధవరావు ఎస్. పగడి*

అనువాదం : కొత్తపల్లి కేశవరావు (2005) పు.144 145.00

శివాజీ ప్రసిద్ధ మరాఠా నాయకుడు. ఆయన అసాధారణ రాజనీతి, యుద్ధ కౌశలము, ధర్మబుద్ధి, సహనశీలత, దేశభక్తి భారత దేశ చరిత్ర పుటల్లో మరువ రానివి. మాతృభూమి రక్షణకై అహరహమూ తపిస్తూ, ఆయన పోరాడిన తీరు, విశాల రాజ్యాన్ని స్థాపింపజేసిన యత్నము గణనీయమైనవి. సాహసో పేతము, ఆసక్తిదాయకము ఆయన మరాఠా వీరుని చరిత్ర ఇందులో చిత్రించ బడింది.

ISBN 81-237-3258-9

**32. ఈశ్వర చంద్ర విద్యాసాగర్**

ESHWARACHANDRA VIDYASAGAR

*ఎస్.కె. బోస్*

అనువాదం : అనవూరు నాగభూషణరావు (2024) పు.72 ₹ 80.00

అత్యంత ప్రఖ్యాతిగాంచిన సంఘ సంస్కర్తలలో ఈశ్వరచంద్ర విద్యాసాగర్ ఒకరు. ఈ గ్రంథం ద్వారా నిరాడంబర యోగియైన ఈ సంస్కృత పండితుడు బెంగాలును కేంద్రంగా చేసుకుని భారత దేశంలో నవీన సాంఘికోద్యమానికి ఎంత మహోత్తేజాన్ని ప్రసాదించాడో తెలుస్తుంది. ఆయన జీవితంలోని ముఖ్యఘటనలు, సంఘటనలు, సంఘంలోని మూఢ నమ్మకాలు, దురాచారాలు రూపుమాసేందుకు చేపట్టిన ఉద్యమాలు ఇందులో సవివరంగా వివరింప బడ్డాయి.

ISBN 81-237-4462-9

**33. ఇందిరా గాంధీ**

INDIRA GANDHI

*ఇందర్ మల్హోత్ర*

అనువాదం : జె. భాగ్యలక్ష్మి (2008) పు.211 ₹ 70.00

ఇందిరాగాంధీ గురించి ప్రజల అంచనా సమూలంగా మారినందున 1984లో ఇందిరాగాంధి హత్య తర్వాత వెనువెంటనే వ్రాసిన ఆమె జీవిత చరిత్రలు ఇప్పుడు పాతబడిపోయాయి. అప్పుడుకూడా చదువుకొన్న మధ్యతరగతి వారి ప్రతికూల భావాలకు, జన బాహుళ్యానికి ఆమె పట్ల ఉన్న ఆరాధనకు మధ్య ఎంతో అగాధ ముండేది. భారతదేశానికున్న గొప్ప ప్రధాన మంత్రులలో ఒకరయిన వారి జీవితం గురించి, ఆనాటి పరిస్థితుల గురించి ఈ పుస్తకం కొత్త వెలుగును ప్రసరింప జేస్తుంది. జె. భాగ్యలక్ష్మి తెలుగులోకి అనువదించారు.

ISBN 978-81-237-5285-3

**34. కందుకూరి వీరేశలింగం**

KANDUKURI VEERESHALINGAM

*వకుళాభరణం రామకృష్ణ* (2004) పు.121 ₹ 125.00

ఆధునిక ఆంధ్ర దేశానికి ఆద్యుడిగా, ఆధునికతా ప్రక్రియను తెలుగు సమాజంలో ప్రవేశపెట్టిన వైతాళికుడు కందుకూరి వీరేశలింగం. ఆంధ్రదేశం లోని ప్రజాజీవితాన్ని, మధ్యయుగాల మూఢనమ్మకాల నుండి, ద్వంద్వ ప్రమాణాల నుండి, దంభాచారాల నుండి, విముక్తి చేసి పరిశుభ్ర పరచాలను కొన్నాడు.

స్త్రీలను కుంగదీస్తున్న అనేకానేక నిర్బంధాలను సమూలంగా తొలగించి వారికి విద్యా సంస్కారాలను నెరపబూను కున్నాడు. హేతువు ఆధారంగా శాస్త్రీయమైన లౌకికి సమాజం కోసం కృషిచేసిన వీరేశలింగం పంతులు జీవితానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలను వివరిస్తుంది.

ISBN 978-81-237-5398-0

**35 పి.సి.జోషి: జీవిత చరిత్ర**

P.C. JOSHI: A BIOGRAPHY

*గార్గి చక్రవర్తి*

అనువాదం: నిడమర్తి ఉమారాజేశ్వర రావు (2024) పు. 148 ₹ 125.00

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడూ, తొలి మార్గదర్శక కమ్యూనిస్టు నాయకుడూ పి.సి.జోషి అని పిలవడ్డ, పూర్ణచంద్ర జోషి, భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికీ, కమ్యూనిస్టు ఉద్యమానికీ, వికాసానికి చేసిన కృషిచేశారు. ఒకవైపున సామ్రాజ్యవాద శక్తులకు, మరోవైపున మతవాద, కులవాద, అభ్యుదయ నిరోధక శక్తులకు వ్యతిరేకంగా పోరాడేందుకు, 1930–40 దశకాల్లో ప్రగతిశీల, మత వ్యతిరేకశక్తుల విభిన్న రాజకీయ ధోరణులు, ఉద్యమాలతోఉమ్మడి మార్గాలు కనుగొనేందుకూ అవిరళ కృషి చేసిన వ్యక్తి జోషి. ఆయన బహుముఖ వ్యక్తిత్వం గురించిన సరైన చారిత్రక దృష్టికోణాన్నీ వివరించింది.

ISBN 978-81-237-5538-0

**36. నాగార్జునుడు**

NAGARJUNA

*కె. సచ్చిదానంద మూర్తి*

అనువాదం : పుల్లెల శ్రీరామచంద్రుడు (2020) పు. 126 ₹ 105.00

నాగార్జునుడు గంభీరమైన తాత్విక చింతన, నిగూఢమైన ఆధ్యాత్మిక దృష్టి గల భారతీయ తత్వవేత్త. బుద్ధుడే నాగార్జునుడిగా మళ్లీ జన్మించాడని కొందరి విశ్వాసం. మహాయానానికి తాత్వికరూపాన్ని కల్పించి 'మహాయాన పితామహుడుగా' పరిగణించబడ్డాడు. ఇతనిని తాంత్రికునిగా భారతీయ, టిబెట్ సంప్రదాయాలు పేర్కొనగా, ప్రాచీన చైనా గ్రంథాలు జ్యోతిషశాస్త్రవేత్త, ఖగోళశాస్త్రవేత్త, శరీర శాస్త్రజ్ఞుడు, ధాతువిద్యా విశారదుడు, రసాయనశాస్త్ర నిపుణుడు, లోహపరిణామ విధాత, ప్రసిద్ధ భిషగ్వరుడుగా పేర్కొన్నాయి. నాగార్జునుని వ్యక్తిత్వం, సిద్ధాంతం, బోధనలు వివరించే జీవిత చరిత్ర.

ISBN 978-81-237-5812-1

**37. రాంమనోహర్ లోహియా**

RAM MANOHAR LOHIA

*ఇందుమతి కేల్కర్*

అనువాదం : ఆర్వీ రామారావ్ (2011) పు.230 ₹ 125.00

రాం మనోహర్ లోహియా విప్లవ భావాలు, బహుముఖీన మౌన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. ఆయన మార్క్సిజాన్ని, గాంధీయ వాదాన్ని ఎన్నడూ సమర్థించలేదు. ఈ రెండు సిద్ధాంతాల దార్శనిక భావాల ఆధారంగా దేశ పరిస్థితులకు అనుగుణంగా సోషలిజానికి పునాదులు వేశారు. ఎన్నికలు నాయకత్వం సంపాదించడానికి మార్గం కాదు, ప్రజల విశ్వజనీన సంకల్పశక్తి వ్యక్తీకరణకు సాధనమని లోహియా భావించారు. ఇది విశిష్ట సోషలిస్టు మేధావి పోరాటగాథ.

ISBN 978-81-237-6172-5

**38. ముల్క్‌రాజ్ ఆనంద్**

MULKRAJ ANAND

*అమ్రిక్ సింగ్*

అనువాదం : ఎం.వి.చలపతిరావు (2024) పు.126 ₹ 135.00

నవలా రచయిత, కథానికా రచయిత, విమర్శకులు అయిన సుప్రసిద్ధ భారతీయ ఆంగ్ల రచయిత ముల్క్‌రాజ్ ఆనంద్ జీవిత చరిత్ర. ముల్కరాజ్ ఆనంద్ అభ్యుదయ రచయితల ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. అలాగే కళల పట్ల ఆయనకు గల అభిమానం మిక్కిలి ప్రశంసనీయం. సంచలనాత్మక వ్యక్తిత్వం గల సుప్రసిద్ధ భారతీయ రచయిత ముల్కరాజ్ ఆనంద్ జీవిత చరిత్ర ఇది.

ISBN 978-81-237-5766-7

**39. కామరాజ్ : ఒక అధ్యయనం**

KAMARAJ: A STUDY

*వి.కె. నరసింహన్*

అనువాదం : రావెల సాంబశివరావు (2024) పు.126 ₹ 190.00

మీనాక్షి కుమారస్వామి నాడార్ ఉరఫ్ కామరాజ్ ప్రజానాయకునిగా భారతదేశ రాజకీయాల్లో ఒక సాటిలేని మేటి దృగ్విషయం. నెహ్రూ తదనంతర యుగపు క్లిష్టతర కాలంలో భారత రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన వ్యక్తిగా, రాజకీయ నాయకునిగా ఈయన నిగూఢ మూర్తిమత్వంపై ఈ గ్రంథం వెలుగులు విరజిమ్ము తుంది. దీనిని ప్రముఖ పాత్రికేయులు వి.కె. నరసింహన్ రచించారు. తదనంతర కథనాన్ని వి.యన్.నారాయణన్ కూర్చారు.

SBN 978-81-237-5826-8

**40. జోతిరావ్ ఫూలే**

JOTIRAO PHULE

*తర్కతీర్థ లక్ష్మణశాస్త్రి జోషి*

అనువాదం : కస్తూరి రాజశేఖర్ (2011) పు. 126 ₹ 105.00

మహాత్మ జోతిరావ్ ఫూలె 19వ శతాబ్దంలో మహారాష్ట్రలో పేరొందిన సంఘ సంస్కర్త. దళితులు, స్త్రీ విద్య, అణగారిన వర్గాలు, అస్వతంత్రుల అభివృద్ధి కోసం, భారతీయ సాంఘిక రూపాన్ని సంస్కరించడం కోసం అవిశ్రాంతంగా ఆయన పని చేశారు. జోతిరావ్ ఫూలే తన ఆలోచనల్లో విప్లవకారుడు, కొత్తతరం మేధావులకు నిరంతర స్ఫూర్తిదాయకుడు.

ISBN 978-81-237-6220-3

**41. శ్రీనివాస రామానుజన్**

SRINIVASA RAMANUJAN

*సురేశ్ రామ్*

అనువాదం : చాగంటి కృష్ణకుమారి (2024) పు. 120 ₹ 110.00

ప్రపంచంలోని మహోన్నత గణిత శాస్త్రవేత్తల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరు. కేవలం మూడు దశాబ్దాల పాటు జీవించిన ఈయన శాశ్వతంగా నిలిచి వుండే గణిత కృతులను ప్రపంచానికి వదిలి వెళ్ళారు. గణితశాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ చేసిన కృషికి గల ప్రస్తుతాన్వయాలు రోజులు గడుస్తున్నా కొద్ది పెరుగుతూనే ఉన్నాయి. ఇందులో శ్రీనివాస రామానుజన్ గురించి, గణితంలో చేసిన విశేష కృషిని, వక్తిత్వాన్ని వివరించే గ్రంథం ఇది.

ISBN 978-93-5491-6765-9

**42. హేమలతా లవణం**

HEMALATHA LAVANAM

*వకుళాభరణం లలిత, కొంపల్లి సుందర్* (2023) పు. 126 ₹ 135.00

స్వాతంత్ర్యానంతరం సంఘసంస్కరణోద్యమానికి అవిరల కృషిచేసిన ప్రముఖ మహిళానేత హేమలతా లవణం. దళిత, గిరిజన సంస్కరణోద్యమం అజెండాలో చేర్చి సమకాలీన భారత చరిత్రలో ఒక ప్రధాన మైలురాయిగా మిగిలారు. నేరస్థ జాతుల సంస్కరణ, పునరావాసం, జోగినీ దురాచార నిర్మూల, సంస్కరణ, పునరావాసాల ద్వారా రూపుమాపేందుకు కృషిచేసారు. హేమలత–లవణం దంపతులు చేసిన సంస్కరణోద్యమాలతో పాటు ఆనాటి పరిస్థిలను వివరిస్తుంది.

ISBN 978-81-237-7132-8

**43. రావి నారాయణ రెడ్డి**

RAVI NARAYANA REDDY

కందిమళ్ళ ప్రతాపరెడ్డి (2021) పు. 172 ₹ 190.00

రావి నారాయణ రెడ్డి సంఘసేవకుడు, సంఘసంస్కర్త, మానవతావాది, జాతీయ వాది. స్వాతంత్ర్య సమరయోధుడు. గాంధేయవాదిగా 1930లో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని రాజకీయ ప్రవేశం చేసాడు. ఆనాటి హైదరాబాద్ రాష్ట్రంలో హరిజన విద్యార్థులకు వసతిగృహాలు స్థాపించాడు. ఆంధ్ర మహాసభలో అతివాదుల నాయకుడయ్యాడు. హైదరాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు నిర్మాతల్లో ప్రముఖుడై నిలిచాడు. హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేశాడు. తెలంగాణ సాయుధ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచాడు. స్వాతంత్ర్యానంతరం జరిగిన తొలి సార్వత్రిక ఎన్నిల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ సాధించి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. దీనిని రావి నారాయణ రెడ్డి సన్నిహిత సహచరుల్లో ఒకరైన కందిమళ్ళ ప్రతాపరెడ్డి రచించారు.

ISBN 978-81-237-9695-6

**44. జయప్రకాష్ నారాయణ్**

JAYAPRAKASH NARAYAN: Prophet of Peoples Power

*సుధాంశు రంజన్*

అనువాదం : ఎం.వి.చలపతిరావు (2024) పు. 368 ₹ 360.00

ఈ పుస్తకం స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం, అసాధారణమైన దృక్పథం, అంకితభావంతో దేశ నిర్మాణానికి కృషి చేసిన ఒక తరానికి చెందిన మహోన్నత నాయకుని సమగ్ర జీవిత చరిత్రను ఇది వివరిస్తుంది. జె.పి. అని స్మరింపబడే ఈ నాయకుడు, చాలామంది దృష్టిలో భారతదేశ చరిత్రలోని కల్లోలపూరితమైన, మహత్వపూర్ణ కాలాలకు, అనగా 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం, దేశంలోని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు నాయకత్వం వహించిన 1974 విద్యార్థుల ఉద్యమానికి సమానార్థకంగా పరిగణింపబడతాడు. ఈ పుస్తకం జె.పి. వ్యక్తిత్వాన్ని గురించి, అణగారిన వారి ఉద్ధరణకు అంకితభావంతో, జీవితాంతం నిర్వహించిన పోరాటాన్ని గురించి అవగాహనను కల్పిస్తుంది. దీనిని సుధాంశు రంజన్ రచించగా, తెలుగులోకి ఎం.వి. చలపతిరావు అనువదించారు.

ISBN 978-81-237-9709-0

## ఇండియా @ 75 పుస్తకమాల
**(India @ 75)**

**1. అల్లూరి సీతారామరాజు**

ALLURI SEETARAMARAJU

*మాదల వీరభద్రరావు* (2024) పు. 132 ₹ 200.00

అల్లూరి సీతారామరాజు (1897–1924) జాతీయ స్వాతంత్ర్య వీరుడు. కవి, గాయకుడు, తపస్వి. వీరి దేశభక్తి, త్యాగనిరతి అసమానమైనవి. గిరిజనుల రాజకీయ స్వాతంత్ర్య, ఆర్థిక బాధల నుంచి విముక్తి కోరుతూ మన్య విప్లవాన్ని సాహసోపేతంగా నిర్వహించాడు. స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు అర్పించి ఆంధ్రులందరికి గర్వకారణమై దేశ రాజకీయ చరిత్రలో శాశ్వత కీర్తిప్రతిష్టలు పొందాడు. నేటి యువతకు ఆదర్శప్రాయమై ఉత్తేజం కలిగించే సీతారామరాజు చరిత్ర ఇది. మాదల వీరభద్రరావు స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు.

ISBN 978-93-5491-418-8

**2. పింగళి వెంకయ్య**

PINGALI VENKAYYA

*డా. రేవూరు అనంత పద్మనాభరావు* (2024) పు. 130 ₹ 200.00

పింగళి వెంకయ్య (1878–1963) త్రివర్ణ పతాక నిర్మాత. బహుముఖ ప్రజ్ఞాశాలి. జెండా రూపొందించి 'జెండా వెంకయ్య'గా, పత్తి పంటలో నూతన ఒరవడులు సృష్టించి 'పత్తి వెంకయ్య'గా, వజ్రాల అన్వేషకునిగా, నిపుణుడిగా 'డైమండ్ వెంకయ్య'గా ప్రశంసింపబడ్డారు. జపనీస్ భాషలో అనర్గళంగా మాట్లాడగలిగి 'జపాన్ వెంకయ్య'గా పిలవబడ్డారు. స్వాతంత్ర్య సమరయోధునిగా ఎంతటి భూమిక పోషించారో వ్యవసాయశాస్త్రవేత్తగా అంతే కృషిచేశారు. 1921లో గాంధీజీ అమోదం పొందిన పింగళి వెంకయ్య రూపొందించిన పతాకానికి నూరేళ్ళు నిండాయి. డా.రేవూరు అనంతపద్మనాభరావు శతాధిక గ్రంథకర్త, అష్టావధాని.

ISBN 978-93-5491-423-2

**3. రమణ మహర్షి**

RAMANA MAHARSHI

కె. స్వామినాథన్

అనువాదం : గాజుల శ్రీహరిరావు (2024) పు. 182 ₹ 250.00

శ్రీరమణ మహర్షి జ్ఞానమార్గాన్ని చూపించిన ఋషి, బుద్ధ భగవానుడు, ఆది

శంకరులు బోధించిన సత్యాలను సృజనావళికి మార్గదర్శకులై వివరించిన అవతారమూర్తి శ్రీ భగవాన్. అట్టి మహానుభావుని జీవిత కథను గ్రంథకర్త హృద్యమైన శైలిలో మనకు అందించారు. శ్రీ భగవాన్ కురిపించిన ప్రేమ, వారి సన్నిధిలో అనుభవైక్యమైన శాంతి, సమనం, స్వభావ సిద్ధమైన మహర్షి వినయం ఈ గ్రంథంలో కళ్ళకు కట్టినట్టు కనిపిస్తాయి. ఆత్మవిచారణ, ఆత్మ సాక్షాత్కారం గురించి రమణ మహర్షి చూపించిన మార్గం ఆధునిక కాలంలో అనేక మానసిక వ్యథలకు గురవుతున్న మానవజాతికి ఆచరణీయం.

ISBN 978-93-5743-748-6

**45. జిద్దు కృష్ణమూర్తి**

JIDDU KRISHNAMURTHI

మందువ రాధ – పిదూరి రాజేశేఖర్ (2025) పు. 000 ₹ 260.00

జిద్దు కృష్ణమూర్తి ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త, అరవై సంవత్సరాల పాటు అవిరామంగా ప్రపంచమంతా తిరుగుతూ, మానవుడి మౌలిక సమస్యల గురించి ప్రసంగిస్తూ, తనని తాను తెలుసువోవడానికి సహాయపడే సత్యాన్వేషణ మానవుడికి స్వేచ్ఛను ప్రసాదిస్తుందని తెలియజెప్పారు. మానసిక శృంఖలాల నుంచి విడివడడానికి ప్రతి మానవుడికీ అవకాశం ఉందని చెప్పేవారు. తెలుసుకోవడానికి సత్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులోనే ఉందని వెర్రితలలు వేసే సాంకేతికతతో కలిగే అనర్థాల నుంచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం గురించి చెప్పిన కృష్ణమూర్తి జీవితాన్ని, తత్త్వాన్నీ పరిచయం చేసే పుస్తకం ఇది.

ISBN 978-81-237-9695-6

# రాష్ట్రీయ బాల పుస్తకాలయం
## (Rashtriya Bala Pustakalaya)

**1. స్వాతంత్ర్య గాథ (మొదటి భాగం)**
STORY OF SWARAJYA (PART- I)
*విష్ణు ప్రభాకర్*
అనువాదం : బి. రజనీకాంత రావు (2024) పు. 64 ₹ 55.00
స్వాతంత్ర్యం కోసం జరిగిన తొలి పోరాటం నుండి అందుకు కృషిచేసిన చైతన్య మూర్తుల గాథలు, కాంగ్రెస్ పుట్టుక, జాతీయోద్యమ రెండవ దశ, మితవాద, అతివాద, ఉగ్రవాద ఉద్యమాలు మొదలు కాంగ్రెస్ స్వాతంత్ర్య పోరాటంలో అవలంభించిన కొత్త పంథా వంటి అనేక రాజకీయ సంఘటనల వివరణలతో బాలలకి విజ్ఞానాన్ని పంచే ఈ మొదటి భాగం బెంగాలు విభజనను వివరిస్తుంది.
(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-0344-2

**2. స్వాతంత్ర్య గాథ (రెండవ భాగం)**
STORY OF SWARAJYA (PART- II)
*సుమంగళ్ ప్రకాశ్*
అనువాదం : బి. రజనీకాంత రావు (2023) పు. 64 ₹ 55.00
రెండవ భాగం వందేమాతర ఉద్యమం, జలియన్‌వాలా బాగ్ సంఘటన, గాంధీజీ సత్యాగ్రహోద్యమం, చౌరాచైరీ సంఘటన, భగత్ సింగ్ తదితర బలిదానం, సంపూర్ణ స్వరాజ్య ప్రకటన మొదలుకుని భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఎర్రకోటపైన జాతీయ పతాక ఆవిష్కరణ వరకు జరిగిన అనేక రాజకీయ సంఘటనలను చిత్ర వివరణలతో బాలలకు తెలియపరుస్తుందీ పుస్తకం.
(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9720-5

**3. సరస వినోద కథలు**
STORIES OF LIGHT AND DELIGHT
*మనోజ్ దాస్*
అనువాదం : నళినీ మోహనరావు (2024) పు. 64 ₹ 55.00
విజ్ఞానం, వినోదం, వికాసం కలిగించే తొమ్మిది కథల సంపుటి. చదువరులను ఇది కడుపుబ్బ నవ్విస్తుంది.
(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-0378-7

**4. ఒక నాటకం వేద్దాం**

LETS DO A PLAY

*ఉమా ఆనంద్*

అనువాదం : ఉషారాణి భాటియా (1993) పు. 64 ₹ 6.50

పెద్దలలాగ పిల్లలకి కూడా నాటకం వేయాలని సరదా పుడితే ఏమవుతుంది? నాటక కళకి సంబంధించిన విషయాలు పిల్లలకి తెలిపే పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0377-5

**5. యుగయుగాల కథలు**

TALES FOR ALL TIMES

*శాంతా రంగాచారి*

అనువాదం : నళిని (2021) పు. 64 ₹ 45.00

అన్ని కాలాలలోను, మనసుకి ఉల్లాసాన్ని కలిగించే పురాణ కథలు. ప్రతి బాలుడు, బాలిక తప్పక చదవదగిన, చిత్రాలతో నిండిఉన్న పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-4144-4

**6. తపాలా బిళ్ళల కథ**

ROMANCE OF POSTAGE STAMPS

*ఎస్. సి. చటర్జీ*

అనువాదం : నళిని (2021) పు. 64 ₹ 13.00

తపాలా బిళ్ళల వింతలు, విడ్డూరాలు, తపాలా సేవ, ముద్రణలను వర్ణించే పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-4158-1

**7. వీరుల కథలు**

STORIES OF VALOUR

*రాజేంద్ర అవస్తి*

అనువాదం : వేమూరి రాధాకృష్ణమూర్తి (1993) పు. 64 ₹ 6.00

ధైర్య సాహసాలు, త్యాగనిరతి, బుద్ధి కుశలత, అపార సేవాతత్పరత, నిస్వార్థత కనబరచిన వీరుల గాథలు ఇందులో సవివరంగా చిత్రించబడ్డాయి.

(12–14 సం. పిల్లల కోసం)

**8. భారతదేశంలో హాకి**

HOCKY IN INDIA

*శరదిందు సన్యాల్*

అనువాదం : జి.వి. కృష్ణరావు పు.64 ₹ 6.50

ఈ జాతీయ హాకీ క్రీడ మనకి కీర్తి చేకూర్చింది. పిల్లలనీ, క్రీడా ప్రియురాలైన పెద్దలనీ ఆకర్షించే పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం)

**9. అనగా అనగా ( రెండు భాగాలు)**

ONCE UPON A TIME (PART- I & II)

ఎం. చౌక్సీ – పి.ఎమ్. జోషి

అనువాదం : వి. పాండురంగారావు (1993) పు.64 (ఒక్కో భాగం) ₹ 6.50

పూర్వం మన దేశంలో ప్రజలు ఎలా జీవించారో తెలిపే కథలు, పిల్లలలో జిజ్ఞాస, సాహసోపేత జీవితం పట్ల ఆసక్తి కలిగించే పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0360-0

**10. స్వర్గయాత్ర ఇతర కథలు**

A TRIP TO HEAVEN

*లీలావతి భగవత్*

అనువాదం : వి.పాండురంగారావు (2024) పు.64 ₹ 55.00

పిల్లలకు వినోదం, విజ్ఞానం కలిగించే ఎనిమిది రసవత్తరమైన కథలు, రంగుల చిత్రాలు పుస్తకానికి ప్రత్యేకతనిచ్చాయి. ప్రతి ఒక్కరూ చదవదగిన కథల పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0361-9

**11. రోహంతుడు–నందీయుడు**

ROHANTA-NANDIYA

కృష్ణచైతన్య

అనువాదం : వి. పాండురంగారావు (1993) పు.64 7.00

నేపాలీ భాషలో అపూర్వమైన జాతక కథలు, జంతువులలో ఉండే అపారమైన దయ, త్యాగాలని వర్ణించే రసవత్తర కథలు ఇందులోఉన్నాయి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9567-6

**12. హిమాలయ శిఖరాలు**

*బ్రిగేడియర్ గ్యాన్ సింగ్*

అనువాదం : టి. రామచంద్రరావు పు.64 ₹ 5.00

చిత్ర విచిత్ర ప్రకృతి వర్ణనలతో, ఒళ్ళు జలదరించే వీరోచిత అనుభవాలతో, అత్యంత సాహసంతో సాగిన పర్వాతారోహణ కథ. ఆనందాన్నీ ఉత్తేజాన్ని కలిగిస్తుందీ పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం)

**13. బాపు (మొదటి భాగం)**

BAPU (PART - I)

*ఎఫ్.సి. ఫ్రెయటాన్*

అనువాదం : బి. రజనీకాంతరావు (2014) పు.64 ₹ 60.00

బొమ్మలతో కూర్చిన గాంధీజీ జీవిత కథ. సరళ, మధుర భాషలో చకచక పరుగెడుతుంది కథనం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0408-9

**14. బాపు (రెండవ భాగం)**

BAPU (PART- II)

*ఎఫ్.సి. ఫ్రెయటాన్*

అనువాదం : బి. రజనీకాంతరావు (2023) పు.64 ₹ 60.00

బొమ్మలతో కూర్చిన గాంధీజీ జీవిత కథ. సరళ, మధుర భాషలో చకచక పరుగెడుతుంది కథనం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-0408-9

**15. అమర సాహిత్యం**

BOOKS FOREVER

*మనోజ్ దాస్*

అనువాదం : చెరుకుమిల్లి భాస్కరరావు (1993) పు.64 ₹ 6.50

మన వేదాలు, ఉపనిషత్తులు, రామాయణ మహాభారతాలు ఏమి చెపుతాయో పిల్లలకు అర్థమయ్యేటట్టు రచించిన పుస్తకం. చక్కని చిత్రాలతో ఉన్న పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం)

**16. బంగారు పిలక**

BANGARU PILAKA: Anthology of Telugu Short Stories

*తురగా జానకీ రాణి (సంకలనం)* పు.64 ₹ 7.00

చింతా దీక్షితులు, వాకాటి, ఇల్లిందల, మధురాంతకం వంటి ప్రముఖ రచయితలు బాలల కోసం ప్రేమగా అల్లిన కథలు ఇందులో ఉన్నాయి. ఇందులోని మూడు పిల్లులు కథ మిక్కిలి ప్రఖ్యాతి చెందిన పిల్లల కథ. దీనికి ప్రఖ్యాత చిత్రకారులు సత్యమూర్తి బొమ్మలు వేశారు. ఇది అంతర్జాతీయ బాలల సంవత్సరాన్ని పురస్కరించుకొని వెలువడిన రంగుల కథల పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-0410-3

**17. సిద్ధం కండి**

BE PREPARED

*ఉమా ఆనంద్*

అనువాదం : ఈశ్వర్ (1993) పు.64 ₹ 6.00

బాలబాలికల స్కౌట్ కార్యక్రమాలని వివరించే పుస్తకం ఇది. బాలబాలికలకు స్కౌట్ కార్యకరమాలనే కాక స్కౌట్ విధానాన్ని ఈ పుస్తకం ఎంతో చక్కగా పరిచయం చేస్తుంది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0342-2

**18. అద్భుతమయిన పుస్తక ప్రపంచం**

THE WONDERFUL WORLD OF BOOKS

*శామ్యూల్ ఇజ్రాయిల్*

అనువాదం : ఎం. ఆర్. నరసింహారావు (1982) పు.64 ₹ 5.00

ఇది పుస్తకాలు ఎలా అచ్చవుతాయో వివరించే విజ్ఞానదాయక పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0342-2

**19. ఈద్‌గాహ్**

FESTIVAL OF EID

*ప్రేమ్‌చంద్*

అనువాదం : పులిగడ్డ విశ్వనాథరావు (2020) పు.32 ₹ 40.00

లేత మనసులోని అనురాగ పాశాన్ని వర్ణించే సున్నితమైన కథ ఇది. ప్రేమ్‌చంద్ దీనిని విలక్షణంగా మలిచారు. తన వద్ద ఉన్న అతితక్కువ డబ్బులతో ఈద్‌ను ఎంత అద్భుతంగా జరుపుకుని, మలచుకున్నాడో ఇందులో మనం చూడొచ్చు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-3603-7

**20. పక్షుల లోకం**

THE WORLD OF BIRDS

*జమాల్ ఆరా*

అనువాదం : సైదుల్ రెడ్డి పు.64 ₹ 20.00

పిల్లల్ని నిత్యం ఆర్షించి, వారు సరదా పడే పక్షుల వర్ణనలు, నివాస స్థలాలు వాటిని పరిశీలించడానికి సూచనగల పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0352-X

**21. బరా పానీ**

BARA PANI

*లీలా మజుందార్*

అనువాదం : వి. పతంజలి (1991) పు.64 ₹ 5.50

అస్సాం ప్రకృతి సౌందర్యము, కొండవాసుల జీవిత సరళి, సమస్యలు అతి రమ్యంగా వర్ణించే కథ.

(12–14 సం. పిల్లల కోసం)

**22. కాశ్మీరు**

KASHMIR

*మాలా సింగ్*

అనువాదం : వి. రాధాకృష్ణన్ (1993) పు. 64 ₹ 6.50

ఒక్కో పేజీలో రెండేసి ఛాయా చిత్రాలతో కాశ్మీరు ప్రజలు, వారి హస్త కౌశలం, జీవన వృత్తులు, వారి ఆచారవ్యవహారాలు, జీవన విధానాన్ని విప్పి చెబుతుంది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0411-9

**23. విదేశీయుల భారత దర్శనం**

*కె.సి. ఖన్నా*

అనువాదం : రజనీకాంతరావు పు. 64 ₹ 5.50

వేరు వేరు కాలాలలో మన దేశానికి వచ్చిన నలుగురు విదేశీ యాత్రికులు భారతదేశాన్ని గురించి చేసిన వర్ణనలు, అభిప్రాయాలతో నిండిన పుస్తకమిది.

(12–14 సం. పిల్లల కోసం)

**24. మోరా**

MORA

*ముల్కరాజ్ ఆనంద్*

అనువాదం : ఉషారాణి భాటియా (1993) పు. 40 ₹ 8.00

బాల బాలికలను అమితంగా వినోదపరిచే మోరా అనే ఏనుగు కథ. ఈ పుస్తకం చక్కని కథతో, బాలబాలికలు మెచ్చేలా అందమైన రంగుల బొమ్మలతోఉంది.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 81-237-0366-X

**25. నది మాట్లాడిన రోజు**

THE DAY THE RIVER SPOKE

*కమలా నాయర్*

అనువాదం : వాసిరెడ్డి కాశీరత్నం (1993) పు. 36 ₹ 5.50

ఒక చిన్నారి మధురమైన అనుభవం గూర్చి వివరించే పుస్తకం. దీనిని కమలా నాయర్ రచించారు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-0345-X

**26. యుక్తి-కుయుక్తి**

THE WISE AND THE WILY

*కలా తైరానీ*

అనువాదం : టి.వాణీ రంగారావు (1993) పు.32 ₹ 6.50

పాశవిక బలం కంటే తెలివితేటలు, యుక్తి విలువైనవని వివరంగా నిరూపించే ఆరు చదవదగ్గ కథలున్న పుస్తకం.

(8–10 సం. పిల్లల కోసం)

**27. అమ్మగారి బస్సు ప్రయాణం**

MADAM RIDES THE BUS

*వళ్ళి కణ్ణన్*

అనువాదం : ఉషారాణి భాటియా (2004) పు.32 ₹ 18.00

ఒక చిన్నారి మొదటిసారిగా బస్సు ఎక్కిన వైనాన్ని, సాహస యాత్రను చక్కగా వర్ణిస్తుంది. అందమైన బొమ్మలతో నిండిన పుస్తకం.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-0382-1

**28. తిల్లి-లిల్లీ**

TILLY-LILLY

*రమేశ్ బక్షి*

అనువాదం : కృష్ణమూర్తి అందలం (1993) పు.32 ₹ 7.00

ఒక సీతాకొక చిలుక, చిన్నారిపాప మధ్య అల్లుకున్న స్నేహాన్ని వివరించే రసవత్తరమైన కథ. చక్కని బొమ్మలుగల పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0336-8

**29. మన వీధి ఆటలు**

SOME STREET GAMES OF INDIA

*ముల్కరాజ్ ఆనంద్*

అనువాదం : వేదగిరి రాంబాబు (1993) పు.32 ₹ 7.00

భారతదేశంలోని వీధి ఆటలు, సంప్రదాయ క్రీడలను వివరిస్తూ బాల బాలికల కోసం ప్రసిద్ధ బారతీయ ఆంగ్ల రచయిత ముల్కరాజ్ ఆనంద్ రాసిన పుస్తకమిది.

(8–10 సం. పిల్లల కోసం)

**30. భారతయువ వీరులు**

INDIAN YOUNG HEROES

*సిగ్రూప్ శ్రీవాత్సవ*

అనువాదం : ఎస్. శ్రీపతి నాయుడు (1986) పు.64 ₹ 55.00
ప్రభుత్వం పురస్కారాలు అందించిన ఆరుగురు యువ వీరుల అద్భుతమైన అనుభవాలు, వారి బొమ్మలతో అన్ని వివరాలు కలిగి ఉన్న పుస్తకం.
(8–10 సం. పిల్లల కోసం)

**31. జొరొసాంకొ ఇల్లు**
JORASANKO HOUSE
*లీలా మజుందార్*
అనువాదం : డి. కృష్ణారావు (1984) పు.64 ₹ 5.00
విశ్వకవి రవీంద్రుడి బాల్యాన్ని ఎంతో ఆసక్తిదాయకంగా వర్ణించే చక్కని పుస్తకం. జోరోసాంకొ కొలకత్తాలోని రవీంద్రుని గృహం పేరు.
(8–10 సం. పిల్లల కోసం)

**32. ప్రేమ్‌చంద్**
PREMCHAND
*అమృత్ రాయ్*
అనువాదం : ఎ. లక్ష్మీ రమణ (1983) పు.64 ₹ 5.00
పిల్లల కోసం రచించిన ప్రేమ్‌చంద్ జీవిత చరిత్ర, సున్నితమైన హాస్యం, ఉన్నత భావాలు నిండిన పుస్తకం. (8–10 సం. పిల్లల కోసం)

**33. అమర జ్యోతులు**
SOME INDIAN SAINTS
*గోపినాథ్ తల్‌వాల్‌కర్*
అనువాదం : పి. విశ్వనాథరావు (1993) పు.64 ₹ 55.00
జాతి బేధం, కుల బేధం వంటి సాంఘిక అత్యాచారాలని ఎదుర్కొని పోరాడిన కొందరు మహానుభావుల కథలు ఈ పుస్తకంలో ఉన్నాయి.
(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0400-3

**34. మొక్కలు**
PLANTS
*కొత్త శేషాద్రి శేఖరం* (2004) పు.32 ₹ 18.00
మనుషులకీ, జంతువులకీ కూడా ఉపయోగమైన మొక్కలు, చెట్ల గురించి విషయ పరిజ్ఞానం చాటే పుస్తకం. చక్కని బొమ్మలతో నిండినది.
(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-0356-2

**35. విరిగిన రెక్క, కొన్ని ఆసియా కథలు**

THE BROKEN WING AND OTHER ASIAN TALE

*బెలిందర్ ధనోవా*

అనువాదం : ఎమ్.వి. చలపతిరావు (1990) పు.44 ₹ 6.50

ఇందులోని ఆసియా జానపద కథలు, కొన్ని నవ్విస్తే కొన్ని ఆలోచింప చేస్తాయి.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-0359-7

**36. అడవిలో కొలను**

THE POOL IN THE JUNGLE

*ఉమా ఆనంద్*

అనువాదం : డి. సుజాతా దేవి (1993) పు.32 ₹ 6.50

మనిషి కాలు పెట్టక ముందు, అడవిలో ఏనుగు, పులి లాంటి జంతువులు స్వేచ్ఛగా తిరిగినప్పుడు ఎలా ఉండేది? అడవిలో కొలనులోని చిన్న చిన్న జంతువులు జ్ఞాపకం చేసుకుంటాయి.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-0403-8

**37. చిన్నారి తరంగం**

THE LITTLEST WAVE

*సుమన్ చందావర్కర్*

అనువాదం : చన్నాప్రగడ శ్యామల (1993) పు.32 ₹ 6.00

ఒక చిన్నారి పాప–అహల్య మధ్య పెరిగిన స్నేహం వర్ణించే మధురమైన కథ. రంగుల బొమ్మలతో చక్కగా వర్ణించబడింది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0430-8

**38. గౌతమ బుద్ధుడు**

GAUTAMABUDDA

*లీలా జార్జి*

అనువాదం : బి. శ్రీనివాసాచార్యులు (1993) పు.64 ₹ 5.50

గౌతమ బుద్ధుని జీవితం, ఆయన ఉపదేశాలు కథల రూపంలో పిల్లలకు అర్థమయ్యే సరళభాషలో చెప్పే పుస్తకం. బొమ్మలు ఈ పుస్తకానికి మరిత అందాన్ని ఇచ్చాయి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0431-3

**39. అరణ్య వైభవం**

WILDWOOD NOTES

*జిత్ రాయ్*

అనువాదం : ఎ.వి. జనార్ధనరావు (1993) పు. 64 ₹ 6.50

ప్రకృతిలోని చెట్లు, జంతువులు, పక్షులను గురించి కొన్ని అమూల్య విషయాలను బాలబాలికలకు తెలిపే ఆసక్తికరమైన చక్కని బొమ్మల పుస్తకం. ఇది పిల్లలకు ఆనందంతో పాటు ఆసక్తిని, విజ్ఞానాన్ని కలుగజేస్తుంది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0397-X

**40. ఊరేగింపు**

PROCESSION

*మిక్కి పటేల్* (1981) పు. 16 ₹ 5.00

పెళ్ళి ఊరేగింపును గురించి చిత్రించిన అంకెల పుస్తకం. ఇందులోని బొమ్మలు అప్పుడే ఊహ తెలిసిన చిన్నారులను ఎంతో ఆకర్శిస్తాయి.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం)

**41. ఎర్ర గాలిపటం**

RED KITE

*గీతా ధర్మరాజన్*

అనువాదం : భమిడిపాటి కృష్ణమూర్తి (1993) పు. 24 ₹ 5.50

ఆకాశాన్నంటుకునేలా ఎగరాలనుకునే ఒక గాలిపటం ఆశ, నిరాశ, విజయాలను వర్ణించే చక్కని కథ. ఇందులోని బొమ్మలు పుస్తకానికి, కథకు వన్నె తెచ్చాయి.

ISBN 81-237-0386-4

**42. రోదసి కానుక**

COSMIC GIFT

*మోహన సుందరరాజన్*

అనువాదం : పి. రంగనాథ్ (1986) పు. 56 ₹ 5.00

ఈ పుస్తకం విజ్ఞానం పంచి యిచ్చే రోదసి విషయ వివరణ, కొంత అద్భుతం, కొంత ఊహా కథ మిళితమై నూతన ఒరవడిలో సాగే బాల సాహిత్యం.

(12–14 సం. పిల్లల కోసం)

**43. మహాభారతం**

MAHABHARATA

*కొడవటిగంటి కుటుంబరావు* (సంక్షిప్తం) (2022) పు. 64 ₹ 75.00

మహాభారతంలోని ప్రసిద్ధ కథలతో, ప్రత్యేకంగా పిల్లల కోసం ఏరి కూర్చిన పుస్తకం. ఇందులోని రంగుల చిత్రాలలు పుస్తకానికి రమ్యను తెచ్చాయి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-0412-8

**44. భారతి**

BHARATI

రా. అ. పద్మనాభన్ పు. 64 ₹ 6.50

ప్రఖ్యాత తమిళ కవి, దేశభక్తుడు సుబ్రహ్మణ్య భారతి జీవిత చరిత్ర. ఇది బాలల మనసుల్ని ఆకట్టుకునేలా రచించబడింది.

(12–14 సం. పిల్లల కోసం)

**45. మేము భారతీయులం**

WE INDIANS

మెహ్రూ జె. వాడియా

అనువాదం : ఉషారాణి భాటియా పు. 24 ₹ 5.50

ఒక్కో ప్రాంతంలోని బాలల దుస్తులు, భాష, ఇష్టాయిష్టాలు వివరిస్తూ, పిల్లల మధ్య జాతీయ సమైక్యతను పెంపొందించే ఉద్దేశ్యంతో రాసిన పుస్తకం. దీనిని మెహ్రూ జె. వాడియా రచించారు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0355-4

**46. మునియాకి బంగారం దొరికింది**

HOW MUNIA FOUND GOLD

జగదీష్ జోషి

అనువాదం : జి. రంగారావు పు. 32 ₹ 110.00

మునియా అనే చిన్న పక్షికి ఎలా బంగారం దొరికిందో వివరంగా వర్ణించే పుస్తకం. రంగుల బొమ్మలతో రమ్యంగా చిత్రింపబడింది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0357-0

**47. పూలు–నేను**

FLOWERS AND I

మనోరమ జాఫా

అనువాదం : జి. శ్రీరాములు పు. 24 ₹ 6.00

పువ్వులను గూర్చి సవివరంగా చెప్పే పుస్తకం. రంగు రంగుల పూవులు అందంగా చిత్రింపబడ్డాయి.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0396-1

**48. కాలుష్యం**

POLLUTION

ఎన్. శేషగిరి

అనువాదం : ఎ. కామేశ్వరావు (2024) పు. 64 ₹ 75.00

కాలుష్యాన్ని గూర్చి సవివరంగా ఈ పుస్తకంలో వివరించబడింది. ఇందులో

కాలుష్యం ఎంత ప్రమాదకరమైనదో, దానివలన నష్టాలేమిటో చెబుతూ, చిత్రాలలో వివరించి చిత్రించబడింది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-237-037-0990-1B

**49. మత్స్య**

MATSYA

*శాంతా రామేశ్వరరావు*

అనువాదం : కందుకూరి మహాలక్ష్మి (1993) పు. 32 ₹ 7.00

సముద్రంలో కనిపించే ఒక చిన్న చేపను గురించిన కథ ఇందులో చెప్పబడింది. అందమైన బొమ్మలతో కూడిన పుస్తకం ఇది. ఇందులోని బొమ్మలు, కథ పిల్లలకు బాగా నచ్చుతాయి.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0354-6

**50. ఈ లోకం నాకు నచ్చింది**

I LIKE THE WORLD

*జయంతి మనోకరన్* (2005) పు. 20 ₹ 12.00

బొమ్మల సహాయంతో పిల్లలకు పరిసరాల గురించి చక్కగా చెప్పే పుస్తకం.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-4143-7

**51. ఏది తప్పు? ఏది ఒప్పు?**

WHAT'S RIGHT WHAT'S WRONG

*సిగ్రున్ శ్రీవాత్సవ* (2020) పు. 16 ₹ 35.00

కన్నుల పండుగైన రంగుల చిత్రాలతో, చమత్కారం చిందించే కథ.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0343-4

**52. అది ఏ జంతువో చెప్పండి**

NAME THE ANIMAL

*నిరంజన్ ఘోషల్* పు. 16 ₹ 5.50

జంతువులను గురించి వినోదకరమైన చిత్రాలతో చిత్రింపబడిన పుస్తకం.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0339-6

**53. భారతదేశపు పండుగలు** (వివిధ రచయితల రచనల కూర్పు)

FESTIVALS OF INDIA

అనువాదం : వి. భానుమూర్తి (1989) పు. 122 ₹ 18.50

మన దేశంలోని కొన్ని ముఖ్యమైన పండుగలను వివరంగా వివరిస్తూ వచ్చిన

సంకలనం ఈ పుస్తకం. ప్రసిద్ధ భారతీయ పండుగలు, ఆయా పండుగల పూర్వాపరాలు ఇందులో చక్కగా వివరింప బడ్డాయి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0421-6

**54. తేయాకు కథ**

A STORY ABOUT TEA

*అరుప్ కుమార్ దత్త*

అనువాదం : ఎమ్. భారతలక్ష్మి (1993) పు. 64 ₹ 6.50

తేయాకును గురించి విపులంగా చెప్పే కథ ఈ పుస్తకం. ఇందులోని విషయాలతో పాటు సందర్భానుసారంగా పేర్చిన అందమైన బొమ్మలతో తేయాకుకు సంబంధించిన కథను ఎంతో చక్కగా వివరిస్తుందీ పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం)

**55. రక్తం కథ**

THE STORY OF BLOOD

*రేఖా మరియు యతీష్ అగర్వాల్*

అనువాదం : ఆలూరి విజయలక్ష్మి (2004) పు. 64 ₹ 19.00

మన శరీరంలో ఉన్న రక్తాన్ని గురించి వివరించే కథ. విషయంతో పాటు ఇందులోని బొమ్మలు పిల్లలకు నచ్చడమేకాక విజ్ఞానాన్ని, వినోదాన్ని కలిగిస్తాయి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0393-0B

**56. ఏనుగు–కుక్క**

THE ELEPHANT AND THE DOG

*బద్రి నారాయణ* (2020) పు. 16 ₹ 45.00

ఏనుగు కుక్కల మైత్రిని వివరించే పుస్తకం. పాఠశాల పూర్వదశ పిల్లల కోసం ఇది చక్కని చిత్రాలతో చిత్రింపబడింది.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0401-1

**57. అడవిలో ఒక పిలుపు**

A VOICE IN THE JUNGLE

*జగదీష్ జోషి* (1993) పు. 16 ₹ 5.00

రంగు రంగుల బొమ్మలతో చిత్రింపబడిన పుస్తకం ఇది. పిల్లలకు ఇందులోని అందమైన బొమ్మలు ఆసక్తిని కలిగింపజేస్తాయి.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0396-8

**58. బెలూను**

BALOONS

*టి.డి. వడేకర్* (1993) పు.16 ₹ 5.50

ఇది ఒక బెలూనును గూర్చిన చక్కని కథతో రంగు రంగుల బొమ్మలతో చిత్రింప బడిన పుస్తకం. బాలకు మిక్కిలి ఆసక్తిని కలిగిస్తుంది.

(6-8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0375-9

**59. ఇది రాజస్థాన్**

THIS IS RAJASTHAN

*బొమ్మలు : ఎస్. సేన్‌రాయ్* (2005) పు.16 ₹ 9.00

రాజస్థాన్ గురించిన విశేషాలతో కూడిన పుస్తకం. ఇది పాఠశాల పూర్వదశ పిల్లల కోసం కేవలం బొమ్మలతో రూపొందించిన పుస్తకం.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0376-3

**60. ఇంద్రధనస్సు**

THE RAINBOW

ఉషా జోషి

అనువాదం : అశోక్ టంకసాల (1993) పు.24 ₹ 5.50

ఇంద్ర ధనుస్సు ఎలా ప్రారంభమైందో వర్ణించే కవితాగానం లాంటి కథ ఇందులో ఉంటుంది. రంగుల బొమ్మలతో నిండిన పుస్తకం.

(6-8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0331-X

**61. నా మొదటి రైలు ప్రయాణం**

MY FIRST RAILWAY JOURNY

*మృణాల్ మిత్ర* (1993) పు.16 ₹ 5.50

చిన్నారి బాలిక తన మొదటి రైలు ప్రయాణాన్ని ఎంత ఉద్వేగభరితంగా చేసిందో గురించి వివరించే పుస్తకం. ఆసక్తిని, ఆనందాన్ని కలిగించే పుస్తకం ఇది.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0374-0

**62. ఇళ్ళు**

HOMES పు.16 ₹ 5.50

ఇండో-జర్మన్ కొలాబరేషన్‌తో సాధ్యమైన ఇళ్ళను గురించి వర్ణించే బొమ్మలతో కూడిన పుస్తకం.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0432-1

**63. దీపావళి**

DIWALI

*రవి పరంజపె* (1993) పు. 12 ₹ 5.00
భారతీయుల ప్రధాన పండుగల్లో ఒకటైన దీపావళి పండుగ గురించిన కథ ఇందులో వివరించబడింది.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0425-9

**64. అర్థ వలయాలు కనుక్కోండి**

FIND THE HALF CIRCLES

*బద్రి నారాయణ* పు. 16 ₹ 5.00
పిల్లల కోసం చిత్రాలతో చిత్రింపబడిన బొమ్మల పుస్తకం. ఇందులోని వృత్తాల బొమ్మలు పిల్లలను ఆకర్శించడమేకా ఆలోచింపజేస్తాయి.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0395-3

**65. ఊళ్ళో బజారుకి వెళ్ళటం**

A VISIT TO THE CITY MARKET

*మంజులా పద్మనాభన్* పు. 16 ₹ 9.00
బజారుకి వెళ్ళేటప్పుడు సంభవించిన సంఘటనలతో, చిత్రాలతో నిండినది. ఇది పిల్లలకు బాగా నచ్చుతుంది.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0428-3

**66. మన చెట్టు**

OUR TREE

*ప్రణబ్ మరియు స్మితా చక్రవర్తి* (1989) పు. 16 ₹ 5.00
చెట్టును గురించి చక్కని చిత్రాలతో చిత్రింపబడిన పుస్తకం ఇందులో చెట్లు మనకు ఎంత మేలు చేస్తాయో వర్ణింపబడింది. (పాఠశాల పూర్వదశ పిల్లల కోసం)

**67. మన శరీరం**

OUR BODY: A Wonderful Machine

*రమేశ్ బిజ్‌లాని*

అనువాదం : నన్నపనేని మంగాదేవి (2022) పు. 32 ₹ 70.00
మన శరీరం ఒక అద్భుత యంత్రం. ఆ యంత్రాన్ని గురించి చెప్పే విషయాలు ఇందు వివరింపబడ్డాయి.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-0392-9

**68. జంతు ప్రపంచం**

THE ANIMAL WORLD

*అరబిందో కుండు* (1993) పు. 16 ₹ 9.00

జంతువుల గురించిన పూర్తి చిత్రాలతో వివరించబడిన కథ ఇది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0402-X

**69. తీరికలేని చీమలు**

BUSY ANTS

*పులక్ బిశ్వాస్* (2018) పు. 16 ₹ 45.00

రెండు చీమలు తమ ఆహారం కోసం ఎలా శ్రమిస్తాయో పూర్తి చిత్రాలతో చెప్పబడే పుస్తకం. చక్కని బొమ్మలతో కూడిన ఈ పుస్తకం చూడగానే పిల్లలను ఆకర్శిస్తుంది.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0350-3

**70. తోక తెచ్చిన తంటా**

A TALE OF TROUBLE

*ఎం.సి.గేబ్రియల్*

*అనువాదం : వి.వి. రమణ* (1993) పు. 32 ₹ 6.50

ఒక ఎలుకకు పెద్ద తోక ఉంది. అది కనపడకపోతే ఏమవుతుంది? ఎలుకకి తిరిగి దొరుకుతుందా? కవ్వించి నవ్వించే పుస్తకం. బాలబాలికలను చదివింప చేయడమేకాక ఆకర్శించే బొమ్మలు ఇందులో ఉన్నాయి.

(6–8 సం. పిల్లల కోసం)

**71. ప్రపంచాన్ని మార్చి వేసిన నూతన ఆవిష్కారాలు (మొదటి భాగం)**

INVENTIONS THAT CHANGED THE WORLD (PART-I)

*మీర్ నజాబత్ అలీ*

అనువాదం : నళిని (2023) పు. 64 ₹ 55.00

చక్రం, ఆవిరి యంత్రం, సూక్షదర్శిని, అచ్చు యంత్రం, వంటి వైజ్ఞానిక ఆవిష్కరణలు. విషయాల్ని విపులంగా బొమ్మల సహాయంతో అర్థమయ్యేటట్టు చెప్పే పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-4155-0

**72. ప్రపంచాన్ని మార్చి వేసిన నూతన ఆవిష్కారాలు (రెండవ భాగం)**

INVENTIONS THAT CHANGED THE WORLD (PART-II)

*మీర్ నజాబత్ అలీ*

అనువాదం : నళిని (2023) పు. 64 ₹ 55.00

ఇది డైనమో, టెలిగ్రాఫ్, అణుశక్తి, ఎలక్ట్రానిక్స్ వంటి విషయాల్ని విపులంగా, వివరిస్తూ సరళశైలిలో, బొమ్మల సహాయంతో అర్థమయ్యేటట్టు చెప్పే పుస్తకం. పెద్దలు కూడా చదివి ఆనందించదగిన పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-4154-1

**73. సోనా కథ**

SONA'S ADVENTURES

*తారా తివారీ*

అనువాదం : వి. పాండురంగారావు (2023) పు. 32 ₹ 70.00

హాస్యం, కరుణ మిళితమైన, రసవంతమైన ఒంటె కథ. రంగుల చిత్రాలు ఇందులోని ప్రత్యేక ఆకర్షణ.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-5743-021-0

**74. పిల్లి జాతి**

THE CAT FAMILY

*ఎమ్. చతుర్వేది*

అనువాదం : తిరుమల రామచంద్ర (1991) పు. 64 ₹ 5.50

గొప్ప షికారి మృగ వినోది పిల్లి వంశంలోని ప్రధాన జంతువుల్ని గురించి రమ్యంగా రచించిన పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0433-X

**75. తుమ్మెద–పువ్వు**

THE FLOWER AND THE BEE

*అశోక్ దావర్*

అనువాదం : ఉషారాణి భాటియా (2005) పు. 32 ₹ 15.00

మితా–మితీల మనోహరమైన కథ ఇందులో ఉంది. కన్నుల పండుగైన రంగుల చిత్రాలతో, చమత్కారం చిందించే కథ.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-4397-4

**76. అయోధ్యా రాజకుమారుడు**

THE PRINCE OF AYODHYA

*హంస మెహతా*

అనువాదం : దాసు వామనరావు (1991) పు. 64 ₹ 55.00

పిల్లల కోసం రమ్యంగా ప్రత్యేకంగా రచించబడిన అయోధ్యా రాకుమారుడు శ్రీరాముని కథ. అందమైన, ఆకర్షణీయమైన బొమ్మలతో కూడిన పిల్లల పుస్తకం ఇది. పిల్లలకు నచ్చడమేకాక స్ఫూర్తిని కలిగించే రచన ఇది.

(12–14 సం. పిల్లల కోసం)

**77. వృక్ష జగత్తు**

THE WORLD OF TREES

*రస్కిన్ బాండ్*

అనువాదం : బి. రజనీకాంతరావు (2024) పు. 64 ₹ 160.00
మనకు నీడనిచ్చి, పవిత్ర భావాలను పెంపొందించే చెట్ల యొక్క పుట్టుక, వర్ణన, ఉపయోగాలు వివరించే పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0370-1

**78. ఏనుగు రూపా**

RUPA THE ELEPHANT

*మిక్కి పటేల్*

అనువాదం : ఉషారాణి భాటియా (2004) పు. 64 ₹ 18.00
అందంగా కనబడాలని రూపా పడిన ఆరాటం ఎంతో హృద్యంగా చెప్పబడిన కథ ఇది. రంగుల బొమ్మలతో కూడిన పుస్తకం.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0340-4

**79. మన దేశానికి స్వాతంత్ర్యం ఎలా వచ్చింది**

HOW INDIA WON HER FREEDOM

*కృష్ణ చైతన్య*

అనువాదం : ఉషారాణి భాటియా (1991) పు. 24 ₹ 7.50
భారతదేశ స్వాతంత్ర్యోద్యమం గురించి బాలలకు విషయ పరిజ్ఞానం, దేశభక్తిని పెంపొందించే బొమ్మల పుస్తకం.

(8–10 సం. పిల్లల కోసం)

**80. మితా–గారడి జోళ్ళు**

MITHA AND HER MAGIC SHOES

*బి.జి. గుజ్జరప్ప*

అనువాదం : ఉషారాణి భాటియా (2020) పు. 16 ₹ 40.00
మితా కలలో రెక్కలున్న జోళ్ళు తొడుక్కుని ఎగురుతున్నట్లు ఊహించి చెప్పే కథ. చక్కని చిత్రాలతో చిత్రించబడింది.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0427-2

**81. అనగనగా ఒక గ్రామంలో**

ONCE IN A VILLAGE

*హెచ్.సి. మదన్*

అనువాదం : ఉషారాణి భాటియా (1993) పు. 24 ₹ 6.00
జనాభా పెరుగుదలవల్ల మానవులు తమ రోజువారి అవసరాల కోసం చెట్లను నరికి వేసినందువల్ల వచ్చే పరిణామాలు, తద్వారా కలిగే అనావృష్టి మరియు

పర్యావరణానికి కలిగే నష్టం దీనిలో వర్ణించబడింది. ఈ పుస్తకం చక్కని చిత్రాలతో చిత్రించబడింది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-0394-5

**82. ఇది నా కథ**

THIS IS MY STORY

*వికీ ఆర్య*

అనువాదం : ఎమ్. (1993) పు. 24 ₹ 7.00

కన్నుల పండుగైన రంగుల చిత్రాలతో చమత్కారం చిందించే ఒక గొప్ప కథ. చిన్ని పిల్లలకు వినోదం కలిగిస్తుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0332-5

**83. వెర్రి బాగుల మామిడి**

MAD MANGO

ఎ.ఎన్. పెడ్నేకర్

అనువాదం : పి. విజయరాఘవ రెడ్డి (2005) పు. 32 ₹ 14.00

నవ్వు పుట్టించే ఒక మామిడి చెట్టు కథ. చాలా చక్కగా అందమైన చిత్రాలతో వివరింపబడింది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-4396-7

**84. ఒక రోజు జూలో**

A VISIT TO THE ZOO

*సవత్ సురతి* (1991) పు. 16 ₹ 5.50

జంతు ప్రదర్శనశాల లోని జంతువులను, చక్కని బొమ్మలతో పిల్లలకు పరిచయం చేసే పుస్తకం. ఇది పిల్లలు నచ్చేలా, మెచ్చేలా అందమైన రంగుల బొమ్మలతో చిత్రించబడింది.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం)

**85. రంగుల పండుగ**

FESTIVALS OF COLOURS

*మధు పవులి* (1990) పు. 16 ₹ 5.50

ఇది వివిధ రకాల రంగులను పిల్లలకు పరిచయం చేస్తుంది. బాలబాలికలకు రంగుల పట్ల ఆసక్తిని కలిగొంచే బొమ్మలతో కూడిన పుస్తకం.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0062-8

**86. మిడుతా ఎగిరిపో**

FLY, GRASSHOPPER

*సిజో తశీమా*

అనువాదం : ఎల్లూరి శివారెడ్డి (2005) పు. 36 ₹ 30.00

మిడుత దాని అస్థిత్వాన్ని గుర్తించి తెలియ చెప్పే కథ. ఈ కథ పిల్లల కోసం అందమైన బొమ్మలతో చిత్రించబడింది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0085-4

**87. చెప్పుకోండి నేనేం చేస్తున్నానో?**

GUESS WHAT I AM DOING

*ఎసిసియు*

అనువాదం : వి. భానుమూర్తి (2023) పు. 48 ₹ 185.00

అంతర్జాతీయ సాక్షరతా సంవత్సరం సందర్భంగా పిల్లల కోసం ప్రచురించిన బొమ్మల పుస్తకం. పిల్లలకు విజ్ఞానాన్ని, వికాసాన్ని కలిగిస్తుంది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-0220-9

**88. ఒక కాకి కథ**

A CROW'S TALE

*జూథాజిత్ సేన్ గుప్త* (2005) పు. 16 ₹ 6.00

కాకి దాని పిల్లలను పెంచి వాటిని ఎలా కాపాడుతుందో బొమ్మల ద్వారా వివరించే పుస్తకం.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0247-7

**89. మామిడిపండు కథ**

THE STORY OF A MANGO

*దేబాసిశ్ దేబ్* (2005) పు. 16 ₹ 12.00

పూర్తిగా అందమైన చక్కని చిత్రాలతో మామిడి పండుని గూర్చి వివరించే చక్కని పుస్తకం ఇది.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 81-237-0235-3

**90. అందరి తోడు అందరి నేస్తం**

STORIES FROM BAPU'S LIFE

*ఉమాశంకర్ జోషి*

అనువాదం : పి. విశ్వనాథరావు (1993) పు. 32 ₹ 8.50

ఇందులో గాంధీజీ జీవితంలో కొన్ని ముఖ్య సంఘటనలు ఆదర్శప్రాయంగా చెప్పబడ్డాయి. బాపు పాఠం చెప్పే పద్ధతి, జీవితంలోని కొన్ని సంఘటనలు ఇందులో వివరించబడింది.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 81-237-0626-X

**91. వన్యమృగ సంరక్షకుని సాహసాలు**

ADVENTURES OF A WILDLIFE WARDEN

*ఐ.ఆర్.సి. దావిదార్*

అనువాదం : పి. సాంబశివరావు (2023) పు.64 ₹ 65.000

రచయిత వన్యమృగాలను కాపాడటంలో అనుభవజ్ఞుడు. అడవి జంతువులతో ఆయన సాహస కార్యాలు, సంరక్షణ ఇందులో చక్కగా వివరించబడ్డాయి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-257-0576-7

**92. మహారాజా రంజిత్ సింగ్**

MAHARAJA RANJIT SINGH

*ప్రీతమ్ సింగ్*

అనువాదం : బి.వి. నరసింహారావు (1993) పు.32 ₹ 7.00

ఆలోచనాపరుడు, తెలివైనవాడు, ధైర్యవంతుడైన మహారాజా రంజీత్ సింగ్ ప్రజలందరినీ సమానం భావంతో పరిపాలించాడు. పిల్లలకు విజ్ఞానం పంచిపెట్టే విధంగా ఆయన కథ ఇందులో వివరించబడింది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-0651-0

**93. ఎవరెస్టు నా సాహసయాత్ర**

EVEREST MY JOURNY TO THE TOP

*బచేంద్రిపాల్*

అనువాదం : జి. సత్యనారాయణ (1993) పు.64 ₹ 7.00

ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన భారతీయ నారి బచేంద్రిపాల్ జీవిత చరిత్ర ఇందులో చక్కగా వివరింబపడింది. ఇది పట్టుదలతో ఎంతటి పనినైనా సాధించ వచ్చునని చెప్పే ఆమె సాహస గాథ.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0666-9

**94. వేసవి చెట్టు పోటీ**

THE SUMMER TREE CONTEST

*రాధా ఎం. ఖంబాడ్ కోణె*

అనువాదం : ఎస్. బాస్కరరావు (1994) పు. 32 ₹ 8.50

ప్రతి మొక్క సూర్యుణ్ణి ప్రేమిస్తుంది. సూర్యుణ్ణి ఎంతగా చెట్లు ప్రేమిస్తున్నాయో అందరికీ చెప్పే పోటీ యిందులో చూడవచ్చు. ఇందులోని కథ చక్కని చిత్రాలతో వివరింపబడింది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0628-6

**95. హ్యూయన్‌త్సాంగ్ భారతదేశ యాత్ర**

HUSUAN TSANG'S JOURNY TO INDIA

*బలిందర్, హరిందర్ ధనోవా*

అనువాదం : ఆర్. లక్ష్మణ శర్మ (1993) పు. 64 ₹ 7.00

ప్రఖ్యాతిగాంచిన చైనా యాత్రికులలో ఒకరైన హ్యూయన్‌త్సాంగ్ భారతదేశ యాత్రా, సాహస సంబంధమైన విశేషాలు ఇందులో చక్కగా వర్ణించబడ్డాయి. పిల్లలకు మంచి స్ఫూర్తిని కలిగిస్తుంది ఈ పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0629-4

**96. తాన్‌సేన్**

TANSEN

*అశోక్ దావర్*

అనువాదం : కాశీవఝుల రమ (2020) పు. 40 ₹ 75.00

ప్రసిద్ధ సంగీత విద్వాంసులలో మిక్కిలి ప్రసిద్ధుడు, కవి, అమర గాయకుడైన తాన్‌సేన్ జీవితాన్ని గూర్చి అద్భుతంగా బొమ్మలతో వివరించబడింది.

(8–10 సం. పిల్లల కోసం) ISJBN 81-237-0665-8

**97. రస్టీ సాహసాలు**

ADVENTURES OF RUSTY

*రస్కిన్ బాండ్*

అనువాదం : భార్గవీ రావు (2023) పు. 96 ₹ 70.00

బాలల సాహిత్యాన్ని సృష్టించడంలో అందెవేసిన చెయ్యిగా పేరు పొందిన రస్కిన్ బాండ్ రచించిన కథలు ఇందులో ఉన్నాయి. వినోదం, విజ్ఞానం కలిగించే కథల సంపుటి. రస్టీ సాహస సంబంధమైన విశేషాలు ఇందులో చక్కగా వర్ణించబడ్డాయి. ఇటీవల దూరదర్శన్ ద్వారా సీరియలైజ్ చేసి చూపించబడ్డాయి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978`81-237-1767-8

**98. జలియన్ వాలా బాగ్**

JALIANWALA BAGH

*భీష్మ సహాని*

అనువాదం : జె. భాగ్యలక్ష్మి (1994) పు. 56 ₹ 9.50

1919 ఏప్రిల్ 13న అమృత్‌సర్ లోని జలియన్‌వాలా బాగ్‌లో సభను జరుపు కుంటున్న వేలాది మంది అమాయకులైన భారతీయులను జనరల్ డయ్యర్ నిర్దాక్షణ్యంగా కాల్చి చంపుతాడు. అమృత్‌సర్‌లోని జలియన్‌వాలా బాగ్‌లో జరిగిన ఆ భయానక సంఘటనను ఇందులో బొమ్మలతో వివరించబడింది.

(12-14 సం. పిల్లల కోసం) ISBN 81-237-0905-6

**99. నీరు**

WATER

*రమా*

అనువాదం : ఆర్.ఎ. పద్మనాభరావు (1999) పు. 64 ₹ 9.50

భూమిపై ప్రాణకోటిని బ్రతికించే వస్తువులలో మరొక ముఖ్యమైన వస్తువు నీరు. మనిషి జీవితంలో నీరు అతి ముఖ్యమైన పాత్రను వహిస్తుంది. నీరుఎన్నో పనులకు ఉపయోగపడి మానవ పురోభివృద్ధికి కారణంగాఉంది. విద్యుత్ ఉపయోగానికి, వ్యవసాయానికి, గనులు త్రవ్వడానికి, కట్టడాలకూ, పరిశ్రమల్లో వాడకానికి ఎంతో ఉపయోగకారిగా ఉన్నది. పక్షులకు, చెట్లు, కీటకాలకు కూడ నీరు అవసరం. మనిషి ఆనందానికీ, సంతోషానికీ ఉపయోగకారి. పిల్లలకోసం రాయబడింది.

(12-14 సం. పిల్లల కోసం) ISBN 81-237-1047-1

**100. మథర్ థెరిసా**

MOTHER THERISSA

*లీలా మజుందార్, బచ్చి కర్కారియా*

అనువాదం : పి. నాగపద్మినీ దేవి (2004) పు. 64 ₹ 12.00

అందరికీ అమ్మ ఉంటుంది. మనం ఆకలిగా ఉన్నప్పుడు మన ఆకలి తీర్చడానికీ, అనారోగ్యంగా ఉన్నప్పుడు జాగ్రత్తగా చూడడానికి, మనం బాధపడుతున్నప్పుడు ఓదార్చడానికి మన అందరికీ అమ్మ ఉంటుంది. ఇవన్నీ చేస్తూ కూడా, అమ్మల కంటే భిన్నంగా ఉన్న ఒక మహనీయురాలు ఉన్నారు. ఆమె మదర్ థెరిసా, మన మధ్య తిరుగాడిన దేవత. ఇది మదర్ థెరిసా గుర్చి తెలిపే చక్కని పుస్తకం.

(12-14 సం. పిల్లల కోసం) ISBN 81-237-1316-8

**101. జవహర్‌లాల్ నెహ్రూ**

JAWAHARLAL NEHRU

*తారా ఆలీ బేగ్*

అనువాదం : ఎ. శశికాంత శర్మ (1995) పు. 64 ₹ 55.00

నవ స్వతంత్ర్య భారతదేశపు మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దేశ ప్రజలందరికీ సుపరిచితులు. భారత దేశ ఐక్యత కాపాడేందుకు కృషి చేసిన మహామనిషి. ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడు. మానవతామూర్తి. జవహర్ లాల్ తన దేశాన్ని, ప్రజలను ప్రేమించాడు. ప్రజలు కూడా అంతగా ప్రేమించారు.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-1314-4

**102. ఎడ్లబళ్ళు–ఉపగ్రహాలు**

BULLOCK CARTS AND SATTLITES

*మోనిషాబాబ్*

అనువాదం : సి.వి.ఎస్. శర్మ (1995) పు. 64 ₹ 55.00

1947లో భారతదేశం స్వతంత్ర దేశమైనప్పటి నుండి సాంకేతిక శాస్త్రీయ శక్తి దాని స్వంతమైంది. అప్పటి నుంచి అనేక రకాల రంగాలైన వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, వైద్యము, భౌతికశాస్త్ర క్షేత్రాలలోను ప్రయోగశాలలోనూ గణనీయన ప్రగతి కనిపించింది. ఎడ్ల బళ్ళు, ఉపగ్రహాలు, ప్రమిద దీపాలు, న్యూక్లియర్ శక్తి వంటి అన్నిటినీ మన దేశం ఇముడ్చుంది. సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం అవలంబించుకొంది. స్వాతంత్ర్యానంతరం జరిగిన సాంకేతిక అభివృద్ధితో దేశ పురోభివృద్ధి అన్ని రంగాలలో ఎలా జరిగిందో చక్కగా వివరించబడ్డది ఇందులో.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-1327-4

**103. మన వార్తా పత్రికల కథ**

THE STORY OF OUR NEWS PAPERS

*చంచల్ సర్కార్*

అనువాదం : కె. గోదావరి శర్మ (2004) పు. 64 ₹ 11.00

దబ్బున ఏదోపడినట్టు చప్పుడైతే మనకు మెలుకువ వస్తుంది. ప్రతిరోజు ఉదయాన్నే పేపరు కుర్రాడు దినపత్రికల కట్టని లెటర్‌బాక్స్ కన్నంలో నుండి తోసెయ్యడమో, బాల్కనీలోకి విసిరెయ్యడమో చేసి ఉంటాడు. వార్తా పత్రికలకి మూలం ఎక్కడ నుంచి వచ్చిందో వాటి ప్రాధాన్యత ఎంతో, ఆవెంత చిన్నవైనా ఎంత ప్రముఖ పాత్ర నిర్వహిస్తాయో చెప్పబడింది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-1422-6

**104. మన పరిసరాలలోని పాములు**

THE SNAKES AROUND US

*జాయ్ విటేకర్, రామ్ విటేకర్*

అనువాదం : జె.కోనేటిరావు (2004) పు.64 ₹ 55.00

అందమైన ఈ ప్రకృతిలో పాములు వహించే పాత్ర మనలను మంత్రముగ్ధుల్ని చేస్తుంది. వాటి రంగులు, పరుగులు మనలో మిక్కిలి ఆశ్చర్యాన్ని రేకెత్తిస్తాయి. చెట్లు పుట్టలలో దాక్కోవడంవల్ల అవేవో వింత జంతువులని అనిపిస్తాయి. వన్య జీవులపై ప్రత్యేక శ్రద్ధ కలవారు ప్రథమ పాఠాలను నేర్చుకొవడానికి పాములను మించిన విశేష జంతువులు మరిలేవు.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-1449-3

**105. చెట్టు అనగా ఏమిటి?**

WHAT IS A TREE

*మార్టి*

అనువాదం : కె. గురవయ్య (2004) పు.24 ₹ 15.00

ఇందులో చెట్టు ప్రాణికి ఎంత జీవనాధారమో, చెట్టువల్ల పర్యారణానికి ఎంత ఉపయోగమో వివరిస్తూ బాలలను హత్తుకునేలా రంగుల బొమ్మలతో సవివరంగా చెప్పబడింది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-0571-2

**106. గారడివాడు**

THE MAGICIAN

*విశాఖా*

అనువాదం : జె.ఎల్.రెడ్డి (2023) పు.32 ₹ 45.00

గారడిగాడు చేసే అన్ని అద్భుత కార్యాలనూ, వేసుకునే దుస్తులను నలుపు తెలుపు చిత్రాలతో వివరింపబడి ప్రచురించిన పుస్తకం. పిల్లలకు ఇది బాగా నచ్చుతుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-2882-7

**107. సూర్యకాంతం పువ్వులు – సీతాకోక చిలుకలు**

SUNFLOWERS AND BUTTERFLIES

*జయంతి మనోకరన్*

అనువాదం : ఈ.ఎస్. మణి (1996) పు.24 ₹ 9.00

సూర్యకాంతం పువ్వులపై ఎగిరే సీతాకోక చిలుకల్ని కంచన్ పట్టుకోవడానికి

ఎంత ప్రయత్నించినా పట్టుకోలేకపోతుంది. చివరికి సూర్యకాంతం పువ్వుల్ని, సీతాకోక చిలుకల్ని కంచన్ తన డ్రాయింగ్‌లో గీచి ఎంత తృప్తి పడుతుందో చెప్పే కథే యిది. బొమ్మలతో ఉండి పిల్లల్ని ఎంతగానో ఆకర్షిస్తుందీ పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-1666-4

**108. ఎతోవా పోరాటం గెలిచాడు**

ETOA MUNDA WON THE BATTLE

*మహాశ్వేతా దేవి*

అనువాదం : రాధాకృష్ణమూర్తి చల్లా (1996) పు.64 ₹ 7.50

చదవడం, వ్రాయడంవల్ల మనిషి మానవుడవుతాడు. తాను ఒక స్వేచ్ఛా జీవని, మానవుణ్ణి అని నిరూపించుకుంటాడు. ఆదివాసి బాలుడైన ఎతోవా చదువు కునేందుకు భూస్వామి కబంధహస్తాల నుండి ఎలా బయటపడ్డదీ, ఆ పిల్లవాడు చదువుకుని మానవుడిగా నిరూపించుకొనేందుకు బడిపంతులు ఏ విధంగా సహాయపడిందీ, ఎలా ఆ విజయం సాధించిందీ ఈ పుస్తకంలో వివరింప బడింది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-1315-0

**109. స్వామి–మిత్రులు**

SWAMI AND HIS FRIENDS

*ఆర్.కె. నారాయణ్*

అనువాదం : వాసిరెడ్డి సీతాదేవి (1996) పు.178 ₹ 29.00

పది సంవత్సరాల బాలుడైన స్వామినాథన్ జీవితం, ఉపాధ్యాయులతో అతని సంబంధం. హోమ్‌వర్క్, క్రికెట్, అతని మిత్రులు, బామ్మతో అవినాభావ సంబంధం ఇందులో చిత్రించబడింది. మాల్గుడిలోని స్వామి, అతని మిత్రులను గురించి చక్కగా చిత్రించిన రచన.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-1777-7

**110. మోహినీ భస్మాసుర**

MOHINI AND THE DEMON

*శాంతి రామేశ్వరరావు*

అనువాదం : పి. చంద్రశేఖర్ (2004) పు.32 ₹ 18.00

భస్మాసురుడు ఒక రాక్షసుడు, మాంత్రికశక్తి కలవాడు. అతనికి మొనదేలిన దంతాలు, వంపులు తిరిగిన కొమ్ములుండి ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తూ ఆనందించేవాడు. భస్మాసురుణ్ణి మోహిని తన నాట్యంతో ఎలా మోసం చేసి చంపింది చూడవచ్చు.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-1639-8

**111. నీట దాగిన అద్భుత ప్రపంచం**

WONDER WORLD UNDER WATER

*బి.ఎఫ్. చాప్‌గర్*

అనువాదం : కె. రాధాకృష్ణయ్య (1999) పు.78 ₹ 15.00

మనం నివసిస్తున్న ఈ భూమి సుమారు నాలుగింట మూడు వంతులు నీటితో ఆక్రమింపబడి ఉంది. మనం నేలపై నివసిస్తున్నాం కాబట్టి మనకు భూచరాలను గురించి తెలిసినంతగా జల నివాసులను గురించి తెలియదు. నీటిలో నివసించే ప్రాణుల్లో చేపలు అరుదైనవి ఇంకా ఊహీతీతమైనవి, నమ్మశక్యముగానివి. ఈ పుస్తకంలో అనేకరకాలైన చేపలను, మొసళ్ళను, తాబేళ్ళను వాటి ఆహార విధానాన్ని గురించి సవివరంగా వర్ణించబడింది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-2769-1

**112. గౌముఖ యాత్ర**

A JOURNEY TO GAUMUKH

*షీలా శర్మ*

అనువాదం : మద్దులూరి రామకృష్ణ (2020) పు.64 ₹ 55.00

దేవయాని, ఆదిత్యా ఇద్దరూ కలిసి వారి తాతయ్యతో ఉత్తరకాశీ నుండి గౌముఖం చూసి రావడానికి బయలుదేరి వెళ్ళారు. మార్గమధ్యంలో అనేక క్రొత్త ప్రదేశాలు, వంకర టింకర దారుల్లో ప్రయాణం సాగుతుంది. అక్కడ దేవదారు వృక్షాలు ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో పెరుగుతాయి. చివరికి గౌముఖం చేరుతారు. భాగీరథి నది పుట్టిన చోటు తెరుచుకున్న ఆవు నోరులా కనిపిస్తుంది. అందుచేతనే దాన్ని గౌముఖం అంటారు. వారి యాత్ర ఇందులో చక్కగా వర్ణించబడింది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-2995-4

**113. అడవిలో ఛారలు**

STRIPES IN THE JUNGLE

*గీతాకా జైన్*

అనువాదం : బి.బి.జి.తిలక్ (2021) పు.16 ₹ 35.00

సైబీరియా, భారతదేశం, సుమాత్రా, ఇండో–చైనాలోని వివిధ రకాల పులులగూర్చి పిల్లల కోసం తయారు చేసిన పుస్తకం. ఈ పుస్తకంలో పులులు, వాటి ఆహారం, ఉండేందుకు తగిన చోటు, అవి వేటాడే విధానాలు, వాటి ఆటలు, వాటివల్ల ప్రయోజనాలు ఇందులో చక్కగా వివరింపబడ్డాయి.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-4414-8

**114. పాము బెడద**

THE SNAKE TROUBLE

*రస్కిన్ బాండ్*

అనువాదం : పి. వెంకటేశ్వరరావు (2004) పు. 32 ₹ 11.00

ఈ చిన్న పుస్తకంలో తాతయ్య, అమ్మమ్మ, ఆంటియే కాక పెంపుడు జంతువులైన కొండచిలువ, కోతి, టోటో, చిలుక మొదలైన వాటి సహజీవనం, వాటి విచిత్ర ప్రవర్తనలు చిత్రించడం జరిగింది. ఇలాంటి కథలను పిల్లల కోసం సృష్టించడంలో రచయిత రస్కిన్ బాండ్ చాలా పేరు ప్రఖ్యాతులు గాంచిన వ్యక్తి. మిక్కీ పటేల్ గీచిన చిత్రాలు పుస్తకానికి వన్నె తెచ్చాయి. బాలలు చదివి ఆనందించే పుస్తకం.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 81-237-1637-0

**115. పదమూడు ఉత్తమ కథలు** (సంకలనం)

BEST THIRTEEN

*అనువాదం : కె. రామమోహన రాయ్* (1998) పు. 136 ₹ 37.00

అస్సామి, బెంగాలి, ఇంగ్లీషు, గుజరాతీ, హిందీ, కన్నడ, మళయాలం, మరాఠీ, ఒరియా, పంజాబి, తమిళం, తెలుగు మరియు ఉర్దూ మొదలగు భారతీయ భాషలలోని 13 ఉత్తమ కథలను ఏరి కూర్చిన సంకలనం యిది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-3685-1

**116. ప్రకంపనలు–మంటలు**

QUAKES AND FLAMES

*రస్కిన్‌బాండ్*

అనువాదం : టి. సుశీల (1999) పు. 64 ₹ 55.00

మనుష్యులకంటే ముందుగా జంతువులు భూకంపం రాబోతున్నట్టు పసికడ్తాయని అంటారు. పక్షులు, జంతువుల అరుపులు విన్న అర నిమిషములోనే దడదడ శబ్దంతో భూకంపం వస్తుంది. భూకంపాల్ని గురించి మంటల్ని గురించి పిల్లలకు ఉల్లాసం కలిగించే సంఘటనలు ఈ పుస్తకంలో వివరింప బడినవి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-2555-0

**117. www. కారడవి.కామ్**

www.ghanajungle.com

*హరికృష్ణ దేవసరే*

అనువాదం : ఈ. ఎస్. నారాయణ (2008) పు. 54 ₹ 50.00

నేటి సాంకేతిక ప్రపంచంలోని విజ్ఞానాన్ని జంతువులకు అన్వయిస్తూ సాగిన

చక్కని కథ ఇది. బిహారి అనే కోతి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని నేర్చుకుని వాళ్ళ అడవిలో ఒక ఇంటర్‌నెట్ సెంటర్‌ను తెరుస్తుంది. తన ఇంటర్‌నెట్ పరిజ్ఞానంతో అడవిలోని నేరస్తుల ఆటను కట్టించడమేకాక, విజ్ఞానాన్ని, వినోదాన్ని అడవిలోని జంతువులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందిస్తుంది. ఎంతో ఉత్కంఠతతో సాగే కథ.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5260-0

**118. నా జీవితం : సీతాకోక చిలుక కథ**

MY LIFE : THE TALE OF A BUTTERFLY

*అంజన సర్కార్*

అనువాదం: కె.ఎస్. వసంతలక్ష్మి (2001) పు.16 ₹ 15.00

సీతాకోక చిలుక యొక్క జీవిత చరిత్రని అందమైన చిత్రాలతో సవివరంగా ముద్రించబడి ప్రచురింపబడిన పుస్తకం. పిల్లలను ఆకర్షించే విధంగా బొమ్మలు ముద్రించ బడ్డాయి. బాలలు తప్పక చదవతగ్గ పుస్తకం.

(12–14 సం. పిల్లల కోసం)

**119. ఇల్లు అద్దెకు ఇవ్వబడును**

A FLAT FOR RENT

*లియో గోల్డ్‌బర్గ్ (మూలం హీబ్రూ) బ్రాచా కప్లాన్ (ఆంగ్లానువాదం)*

అనువాదం : బి.బి.జి.తిలక్ (2016) పు. 24 ₹ 60.00

మొదట హిబ్రూ భాషలో ప్రచురింపబడింది. నగరానికి దూరంగా ఒక లోయ అంచు మీది అయిదు అంతస్తుల భవనంలో ఒక అంతస్తు ఖాళీగా ఉంది. ఆ భవనంలో ఆ అంతస్తు ఎలా అద్దెకు ఇవ్వబడిందో వర్ణించబడింది. ఈ భవనంలో మిగతా నాలుగు అంతస్థుల్లో కోడిపెట్ట, కుక్కాపిట్ట, నల్లపిల్లి, ఉడుత ఉంటున్నాయి.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-4415-5

**120. అమ్మమ్మ అల్లిక**

GRANNY KNITS

*యురి ఓర్లెన్*

అనువాదం : జె. భాగ్యలక్ష్మి (2001) పు.42 ₹ 17.00

ఈ పుస్తకం మొదట హీబ్రూ భాషలో ప్రచురింపబడి చాలా ప్రాముఖ్యం పొందింది. అమ్మమ్మ అల్లికలను గురించి సచిత్రాల ద్వారా ముద్రించి ప్రచురింపబడిన పుస్తకం ఇది. పిల్లలు చదివి ఆనందించదగ్గ పుస్తకం.

(8–10ని సం. పిల్లల కోసం) ISBN 81-237-3476-7

**121. ఉయ్యాలపై మామా మూ**

MAMA MOO ON A SWING

*జజ్జూ, థామస్ వైస్ లాండర్*

అనువాదం : జె. భాగ్యలక్ష్మి (1996) పు. 32 ₹ 21.00

మామా మూ తన స్నేహితుడైన కాకి సహాయంతో ఉయ్యాల వేయించుకొని దానిపై కూర్చుని ఎలా ఊగిందో ఇందులో చక్కగా చిత్రించబడింది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-1944-3

**122. సూర్యుడు–చంద్రుడు**

THE SUN AND THE MOON

*రూపాంతరం: వర్షాదాస్*

అనువాదం : బి.బి.జి. తిలక్ (2024) పు. 16 ₹ 55.00

నోమా/కాన్‌కోర్స్, జపాన్ వారి ద్వారా మెరిట్ అవార్డ్ పొందినది ఈ పిల్లల పుస్తకం. సూర్య–చంద్రులపై ఆధారపడి అల్లబడిన కథ ఇందులో ఉంది. చక్కని చిత్రాలతో కూడిన ఈ పుస్తకం పిల్లలు మిక్కిలి ఇష్టంగా చదివే విధంగా ముద్రించ బడింది. సూర్య చంద్రులు ఎలా ఆవిర్భవించారో అనే అంశాన్ని కథగా చేసుకుని వెలువడిన చక్కని పుస్తకం

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-4416-2

**123. పిల్ల సింహం గర్జించటం నేర్చుకొంది**

A BABY LION LEARNS TO ROAR

*ఇందూ రాణా*

అనువాదం : కె.ఎస్. వసంతలక్ష్మి (2001) పు. 24 ₹ 12.00

ఒక తండ్రి సింహం తన కొడుకు అయిన సింహం పిల్లతో కలిసి ఒక అడవిలో ఉండేవాడు. రోజురోజు పెరిగి పెద్దవుతున్నా కానీ ఆ సింహం అరవడం లేదు. ఆ మగ పిల్ల సింహానికి గర్జించటం మాట అలా ఉంచి అరవటం కూడా రాదు. ఆ పిల్ల సింహం ఎలా గర్జించటం నేర్చుకొందో, తండ్రి సింహం పిల్ల సింహానికి గర్జించడమెలా నేర్పిందో ఈ చిన్న పుస్తకంలో చక్కని చిత్రాలతో వివరించబడింది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-3475-0

**124. చిత్రగ్రీవం**

GAY NECK

*ధనగోపాల్ ముఖర్జీ*

అనువాదం : దాసరి అమరేంద్ర (2007) పు. 164 ₹ 30.00

ఒక పావురం వార్తలను చేరవేసే విలక్షణ విహంగంలా పరిణితి చెందడానికి ఇచ్చిన శిక్షణ, దానిమీద చూపించిన శ్రద్ధ–వీటిని గురించి మనసుల్ని వెలిగించేలా అపుడపుడు గుండెలు పిండేలా–చెప్పుకొచ్చిన చక్కని కథ. చిత్రగ్రీవాన్ని పెంచిన ఒక పదహారేళ్ళ సున్నిత మనస్కుడైన కుర్రాడు తన పావురానికి ఎంతటి విలక్షణ శిక్షణను ఇచ్చాడో, దాని ద్వారా ప్రపంచయుద్ధ సమయంలో పావురం నిర్వహించిన పాత్రను చెప్పుకొస్తారు ముఖర్జీ ఈ పుస్తకంలో. చిత్రగ్రీవం ధైర్యము, విశ్వప్రేమ అన్న విశిష్ట సందేశాలను అందరికీ చేరవేసే వాహిక కూడా.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-5018-7

**125. నేపాలీ మండూకం సాహసాలు**

ADVENTURES OF A NEPALI FROG

*కనక్‌మణి దీక్షిత్*

అనువాదం : దాసరి అమరేంద్ర (2009) పు. 118 ₹ 95.00

భక్త ప్రసాద్ భృగుతో ఖట్మండుకు చెందిన ఒక యువ మండూకం. అప్పుడప్పుడే చిరుకప్ప దశను దాటిన ఆ మండూకం నేపాల్ చుట్టిరావడానికి పూనుకుంటుంది. ఒక మహానదిలో ఒక రేకుడబ్బాను నావగా మలచుకుని ప్రయాణం చేస్తుంది. మారుమూల గ్రామాలు, పట్టణాలు చూస్తూ దేశమంతా తిరుగుతుంది. పైలెటు కోటు జేబులో కూర్చుని ఆకాశమార్గంలో తిరిగి ఖట్మండు చేరుకుంటుంది. నేపాల్ అద్భుత దృశ్యాలను, భౌగోలిక స్థితిగతులను ఇందులో చూడవచ్చు.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5449-9

**126. సూర్యకన్యలు**

THE SUN FAIRIES

*స్వప్నదత్త*

అనువాదం : ఇ. విజయలక్ష్మి (2015) పు. 24 ₹ 40.00

సూర్యకన్యలు సూర్యుని సలహాతో ఆకాశంలో కోట కట్టడానికి పూనుకున్నారు. అయితే ఆ కోట కట్టడానికి చేసిన వస్తువు తెల్లగా దూదిపింజలై, ఆ తరువాత మేఘాలై ఏ విధంగా వర్షాన్నిచ్చాయో ఆ కథ ఇందులో చక్కగా వర్ణించబడింది. రంగుల చిత్రాలతో రమ్యంగా చిత్రించబడి, పిల్లలను ఆకర్షిస్తుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 81-237-1668-0

**127. శాశ్వత మిత్రులు**

A FRIEND FOREVER

*ఆంద్రిలా మిత్ర*

అనువాదం : పత్తిపాక మోహన్ (2016) పు. 24 ₹ 70.00

ఒకానొక ఒంటరి చెట్టు కథ ఇది. మిత్రుల కోసం ఆరాటపడుతూ రోజూ ఎదురు చూపులు చూస్తున్న చెట్టు గురించి ఇందులో చదవవచ్చు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5056-9

**127. సముద్రతీర గ్రామం**

A VILLAGE BY THE SEA

*అనితా దేశాయ్*

అనువాదం : ఎం.వి. చలపతిరావు (1997) పు. 215 ₹ 28.00

సముద్రతీర గ్రామం–నగర, గ్రామ పర్యాటక, సామాజిక పరివర్తన, స్థల వర్ణన, వర్షాకాలం గ్రామజీవనానికి సంబంధించిన వాస్తవిక చిత్రణ. గ్రామ ప్రాంతానికి చెందిన కుర్రాడు హరి. అతను నగరంలో ఎలా ఉద్యోగాన్ని సంపాదించింది, భవిష్యత్తుగూర్చి నిశ్చితమైన ప్రణాళిక రూపొందించుకుని చివరికి యింటికి చేరడాన్ని ఈ పుస్తకంలో చక్కగా చిత్రించింది రచయిత్రి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 81-237-2095-1

**129. పప్పు కష్టాలు**

PAPPU'S PROBLEM

*కమలేష్ మహేంద్ర*

అనువాదం : ఈ.ఎస్. నారాయణ (2008) పు. 48 ₹ 17.00

పప్పు గౌహతిలో నివసిస్తుంటారు. నగరంలోని శబ్ధ కాలుష్యంవల్ల పప్పు ప్రతి రోజు భయంతోపాటు ఎన్నో ఇబ్బందులకు గురవుతూ ఉంటాడు. వేసవి సెలవుల్లో తన మేనమామతో అమ్మమ్మ ఇంటికి పల్లెటూరికి వెళ్లి ఆ ప్రశాంత వాతావరణంలో సెలవులను ఆనందంగా గడుపుతాడు. తిరిగి వచ్చాక తన స్నేహితులతో కలిసి శబ్ధకాలుశ్యం బారిన పడకుండా పప్పు ఏం చేశాడో ఇందులో చూడవచ్చు.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5291-4

**130. ప్రేమ బంధం**

A BOND OF LOVE

*పుష్పా సక్సేనా*

అనువాదం : తిరునగరి వేదాంతసూరి (2018) పు. 24 ₹ 45.00

మోహన్‌కు వాళ్ళ తాతతో మంచి దోస్తి. ఒకనాడు ఆయన మోహన్ కోసం ఒక

మామిడి మొక్కను తెస్తాడు. తాత, మనవళ్ళు పెరటిలో నాటుతారు. కొన్నాళ్ళకు తాత మరిణిస్తాడు. ఆ చెట్టులో మోహన్ తన తాతను చూసుకుంటూ ఉంటాడు. కొన్ని రోజులకు ఆ చెట్టుకు మామిడి కాయలు కాస్తాయి. కాయల కోసం పిల్లలు రాళ్లు విసరగా అది మోహన్ వాళ్ళ అమ్మకు తగులుతుంది. దాంతో ఆ చెట్టును కొట్టేసేందుకు సిద్ధపడగా మోహన్ ఎలా అడ్డు పడింది ఇందులో చూడవచ్చు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5286-0

**131. తోకలు**

TAILS

*హైడ్రోస్ అలువా*

అనువాదం : పత్తిపాక మోహన్ (2018) పు. 24 ₹ 50.00

ప్రపంచంలోని జంతు, పక్షిజాలాలన్నింటికి వాటివాటిని గుర్తించేందుకు ఎన్నో గుర్తులున్నాయి. కొన్నింటిని వాటివాటి రంగులతో గుర్తిస్తే, మరి కోన్నింటిని వాటి అవయవాల ఆధారంగా గుర్తిస్తాము. వివిధ జంతువులు, పక్షుల అందమైన తోకలు వాటి ఉపయోగాల గురించి వివరించే బొమ్మలతో కూడిన పుస్తకం.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5210-5

**132. బిర్జూ కష్టాలు**

BIRJU KI MUSIBAT

*సోమా కౌశిక్*

అనువాదం : ఈ. ఎస్. మణి (2020) పు. 24 ₹ 45.00

బిర్జూ ఒక మందబుద్ధి గల పిల్లవాడు. అతనిపైన ఎర్రదారం పడితే చనిపోతావని ఎవరో చెబుతారు. ఒక రోజు వాళ్లమ్మ ఎర్రదారంతో ఏదో కుడుతూ ఉంటే ఒక దారంపోగు వెళ్లి అతనిపై పడుతుంది. దాంతో తాను చనిపోయానని గోల చేస్తాడు. అతను చనిపోలేదని, బతికే ఉన్నాడని ఎవరు చెప్పినా వినడు. అటు తర్వాత ఆ మందబుద్ధి పడిన కష్టాలు, పొందిన ఇబ్బందులు ఇందులో చదవచ్చు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5420-8

**133. గాలి చిరునామా ఎక్కడ**

WHERE DOES WIND LIVE

*శాంతిని గోవిందన్*

అనువాదం : నీరజ జవ్వాజి (2020) పు. 24 ₹ 50.00

హమీద్ ఒక యువరాజు. ఒకరోజు వాళ్ల కోటపైన ఎగురుతున్న ఒక అందమైన గాలిపటాన్ని అతడు చూస్తాడు. తనూ గాలి పటాన్ని ఎగురేయాలన్న పట్టుదలతో

ఉంటాడు. అందుకు అనుకూలంగా గాలి వీయక పోవడంతో తను యువరాజుననే గర్వంతో చేసే మారాం ఇందులో చూడవచ్చు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5462-8

**134. చక్రాల కథ**

THE COMMING OF WHEELS

*అనూప్ రాయ్*

అనువాదం : కందేపి రాణీప్రసాద్ (2020) పు. 16 ₹ 55.00

నేటి ఆధునిక జీవితంలో చక్రం కనుక్కున్నాక మనిషి జీవితం మరింత వేగవంతం అయ్యింది. అటువంటి చక్రాల పుట్టుక నేథ్యాన్ని అందమైన బొమ్మలతో బొమ్మలతో చూపించే కథ ఇది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5208-2

**135. అద్భుతమైన సెలవులు**

THE WONDERFUL VACATION

*అనురాధ బాసిన్ జమ్‌వాల్*

అనువాదం : పుట్టపర్తి నాగపద్మిని (2008) పు. 16 ₹ 20.00

సెలవులనగానే సంతోషపడని పిల్లలు ఉండరు. ఆటపాటలతో ఆ సెలవులను గడపాలనుకుంటారు. కానీ ఈ కథలో పిల్లలు సెలవులు వృథా చేయకుండా అనాథాశ్రమంలోని వృద్ధుల కోసం ఉపయోగిస్తారు. వృద్ధుల కోసం ఒక నాటకాన్ని ప్రదర్శించి, నాటకం ద్వారా వచ్చిన డబ్బుతో వృద్ధులకోసం టేప్‌రికార్డర్ కొనిస్తారు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5399-7

**136. తెలివైన రైతు, నలుగురు దొంగలు**

THE CLEVER FORMER AND FOUR THUGS

*సోమా కౌశిక్*

అనువాదం : తిరునగరి వేదాంతసూరి (2008) పు. 32 ₹ 70.00

ఒక ఊరిలో నలుగురు దొంగలు ఉండేవాళ్ళు. ఆ ఊరివాళ్ళందరు వారి చేతుల్లో ఏదో ఒక సందర్భంలో మోసపోయినవారే. అదే ఊరికి చెందిన ఒక రైతు తన తెలివితేటలతో వాళ్ళకు బుద్ధొచ్చేలాగా చక్కని గుణపాఠం నేర్పుతాడు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5404-8

**137. మృగరాజు–ముళ్ళపంది**

THE LION AND HEDGEHOG

*జె.బి. శర్మ*
అనువాదం : నీరజ జవ్వాజి (2024) పు. 16 ₹ 55.00
పుట్టిన ప్రతి ప్రాణికి ఏదో ఒక విశేషముంటుంది. ముళ్ళపంది ఉపయోగం, ఒక సింహం రాజ్యంలో అది చేసిన సేవలు, దాని విలువను చూపించే పుస్తకమిది.
(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5265-5

**138. చున్మున్‌కు స్వేచ్ఛ**
CHUNMUN FINDS FREEDOM
*కమలేష్ మహేంద్ర*
అనువాదం : దోర్బల బాలశేఖర శర్మ (2008) పు. 16 ₹ 20.00
సూమీ, రవి అన్నాచెల్లెలు. సూమికి ఒకరోజు దారిలో గాయపడ్డ ఒక పక్షి దొరుకుతుంది. ఆపదలో ఉన్న దానిని మానవత్వంతో రక్షించి అన్నాచెల్లెలు దానిని కాపాడుతారు. బొమ్మలతో కూడిన పుస్తకమిది.
(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5287-7

**139. ఆనందీ ఇంద్రధనుస్సు**
ANANDI'S RAINBOW
*అనూప్ రాయ్*
అనువాదం : పత్తిపాక మోహన్ (2008) పు. 20 ₹ 25.00
బొమ్మలతో కూడిన కథ ఇది. తోటలో విరిసిన ఇంద్ర ధనుస్సులోని ఏడు రంగులను తన కుంచెతో తోటలోని పువ్వులకు, సూర్యునికి వేస్తుంది ఆనంది.
(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5209-9

**140. ముత్తు కలలు**
MUTHU'S DREAMS
*కామాక్షి బాలసుబ్రహ్మణ్యం*
అనువాదం : పత్తిపాక మోహన్ (2016) పు. 32 ₹ 50.00
ముత్తు చురుకైన బాలుడు. తాను చేపలా ఈదాలని, పక్షిలా ఎగరాలని, చంద్ర మండలాన్ని చుట్టిరావాలని కలలు కనేవాడు. ఒకనాడు వాళ్ళ ఊరికి ఒక ఉపాధ్యాయుడు వస్తాడు. చంద్రమండలానికి వెళ్ళడం అసాధ్యం కాదని, సముద్రం లోకి జలాంతర్గామి ద్వారా వెళ్ళవచ్చని ప్రోత్సహిస్తాడు. ఇలాంటి కలలు కనేవారిని బాగా ప్రోత్సహించేందుకు మంచి ఉపాధ్యాయుడు కావచ్చని తెలుపుతాడు.
(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5148-1

**141. నెమలి పించంపైన కళ్ళు**

EYES ON THE PEACOCK'S TAIL

*వాయు నాయుడు*

అనువాదం : మాదిరాజు గోవర్ధనరావు (2017) పు. 24 ₹ 55.00

ఇది మనం నెమలి పించంపైన చూసే కళ్ళకు సంబంధించిన ఆసక్తికరమైన రాజస్థానీ జానపద గాథ. నెమలి అందాన్ని చూసి మనసుపడి సూర్యుని కుమార్తె నెమలిని పెండ్లి చేసుకుంటుంది. అటుతర్వాత జరిగే ఆసక్తికర పరిణామాలు ఇందులో చక్కగా వర్ణింబడ్డాయి.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5461-1

**142. మంత్రం–తంత్రం**

MANTR-TANTR

*హజారీ ప్రసాద్ ద్వివేది*

అనువాదం : కొమ్మిశెట్టి మోహన్ (2009) పు. 32 ₹ 25.00

హజారీ ప్రసాద్ ద్వివేది సాహిత్య కృతులు అందరికీ సుపరిచితమే. ఆయన పిల్లల కోసం కథలు రాశారని చాలా తక్కువ మందికి తెలుసు. వీటిని చదువుతుంటే పంచతంత్రం కథలు గుర్తుకొస్తాయి.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5453-6

**143. మంగూ బొంగరం**

MANGU'S TOP

*కామాక్షి బాలసుబ్రహ్మణ్యం*

అనువాదం : కందేపి రాణీప్రసాద్ (2008) పు. 24 ₹ 19.00

మంగు తనదైన ఒక ఆటవస్తువు కావాలని చాలారోజులుగా చూస్తుంటాడు. మంగూకు ఒక రోజు ఒక బొంగరం దొరుకుతుంది. దానిని ఎంతో ప్రేమగా పొదుముకుని రంగుపూసి అందంగా తయారు చేస్తాడు. చివరికి అది చక్కని శబ్దంచేస్తూ తిరుగుతుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5338-6

**144. చిట్టెలుకమ్మ బేగం గులాబో, ఆమె ఎర్ర బెలూను**

BEGAM GULABO MOUSIE AND HER BALOONS

*ఖుద్సియా జైది*

అనువాదం : ఆడెపు లక్ష్మీపతి (2008) పు. 24 ₹ 19.00

బేగం గులాబో ఒక చిట్టెలుక. ఆమెకు చెట్టు వేర్ల నడుమ ఒక దుకాణం ఉంది.

ఒక రోజు అనుకోకుండా ఒక బెలునులో చిక్కుకుని ఒక చిట్టి యక్షుడు ఆమె దుకాణానికి చేరుకుంటాడు. తిరిగి ఆ యక్షుడు వాళ్ళ లోకానికి ఎలాచేరాడో సరాదా అయిన ఈ కథలో చూడవచ్చు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5450-5

**145. ప్రేమ్‌చంద్ బాల సాహిత్యం: పదమూడు కథలు**

PREMCHAND KI TERAH BAL KAHANIYAN

*సంకలనం: హరికృష్ణ దేవసరే*

అనువాదం : ఆర్. శాంతా సుందరి (2007) పు. 164 ₹ 45.00

పిల్లలకోసం మంచి కథలు రాసిన ప్రసిద్ధ కథా రచయిత ప్రేమ్‌చంద్. పిల్లల మౌళికమైన ఆలోచనలు గౌరవింపబడాలి, వాళ్ళు జీవితంలో ఏదైనా సాధించే స్వాతంత్ర్యం వాళ్లకుండాలి అన్న ఆలోచనలకు అనుగుణంగా ఈ కథలను రచించారు.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-4829-0

**146. గాయపడిన కాకి కథ**

GAYAL KAVVE KI KAHANIYAN

*రమేశ్ బేడి*

అనువాదం : చిల్లర భవానీదేవి (2009) పు. 24 ₹ 30.00

చోటుకు ఒక రోజు స్కూలు నుంచి ఇంటికి వెళుతుంటే రోడ్డు ప్రక్కగా పడిఉన్న ఒక గాయపడిన కాకిపిల్ల కనిపిస్తుంది. దానిని ఇంటికి తీసుకెళ్ళి సపర్యలుచేసి, మందురాసి కట్టుకట్టి అది కోలుకునేలా చేస్తాడు. చోటుతో పాటు అతని అక్క కూడా సమయాన్నంతా కాకితోనే గడుపుతుంది. జంతుప్రేమను తెలిపే కథ.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5595-5

**147. వానకోసం ఎదురు చూపులు**

WAITING FOR THE RAIN

*కామాక్షి బాలసుబ్రహ్మణ్యం*

అనువాదం : డి. సుజాతా దేవి (2024) పు. 24 ₹ 55.00

వేలు ఒక రైతు. వ్యవసాయం చేస్తూ జీవితం గడుపుతుంటాడు. ఒకసారి కాలం దాటిపోయినా ఎంతకూ వానలు పడవు. అతను అన్ని ప్రయత్నాలు చేస్తాడు. అయినా వానలు కురవవు. వానలు ఎందుకు కురవలేదో, అందుకు కారణం ఏమిటో ముసలమ్మ వేలుకు తెలుపుతుంది. ప్రకృతికి మనిషికి గల సంబంధాన్ని చక్కగా వివరించే కథ ఇది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5675-2

**148. అద్భుత సాహసం**

UNUSUAL COURAGE

*అభిలాష్ వర్మ*

అనువాదం : ఐతా చంద్రయ్య పు. 24 ₹ 25.00

రాజు అల్లరి పిల్లవాడు. వేసవి సెలవుల్లో తన చెల్లెలు, బాబాయి పిల్లలు రాము, బంటీలతో కలసి నానమ్మ, తాతయ్యల గ్రామానికి వెళ్తాడు. అక్కడ వీళ్ళు ఎంతో అల్లరి చేస్తారు. ఊరిలో చెరువు ప్రక్కన దయ్యం ఉన్నదనే పుకారు రహస్యాన్ని చేంధించాలని నిర్ణయించుకున్న ఈ నలుగురు పిల్లలు చేసిన సాహస కథ ఇది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5674-5

**149. ప్రాణ స్నేహితులు**

SAHELI

*సురేఖ పాణందికర్*

అనువాదం : చంచకచర్ల రమేశ్‌బాబు (2024) పు. 56 ₹ 140.00

ఇది సోహినీ, మోహినీల కథ. సోహిని ఒక ఒంటె. తన నెచ్చెలి సోహినితో మోహిని చేసిన సాహసాలు ఇందులో చూడోచ్చు. సోహిని, మోహినీ ఒకే రోజు పుడతారు. కలిసి పెరిగి పెద్దవుతారు. గ్రామ సర్పంచ్ కొడుకు ఆడపిల్లల పట్ల చేస్తున్న ఆగడాలను అందరికీ తెలియజెప్పి, తన స్నేహితురాండ్రతో స్మగ్లర్లను పట్టించి సర్పంచ్ అక్రమ వ్యాపారాల ఆట మోహిని ఎలా కట్టిస్తుందో ఇందులో చూడవచ్చు.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5600-4

**150. హరిత వనం స్నేహితులు**

FRIENDS OF THE GREEN FOREST

*విమలేంద్ర చక్రవర్తి*

అనువాదం : దోర్బల బాలశేఖర శర్మ (2020) పు. 16 ₹ 45.00

చెట్లు పెంచడం వల్ల, అడవులను సంరక్షించడం వల్ల ప్రకృతికి ప్రకృతిలోని అన్ని జీవజంతువులకు మేలు ఎలా కలుగుతుందో తెలిపే కథ ఇది. ఒక అడివిలో నివసించే సింహం, ఏనుగు, జింక, తాబేలు, ఉడుత మొదలగు ఐదుగురు మిత్రులు పర్యావరణ పరిరక్షణకై ఎలా ఆలోచించారో ఈ కథ చెబుతుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5761-2

**151. తుమ్మచెట్టు దయ్యం**

BABOOL KA BOOTH

*గురుదయాల్ సింగ్*

అనువాదం : కోటగిరి నారాయణ గౌడు (2023) పు. 32 ₹ 90.00

ఒక గ్రామంలోని కొంత మంది అల్లరి పిల్లలు గ్రామస్తుల మూఢనమ్మకాలను ఎలా ఆటపట్టించారో ఇందులో చూడవచ్చు. గ్రామాన్ని ఆనుకుని వున్న దిబ్బ ప్రక్కనవున్న తుమ్మచెట్టు పైన దయ్యాలుంటాయన్న ఊరి వారి నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని గోపి అతని మిత్రులు బొగ్గు, తాడు మొదలగు వస్తువుల సహాయంతో తుమ్మచెట్టు పైన మంట రాజేసి గ్రామస్తులను భయానికి గురిచేస్తారు. మూఢ నమ్మకాలను ప్రారదోలేందుకు పనికొచ్చే చక్కని కథ.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5957-9

**152. నవోదయం**

NAYASAVERA

*బల్‌దేవ్ సింగ్ బద్దన్*

అనువాదం : ఐతా చంద్రయ్య (2024) పు. 16 ₹ 55.00

బల్‌దేవ్ సింగ్ బద్దన్ పిల్లల కోసం రాసిన కథ ఇది. ఒక అడవిలో అధికారం చేస్తున్న కొన్ని సింహాలు రోజుకొక్కటి చొప్పున అడవిలోని జంతువులను భుజించ సాగాయి. అలా రోజురోజుకు అడవిలోని జంతువులన్నీ నశించడాన్ని చూసిన దేవదూతలు సింహాల రూపంలో వెళ్ళి క్రూరమైన జీవితాన్ని గడుపుతున్న సింహాల మనసులను ఏవిధంగా మార్చింది ఇందులోని కథాంశం.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5927-2

**153. చిట్టిచీమ తప్పిపోయింది**

THE LOST ANT

*కమల్‌కాంత్ కోనేర్*

అనువాదం : ఎస్. స్పందన (2024) పు. 16 ₹ 55.00

ఒక చీమ తల్లి మాటలు పెడచెవిన పెట్టి ఇంట్లోంచి బయటకు వెళ్తుంది. అలా వెళ్ళడంతో అది దారి తప్పిపోయి ఎన్నో ఇబ్బంధులను ఎదుర్కుటుంది, ఎన్నో ప్రమాదాల్ని ఎదుర్కొంటుది. దారి పొడుగునా దానికి ఎవరెవరు పరిచయమైనారో దీనిలో చూడవచ్చు. అందమైన బొమ్మలతో కూడిని చక్కని పుస్తకమిది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6129-9

**154. మనసు పక్షి**

THE BIRD OF MIND

*విమలేంద్ర చక్రవర్తి*

అనువాదం : కందేపి రాణీప్రసాద్ (2020) పు. 16 ₹ 35.00

మానవునికి, ప్రకృతికి, ప్రకృతిలోని జంతుజాలానికి మధ్య ఉన్న విడదీయరాని సంబంధాన్ని తెలియజేసే బొమ్మలతో కూడిన పుస్తకమిది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6141-1

**155. మామిడిపండు పక్షులు**

THE MANGO BIRDS

*దీప అగర్వాల్*

అనువాదం : పత్తిపాక మోహన్ (2015) పు. 16 ₹ 40.00

రసాలూరే మామిడి పండ్లను చూసి అత్యాశ కలిగిన వ్యక్తి అన్నీ పండ్లను తానే సొంతం చేసుకోవాలని అనుకుంటాడు. అతని ఆశను అడియాశ చేస్తూ చెట్టు మీది మామిడి పండ్లన్నీ ఏవిధంగా మాయమైపోయి, అందమైన పక్షులైనాయో ఈ కథలో చూస్తాం.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5821-3

**156. టిల్‌టిల్ సాహసం**

TILTILS ADVENTURE

*స్వప్నా దత్తా*

అనువాదం : షహనాజ్ ఫాతిమా (2011) పు. 16 ₹ 25.00

తాబేలు తాప్సీ సముద్రతీరంలో ప్రయాణం చేస్తూ, దారి వెంట తన పిల్లలపై దాడి చేయాలని చూసే డేగల బారి నుండి ఎలా తప్పించుకుంటూ గమ్యాన్ని ఎలా చేరుకుందో దీనిలో చూడవచ్చు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6112-1

**157. చిన్నారి సూర్యుడు**

NANHE SURAJ

*జస్వంత్ సింగ్ బిర్ది*

అనువాదం : వి. త్రివేణి (2024) పు. 16 ₹ 55.00

ప్రకృతిలోని అందాలను, వనాలను, లేలేత సూర్యకాంతిలో చిగురించిన, పూలవనం అందాలను ఈ కథలో చూడవచ్చు. మంచు బిందువులు, వాటిలో ప్రతిబింబించే సూర్యున్ని చూసి పిల్లలు ఎలా ఆనందించారో తెలిపే కథ.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6338-5

**158. డ్రాగన్ సునామి**

DRAGAN TSUNAMI

*హేమా పాండే*

అనువాదం : ఆడెపు లక్ష్మీపతి (2023) పు.72 ₹ 180.00

సముద్రంలో వుండే సునామీ అనే అతిపెద్ద డ్రాగన్ విరుచుకు పడుతుందని, తద్వారా అంతా తుడిచిపెట్టుకు పోతుందని జపాను ప్రజల ప్రగాఢ నమ్మకం. ఇది జపాను ప్రజల నమ్మకాలు, జీవన విధానం, ఆచార వ్యవహారాలను తెలిపే పది చక్కని జానపద కథల పుస్తకం. ఇది పిల్లల్నే కాదు పెద్దవారినీ అకర్శిస్తుంది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6260-9

**159. తపస్సు**

TAPASYA

*సీతేష్ ఆలోక్*

అనువాదం : దాసరి వెంకటరమణ (2015) పు.16 ₹ 55.00

మనస్సు లగ్నం చేసి చేస్తే ఎటువంటి పనినైనా సాధించవచ్చుననే దానికి నిదర్శనం ఈ కథ. తపస్సు చేసి దేవుని వరం పొంది గణితంలో ప్రావీణ్యత పొందాలనుకునే మనవడి మనసును మార్చిన తాత అతనిలో ఏవిధంగా ఉత్సాహాన్ని నింపుతాడో ఇందులో చూడవచ్చు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237- 6339-2

**160. నోనా మరియు వాన**

NONA AND THE RAIN

*ప్రియా నాగరాజన్*

అనువాదం : ప్రసేన్ (2015) పు.24 ₹ 45.00

మానవులకు, ప్రపంచంలోని అన్ని ప్రాణులకు సూర్యుడు మరియు వర్షం వల్ల కలిగే ఉపయోగాన్ని వివరించే చక్కని పిల్లల కథల పుస్తకం ఇది. అందమైన బొమ్మలతో కూడిన కథ పిల్లలకు బాగా నచ్చుతుంది. దీనిని ప్రసేన్ తెలుగులోకి అనువదించారు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6041-4

**161. అమెరికా ఆదివాసుల జానపద కథలు**

NATIVE AMERICAN FOLK TALES

*ఉషా అయ్యంగార్*

అనువాదం : ఆడెపు లక్ష్మీపతి (2020) పు.60 ₹ 105.00

అమెరికా ఆదివాసుల జానపద కథలు రాసినవి కావు, అవి నోటిమాట ద్వారా ఒక తరం నుండి మరో తరానికి అందాయి. యూరోపియన్లు ఈ కథలకు రాత

రూపం ఇచ్చారు. సర్వసాధారణంగా మనుషుల్లోనూ, జంతువుల్లోనూ ఉండే మోసకారితనం, కపటం, తెలివితేటలు, వంచన, ధగా మొదలగు గుణాలను తెలియ జేస్తాయి. ఈ అమెరికా జానపద కథలకూ, మన భారతీయ జానపద కథలకూ కొంత సారూప్యత వుంది. రెండింటిలోనూ, జంతువులు మానవ లక్షణాలను కలిగి వుండి మనుష్య భాషలో సంభాషించడాన్ని మనం చూడవచ్చు.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6334-7

**162. రంగురంగుల జండాల ప్రపంచం**

THE COLOURFUL WORLD OF FLAGS

*కె.వి. సింగ్*

అనువాదం : ఎ.వి. జనార్దన రావు (2023) పు. 72 ₹ 215.00

ప్రతి దేశానికి ఒక జండా ఉంటుంది. దాని యొక్క ఆవిర్భావ వికాసాల చరిత్ర వుంటుంది. మన జండా త్రివర్ణ పతాకం. జండా రూపొందించే విధానం, దానిని ఎలా గౌరవించాలి. ఏఏ సమయాల్లో ఎలా ప్రదర్శించాలి. ఇతర పద్ధతులు ఏమిటి, ఎవరెవరు ఏఏ జండాలను ఉపయోగిస్తారు. ఇతర జండాలు వాటి వాటి వివరాలు ఈ రంగుల జండాల ప్రపంచంలో చూడొచ్చు.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5820-6

**163. అడవిలో ఆనందం**

JOY IN THE JUNGLE

*శాంతను తమూలీ*

అనువాదం : పుట్టపర్తి నాగపద్మిని (2010) పు. 24 ₹ 25.00

కజిరంగ అరణ్యానికి సమీపంలో ఉండే మనూకు అడవి జంతువులతో ఉండే అనుబంధాన్ని తెలిపే కథ ఇది. అంతేకాక జంతువులు ఆపదలో ఉన్నప్పుడు భూతదయతో అతను వాటిని ఎలా కాపాడింది ఈ కథలో చూడవచ్చు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5764-3

**164. చంద్రుడు లెక్క మరిచిపోయాడు**

CHANDA GINTI BOOLGAYA

*సంజీవ్ జైస్వాల్ 'సంజయ్'*

అనువాదం : పత్తిపాక మోహన్ (2024) పు.32 ₹ 90.00

చంద్రుడు ఒక రోజు ఆకాశంలోని చుక్కలను లెక్కపెట్టాలనుకుంటాడు. వెంటనే లెక్కించడం మొదలు పెడతాడు. అలా లెక్కపెడుతుండగానే తెల్లవారి పోతుంది. మళ్ళీ మరుసటి రోజు లెక్కపెట్టడం మొదలు పెడతాడు. లెక్క పూర్తవకుండానే

తెల్లవారి పోతుంది. రోజూ ప్రయత్నిస్తూ, ప్రయత్నిస్తూ విసుగు చెందిన చంద్రుడు సూర్యుని సహాయంతో చుక్కలెన్నున్నాయో తెలుసుకుని ఎంతో సంతోషిస్తాడు.
(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6114-5

**165. అఖ్ఖన్ కన్ను**

AKHAN KI ANKH

*సయ్యద్ అసద్ అలీ*

అనువాదం : తుమ్మూరి రాంమోహన్ రావు (2020) పు. 16 ₹ 55.00

అమాయకుడైన టీపూ వాళ్ళ బాబాయి ఉండే టగ్‌పురా (మోసాల పల్లె)కు వెళ్తాడు. అతణ్ణి మోసగించాలని చూస్తాడు అఖ్ఖన్ అనే మోసగాడు. టీపూ వాళ్ళ బాబాయి అతని ఎత్తుకు ఏవిధంగా పై ఎత్తు వేసి అతణ్ణి చిత్తు చేస్తాడో ఈ కథలో చూడొచ్చు.
(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5955-5

**166. తెనాలి రామకృష్ణుని చమత్కార కథలు**

WITTY STORIES OF TENALI RAMA

*పున:కథనం, సంకలనం: రెడ్డి రాఘవయ్య* (2010) పు. 64 ₹ 65.00

తెనాలి రామలింగం, తెనాలి రామకృష్ణుడు పేర్లతో ప్రసిద్ధి చెందిన రామకృష్ణుని చమత్కార హాస్యకథలను గురించి తెలియనివారు ఉండరనేది అతిశయోక్తి కాదు. తెనాలి రామకృష్ణుని హాస్యాన్ని, చమత్కారాన్ని తెలిపే పద్దెనిమిది కథల సంకలనమిది. ఒక్కో కథ ఒక్కో అంశాన్ని, హాస్యాన్ని చూపిస్తుంది.
(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5911-1

**167. నాకొక జిరాఫీ కావాలి**

A REAL GIRAFFE

*దీప అగర్వాల్*

అనువాదం : కందేపి రాణీప్రసాద్ (2016) పు. 20 ₹ 45.00

తన పుట్టినరోజు కానుకగా తనకొక నిజమైన జిరాఫీ కావాలని పట్టుబడతాడు అక్షయ్. అమ్మనాన్నలు ఎన్నో విలువైన కానుకలు ఇవ్వచూస్తారు. కానీ తనకు జిరాఫీయే కావలంటాడతను. ఏవిధంగా అతన్ని ఒప్పించింది, ఎలా నచ్చచెప్పింది, జంతువులు సంరక్షణ శాలలు, అడవుల్లో వుండడమెందుకో తెలుపుతుంది.
(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5763-6

**168. చెట్లతో కలిసి ఎదుగుతూ ...**

GROWING UP WITH TREES ...

*రస్కిన్ బాండ్*

అనువాదం : నీరజ జవ్వాజి (2020) పు. 64 ₹ 155.00
ప్రకృతిని గురించి, ఆ ప్రకృతి లోని అన్ని జీవరాసులు, ప్రాణులు వాటి వాటి గొప్పతనాన్ని రస్కిన్ బాండ్ ఇందులో కథలుగా మలచారు. ఇందులో ఎనమిది చక్కని కథలున్నాయి. నదులు, పక్షులు, కొండలు, గుట్టలు, వృక్షాలు, జంతువులు వంటివి ఇందులో మనం చూడొచ్చు.

(12-14 సం. పిల్లల కోసం) ISBN 978-81-37-6030-8

**169. గోలు డప్పు కథ**

GOLU KI DHAPLI

*ప్రవీణ్ దవే*

అనువాదం : ఐతా చంద్రయ్య (2015) పు. 20 ₹ 45.00
గోలు వాళ్ళ నాయనమ్మతో కలిసి ఉండేవాడు. నాయనమ్మ ఒక రోజు కట్టెలు అమ్మగా వచ్చిన రూపాయలతో ఏమైనా తేవాలా అని అడగగా డప్పు కావాలని కోరతాడు. నాయనమ్మ వద్ద దానికి సరిపడే రూపాయలు లేక పోవడంతో డప్పును కొనలేక పోతుంది. గోలు తన మంచితనం, పరోపకార బుద్ధితో డప్పును ఎలా సాధించుకున్నాడు ఇందులో చూడవచ్చు.

(10-12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6113-8

**170. ఘనదా సాహసాలు**

ADVENTURES OF GHANADA

*ప్రేమేంద్ర మిత్ర*

అనువాదం : కె. సురేశ్ (2024) పు.224 ₹ 195.00
కానన్ డొయిలే, షెర్లాక్ హోమ్స్ మాదిరిగా మనమ మరిచిపోలేని విధంగా ప్రేమేంద్ర మిత్ర సృష్టించిన విలక్షణ పాత్ర ఘనదా (ఘనశ్యాం దాస్). ఘనదా కథలు బెంగాలీ సాహిత్యంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందాయి. ఈ కథా సంకలనంలో అద్భుతం, ఆశ్చర్యం అనిపించే ప్రసిద్ధమైన కొన్ని కథలున్నాయి.

(12-14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5946-3

**171. ఎందుకు?**

KYON?

మీనాక్షి స్వామి

అనువాదం : పత్తిపాక మోహన్ (2020) పు.20 ₹ 45.00
ప్రశ్నించడం నేర్చుకోవడంతో తెలుసుకోవాలనే కుతుహలం పెరుగుతుంది. ప్రతి అంశాన్ని గురించి తెలుసుకోవాలని, అది అలా ఎందుకుంది, ఇలా ఎందుకు

లేదు అనే ప్రశ్నని ఉదయింప జేస్తుంది. అలా పిల్లల మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తూ వచ్చిన చక్కని పుస్తమిది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6115-2

**172. రావణుడు**

RAWAN

*అంజనీ శర్మ*

అనువాదం : షహనాజ్ ఫాతిమా (2015) పు. 16 ₹ 55.00

దసరా సందర్భంగా రామ్‌లీలా ఉత్సవాలు నిర్వహిస్తూ రావణ దహనం చేయడం మనం చూస్తుంటాం. కొంత మంది బాలబాలికలు కలిసి ఏవిధంగా రావణుణ్ణి తయారు చేసింది, వాళ్ళు ఎలా దహనం చేసింది ఈ కథలో చూడవచ్చు. దీనిని షహనాజ్ ఫాతిమా తెలుగులోకి అనువదించింది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5956-2

**173. రింటూ, అతని దిక్సూచి**

RINTU AND HIS COMPASS

*అభిజిత్ సేన్ గుప్తా*

అనువాదం : కమలాకర రాజేశ్వరి (2020) పు. 20 ₹ 45.00

రింటూకి వాళ్ళ నాన్న ఇత్తడితో తయారు చేయబడి, అద్భుతమైన సూది ఉన్న ఒక దిక్సూచీని బహుమతిగా ఇచ్చాడు. అది చూడడానికి చిన్న జేబు గడియారం లాగా ఉంది. సెలవుల్లో తల్లిదండ్రులతో కలిసి సుందరబన్స్‌లోని బఖ్ఖాలికి విహార యాత్రకు వచ్చిన రింటూ తన వెంట దిక్సూచిని తెచ్చుకుంటాడు. అనుకోకుండా ఒక వింత వ్యక్తి సముద్రం ఒడ్డున రింటూకూ తారసపడతాడు. తనకంటే ఎక్కువగా ఎప్పుడూ తిరిగే అతనికి ఆ దిక్సూచి అవసరమనుకుని అతనికి ఇచ్చి వెళ్ళిపోతాడు. అందుకు రింటూ ఏమాత్రం బాధపడలేదు. పైగా ఎంతో గర్వించాడు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6130-5

**174. రెండు కుక్కల కథ**

A TALE OF TWO DOGS

*దీపక్ ప్రహరాజ్*

అనువాదం : టి. మాధవీ లత (2020) పు. 20 ₹ 45

ఒక నగరంలో ఒక పేదపిల్లవాడు, ధనవంతుల పిల్లవాడు ఉండేవారు. ఆ ఇద్దరికీ పెంపుడు కుక్కలన్నాయి. పేదవాని కుక్క ఎంతో బొద్దుగా ఉండేది. యజమాని చెప్పే ఆజ్ఞలన్నింటినీ పాటించేది. పేదవాని కుక్క వీధికుక్క. దానిని చూసి అతడు

చింతిస్తుండేవాడు. ఒకనాడు ధనవంతుని ఇంటికి దొంగలు కన్నం వేస్తారు. ధనవంతుని కుక్క హాయిగా నిద్రిస్తే, పేదవాని ఆ కుక్క దొంగలను పట్టిస్తుంది. దానితో అతని విలువ పెరుగుతుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6531-0

**175. డోబూ–రాజకుమారుడు**

DOBU AUR RAJKUMAR

*గోవింద్ శర్మ*

అనువాదం : ఐతా చంద్రయ్య (2023) పు. 28 ₹ 80.00

రాజకుమారుడు డోబూ ఒకనాడు అనుకోకుండా ఒక గాడిద పిల్లను చూస్తాడు. అతనికి అది ఎంతగానో నచ్చుతుంది. ఎలాగో దానిని కోటలోకి చేరుస్తాడు. దానితోనే అడుకునేవాడు. పెద్దవాడయ్యాక కూడా గాడిదపిల్ల డోబూ స్నేహాన్ని మాత్రం వదిలిపెట్టలేదు. అది కూడా శత్రురాజులకు బుద్ధి చెప్పడంలో, ఇతరత్రా అతనికి ఎన్నో విధాల సహాయపడుతుంది.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6533-4

**176. మీసాల కథ**

A TALE OF MUSTECH

*ఆర్.కె. మూర్తి*

అనువాదం : మామిడి హరికృష్ణ పు. 22 ₹ 50.00

రాముకు ఒకనాడు మీసాలు పెంచుకోవాలని కోరిక కలుగుతుంది. భార్యకు అదే విషయం తెలపగా ఆమె కూడా అంగీకరిస్తుంది. అది మొదలు మీసం పెంచడం మొదలుపెట్టిన రాము పని మానుకుని తన కాలాన్నంతా కేవలం మీసం సంరక్షణకే వినియోగించసాగాడు. ఎలాగైనా మీసాన్ని కత్తిరింపజేసి తిరిగి అతనిని పూర్వపు రాములాగా మార్చేందుకు అతని భార్య, బావమరిది పన్నిన పన్నాగం నవ్వుపుట్టిస్తుంది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6534-1

**177. కాబూలీవాలా**

KABULIWALA

*రవీంద్రనాథ్ ఠాగూర్*

అనువాదం : డా. పత్తిపాక మోహన్ (2024) పు. 20 ₹ 65.00

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ పిల్లల కోసం రాసిన కథ ఇది. దీనిని ఠాగూర్ జీవించి ఉండగానే ఆంగ్లంలోకి అనువదించారు. ఆ ఆంగ్లానువాదానికి తెలుగు

అనువాదం ఇది. చిన్నారి మినీ నేపథ్యంగా బాలల మనస్తత్వానికి అద్దం పట్టే చక్కని కథ ఇది. ఇందులో బెంగాల్ జీవన విధానంతో పాటు కాబూలీల గురించి కూడా పిల్లలకు చక్కగా తెలుస్తుంది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6561-7

**178. ఎవరు పెద్ద మూర్ఖుడు**

WHO IS THE BIGGER FOOL

*శ్రీకృష్ణకుమార్ త్రివేది*

అనువాదం : షేక్ అబ్దుల్ ఘనీ (2020) పు.16 ₹ 35.00

గాడిద తోక, ఎవరు పెద్ద మూర్ఖుడు అనే రెండు కథల పుస్తకం ఇది. ఒక కథ నక్క చతురతకు సంబంధించినదైతే మరో కథ ఇద్దరు పరమ మూర్ఖులకు సంబంధించింది. ఆదిస్ అబేబే లోని ఇద్దరు మిత్రులు తమ పనివాళ్ళను పెద్ద మూర్ఖులుగా భావిస్తారు. ఒకనాడు ఆ ఇద్దరిలో వారిలో ఎవరు పెద్ద మూర్ఖుడో నిర్ణయించాలనుకుని చెరో పని ఇస్తారు. చక్కని సరాదా అయిన కథ ఇది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6610-2

**179. చిన్నారి పియూ, తన మాయల డబ్బా**

PIU AND HER MAGIC BOX

*సోరిత్ గుప్తా*

అనువాదం : ఎస్. రఘు (2024) పు.20 ₹.65.00

చిన్నారి పీయూకు ఒకనాడు వానలో ఒక పాత పెన్సిల్ డబ్బా దొరుకుతుంది. ఆ మాయల పెన్సిళ్ళు పీయూ కోరుకున్నట్టుగా అన్ని పనులు చేసిపెడతాయి. తన మాయల పెన్సిళ్ళతో వర్షానికి తడిసి అస్తవ్యస్తమైన ఊరిని పీయూ ఒక అందమైన చిత్రంలాగా మలుస్తుందీ కథలో.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6611-9

**180. అండమాన్ పురాతన జానపద గాథ**

AN ANCIENT TALE FROM ANDAMAN

*అన్విత అబ్బి*

అనువాదం : నీరజ జవ్వాజి (2024) పు.16 ₹ 55.00

ఫేర్తజిదో అనే వెదురు నుండి పట్టిన ఒకానొక వ్యక్తి అండమానీయులకు ఆది పురుషుడని అక్కడి వారి నమ్మకం. అతని వల్లనే తమ సంతతి ఏర్పడిందని అతనే తొలుత బంగాళాదుంపలను కనిపెట్టి వాటిని ఉడక బెట్టడం నేర్చుకున్నాడని నాగరికతకు సంబంధించిన అన్ని పనులను అతడే కనిపెట్టాడని, చివరకు తాడుతో

ఒక పెద్ద నిచ్చన తయారుచేసుకుని తన భార్యతో కలిసి ఆకాశంలోకి వెళ్ళాడని అండమాన్ ప్రజల నమ్మకం. పార్థసేన్ గుప్తా బొమ్మలను అందించారు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6609-6

**181. ఏది ఇస్తామో దానిని తిరిగి పొందుతాము**

WHATEVER YOU GIVE

*శుద్ధసత్వ బసు*

అనువాదం : పత్తిపాక మోహన్ (2012) పు. 16 ₹ 30.00

చిత్రకారుడు, రచయిత అయిన శుద్ధసత్వ బసు తానే స్వయంగా చిత్రాలు గీసి చిట్టి పొట్టి మాటలతో పిల్లల కోసం రూపొందించిన చక్కని పుస్తకం ఇది. ఇది పిల్లలకు ప్రకృతితో పాటు మనకు ఏమేమి, ఏవిధంగా తిరిగి వస్తాయో వివరించే పుస్తకం. ఇది పాఠశాల సన్నద్ధ దశలోని పిల్లలకు చక్కగా ఉపయోగ పడుతుంది.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 978-81-237-6432 -0

**182. పెట్టెలో పెళ్ళికూతురు: మరికొన్ని కథలు**

A BRIDE INSIDE THE CASKET AND OTHER STORIES

మనోజ్ దాస్

అనువాదం : గొల్లపూడి కృష్ణకుమారి (2020) పు. 128 ₹ 60.00

సుప్రసిద్ధ ఒడియా, ఆంగ్ల రచయిత మనోజ్ దాస్ పిల్లలకోసం ఏర్చికూర్చి రాసిన భారతదేశ జానపద కథల సంకలనం ఇది. ఇందులోని కథలన్నీ జానపద సాహిత్యం నుంచి సేకరించినవే. ప్రతి కథ విలక్షణమైనదే. పిల్లలనే కాదు పెద్దల్ని కూడా ఈ సంకలనం ఎంతగానో ఆకర్షిస్తుంది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6429-0

**183. ఐదుగురు మిత్రులు**

PANCH DOST

*శిరీన్ రిజ్వీ*

అనువాదం : షహనాజ్ ఫాతిమా (2024) పు. 26 ₹ 70.00

ఒక అడవిలో నివసించే కుక్క, బాతు, ఉడుత, కాకి మరియు కోతి ఏవిధంగా స్నేహాన్ని చేసాయో ఆపదల్లో ఒకరికొకరు ఎలా సహాయం చేసుకుని ఆపదల నుండి గట్టెక్కారో ఈ కథలో చూడవచ్చు.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6433-7

**184. షీబూకు గంట దొరికింది**

SHEEBU THE SHEEP

*నీతూ శర్మ*

అనువాదం : పత్తిపాక మోహన్ (2012) పు.12 ₹ 25.00

గొర్రెపిల్ల శీబూకు ఒకనాడు ఒక అందమైన గంట దొరుకుతుంది. దానిని అది తన మెడలో కట్టుకుని మురిసిపోతుంది. అంతలోనే అది ఎక్కడో పడిపోతుంది. చికటిలో అది కనిపించకపోయే సరికి స్నేహితుల సలహాపై మిణుగురు జుగ్నూ సహాయాన్ని అర్థిస్తుంది. జుగ్ను, అతని మిత్రులు కలిసి చీకట్లో మిణుకు మిణుకు మంటూ వెలుగుతూ చివరకు పొదమాటున ఉన్న గంటను శీబూకు అప్పగిస్తారు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6443-6

**185. హృదయ బంధం**

LOST AND FOUND

*ఆసియాలో శాంతి కోసం పుస్తకాల ప్రచురణ కార్యక్రమం*

అనువాదం : పెరుగు రామకృష్ణ (2025) పు.24 ₹ 70.00

యుద్ధం, సంఘర్షణల వల్ల తలెత్తే సంక్షోభాలకు తొలి బాధితులు పిల్లలు. వారి పసి మనసుల్లో శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం వెళ్ళివిరిసేందుకు, సహచర ప్రజల్లో వివక్షలేకుండా ఉండేదుకు పుస్తకాల ప్రచురణ కోసం 'లిజన్ టూ మీ..' అనే పథాకాన్ని మొదలు పెట్టగా, అందులో భాగంగా ప్రచురించిన పుసకం. దేశాల సరిహద్దుల్లో ఉండే పిల్లల మధ్య చెరిగిపోయిన ఎల్లల గురించి, పెనవేసుకున్న బంధం గురించి ఈ కథ చక్కగా వివరిస్తుంది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6434-4

**186. గురువును మించిన శిష్యుడు**

BETTER THAN THE BEST

*రామేంద్ర కుమార్*

అనువాదం : టి. సంపత్ కుమార్ (2023) పు.16 ₹ 55.00

ఒక దేవాలయం అరుగు మీద నివసించే అనాథ బాలుడు విజయుడుగా నిలిచిన కథ ఇది. ప్రతిభ కలిగిన ఒక గురువు చేతిలో చక్కగా తీర్చిదిద్దబడిన ఆ బాలుడు జాతీయస్థాయి పరుగు పందెంలో ఎలా విజేతగా నిలిచాడో తెలిపే స్ఫూర్తివంతమైన కథ ఇది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6431-3

**187. చతురతకు బహుమానం**

CHATURAYI KA PURASAKAR

*రాకేశ్ చక్ర*

అనువాదం : సూర్యా ధనంజయ్ (2020) పు. 12 ₹ 50.00

సుజాన్ ఎంతో తెలివైన వాడు. చురుకైనవాడు. దేశసంచారం చేసే అతను ఒక రాజ్యానికి చేరుకుంటాడు. తన తెలివితేటలతో రాజును ప్రసన్నం చేసుకుంటాడు. త్వరలోనే రాజ్యంలో ప్రసిద్ధి పొందుతాడు. అది గిట్టని ఒక క్షురకుడు ఎలాగైనా సుజాన్‌కు శిక్షించాలని ప్రయత్నిస్తాడు. చివరకు అతడే శిక్షను అనుభవిస్తాడు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6768-0

**188. సెలవు**

HOLYDAYS HAVE COME

*రవీంద్రనాథ్ ఠాగూర్*

అనువాదం : కందేపి రాణీ ప్రసాద్ (2020) పు. 16 ₹ 35.00

రవీంద్రనాథ్ ఠాగూర్ బాల సాహిత్యం ఇది. ఫటిక్ తన గ్రామంలో స్నేహితులతో స్వేచ్ఛగా తిరిగే బాలుడు. తల్లి కోరికపై మేనమామతో చదువు కోవడానికి కోల్‌కత్తా వెళ్తాడు. అక్కడి పరిస్థితులు, నగర వాతావరణం అతనిని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఎలాగైనా అక్కడి నుండి బయటపడాలని చూస్తాడు. ఒకనాటి వర్షపు రాత్రి ఎవరికి చెప్పకుండా మామ ఇంట్లోంచి వెళ్ళిపోతాడు. జ్వరంతో కాగిపోతున్న అతనిని పోలీసులు తీసుకువస్తారు. తల్లి రావడంతో తిరిగి ఇంటికి వెళ్ళి పోతాడు.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6879-3

**189. చిన్నా కష్టాలు**

CHOTU'S MISADVENTURES

*కుమ్‌కుమ్ సోమాని*

అనువాదం : వి. త్రివేణి (2013) పు. 24 ₹ 40.00

జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రాచుర్యాన్ని తెలిపే పుస్తకం ఇది. ఉదయం లేచింది మొదలు సాయంకాలం వరకు వాతావరణ కాలుష్యం, రెదనల మధ్య చిన్నా ఎంతగా అతలాకుతలమయ్యాడో ఇందులో చూడొచ్చు. శబ్ద, వాయు కాలష్యాల వల్ల ఎన్ని ఇబ్బందులు కలుగుతున్నాయో చూడవచ్చు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6818-2

**190. తుంపా మరియు పిచ్చుకలు**

TUMPA AND THE SPARROWS

స్వప్నమయి చక్రవర్తి
అనువాదం : ఆలూరి విజయలక్ష్మి (2013) పు. 16 ₹ 55.00
రైల్వే శాఖలో పనిచేసే తుంపా వాళ్ళ నాన్నకు తన సొంత ఊరికి బదిలీ అవుతుంది. సామాన్లు సర్దుతుంటే పుస్తకాల అల్మారాలు తుంపాకు పిచ్చుక పిల్లలు కనిపిస్తాయి. తన వాటిని అలాగే వదిలేసి వెళ్తే పిల్ల తినేస్తుందని తుంపా తన తల్లితండ్రులతో చెప్పి ప్రయాణాన్ని కొన్ని రోజుల పాటు వాయిదా వేస్తుంది. ఆ పక్షిపిల్లలు ఎగరడం నేర్చుకున్నాక వాటి భావాలను చదువుతూ తుంపా ఎంతో సంతోషిస్తుంది.
(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6769-7

**191. సమ్మీకి నేస్తం దొరికింది**

SUMMY THE SNAIL

*రూపమ్ క్యారోల్*

అనువాదం : బండారు జయశ్రీ (2013) పు. 16 ₹ 30.00
సమ్మీ ఒక నత్త. మంచి స్నేహితుల కోసం అన్వేషిస్తూ అది అన్ని ప్రాంతాలు తిరుగుతుంది. కనిపించిన ప్రతి ప్రాణిని తనతో స్నేహం చేయాల్సిందిగా అభ్యర్థిస్తుంది. అందరూ తిరస్కరిస్తారు. చివరకు ట్రేవర్ అనే సీతాకోక చిలుక తనతో స్నేహం చేస్తుంది. స్నేహ ప్రాశస్త్యాన్ని వివరించే అందమైన బొమ్మల కథ.
(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6772-7

**192. లకుముకి పిట్ట ఎగరడం నేర్చుకుంది**

A BABY HORNBILL LEARNS TO FLY

*దిలీప్ కుమార్ బరువా*

అనువాదం : స్వాతి శ్రీపాద (2020) పు. 16 ₹ 35.00
ఇది ఒక పిల్ల లకుముకిపిట్ట కథ. భయం భయంగా తల్లి గూటిలో ఉండి ఎగిరేందుకు భయపడుతున్న పిల్ల లకుముకి పిట్ట చివరకు తన ప్రాణాలకు అపాయం సంభవించినప్పుడు ఎలా ఎగిరిందో తెలిపే చక్కని కథ. ప్రసిద్ద అస్సామీ రచయిత దిలీప్ కుమార్ బరువా రచించారు.
(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6770-3

**193. మనం మరిచిపోలేని జంతువులు**

ANIMAL YOU CAN'T FORGET

*రస్కిన్ బాండ్*

అనువాదం : అయినంపూడి శ్రీలక్ష్మి (2020) పు. 40 ₹ 75.00
ప్రసిద్ధ ఆంగ్ల రచయిత రస్కిన్ బాండ్ రాసిన ఏడు కథల సంకలనమిది. బాలలకు

సృష్టిలోని ఇతర ప్రాణులపట్ల ఉన్న ప్రేమ, వాటిపట్ల ఉన్న మమకారం ఈ కథల వల్ల తెలుస్తుంది. అన్నిటికీ మించీ రచయిత తన బాల్యంలో తాను అనుభూతి చెందిన విషయాలు, ఇంట్లో జరిగిన సంగతుల్ని రచయిత వివరించారు.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6883-0

**194. నాయనమ్మ : పాకిస్తానీ కథ**

DAADI

*హసన్ మంజర్*

అనువాదం : జి.వి. రత్నాకర్ (2015) పు. 28 ₹ 55.00

ఈ పుస్తకం రెండు పాకీస్తానీ కథల సంకలనం. ప్రేమ, ఆప్యాయతల విలువలను తెలిపే ఈ కథలు రెండూ కూడా పిల్లల చుట్టూ తిరిగేవే. పిల్లలకు పెద్దల పట్ల సాటి ప్రాణుల పట్ల ప్రేమలను పెంచేవే. మొదటి కథ వృద్ధురాలైన నానమ్మను కాసిమ్ ఎంతగా ప్రేమిస్తాడో తెలుపుతుంది. కాగా రెండవ కథ 'శత్రువు' పిల్లలకు పశుపక్షుల పట్ల ఎంత ప్రేమ ఉంటుందో తెలుపుతుంది.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6881-6

**195. టిప్పు సుల్తాన్ కథ**

THE STOORY OF TIPU SULTAN

*సంధ్యా రావు*

అనువాదం : పత్తిపాక మోహన్ (2007) పు. 16 ₹ 12.00

ఇది ఒకానోక పెద్దపులి కథ. మైసూరు పులిగా ఖ్యాతి పొందిన టిప్పు సుల్తాన్ జీవిత కథ. రెండు వందల సంవత్సరాల క్రితం మైసూరును పరిపాలించిన ఈయన రాజధాని శ్రీరంగపట్టణం. తన రాజ్యమైన మైసూరును రక్షించడానికి ఆంగ్లేయుల నెదురించి తన 48వ యేట యుద్ధంలో అసువులు బాసాడు టిప్పు సుల్తాన్. సంధ్యా రావు రాయగా, రోనాల్డ్ గోవేజ్ వేసిన నలుపు తెలుపు రేఖా చిత్రాలతో రూపొందించబడిందీ పుస్తకం.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5146-7

**196. గుణపాఠం**

TIT FOR TAT

*కెంగ్‌సమ్ కెంగ్‌లాంగ్*

అనువాదం : జక్కుల మల్లికారాణి (2013) పు. 12 ₹ 25.00

అస్సామియా బాల సాహిత్య పత్రిక 'మోచక్' సహకారంతో ఎన్.బి.టి నిర్వహించిన కార్యశాలలో రూపొందిన పుస్తకమిది. ఒక వీధి కుక్క తన పిల్లలతో పాటే అడవి

కుక్కను పెంచుతుంది. అది పెరిగి పెద్దయ్యాక విశ్వాసగాతకంతో ఊరకుక్కను తినాలని చూస్తుంది. చివరకు ఎలాంటి గుణపాఠం లభించిందో తెలిపే కథ.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6817-5

**197. సేవకుడైన రాజు**

THE ROYAL SWEEPER

*రమేంద్ర కుమార్*

అనువాదం : పత్తిపాక మోహన్ (2015) పు. 20 ₹ 65.00

దాదాపుగా ఒడియా భాషా సాహిత్య సంస్కృతులన్నీ జగన్నాథమయ మనడంలో సందేహం లేదు. పూరిలోని జగన్నాథ రథయాత్ర గురించి మనకు తెలిసిందే. రథం వెళ్ళే దారిని పూరి మహారాజు చీపురుతో శుభ్రం చేయడం ఆనవాయితీ. పూరి రాజు పురుషోత్తమ దేవ్ కంచి రాజకుమార్తెను ఇష్టపడగా ఊద్చేవానికి తన కుమార్తెతో వివాహం చేయనని కంచి రాజు తిరస్కరిస్తాడు. జగన్నాథుని మహిమతో పురుషోత్తమ దేవుడు కంచి రాజును ఎలా ఓడించింది, ఎలా వివాహం చేసుకున్నది తెలిపేగాథ.

ISBN 978-81-237-6891-5

**198. బొమ్మల పిన్ని**

KHILONEWALI

*శంకర్ సుల్తాన్ పురీ*

అనువాదం : జి.వి. రత్నాకర్ (2015) పు. 16 ₹ 55.00

బాల్యంలోని సంఘటనలు, కలిగిన ఆలోచనలు భవిష్యత్తులో ఏవిధంగా ప్రభావాన్ని చూపుతాయో తెలిపే కథ. అభిషేక్ తన బాబాయి ఇంట్లో ఉండి చదువుకుంటాడు. ఒకనాడు ఒక బొమ్మలమ్మే పిన్ని వద్ద ఉన్న సైనికుని బొమ్మను చూస్తాడు. పిన్ని కొనివ్వకపోగా, బొమ్మల పిన్ని ఇచ్చిన బొమ్మను సైతం లాక్కుని విసిరేస్తుంది. పెద్దయ్యాక పట్టుదలతో అతడు సైన్యంలో చేరతాడు. చిన్నతనంలో తనకు సైనికుని బొమ్మను ఇచ్చి తనలో స్ఫూర్తిని నింపిన బొమ్మలపిన్నిని వెతుక్కుంటూ వెళ్ళి వృద్ధాప్యంలో ఉన్న ఆమెకు సహకారం అందజేస్తాడు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-6880-9

**199. ఝాన్సీరాణి కథ**

THE STORY OF JHANSI RANI

*సంధ్యా రావు*

అనువాదం : పత్తిపాక మోహన్ (2024) పు. 16 ₹ 30.00

ఒక్కసారి 1857వ సంవత్సరం గుర్తుకు తెచ్చుకోండి. అట్లాగే భారతీయ వీరనారీ మణుల్లో ఒకరైన ఝాన్సీరాణిని గుర్తుకు తెచ్చుకొండి. ఇది అచ్చంగా ఆమె కథే. ఆంగ్లేయులను ఎదురొడ్డి పోరాడి నిలిచిన ఈ వీరనారీమణి కథ. పిల్లలు రంగులు వేసుకునేందుకు రోనాల్డ్ గోవేజ్ వేసిన నలుపు తెలుపు రేఖా చిత్రాలతో రూపొందించబడిందీ పుస్తకం.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5147-4

**200. మనిషీ – నీడ : మరికొన్ని కథలు**

ADMI AUR PARCHAYI

*రాజీవ్ తాంబే*

అనువాదం : టి. శ్రీవల్లీ రాధిక (2024) పు. 24 ₹ 70.00

ఇది నాలుగు పిల్లల కథల సంపుటి. దీనిని ప్రసిద్ధ మరాఠీ బాల సాహితీవేత్త రాజీవ్ తాంబే రచించారు. దీనిలోని మొదటి కథ మబ్బుల గొప్పతనాన్ని వివరించే గాలీ–మబ్బులూ కథ. మిగతా కథలు ఇలాంటివే. ఈ కథలు వేటికవే ప్రత్యేకంగా ఉంటాయి.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7110-6

**201. స్నేహితుడు**

FRIEND

*ప్రచేత గుప్తా*

అనువాదం : నీరజ జవ్వాజి (2020) పు. 20 ₹ 50.00

ఇది టుల్ టులే అనే ఒక మేఘం కథ. కాలుష్య ంవల్ల తనపై ఏర్పడిన నల్లని మచ్చను గురించి ఆలోచిస్తూ ఏన్నో ప్రాంతాల్ని చూస్తుంది. చివరగా నీళ్ళులేక ఎండిపోయిన నదిని చూస్తుంది. తాను నశించి పోతానని తెలిసినా చివరకు నదికి నేస్తమై వర్షమై కురుస్తుంది. ప్రవహిస్తూ నది సముద్రంలో కలిసి పోతుంది. మెల్లగా మరో చిన్న మేఘానికి జన్మనిస్తుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5762-9

**202. బామ్మ షికారు**

GRANNY'S DAY OUT

*దేబాశీష్ మజుందార్*

అనువాదం : కందేపి రాణీప్రసాద్ (2024) పు. 16 ₹ 40.00

ఇది ఒక బామ్మ గారి కథ. ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు ఆమె చేసిన

వివిధ పనులు, వాటి ద్వారా ఆమె ఎలా ఆబాసుపాలయ్యిందో తెలిపే కథ. చక్కని బొమ్మలతో పిల్లలకు ఎంతో ఆసక్తిని కలిగిస్తుందీ కథ.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7134-2

**203. జిలానీ బానో బాల సాహిత్యం, రెండు కథలు**

JILANI BANO KI DO BAL KAHANIYAN

అనువాదం : వేదగిరి రాంబాబు (2020) పు. 34 ₹ 60.00

జీలానీ బానో ప్రముఖ ఉర్దూ సాహితీవేత్త. కథలు, నవలలతో పాటు పిల్లల కోసం కథలను రాశారు. తన బాల్యం నేపథ్యంగా కథలను రాశారు. 'చిరునవ్వుల గులాబి' మరియు 'మాయల పెట్టె' మొదలగు రెండు పిల్లల కథలు ఉన్నాయి.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7397-1

**204. మాంత్రికుడు మింజి, మరికొన్ని ఆఫ్రికా కథలు**

HOW MINJINI BECAME A MAGICIAN

AND OTHER AFRICAN STORIES

*రీటా దత్తా గుప్తా*

అనువాదం : ముంజులూరి కృష్ణకుమారి (2024) పు. 64 ₹ 55.00

ఆఫ్రికా దేశపు జానపద గాథల పుస్తకమిది. టెంబో ఏనుగు, పునుగు పిల్ల జాజా మలేకా, మృగరాజు ముకంగో, మాంత్రికుడా మింజి వంటి జంతువుల పాత్రల చిత్రణతో సాగిన కథలివి. మన పంచతంత్రం మాదిరిగా చక్కని నీతి, హాస్యాలు ఈ కథలలో ఉన్నాయి. దీనిని రీటా దత్తా గుప్తా రచించారు.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5764-3

**205. సీతాకోక, చిలుక ఉత్తేజపరిచే సంగీతం**

TITLI AND THE MISUC OF HOPE

అనువాదం : మిరియాల లలిత (2020) పు. 16 ₹ 40.00

యుద్ధం, సంఘర్షణల వల్ల తలెత్తే సంక్షోభాలకు తొలి బాధితులు పిల్లలు. వారి పసి మనసుల్లో శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేందుకు, సోదర ప్రజలలో వివక్ష లేకుండా ఉండేందుకు, పిల్లల్లో స్నేహాన్ని సౌబ్రాతృత్వాన్ని పెంపొందించే కథ ఇది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7365-0

**206. నాగజెముడు**

THE CACTUS

*రమేంద్ర కుమార్*

అనువాదం : ఎం. నారాయణ శర్మ (2020) (పు. 24 ₹ 50.00

ఇది ఒక నాగజుముదు కథ. చూడటానికి అసహ్యంగా ఉండే ఒక ముళ్ళచెట్టు నాగజెముడు. ఈ కథలోని నాగజెముమడు తాను నివసించే ప్రాంతంలో కరువు కాటకాలు సంభవించి నీటి చుక్కైనా లేని పరిస్థితుల్లో తనతో పాటు చుట్టు పక్కల నివసిస్తున్న అందమైన పూలకు సహాయం చేస్తుంది. అవి ఎంతగా అసహ్యించుకున్నా తనలోని తేమను ఆ చెట్లకు ఇచ్చి వాటి ప్రాణాలను కాపాడి వాటి మనసు గెలుచుకుంటుంది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7367-4

**207. బుబు–బుల్ బులీల తోట**

BUBU-BULBILIS GARDEN

*శంతనూ తమూలీ*

అనువాదం : నూకతోటి రవికుమార్ (2015) పు. 24 ₹ 50.00

పిల్లలకు ప్రకృతి పట్ల ప్రేమను, ఆసక్తిని కలిగింపజేసే చక్కని కథ ఇది. బుబు, బుల్‌బులీలు ఇద్దరు అన్నా చెల్లెండ్లు. వాళ్ళు తమ మిత్రులతో కలిసి తాము ఆడుకునేందుకు ఇంటి ముందు చక్కని తోటను ఎలా పెంచారో తెలిపే కథ.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-7366-7

**208. చిన్నారి కుందేలు తెలివి**

NANHE KHARGOSH KI BUDHIMANI

*అమర్‌జీత్ సింగ్*

అనువాదం : కొల్లూరు స్వరాజ్యం రమణమ్మ (2024) పు. 12 ₹ 50.00

ఇది పింకి అనే ఒక చిన్నారి కుందేలు కథ. తల్లితండ్రులు, పెద్దల మాటలు పెడచెవిన పెడితే ఎలాంటి ప్రమాదాలు ఎదుర్కోవస్తుందో, ఎన్ని విపత్తులు ఎదుర్కోంటుందో తెలిపే కథ.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7821-1

**209. వెదురు కర్రల ఇల్లు**

THE HOUSE OF BAMBOO

*నీరా జైన్*

అనువాదం : బండారు జయశ్రీ (2016) పు.16 ₹ 40.00

పిల్లల మనస్తత్వం ఎలా ఉంటుందో తెలిపే పిల్లల కథ ఇది. ఒక ప్రాంతంలో

నివసించడానికి అలవాటుపడిన పిల్లలు అంత తొందరగా ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్ళేందుకు ఇష్టపడరు. కొత్త ప్రాంతాలకు వెళితే తొందరగా అక్కడి పరిసరాలు వ్యక్తులతో కలిసిపోతారు. మిత్రుల్ని వదిలి వెళ్ళినప్పుడు పిల్లలు పడే ఆవేదన, కొత్త ప్రాంతాలకు వెళ్ళినప్పుడు చూపించే ఆసక్తి ఇందులో చూడవచ్చు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7824-8

**210. కుక్కపిల్ల టామీ–తుంటరి కాకి**

TOM AND THE NAUGHTY CROW

*తనుక బౌమిక్ ఎండో*

అనువాదం : డా. వెల్దండి శ్రీధర్ (2016) పు. 16 ₹ 40.00

ఒక తుంటరి కాకి, కుక్క పిల్లల కథ. తనను నిరంతరం ఇబ్బంధి పెట్టే ఒక కాకిని తనకు రెక్కలు మొలిస్తే ఎలా ప్రతీకారం తీసుకోవచ్చో ఆలోచిస్తూ కలలు కంటుంది కుక్క. చివరకు ఆ కలలు కలలుగానే మిగిలిపోతాయి.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7842-6

**211. నలుపు–తెలుపు**

GORA - KALA

*సయ్యద్ అసద్ అలీ*

అనువాదం : వేణు సంకోజు (2016) పు. 16 ₹ 40.00

పావురం–కోకిలల స్నేహాన్ని తెలిపే కథ ఇది. నలుపు, తెలుపు అనేవి కేవలం రంగులు మాత్రమేనని అవి ఒకరికొకరు తోడుగా, స్నేహంగా ఉంటే ఏ అడ్డంకులు ఉండవని తెలిపే కథ. జంతువులు పాత్రలుగా ఉండి బాల బాలికలకు చక్కని నీతిని, సమానతను బోధించే కథ.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7825-9

**212. విముక్తి**

CHUTKARA

*బల్దేవ్ సింగ్ 'బద్దన్'*

అనువాదం : పేరిశెట్టి శ్రీనివాసరావు (2016) పు. 16 ₹ 65.00

జంతువుల పాత్రలుగా సాగిన పిల్లల కథ ఇది. అడవిలోని కొలను ఒడ్డున జీవించే ప్రాణులన్నీ ఆ కొలనుపైనే ఆధారపడి జీవిస్తుంటాయి. కానీ అందులోని ఒక మొసలి నీటి కోసం వచ్చే జంతువులను చంపి తింటుంది. మొసలి బారి నుండి జంతువులకు ఎలా విముక్తి కలిగిందో తెలిపే చక్కని కథ ఇది.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7844-0

**213. ఆకాశంలోకి.. ఇంకా పైకి... పై పైకి**

FLY IN THE SKY

అనువాదం : దాసరి వెంకటరమణ (2016) పు.24 ₹ 55.00

యుద్ధాలు, వివిధ విపత్తులవల్ల తలెత్తే సంక్షోభాలకు తొలి బాధితులు పసి పిల్లలు. వారి పసిమనసుల్లో శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేందుకు, సహచర ప్రజల్లో వివక్ష లేకుండా ఉండేందుకు పిల్లల్లో అవగాహన కలిగించేందుకు 'లిజన్ టూ మీ...' సంస్థ బొమ్మలతో కూడిన కథల పుస్తకాల ప్రచురణను చేపట్టింది. భారత దేశం, పాకిస్థాన్, నేపాల్, జపాన్, ఐ.సి.సి.యల్ మొదలగు దేశాలు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్న కార్యశాలలో రూపొందిన చక్కని పుస్తక మిది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7843-3

**214. ప్రకృతి ఇచ్చిన బహుమతి**

NATURES GIFT

*ఉత్పల్ తాలూక్‌దార్*

అనువాదం : జొన్నలగడ్డ భారతి (2016) పు. 24 ₹ 80.00

ఈ కథ సృష్టిలోని ప్రాణులు, వాటివాటి వైవిధ్యాలను తెలుపుతుంది. ఒక అడవి లోని గున్న ఏనుగు తాను కూడా పక్షిలాగా ఎగరాలని కలలు కంటుంది. తన మిత్రుడైన పక్షి సహాయంతో పక్షుల రెక్కలు అతికించుకుని పెద్ద కొండపై నుండి కిందికి దుంకుతుంది. గాయాలపాలై భంగపాటు పడుతుంది. చివరకు ఈ ప్రకృతి లోని ప్రాణులు వైవిధ్యంతో జన్మించాయని, వాటి శారీరక స్థితిగతులు వాటి మనుగడకు తోడ్పడతాయని తెలుసుకుంటుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7826-6

**215. చిన్నారి కప్ప షికారు**

NANHE MEDHAK KI SAIR

*అమర్ గోస్వామి*

అనువాదం : గుడిపల్లి అనిత (2016) పు.12 ₹ 50.00

ఒక తుంటరి కప్ప కథ ఇది. పెద్దలమాట వినకుండా అడవిలోని అందాలను చూడాలని బయలుదేరుతుంది ఒక చిన్నారికప్ప. అలా బయలుదేరిన ఆ కప్ప ఎన్నో ప్రమాదాలు ఎదుర్కుంటుంది. అనేక కష్టాలు అనుభవించి చివరకు ఎలాగో తన ఆవాసానికి చేరుకుంటుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7822-8

**216. వాసు కోతి–తోక కప్పపిల్ల**

VASU MEET A TADPOLE

*మోహన్ కురుప్పయిల్*

అనువాదం : వాసా ప్రభావతి (2016) పు. 16 ₹ 40.00

ఇది కూడా జంతువుల నేపథ్యంగా సాగిన కథ. దీనిని మోహన్ కురుప్పయిల్ రచించారు. వాసు అనే కోతి, ఒక తోక కప్ప పిల్లలకు సంబంధించిన కథ. పిల్లలకు ఆసక్తిని కలిగించడమే కాక వారికి చేపలు, కొలను, నాచు, కప్పలు మొదలగు విషయాలను పరిచయం చేస్తుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7823-5

**217. అబద్ధాల సంచి : క్రోయేషియా జానపద కథలు**

JHOOT KA THAILA : CROATIAN FOLK TALES

*గరిమా శ్రీవాత్సవ*

అనువాదం : ఆడెపు లక్ష్మీపతి (2023) పు. 72 ₹ 180.00

మధ్య ఐరోపాలోని ఆగ్నేయ మూలనున్న 'క్రోయేషియా గణతంత్ర దేశ' జానపద కథలు. ఇవి క్రోయేషియా ప్రజల మనస్తత్వాన్ని, ఆచార వ్యవహారాలు తెలియజేస్తూ అక్కడి జీవితాల్ని, చరిత్రను, మానవ సంబంధాలను విలక్షణంగా చిత్రించాయి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7940`9

**218. రంగీలా నవాబు**

NAWAB RANGEELA

*అబీద్ సూరతీ*

అనువాదం : కె. సురేశ్ (2016) పు. 110 ₹ 145.00

పిల్లలను ఆకర్షించే హాస్య కథలివి. అరివీర నవాబ్ జంగ్ బహద్దూర్ రంగీలా నవాబు సాహస గాథలివి. ఇండియా, పాకిస్థాన్ మధ్యలోని రెండు సరిహద్దు గ్రామాల నేపథ్యంగా సాగిన సరదా కథలివి. ప్రతికథ కడుపుబ్బ నవ్విస్తుంది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7940-9

**219. కావ్య నిర్ణయం**

KAVYA MAKES UP HER MIND

రమేష్ బిజిలాని

అనువాదం : బెజ్జారపు వినోద్ కుమార్ (2024) పు. 132 ₹ 90.00

చిన్నారి కావ్య కథ ఇది. కావ్యకు ఎన్నో ఆలోచనలు, ఎన్నెన్నో ఆశలు, ఆశయాలు ఉంటాయి. వివిధ సందర్భాల్లో కావ్య సేవాతత్పరులు, చేస్తున్న పనిలో నిబద్ధత

కలిగినవాళ్ళు అయిన ఎందరినో చూస్తుంది. మంచి టీచర్‌ని చూసి టీచరుగా, నర్సుని చూసి నర్సుగా, ఎయిర్ హోస్టెస్‌గా, అమ్మగా ఇలా రకరకాలుగా అనుకుంటుంది.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-8177-8

**220. మునియా రాణి**

MUNIA RANI

గిజుభాయి బధేకా

అనువాదం : తుమ్మూరి రాంమోహన్ రావు (2019) పు. 24 ₹ 70.00

నేషనల్ బుక్ ట్రస్ట్ ప్రచురించిన గిజుబాయ్ బధేకా పది బాలల పుస్తకాల గుచ్చం 'గిజుభాయి పుస్తకమాల' లోనిది. పిల్లలను, పెద్దలను అలరించే చక్కని జానపద కథల సంపుటి ఇది. సునిశిత హాస్యంతో పాటు ఆనందాన్ని కలిగించే కథలివి.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-8773-2

**221. దొంగలు పెట్టిన లొల్లి**

SHOR MACHAYE CHOR

*గిజూబాయ్ బధేకా*

అనువాదం : కోటగిరి నారాయణ గౌడు (2023) పు. 44 ₹ 115.00

గిజుబాయ్ బధేకా పది బాలల పుస్తకాల గుచ్ఛం 'గిజుభాయి పుస్తకమాల' లోనిది. 'పులిగా మారిన ఎలుక', 'తెలివంటే అలా ఉండాలి', 'సోనా–రూపా' వంటి తొమ్మిది కథలు ఇన్నాయి ఇందులో. అందరిని అలరించే చక్కని జానపద కథల సంపుటి ఇది.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9075-6

**222. ఇల్లు కోసం వెతుకులాట**

GHAR KI KHOJ

*హేమంత్ కుమార్*

అనువాదం : వడ్డేపల్లి సంధ్య (2020) పు. 16 ₹ 55.00

ఒక అడవిలో ఒక ఏనుగు ఉంటుంది. దానికి అందమైన ఇంటిలో ఉండాలని కోరిక. ఇల్లు కోసం వెతుకుతూ దారిలో ఒక కుందేలు ఇంటిని చూసి అందులో నివాసించాలని అనుసుకుంటుంది. ఆ ఇల్లు తనకు సరిపోదని తెలుసుకుని మరికాస్త ముందుకెళ్తుంది. దారిలో నక్క ఇల్లును చూస్తుంది. దానిలో ఉండాలని అనుకుంటుంది. అది తనకు సరిపోదు. వెళ్తూ ఎలుక కలుగును చూస్తుంది.

అదికూడా తనకు చాలదని తెలుసుకుంటుంది. చివరకు విశాలమైన మైదానమే తనకు సరిపోతుందని నిశ్చయించుకుని ఆనందంగా ఉంటుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9078-7

**223. ఒక మేక కథ**

EK THI BAKRI

*పారుల్ బత్రా*

అనువాదం : షేఖ్ అహ్మద్ వలీ (2020) పు. 16 ₹ 40.00

ఇది ఒక మేకకు సంబంధించిన కథ. ఒక యజమాని వద్ద ఉన్న మేక, ఆ యజమాని వద్దే ఉన్న పెంపుడు కుక్కతో తనను పోల్చుకుని చాలా విచారపడుతూ ఉంటుంది. చివరకు ఇంటి నుండి వెళ్ళి పోయి తనకు ఇష్టమైన స్వేచ్ఛా జీవితం గడుపుతుంది. ఆ క్రమంలో మేక చేసిన పనులు, పడిన తిప్పలు చూడవచ్చు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9080-0

**224. ఎరుపు మరియు నీలం పెన్సిళ్ళు, ఒకటే కాని ఒకటి కావు**

RED and BLUE PENCILS : The Same But Not the Same

*ఆసియా/పసిఫిక్ సహ ప్రచురణ కార్యక్రమం*

అనువాదం : డా. కొండపల్లి నీహారిణి (2020) పు. 16 ₹ 55.00

ఇది రెండు పెన్సిళ్ళ కథ. ఒకే దుకాణంలో ఉన్న ఒక ఎరుపు పెన్సిలు, ఒక నీలం పెన్సిలును ఇద్దరు వేరేవేరు వ్యక్తులు కొనుక్కుని వెళ్తారు. ఎరుపు పెన్సిలును సైనికుడు కొనుక్కుంటాడు. దానితో శత్రుస్థావరాలపైన ఎక్కడెక్కడ బాంబులు వేయాలో గుర్తులు పెట్టుకుంటాడు. నీలం పెన్సిలును ఒక టీచర్ కొనుక్కుంటేంది. విద్యార్థులు నోట్సు దిద్దేందుకు, చెట్ల పెంపకం, ప్రకృతి, పర్యావరణ రక్షణ వంటి అనేక మంచి కార్యక్రమాలు చేసేదిశగా పుస్తకాల్లో సూచనలు రాయడం కోసం వాడుతుంది. చివరకు ఒకే చెత్తకుప్పపై కలుసుకుని చెప్పుకున్న మనోగతమిది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9076-3

**225. గురు గోవింద్ సింగ్ జీవితంలోని ఐదు కథలు**

FIVE STORIES FROM THE GURU GOVIND SINGH'S LIFE

*ప్రీతమ్ సింగ్*

అనువాదం : చైతన్య పింగళి (2023) పు. 90 ₹ 75.00

ఐదు కథల సంకలనం ఈ పుస్తకం. పిల్లల కోసం సిక్కుల గురువైన గురు గోవింద్ సింగ్ జీవితంలో జరిగిన అయిదు అద్భుతమైన కథలు సంకలనం

చేయబడ్డాయి ఇందులో. ఎంతో ఆసక్తితో పాటు భక్తి భావాన్ని కలిగింపజేస్తాయి.
(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-8007-8

**226. మినీ అట్లాంటిక్ సాగరయాత్ర**

MINI VISITS THE ATLANTIC OCEAN

*హర్మిందర్ ఓహ్రి*

అనువాదం : మాదిరాజు గోవర్ధనరావు (2024) పు. 16 ₹ 55.00

ఇది నీటి గుర్రం మినీ, కప్ప గ్రినీ మరియు పక్షి స్టాన్లీల సాహస యాత్రకు సంబంధించిన కథ. పిల్లలను అట్లాంటిక్ సాగర యాత్రకు తీసుకువెళ్తుందీ పుస్తకం. అంతేకాక సాగరాలకు సంబంధించిన అనేక విజ్ఞానశాస్త్ర అంశాలు ఇందులో చూడవచ్చు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7133-5

**227. చుగ్గీ ఉడత కథ**

CHOOGGI THE SQUIRREL

*బిట్టి మిత్తల్*

అనువాదం : ముంజలూరి కృష్ణకుమారి (2014) పు. 32 ₹ 65.00

ఉడుత అంటే అమితమైన ఇష్టం కలిగిన ఒక చిన్నారి బాలుని కథ ఇది. తన ఉడుత లేనిదే ఉండలేని బాలుడు ఆ ఉడుతతో ప్రయాణం చేస్తాడు. ఈ కథ చాలా ఆసక్తిగా సాగుతుంది. ఉడుత చేసే చిత్రవిచిత్రమైన చేష్టలు చూడవచ్చు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7135-9

**228. తాబేలు మళ్ళీ గెలిచింది**

TORTOISE WINS AGAIN

*కిరణ్ తమూలి*

అనువాదం : ఆలూరి విజయలక్ష్మి (2025) పు. 16 ₹ 55.00

ఇది సమకాలీనానికి అన్వయం చేస్తూ పునఃకథనం చేసిన చక్కని జానపద కథ. పిల్లలకే కాదు పెద్దలనూ ఆకర్శిస్తుందీ కథ. మనకు తెలిసిన తాబేలు కథను మరోకోణంలో, మరింత ఆసక్తి కరంగా చెప్పారు రచయిత్రి.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-7364-3

**229. బుసకొట్టు కాటేయకు**

KISS DON'T BITE

*వాయు నాయుడు*

అనువాదం : మాదిరాజు గోవర్ధనరావు (2015) పు. 20 ₹ 50.00
బాలల బెంగాలీ జానపద గాథ. ఒక ఊరి సమీపంలోని మర్రిచెట్టు కింద ఒక పాము తిష్టవేసుకుని కూర్చుంటుంది. అక్కడికి వచ్చే జంతువులను కాటేస్తూ, పిల్లలను ఇబ్బంధి పెట్టసాగింది. ఒక యువ సన్యాసి ఒకసారి ఆ ఊరికి వస్తాడు. ఆ తర్వాత జరిగే చక్కని పరిణామాలను తెలుపుతుందీ కథ.
(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-5828-9

**230. బంగారుశిల**

SONE KEE SHILA

*సురేశ్ యాదవ్*

అనువాదం : షేఖ్ అబ్దుల్ ఘనీ (2017) పు. 12 ₹ 40.00
అత్యాశ పడిన ఒక కాకి, తెలివైన ఏనుగు కథ ఇది. అడవిలోని ఒక బంగారుశిల చివరికి ఆ దేశపు రాజు వశం కావడం, దానితో పాటు అడిలోని ఏనుగు రాజాస్థానం చేరడం ఇందులోని కథ.
(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-8005-4

**231. భక్త సాల్‌బేగ**

BHAKTA SALBEGA

*రవీంద్రనాథ్ సాహు*

అనువాదం : పత్తిపాక మోహన్ (2014) పు. 16 ₹ 55.00
ఔరంగజేబు సైన్యంలో పనిచేసిన సిపాయి సాల్‌బేగ. ఇతడు పూరీ జగన్నాథుని భకుడు. జగన్నాథుని కీర్తిస్తూ ఆయన రాసిన కీర్తనలు నేటికీ జనబాహుళ్యంలో ప్రాచుర్యంలో ఉన్నాయి.
(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9566-9

**232. పర్వతాలపై విహారం**

A TRIP TO MOUNTAIN

*స్వప్న దత్తా*

అనువాదం : కందేపి రాణీప్రసాద్ (2024) పు. 16 ₹ 55.00
పర్వతాలకు సంబంధించిన కథ. అంతేకాక సెలవుల్లో ఒక కుటుంబం పర్వతాల్లో ఎలా విహారం చేసింది, పర్వతాలు, అక్కడి ప్రకృతిలోని ఏఏ వింతలు, విశేషాలు చూసింది ఇందులో చదవవచ్చు. పిల్లలు పర్వతాల గురించి నేర్చుకోవాల్సిన అనేక విషయాలు ఇందులో ఉన్నాయి.
(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9530-3

**233. వేటాడిన పులిని వెతుకుతూ...**

ON A TIGER'S TRIAL

*గీతికా జైన్*

అనువాదం : ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి (2021) పు. 28 ₹ 65.00

పులి తీసుకు వెళ్ళిన తన తమ్ముడిని, పులి బారినుండి రక్షించిన చిన్నారి బాలిక కథ. తన తమ్ముడిని రక్షించే క్రమంలో ఆ బాలిక ఎందరికో సహాయం చేస్తుంది. ఆదుకుంటుంది. అందమైన బొమ్మలతో కూడిన ఈ కథ మనం జంతువులకు ఎలాంటి హాని చేయకుంటే, అవి మనల్నేమీ చేయవు అనే నీతిని తెలుపుతోంది.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9543-0

**234. సోమరిపోతు ఎలుక**

THE STORY OF A MOUSE

*ఉత్పల్ తాలూక్‌దార్*

అనువాదం : పత్తిపాక మోహన్ (2021) పు. 20 ₹ 80.00

ఒక సోమరిపోతు ఎలుకకు సంబంధించిన సరదా అయిన కథ. తిండిపోతు ఎలుక తన తిండి యావ వల్ల ఎన్ని ఇబ్బంధులు ఎదుర్కుందో ఇందులో మనం చూడవచ్చు. తల్లిదండ్రుల మాటవిని చివరకు అది ఎలా తన తప్పు తెలుసుకుంది ఇందులో చూడవచ్చు. దీనిని రచయిత, చిత్రకారులు ఉత్పల్ తాలూక్‌దార్ రచించి, తానే స్వయంగా చిత్రాలు గీశారు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9564-5

**235. సముద్ర శాస్త్రజ్ఞురాలు అమ్ము**

AMMU ENNA KADAL SASHTRANJA

*సచీంద్రన్ కాఅడుక్క*

అనువాదం : నలిమెల భాస్కర్ (2021) పు. 24 ₹ 70.00

అమ్ము అనే చిన్నారి బాలిక తన కుటుంబంతో కలిసి సముద్రం ఒడ్డున నివాసం ఉంటుంది. సముద్రంలో విహరించి అందులోని అనేక వింతలు, విశేషాలు చూసి చివరకు తాను సముద్ర శాస్త్రజ్ఞురాలు కావాలని అనుకుంటుంది, చక్కని బొమ్మలతో పిల్లలకు ఆసక్తిని కలిగించే పుస్తకమిది. మలయాళ పుస్తకం ఇది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9765-6

**236. ఏడు తోకల ఎలుక**

CHUHA SAAT PUNCHONWALA

*గిజూభాయి బధూకా*

అనువాదం : మలయశ్రీ (2024) పు.43 ₹ 100.00

బుక్ ట్రస్ట్ ప్రచురించిన గిజుబాయ్ బధేకా పది బాలల పుస్తకాల గుచ్ఛం 'గిజుభాయి పుస్తకమాల' లోనిది. పిల్లలను, పెద్దలను అలరించే చక్కని జానపద కథల సంపుటి ఇది. సునిశిత హాస్యంతో పాటు ఆనందాన్ని కలిగించే కథలివి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9683-3

**237. దేశభక్తులు అని ఉరి తీశారు**

HANGED FOR THEIR PATRIOTISM

*ఆర్.కె. టాండన్*

అనువాదం : ముంజులూరి కృష్ణకుమారి (2024) పు.104 ₹ 245.00

ఇది భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి, సంతోషంగా ఆడుతూ, పాడుతూ ఉరి కొయ్యకు వేలాడి నేలకొరిగిన అమర వీరుల జీవనం, విశేషాలతో కూడిన కథనాల పుస్తకం. అమరుల వర్ణ చిత్రాలతో పాటు, ఆయా వీరుల జీవితంలోని వివిధ సంఘటనల ఆధారంగా రూపొందించిన బొమ్మలు మరింత వన్నె తెచ్చాయి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9606-2

**238. జిరో మితె**

JIRO MITHE

*అన్వితా అబ్బి*

అనువాదం : పత్తిపాక మోహన్ (2024) పు.24 ₹ 70.00

ఇది అండమాన్‌కు చెందిన ప్రాచీన జానపద గాథ. జిరో తెగకు చెందిన మితో అనే బాలుని సాహసగాథ. అండమాన్ ప్రజలు, అక్కడి ప్రజల సంస్కృతి, వారివారి జీవన విధానం, అక్కడి ప్రాణులు, పక్షుల వంటి వాటి గురించి తెలిపే చక్కని బొమ్మల పుస్తకం.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9680-2

**239. సూర్యునికి ఏడు మెట్లు**

SEVEN STAIRS TO SUN

*దీపాన్వితా రాయ్*

అనువాదం : సిరి (2021) పు.24 ₹ 90.00

మేఘాలు సూర్యునిని చూసి ఈర్ష్యపడినప్పుడు ఏం జరిగింది. ప్రకృతిమాత ఏ విధంగా స్పందించింది. ప్రకృతి గురించి, మేఘాలు వర్షాల గురించి తెలపడమే

కాక ఈర్ష్యాసూయల వల్ల కలిగే నష్టాలను గురించి తెలిపే కథ.
(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9679-6

**240. తెలివైన తేనెటీగ**

STRANGE WAYS OF THE HONEY BEE

*ఎస్.ఐ. ఫారుఖీ*

అనువాదం : చొక్కాపు వెంకటరమణ (2021) పు.24 ₹ 70.00

తేనేటీగల జీవితం గురించే కాక, ఆ చిన్న ప్రాణులు తేనేను సేకరించడంమొదలు వాటి జీవన గమనం వేనకవున్న అనేక వైజ్ఞానిక అంశాలు, విశేషాల గురించి తెలిపే చక్కని కథ ఇందులో చూడవచ్చు.
(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9565-2

**241. సూర్యుడు–చంద్రుడు కలిసి.. మెలిసి...**

SURAJ CHANDA SATH SATH

*సంజీవ్ జైస్వాల్ 'సంజయ్'*

అనువాదం : పత్తిపాక మోహన్ (2024) పు.24 ₹ 55.00

సూర్యుడు–చంద్రుడు అన్నదమ్ములు.ఒకనాడు అనుకుని ఇద్దరు కలుసుకుని ఆటలాడుకుంటూ సంతోషంగా గడుపుతారు. తమ విధులను మార్చుకుని సరదాగా ఉంటారు. దాంతో ఎన్నో అనర్థాలు జరుగుతాయి.
(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-002-9

**242. పచ్చదనాల రాణి**

HARIYALI KEE RANI

*ప్రతాప్ సహగల్*

అనువాదం : డి. పద్మావతి (2024) పు.16 ₹ 55.00

వర్షాలు లేక ఎండి ఎడారైన పొలాలతో కూడిన పంజాబ్‌లో ఒక చిన్నారి కలలో కనిపించినట్టుగా పచ్చదనాల రాణి వచ్చి వర్షాలు కురిపించడం, మళ్ళీ బీడు భూముల్లో పంటలు పండడం వంటి అనేక అంశాలతో కూడిన కథ ఇది.
(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9800-4

**243. కలిసినప్పుడు అభివాదం చేయండి**

GREET WHEN YOU MEET

*శ్యామల ఎస్.*

అనువాదం : పత్తిపాక మోహన్ (2024) పు.16 ₹ 55.00

ఒక్కో దేశంలో ఒక్కో విధంగా నమస్కరిస్తాం. ఆయా దేశాల ప్రజలు వాళ్ళవాళ్ళ సంప్రదాయాల ప్రకారం నమస్కరిస్తారు. కలిసినప్పుడు నమస్కరించడం ఎదుటివారి పట్ల మనకున్న అభిమానానికి ఎలా చిహ్నమో తెలిపే పుస్తకం.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 978-81-237-9766-3

**244. ఒక ప్రయాణం**

A JOURNY

*జగదీష్ జోషి*

అనువాదం : జి. శ్రీమతి (2024) పు. 24 ₹ 55.00

ఇది ఒక కాగితం, లార్వాల ప్రయాణాన్ని తెలిపే కథ. పుస్తకం గొప్పదనం, విజ్ఞానం మొదలు అనేక అంశాలు ఈ కథలో మనం చూడవచ్చు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9686-6

**245. స్నేహ బంధం**

WE ARE DEFFERENT

*రమేంద్ర కుమార్*

అనువాదం : చైతన్య పింగళి (2024) పు. 16 ₹ 55.00

పిల్లలకు స్నేహం పట్ల చక్కని ఆసక్తిని కలిగించే కథ ఇది. ఒక ఒంటే, ఉడుత మంచి స్నేహితులు. అవి రోజూ కలిసి ఆడుకుంటాయి. మరో ఉడత రాకతో జాతుల బేధం వంటివి తలెత్తి స్నేహంలో కొంత ఇబ్బంధి కలుగుతుంది. చివరకు కథ సుఖాంతమై అందరూ ఒక్కటే అనే భావనతో అవి కలిసి మెలిసి ఉంటాయి.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9779-6

**246. హసన్ జమాల్ నాలుగు పిల్లల కథలు**

HASAN JAMAL KI CHAR BAL KAHANIYAN

అనువాదం : వి.ఆర్. శర్మ (2024) పు. 24 ₹ 100.00

ప్రసిద్ధ హిందీ రచయిత, బాల సాహితీవేత్త హసన్ జమాల్ రాసిన నాలుగు పిల్లల కథల సంకలనం ఈ పుస్తకం. అంగవైకల్యం వంటివి కలిగినప్పుడు హేళన చేయకూడదని, సాటివారిని మనం ప్రేమించాలని, పనిని మించిన దైవం లేదని బాలలకు బోధించే కథలివి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9770-0

**247. ఎగిరే రథం**

UDANKHATOLA

*రతన్ సింగ్*

అనువాదం : ఎ.వి. జనార్ధన రావు (2024) పు.52 ₹ 130.00
చేతి వృత్తులు, వాటి గొప్పదనాన్ని తెలుపుతూ రాయబడ్డ కథ ఇది. దీనిని ఉర్దూలో రతన్ సింగ్ రాశారు. ఒక గ్రామంలోని సాధారణ చేతి వృత్తులు, వ్యవసాయం, గానుగ, నేత వంటి వృత్తులు చేసే కుటుంబాలకు చెందిన ఏడుగురు అమ్మాయిలు ఎలా తాము కలలో చూసిన సౌధాన్ని చేరుకున్నారు, తమ తండ్రులు తయారుచేసి ఇచ్చిన ఎగిరేరథంలో కూర్చుని తమ ఊహాలోకాల్లో విహరించారో తెలిపే కథ.
(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9771-7

**248. కుంభమేళా**

A VISIT TO KUMBH

*అనిత భట్నాగర్ జైన్*

అనువాదం : పత్తిపాక మోహన్ (2023) పు.24 ₹ 70.00
భారతీయ సంస్కృతిలో నదులది విలక్షణమైన స్థానం. అందులో గంగానది భారతీయులకు పరమ పవిత్రమైనది. గంగా తీరంలోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగే కుంభమేళా, ఆ కుంభమేళా వెనుకున్న గాథలు, నిర్వహణను, గంగానది పవిత్రను తెలుపుతూ మేళా విధివిధానాలను తెలిపే చక్కని బొమ్మల పుస్తకమిది.
(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9676-5

**249. తెల్ల గుర్రం**

WHITE HORSE

*అమరేంద్ర చక్రవర్తి*

అనువాదం : సిరి (2024) పు.32 ₹ 110.00
బెంగాలీ పిల్లల కథ. విజయ్ ఒక అనాథ. యజమానికి నమ్మకస్తుడైన పశువుల కాపరి. అతని వద్ద ఒక అందమైన తెల్ల గుర్రం ఉండేది. తన ప్రియనేస్తం గుర్రాన్ని లాక్కుని, అవమానించాలని చూసిన జమిందారుపై విజయ్ అనే బాలుడు ఎలా విజయం సాధించాడో, చివరకు ఆ జమిందారును ఓడించి అతని మనసును ఎలా మార్చాడో తెలిపే కథ. కథలో భాగంగా అనేక అంశాలు చూడవచ్చు.
(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-81-237-9587-4

**250. మర్యాద రామన్న కథలు**

MARYADA RAMANNA KATHALU

పునః కథనం : వడ్డెపల్లి కృష్ణ (2022) పు.48 ₹ 125.00
తెలుగు వారి కథల్లో మర్యాద రామన్న కథలు ప్రసిద్ధమైనవి. బాలలకు న్యాయం, ధర్మం, నీతి, నిజాయితీ, మంచి, మానవత వంటి అనేక అంశాలను బోధించడమే

కాక రేపటి తరాన్ని చక్కని మార్గంలో నడిపేందుకు ఉపయోగపడతాయి. సాధారణ బాలుడైన రామన్న తన బుద్ధి కుశలత, నేర్పరి తనం, న్యాయాన్యాయ విచక్షణ వంటి గుణాలతో చక్కని తీర్పులు చెప్పి చివరకు రాజాస్థానంలో న్యాయాధికారిగా నియమింపబడి 'మర్యాద రామన్న'గా ప్రసిద్ధి చెందుతాడు.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-220-7

**251. పిల్లలు గొప్పవాళ్ళెలా అయ్యారంటె...**

CHILDREN WHO MADE IT BIG

*తంగమణి*

అనువాదం : ఎస్. రఘు (2023) పు. 126 ₹ 95.00

ఈ పుస్తకం వివిధ రంగాల్లో నిష్ణాతులైన కొందరు ప్రముఖుల జీవితంలోని వివిధ కథలను తెలుపుతుంది. న్యాయరంగం, క్రీఢారంగం, వైజ్ఞానిక రంగం, మొదలైన విభాగాల్లో నిష్ణాతులైన ఆ ప్రముఖుల జీవింలో వారిని ప్రభావితం చేసి, ఆలోచింపజేసి, మార్గదర్శనం చేసిన వారి కథలు మన బాల బాలికలకు స్ఫూర్తి వంతంగా ఉంటాయి.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-413-3

**252. అడవిలో ఒక రాత్రి**

EK RAAT JUNGLE MEIN

*క్షమా శర్మ*

అనువాదం : సూర్యా ధనంజయ్ (2022) పు. 16. ₹ 55.00

మనం ఒకరికి ఉపకారం చేస్తే మళ్ళీ మనకు ఏదో ఒకరూపంలో ఆ ఉపకారం ప్రభావం ఉంటుందని పిల్లలకు తెలిపే కథ యిది. అంతేకాక జంతు ప్రేమ, పర్యావరణం వంటివి ఈ కథలో చూడవచ్చు. దీనిని ప్రసిద్ధ బాల సాహితీవేత్త క్షమా శర్మ రచింపగా, డా.సూర్యా ధనంజయ్ అనువదించారు.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-413-3

**253. సూర్యుడు సెలవు పెట్టాడు**

KOLIDAY OH NO... NO...

*జస్వీందర్ కౌర్ బింద్రా*

అనువాదం : పోరెడ్డి రంగయ్య (2024) పు. 16 ₹ 55.00

కర్మసాక్షి అయిన సూర్యుడు సెలవు పెడితే ఎలా ఉంటుంది? అన్న సరదా అయిన ఆలోచనతో కూడిన కథ. పిల్లలకు నచ్చడమే కాక వారికి ఆనందాన్ని కలిగిస్తుంది.

దీనిని జస్వీందర్ కౌర్ బింద్రా రచించగా, డా.పోరెడ్డి రంగయ్య తెలుగులోకి అనువదించారు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-194-1

**254. ఎలుకల తక తై...**

ILLIGALA TAKKA THAI

*సంపాదకులు : వైదేహి*

అనువాదం : డి.వి. నాగలక్ష్మి (2023) పు.68 ₹ 110.00

ఇందులో ప్రసిద్ధ కన్నడ జానపద బాలల కథలతో పాటు, కొన్ని ప్రాచీన గాథలను సంకలనం చేసింది సంపాదకురాలు. ఎలుకల తకతై, వుళ్కూరు బాచడు, ఎవయు మాతాయినా నేను మాతాయను, పీపి పరాక్రమం, కలకండ బుజ్జి, అవు కథ, గుండు గుండు జిలేబి, మగపిట్ట కాటుక కళ్ళు, అడవి పక్షులు–పులి, వంటి కథలు ఇందులో ఉన్నాయి. దీనిని డి.వి.నాగలక్ష్మి అనువదించారు.

(12–14 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-202-3

**255. పొడుగు–పొట్టి, చిన్న–పెద్ద**

LONG AND SHORT : BIG AND SMALL

కథ, చిత్రాలు : పులక్ బిశ్వాస్

అనువాదం : పత్తిపాక మోహన్ (2024) పు.20 ₹.80.00

ఇది ఈ సృష్టిలోని వివిధ రకాల జంతువుల పొడుగు, పొట్టి మరియు చిన్నా, పెద్దవిగా ఉన్నాయి వాటి వాటి లక్షణాలను గురించి పిల్లలకు తెలిపే రంగు రంగుల బొమ్మల పుస్తకం ఇది. ఇందులోని విలక్షణమైన చిత్రాలు చదవడంలో మరింత ఆసక్తిని కలిగిస్తాయి. అంతేకాదు ఆయా జంతువుల విశేషణాలు, లక్షణాలు తెలుసుకునేందుకు బాల్యంలోనే ఆసక్తిని కలిగిస్తుందీ పుస్తకం.

(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 978-93-5491-251-1

**256. తెలివైన ముంగిస**

NAVLA BHI RAJA

*బల్దేవ్ సింగ్ 'బద్ధన్'*

అనువాదం : ధనంజయ్ నాయక్ (2022) పు.24 ₹.70.00

ఇది చాలా సరదా అయిన కథ. ఒక అడవిలో ఒక ముంగిస అడవికి రాజైన సింహాన్ని తన తెలివితో ఎలా బురిడీ కొట్టించిందో తెలిపే కథ. గమ్మత్తైన ఈ కథ పిల్లలకు బాగా నచ్చుతుంది. కథతో పాటు రంగుల బొమ్మలు కూడా బాగా

నచ్చుతాయి. దీనిని డా. ధనంజయ్ నాయక్ తెలుగులోకి అనువదించారు.
(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-431-7

**257. తొమ్మిది చిన్నారి పక్షులు**

NINE LITTLE BIRDS

*ఎన్.టి. రాజీవ్*

అనువాదం : ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి (2024) పు. 20 ₹. 65.00

ఏ చెట్టు పక్షులు ఆ గూటిలోకి చేరుతాయని సామెత. ఇందులో ఒక కోళ్ళ జంట తొమ్మిది రకాల పక్షి గుడ్లను పొదుగుతాయి. పక్షులన్ని రెక్కలు వచ్చాక వాటివాటి సమూహంలోకి వెళ్ళి పోతాయి. పక్షుల అరుపులతో వాటిని పిల్లల ఎలా గుర్తుపట్టచ్చో చెప్పే చక్కని బొమ్మల పుస్తకం యిది. దీనిని బాల సాహితీవేత్త ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి అనువదించారు.
(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-384-6

**258. రావణున్ని ఏం చేద్దాం!**

RAVAN REMEDY

అనువాదం: పత్తిపాక మోహన్ (2024) పు. 24 ₹. 70.00

ఇది అందమైన బొమ్మలతో కూడిన చక్కని పుస్తకం. దసరా రాంలీలా సందర్భంగా రంగురంగుల కాగితాలతో తయారు చేసిన రావణుడి బొమ్మను కాల్చడానికి పిల్లల మనసొప్పదు. మరి ఆ పిల్లలు ఆ బొమ్మను ఏం చేశారో చూడండి.
(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-381-5

**259. అందమైన నెమలి**

THE BEAUTIFUL PEACOCK

*శుద్ధసత్వ బసు*

అనువాదం : పత్తిపాక మోహన్ (2024) పు. 16 ₹. 45.00

నెమలి మన జాతీయ పక్షి. నెమలి గొప్పతనాన్ని, అందాన్ని వర్ణిస్తూనే ఇతర పక్షులలకు, నెమలికి ఉన్న తేడాను అందమైన బొమ్మలతో, అలతి అలతి పదాలతో బడికి వెళ్ళే పిల్లలకు పరిచయం చేసే పుస్తకం ఇది. ఇది జాతీయపక్షి నెమలి గురించే కాక నెమలి అందాన్ని పిల్లలకు చక్కగా పరిచయం చేస్తుంది.
(పాఠశాల పూర్వదశ పిల్లల కోసం) ISBN 978-93-5491-425-6

**260. ఈ సువిశాల ప్రపంచం...**

WHOLE WIDE WORLD

*జయంతీ మనోకరన్*

అనువాదం : పత్తిపాక మోహన్ (2024) పు.16 ₹.55.00

ప్రకృతిలోని అనేక అందాలను, అవి పిల్లలకు నచ్చే విధానాన్ని బొమ్మలతో చూపించే పుస్తకం ఇది. ప్రకృతిలోని గాలి, వెలుతురు, ఎండా, వాన ఇలా ప్రతి అంశం చిన్నారి పిల్లలకు ఎందుకు నచ్చుతాయో, వాళ్ళు వాటిని ఎందుకు బాగా ఇష్టపడతారో తెలుపుతూ వాళ్ళ ఊహలకు కొత్త దనాన్ని అందించే పుస్తకం ఇది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-253-5

**261. చుట్కీ**

CHUTKI

*జయంతీ మనోకరన్*

అనువాదం : సిరి (2024) పు.16 ₹.40.00

ఇతరులకు చేతనైన సహాయం చేయడంతో పాటు బాగా కష్టపడి పనిచేయడం అనే గుణం కలిగిఉన్న ఒక కత్తెర పేరు చుట్కీ. ఒకనాడు అది క్షౌరశాలకు వెళ్ళి దాని యజమాని జీతూకు ఎంతో సహాయపడుతుంది. ఈ కత్తెర చేసే కటింగులకు పిల్లలతో పాటు పెద్దలందరూ జీతూ దుకాణంలోనే కటింగ్ చేసుకునేవారు. ఒకసారి జీతూ మీద కోపంతో వెళ్ళిపోయి, ఒక టేలర్ వద్దకు చేరుతుంది. చుట్కీ అక్కడ కూడా ఇలాగా కష్టపడుతుంది. చివరకు ఒక తోటమాలి వద్ద చేరి, అతనికి బాగా సహకస్తుంది. అక్కడ ఇదే తంతు. చివరగా ఒక చిన్నారి పాపతో స్నేహం చేసి, చక్కగా కాగితాలు కత్తిరించి యిచ్చి స్కూలు ప్రాజెక్టులో సహకరిస్తూ ఎంతో సంతోషంగా ఉంటుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-607-6

**262. గోవా : అందమైన ఒక ఊరి కథ**

GOA A TALE OF MY WONDER LAND

*శశీ శేట్యే*

అనువాదం : డా. మురహరిరావు ఉమాగాంధీ (2024) పు.28 ₹.100.00

ఇది అందాల గోవా గురించి చక్కని బొమ్మలతో వచ్చిన కథ. ఇందులో గోవాలోని విహార స్థలాలు, అక్కడి ప్రజలు, వారి జీవన విధానం, పండుగలు, కార్నివాల్, ఆహార అలవాట్లు మొదలుకుని అక్కడి ప్రముఖులను పరిచయం చేసే పుస్తకం.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-609-0

**263. భీంసేన్ జోషి**

BHEEMSEN JOSHI

*జయంతీ మనోకరన్*

అనువాదం : సిరి (2024) పు. 16 ₹. 80.00

భారతీయ శాస్త్రీయం సంగీత ప్రపంచంలో పండిత్ భీంసేన్ జోషీది విలక్షణ స్థానం. ఈ పుస్తకం భీంసేన్ జోషి జీవిత కథను బాలలకు చక్కగా పరిచయం చేస్తుంది. సంగీతం పట్ల ప్రేమ, నేర్చుకోవలన్న తపనలతో బాల్యం నుండి ఆయన ఎంతగా కృషిచేశాడు, ఏఏ ప్రాంతాలు తిరిగి ఏ గురువుల వద్ద శుశ్రూష చేసి సంగీతాన్ని నేర్చుకున్నాడో తెలపడంతో పాటు హిందుస్థానీ సంగీతంలో భీంసేన్ జోషి పొందిన గౌరవ సత్కారాలు, ఇంకా అనేక విషయాలు ఇందులో కనిపిస్తాయి.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-606-9

**264. నా ఫుట్‌బాల్**

MERI FOOTBALL

*జయంతీ మనోకరన్*

అనువాదం : సిరి (2024) పు. 16 ₹. 100.00

ఇది ఫుట్‌బాల్ ఆట నేపథ్యంగా ఒక కాలనీలో జరిగిన కథ. కాలనీలోని పిల్లలు రోజు ఫుట్‌బాల్ ఆడడం వల్ల అదే కాలనీలో ఉండే వర్మగారు అభ్యంతరం చెప్పి పిల్లల బాల్ తీసుకుంటాడు. అనేక మలుపులు తిరుగుతుంది పిల్లల ఫుట్‌బాల్ కథ. చివరకు పిల్లలు మళ్ళీ ఫుట్‌బాల్ ఆడారా? తాతా మనవళ్ళు ఏంచేశారు వంటివి ఈ కథ చెబుతుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-610-9

**265. నీలూ–పీలూ**

NEELU PEELU

*వికీ ఆర్య*

అనువాదం : మురహరిరావు ఉమాగాంధీ (2024) పు. 16 ₹. 55.00

ఇది రెండు చిన్నారి మొక్కల కథ. ఈర్ష్య, అసూయలు ఎదగకుండా చేస్తాయని, అవి లేకుంటే ఎదుగుదల అనేది సుసాధ్యమని చెప్పే కథ ఇది. ఇందులో నీలూ–పీలు అనే రెండు తీగలు పాత్రలు.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-611-3

**266. చిక్–చికా–చిక్**

CHIKA-CHIK-CHIK

*జయంతీ మనోకరన్*

అనువాదం : మురహరిరావు ఉమాగాంధీ (2024) పు. 24 ₹. 70.00

కలైడస్కోప్ అందాల ద్వారా పిల్లల ఉహాలు, వాళ్ళ లోకం, వాళ్ళవాళ్ల అనందం, ఆహ్లాదం వంటి అనేక విషయాలను ఈ పుస్తకం పరిచయం చేస్తుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-253-5

**267. నీటిచుక్క**

BOOND

*రమేంద్ర కుమార్*

అనువాదం: పత్తిపాక మోహన్ (2004) పు.24 ₹ 90.00

ఈ కథ నీటి ప్రాముఖ్యత గురించి, నీటిని కాపాడుకుని వినియోగించుకోవడం గురించి చెబుతుంది. ముఖ్యంగా ప్రకృతి మనకు ప్రసాదించిన అపారమైన సంపదైన నీటిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని చెబుతుంది.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-93-5743-427-0

**268. పలహారాల చెట్టు**

THE TIFFIN TREE

*మేరీ అన్ దాస్‌గుప్తా*

అనువాదం: చిలకమర్తి పద్మజ (2004) పు.20 ₹ 80.00

రీటా, దీపూ వాళ్ళ నాన్నకు కలకత్తాకు బదిలీ అయ్యేంత వరకు అస్సాంలోని ఒక అందమైన చ్ని పట్టణంలో ఉండేవాళ్ళు. కేబుల్‌వైర్ల మధ్యలో, పెద్ద పెద్ద బంగ్లాలున్న నగరంలో వాళ్ళకు ఇంట్లోంచి చూస్తే ఎదురుగా, పక్కగా వున్న బంగ్లాలే తప్ప అస్సాంలో లాగా చెట్లు, పక్షులు కనిపించలేదు. చక్కని ప్రకృతిలో నివసించి నగరంలోకి వచ్చాక వాళ్ళు ఏంచేశారో తెలుసుకోవాలని ఉందా? అయితే ఈ కథను చదవండి. వాళ్ళేం చేశారో మీకు తెలుస్తుంది మరి.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-93-5743-442-3

**269. చిక్కుముడి**

THE PUZZLE

*జగదీష్ జోషి*

అనువాదం: పత్తిపాక మోహన్ (2004) పు. 16 ₹ 70.00

రంగురంగుల బొమ్మలతో అందంగా చిత్రించబడిన ఈ పుస్తకం పిల్లలకు భూమిని గురించి, భూభ్రమణం గురించి, గ్రహణాల గురించి చక్కగా వివరించడమే కాక సచిత్రంగా పరిచయం చేస్తుంది. ఇంకా రుతువుల గురించి, వివిద రుతువుల స్వభావం గురించి వివరిస్తుంది. ప్లిలలకు ఈ పుస్తకం చాలా బాగా నచ్చుతుంది.

(10–12 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-615-1

**270. అమ్మమ్మ నేర్పిన పాఠం**

A LESSON FROM GRANDMA

*దేబాశిష్ మజుందార్*

అనువాదం: హారిక చెరుకుపల్లి (2004) పు. 16 ₹ 55.00

ఇద్దరు అక్కా చెల్లెండ్ల పిల్లలు వేరు వేరు రంగాల్లో నిష్ణాతులు. అయితే తమలోని మనస్పర్థలను వదిలి, ఒకరి ప్రతిభను మరొకరు ఎలా ప్రశంసించుకుంటారో, ఆదర్శంగా ఇతరులకు ఎలా నిలుస్తారో ఈ కథలో మనం చూడవచ్చు. అందుకు అమ్మమ్మ ఎంత తెలివైన పనిచేసిందో ఈ కథలో మనకు కనిపిస్తుంది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-5141-604-5

**271. తోకల కథ**

A TALE OF TALES

*రమేంద్ర కుమార్*

అనువాదం: పత్తిపాక మోహన్ (2004) పు. 24 ₹ 90.00

పాము–ముంగిసల శత్రుత్వం గురించి మనకు తెలుసుకదా! కానీ పూర్వకాలంలో ఈ రెండు మంచి స్నేహితులుగా ఉండేవి. ఒకసారి జరిగిన ఒక తోకల పోటీలో జరిగిన ఒక సంఘటన ఈ రెండు జాతుల మధ్య వైరాన్ని పెంచాయట. మరి ఏమా కథా! తెలుసుకోవాలని ఉంది కదూ! అయితే చదవండి ఈ కథను.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-5743-257-3

**272. ఒక చేప కల**

SAPNA EK MACHLIKA

*జేబున్నీసా హయా*

అనువాదం: కె.డి.డి. మృణాళిని (2004) పు. 16 ₹ 55.00

ఒక చిన్న చేప హరిమ్ తన తల్లితో కలిసి సముద్రంలో నివసిస్తోంది. కానీ ఒక రోజు ఒక జాలరి వలకు చిక్కి తల్లి చేప, పిల్ల చేప విడిపోయారు. అయితే అనేక మలుపులు తిరిగాక చివరికి ఇద్దరు కలుసుకుంటారు. అది ఎలానో తెలుసుకోవాలని ఉంది కదూ! అయితే చదవండి ఈ కథను.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-5743-245-0

**273. మాట్లాడే గడియారం**

BOLNE WALI GHADI

*క్షమా శర్మ*

అనువాదం: పోలాని సురేష్ (2004) పు. 16 ₹ 55.00

చిన్నారి అంతరిక్ష్‌కు నాన్న బహుమతిచ్చిన ఒక మాట్లాడే గడియారంతో రోజంతా ఆడుతూ పాడుతూ గడిపేవాడు. దాంతో ఇతర బొమ్మలకు ఆ గడియారంమంటే చాలా కోపం వచ్చింది. ఒకరోజు అమ్మమ్మతో కలిసి బొమ్మలు ఆ గడియారాన్ని దాచిపెడతాయి. కానీ చివరకు అన్నీ మంచి దోస్తులుగా మారిపోతాయి.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-5743-455-3

**274. బబ్లూ సాహసం**

BABLU KI VEERTA

*నిర్భయ్ కుమార్*

అనువాదం: కొల్లూరు స్వరాజ్యం వెంకటరమణమ్మ (2004) పు. 16 ₹ 55.00

బబ్లూ అనే చిన్న బాలుడు తన కుటుంబంతో రైలులో ప్రయాణం చేస్తుంటాడు. ఆ రైలును పేల్చేయాలన్న దుండగుల మాటలు అనుకోకుండా వింటాడు. రైలును కాపాడడం కోసం తన తాతయ్య మొబైల్ ఫోన్‌ను ఉపయోగించి చాలా పెద్ద సాహసం చేస్తాడు. ఆ సాహసం గురించి మీరూ చదవండి... ఈ కథ చదవండి.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-5743-605-2

**275. పుత్తడి బొమ్మతో స్నేహం**

SONPARI SE DOSTI

*అఖిలేష్ శ్రీవాత్సవ 'చెమన్'*

అనువాదం: కందేపి రాణీ ప్రసాద్ (2004) పు. 16 ₹ 55.00

చిన్నారి పాప తాను కలలో చూసే పుత్తడిబొమ్మ దేవకన్య తనకు స్వయంగా ప్రత్యక్షమై, ఒక రోజంతా గడుపుతుంది. ఆ సమయంలో ఎన్నో మంచి మాటలు పాపకు చెబుతుంది. ముఖ్యంగా బాల్యంలోని స్నేహితులు, వాళ్ళ మధ్య ఉండాల్సిన బంధం గురించి చెప్పేకథ ఇది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-5743-602-1

**276. ఐసాన్ ప్రయాణం**

ISON KA SAFAR

*ఇద్రిస్ సిద్దిఖీ*

అనువాదం: కొల్లూరు స్వరాజ్యం వెంకటరమణమ్మ (2004) పు. 16 ₹ 45.00

తోకచుక్క ఐసాన్ గురించి వినే ఉంటారు. ఆ తొకచుక్క అంతరిక్షం నుండి జారి భూమిమీదకు పడినప్పుడు ఏం జరిగిందో చెబుతూ, దానికి చక్కని కల్పనను జోడించి చెప్పిన కథ ఇది. చదవండి చాలా ఆసక్తిగా, కుతుహలంగా ఉంటుంది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-5743-925-1

**277. క్రీడల విలువలు పరుగు పందెంలో గెలిస్తే...**

WHEN SPORTS VALUES WIN THE RACE

*యువరాజ్ మలిక్*

అనువాదం: పత్తిపాక మోహన్ (2004) పు. 16 ₹ 90.00

డిసెంబర్ 2012 లో నార్త్ స్పెయిన్‌లోని నవారె ప్రాంత మున్సిపాలిటి బుర్లాడ్‌లో జరిగిన పరుగు పందెంలో స్పానిష్ క్రీడాకారుడు ఇవాన్ ఫెర్నాండాజ్ అనయా, కెన్యా క్రీడాకారుడు అబెల్ క్రిపాప్ ముథాయ్‌లు పాల్గొన్న పోటిలో జరిగిన ఒక నిజమైన కథ ఇది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-93-5743-297-9

**278. అంజు**

ANJU

*అమరవాది నీరజ*

చిత్రాలు: గోపాలకృష్ణ (2004) పు. 16 ₹ 55.00

దారిలో ఎన్నో పాటలు వింటూ ఎంతో ఉత్సాహంగా బడికి వెళ్తూ, వస్తూ ఉంటుంది అంజు. ఆ పాటలు వింటుంటే ఆమెకు కాళ్ళ నొప్పులు కూడా అనిపంచడంలేదు. అమ్మ తమ్ముడికి పాడే జాలపాటల కంటే కూడా ఆ పాటలు అంజుకు బాగా అనిపించాయి. తాను రోజూ విన్న పాటను బడిలో పాడింది, బహుమతి కూడా అందుకుంది. తెలుసోవాలనుందా! అయితే మన అంజూ కథ చదవండి.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-5743-297-9

**279. షేరా–మిత్తూ**

SHERA AND MITHU

*మనోరమా జఫా*

అనువాదం: ఎ. మధుబాబు (2004) పు. 16 ₹ 55.00

ఇది ఒక చిన్నారి బాలుడు మిత్తూ, అతని కుక్క షేరాకు సంబంధించిన చక్కని కథ. జంతుప్రేమతో పాటు స్వభావాన్ని, పిల్లలకు జంతువులపట్ల గల ప్రేమను ఈ కథ చెబుతుంది.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-5743-560-4

**280. బుజ్జి గుడ్లగూబ బాలు**

OWL BOWL

*ఫ్రాన్సెస్కా సొట్ట*

అనువాదం: మంచికంటి (2004) పు. 16 ₹ 55.00

ఇది ఒక సోమరి గుడ్లగూబ గురించిన కథ. అది నిరంతరం తిని కూర్చునేది, ఏ పని చేయకుండా సోమరిగా ఉండేది. ఒక పాప ఆ గుడ్లగూబ ఆరోగ్యకరంగా మారేందుకు సహకరిస్తుంది. ఇది ఇందులోని కథ.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-6719-173-6

**281. జుజూరానా: పక్షుల్లో రారాజు**

JUJURANA THE KING OF BIRDS

అనితా చౌహాన్ (2025) పు. 36 ₹ 130.00

విక్రమ్ అక్క, ఇతర కటుంబంతో కలిసి వారాంతపు సెలవుల్లో సిమ్లా సమీపంలో ఉన్న కుఫ్రి నేషనల్ పార్క్‌కు వెళ్తాడు. అక్కడి విషయాలు, విశేషాల సమాహారమే ఈ పుస్తకం. పర్వతాలలో కనిపించే అరుదైన పక్షుల గురించి ఇందులో మనం తెలుసుకోవచ్చు.

(8–10 సం. పిల్లల కోసం) ISBN 978-93-6719-658-8

## ద్విభాషా పుస్తకమాల
## (Bilingual Books)

**1. చంద్రుడు లెక్క మరిచిపోయాడు**

UNCLE MOON FORGETS COUNTING

కథ : సంజీవ్ జైస్వాల్ 'సంజయ్'

హిందీ నుండి తెలుగు అనువాదం : పత్తిపాక మోహన్

చిత్రాలు : సైబల్ చటర్జీ (2024) పు. 32 ₹. 90.00

ఇది పిల్లలకు అంకెలపట్ల ఆసక్తిని కలిగించే కల్పిత కథ. ఇందులో చంద్రుడు ఆకాశంలో సరిగ్గా ఎన్ని చుక్కలు ఉన్నాయో లెక్కించడం మొదలుపెడతాడు. మరి ఆకాశంలోని చుక్కలను నిజంగా లెక్కించగలిగాడా?

ISBN 978-93-5491-046-3

**2. ఎందుకు?**

WHY ?

కథ : మీనాక్షి స్వామి

హిందీ నుండి తెలుగు అనువాదం : పత్తిపాక మోహన్

చిత్రాలు : పార్థ సేన్‌గుప్తా (2023) పు. 20 ₹. 80.00

ఇది వాళ్ళ అమ్మను అనే ప్రశ్నలు అడిగే జిజ్ఞాస కలిగిన ఒక చిన్నారి బాలుని

కథ. చెట్లు ఎందుకు పరుగెత్తలేవు, మనం ఎందుకని ఎగరలేము వంటివి బాలుని ప్రశ్నలు. తన ప్రశ్నలకు సరైన జవాబులు పొందాలని అనుకుంటాడు, అతడు తెలుసుకోవాల్సింది ఇవన్నీ ప్రకృతి రహస్యాలు, వాటి గుట్టు నెమ్మదిగా వీడుతుంది.

ISBN 978-93-5491-043-2

**3. శాశ్వత మిత్రుడు**

A FRIEND FOREVER

కథ : ఐంద్రిలా మిత్ర

ఇంగ్లీష్ నుండి తెలుగు అనువాదం : పత్తిపాక మోహన్

చిత్రాలు : ప్రణబేష్ మైతి (2023) పు.28 ₹. 80.00

ఇది ఒకానొక ఒంటరి చెట్టు మరియు తన ఒక్కగానొక్క నేస్తమైన చిన్నారి నీలం రంగు పక్షి యొక్క అందమైన కథ. ఒంటరి చెట్టుపై వాలిన పక్షి మళ్ళీ తిరిగి వస్తానని వాగ్దానం చేసి వెళ్తుంది. ఆ పక్షి మళ్ళీ మన చెట్టు దగ్గరకు వచ్చిందా? ఇది అందమైన చిత్రాలతో చక్కని స్నేహాన్ని తెలిపే కథ.

ISBN 978-81-237-5491-058-6

**4. ఆనందీ ఇంద్రధనస్సు**

ANANDI'S RAINBOW

కథ, చిత్రాలు : అనూప్ రాయ్

తెలుగు అనువాదం: పత్తిపాక మోహన్ (2023) పు.24 ₹.65.00

ఉత్సాహవంతురాలైన చిత్రకారిణి అయిన ఆనందీ ఒక రోజు తన కుంచెను తీసుకుని, ఇంద్రధనస్సులోని అందమైన రంగులతో తన తోటని నింపడానికి వెళుతుంది. అటు తరువాత ఏం జరిగిందో ఇందులో చూడవచ్చు. ఇది రంగు రంగుల బొమ్మలతో చిత్రించబడిన ఊహాజనితమైన కథ.

ISBN 978-81-237-5491-053-1

**5. భక్త సాల్‌బేగ**

BHAKTA SALBEGA

రచన, చిత్రాలు : రవీంద్రనాథ్ సాహు

ఆంగ్లం నుండి తెలుగు అనువాదం :పత్తిపాక మోహన్ (2023) పు.16 ₹.55.00

మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యంలోని సిపాయి సాల్‌బేగ. తరువాత ఈ సాల్‌బేగ పూరి జగన్నాథుని భక్తుడుగా మారుతాడు. భక్త సాల్‌బేగగా మారి జగన్నాథునిపై వందలాది కీర్తనలు రాసాడు. సాల్‌బేగ పూరీ జగన్నాథ భక్తుడైన భక్త సాల్‌బేగగా ఎలా మారాడో ఇందులో చూడవచ్చు.

ISBN 978-81-237-052-4

**6. స్నేహితుడు**

FRIEND

రచన : ప్రచేత గుప్తా

ఆంగ్లం నుండి తెలుగు అనువాదం:నీరజ జవ్వాజి (2023) పు.20 ₹. 65.00

ఇది తుల్‌తులే అనే ఒక అల్లరి మేఘం కథ. తన శరీరంపైన ఒక నల్లని మచ్చ ఏర్పడడంతో అందంగా కనిపించేందుకు ఆ మేఘం తన మచ్చను కడుక్కోవాలని అనుకుంటుంది. కానీ నది పూర్తిగా ఎండిపోయి ఉంటుంది. మరి చిన్నారి మేఘం తుల్‌తులే మచ్చను ఎలా కడుక్కుందో తెలుసా? పిల్లలూ...! మీరు తెలుసుకోవాలనుకుంటున్నారా! అయితే ఈ కథను చదవాలి మరి.

ISBN 978-81-237-050-0

**7. నీ కంటే నేనే గొప్ప**

I AM BETTER THAN YOU

కథ, చిత్రాలు : సిగ్రూన్ శ్రీవాత్సవ్

ఆంగ్లం నుండి తెలుగు అనువాదం:పత్తిపాక మోహన్ (2023)పు.28 ₹. 80.00

ప్రతిభావంతుడైన రచయిత అత్యంత విలక్షణంగా రాయగా, రంగు రంగుల బొమ్మలతో చిత్రించిన కథ ఇది. ఎవరు గొప్ప? అనే విషయంలో అన్నా, చెల్లెల్ల మధ్య జరిగే అనేక సంఘటనలను కథగా మలిచారిందులో. అన్నాచెల్లెల్లు ఇద్దరిలో ఎవరు గొప్ప? అనే విషయంలో వారి మధ్య బంధం మరింతగా ఎలా వికసించిందో ఈ కథలో మనం చూడవచ్చు.

ISBN 978-81-237-042-5

**8. ఈ లోకం నాకు నచ్చింది**

I LIKE THE WORLD

కథ, చిత్రాలు : జయంతి మనోకరన్

ఆంగ్లం నుండి తెలుగు అనువాదం:ఉషారాణి భాటియా(2023) పు.20 ₹. 60.00

ఇది ఒక ఆకర్షణీయమైన రంగు రంగుల బొమ్మల పుస్తకం. ఈ అందమైన లోకంలో ఒక చిన్నారి బాలిక ఊహలకు ఇది అద్దం పడుతుంది. తన చుట్టూ పరచుకునివున్న ఈ అందమైన లోకాన్ని ప్రేమించే ఒక చిన్నారి బాలిక చక్కని కథ ఇది.

ISBN 978-81-237-5491-061-6

**9. లాలు-ఎర్ర గాలిపటం**

LALU AND THE RED KITE

కథ, చిత్రాలు : ఆశీశ్ సేన్‌గుప్తా
ఆంగ్లం నుండి తెలుగు : పత్తిపాక మోహన్ (2023) పు. 16 ₹.55.00
ఇది రంగు రంగుల బొమ్మలతో కూడి, మిక్కిలి ఆసక్తిని కలిగించే లాలు అనే చిన్నారి బాలుడు మరియు అతని ఎర్రగాలిపటం కథ. తనకు ఇష్టమైన ఎర్ర గాలిపటం కోసం ఎటువంటి సాహసమైన చేయడానికి సిద్ధమౌతాడు లాలు. మరి లాలూకు అతను కోరుకున్న గాలిపటం దక్కిందా?

ISBN 978-81-237-5491-005-0

**10. పొడుగు – పొట్టి, చిన్న – పెద్ద**

LONG AND SHORT : BIG AND SMALL

కథ, చిత్రాలు : పులక్ బిశ్వాస్
ఆంగ్లం నుండి అనువాదం : పత్తిపాక మోహన్ (2023) పు. 24 ₹. 85.00
ఇది ఈ సృష్టిలోని వివిధ రకాల జంతువుల పొడుగు, పొట్టి మరియు చిన్నా, పెద్ద లక్షణాలను గురించి పిల్లలకు తెలిపే రంగు రంగుల బొమ్మల పుస్తకం ఇది. ఇందులోని అందమైన చిత్రాలు పాఠకులకు చదవడంలో మరింత ఆసక్తిని కలిగించడమేకాక చిన్నారులకు ఎంతో నచ్చుతాయి. ఆనందింప జేస్తాయి,.

ISBN 978-81-237-5491-034-0

**11. ఒక రోజు...**

ONE DAY...

కథ, చిత్రాలు : జగదీశ్ జోషి
ఆంగ్లం నుండి తెలుగు అనువాదం : సిరి (2023) పు. 32 ₹. 90.00
ఇది మన అనే చిన్నారి బాలుడు, అతని నేస్తం అప్పు అనే ఏనుగుకు సంబంధించిన కథ. అడవిలోని తన నేస్తం ఏనుగుతో కలిసి మన చేసిన సాహసాలు ఇందులో మనం చూడవచ్చు. రంగు రంగుల బొమ్మలతో కూడిన ఈ పుస్తకం ఈ ఇద్దరు మిత్రుల సాహసాలతో పాటు అందాల అడవిని గురించి తెలుపుతుంది.

ISBN 978-81-237-5491-018-0

**12. ఏనుగు రూపా**

RUPA THE ELEPHANT

కథ, చిత్రాలు : మిక్కీ పటేల్
ఆంగ్లం నుండి తెలుగు అనువాదం:ఉషారాణి భాటియా (2023) పు. 32 ₹. 80.00
ఇది తాను ఎంతో అందంగా కనిపించాలని కోరుకునే పిల్లలకు ఇష్టమైన రూపా అనే ఏనుగు కథ. పక్షియైన తన నేస్తం చించీ, రూపాను అందంగా మార్చేందుకు

చేసే ప్రయత్నం మనల్ని కథను చదివించేలా చేస్తుంది. మరి చించీ రూపాను అందంగా తయారు చేయగలిగిందా? చేస్తే అది ఎలా ఉంది? ఇంకా ఏమేం జరిగాయో తెలుసుకోవాలంటే ఈ కథ చదవాలి మరి!

ISBN 978-81-237-5491-038-8

**13. పూలు – తేనెటీగ**

THE FLOWER AND THE BEE

కథ, చిత్రాలు : అశోక్ దావర్

ఆంగ్లం నుండి తెలుగు అనువాదం:ఉషారాణి భాటియా (2023) పు. 24 ₹. 85.00

మీతా మరియు మీతీ అనే రెండు తేనే టీగలు ఎంతో అన్యోన్యంగా ఉండేవి. కానీ ఒకరోజు మీతీ ఒక పెద్ద పువ్వు యొక్క జాలంలో చిక్కుకుంటుంది. ఆ ఆపద నుండి అది బయటపడిందా? ఇది అన్యోన్యమైన ప్రేమ గురించిన చక్కని సందేశాన్ని అందించే కథ.

ISBN 978-81-237-5491-051-7

**14. ఏం జరిగింది !**

WHAT HAPPEND !

కథ, చిత్రాలు : జగదీశ్ జోషి

ఆంగ్లం నుండి తెలుగు : పత్తిపాక మోహన్ (2023) పు. 24 ₹. 70.00

చెట్లపై నివసించే జీవజాలం మధ్యలో అకస్మాత్తుగా ఒక కోతి పడిపోవడంతో కలకలం రేగుతుంది. తాము నివసించే తమ చెట్టు తల క్రిందులు కావడంతో అవి భయపడతాయి. అలా ఎందుకు జరిగింది? అంటూ తెలుసుకునే ప్రయత్నం చేస్తాయి. పిల్లలకు పర్యావరణం పట్ల అవగాహనను కలిగించే చక్కని కథ.

ISBN 978-81-237-5491-045-6

**15. చెట్టు అనగా ఏమిటి?**

WHAT IS A TREE ?

కథ : మార్టి

ఆంగ్లం నుండి తెలుగు: పత్తిపాక మోహన్ (2023) పు. 28 ₹. 80.00

పక్షులకు, జంతువులకు, పిల్లలకు, వివిధ వృత్తుల్లోని ప్రజలకు, సమస్త మానవులకు మరియు భూమికి చెట్లు అనగా ఏమిటి? అని తెలపడంతో పాటు, ఈ పుస్తకంలో చెట్లు, జంతువులు, మనుషుల మధ్యగల సంబంధాన్ని వివరించడం జరిగింది.

ISBN 978-81-237-5491-044-9

**16. మితా, గారడీ జోళ్ళు**

MITHA AND HER MAGIC SHOES

కథ, చిత్రాలు : బి.జి. గుజ్జరప్ప

ఆంగ్లం నుండి తెలుగు అనువాదం: ఉషారాణి భాటియా (2023) పు.20 ₹.60.00

ఇది చక్కని బొమ్మల పుస్తకం. ఇందులో చిన్నారి మితాకు గాలిలో ఎగిరేలా చేసే జోళ్ళు దొరికుతాయి. అలా దొరికిన జోళ్ళతో మితా ఎలా ఎగిరింది, అందుకు తన టీచర్, మిత్రులు ఎలా స్పందించారు? చివరకు ఆ జోళ్ళు ఏమైపోయాయో తెలిపే కథ ఇది.

ISBN 978-81-237-5491-026-5

**261. మొత్తాయినాయి నాయనమ్మ**

MOTTAINAI GRANDMA

మారికో షింజూ

అనువాదం : పత్తిపాక మోహన్ (2022) పు.34 ₹.120.00

మొత్తాయినాయి అంటే ప్రకృతి నుండి లభించిన బహుమతుల గురించి లేదా తయారు చేసే వ్యక్తులను గురించి ఆలోచించే ఆలోచనాత్మకమైన జపానీస్ పదం. 'వృథా అంటే ఏమిటి', 'వృథా చేయరాదు' అనే వాటిని ఉత్తమంగా వివరిస్తుంది. అంతేకాక అది వ్యర్థమవుతున్న విలువలను, వదిలి ఉండలేని పరిస్థితిని సూచిస్తుంది. ఈ పుస్తకం చదివిన తర్వాత పిల్లలకు మొత్తాయినాయి అనే పదం పట్ల చక్కని అవగాహన, సమగ్రమైన రూపం ఏర్పడుతుంది.

(6–8 సం. పిల్లల కోసం) ISBN 978-93-5491-749-3

## జానపద విజ్ఞానమాల
## (Folk Lore)

**1. ఒడిశా జానపద కథలు**

FOLKTALES FROM ODISHA

మహేంద్ర కుమార్ మిశ్రా

అనువాదం : తుర్లపాటి రాజేశ్వరి (2024) పు.240 ₹ 330.00

వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రాల్లో ఒడిశా ఒకటి. ఇక ఒడిశా జానపద కథల గురించి చర్చించుకోవాలంటే మొదటగా బిద్యాపతి, లలిత, కాళీజాయి, తొపోయి,

కలరేయి బొంట మొదలైన కథల గురించి మాట్లాడుకోవాలి. ఇవి ఒడిశా జానపద కథలు, ఇటువంటి అనేక కథల సమాహారమే ఈ ఒడిశా జానపద కథలు పుస్తకం. ఇంకా ఒకాటో మాషో, పలటా బాఘో, బుడా బలదొ, కానూ మనూ కథ, కాలీనాగుణీ, సరొగ సుందరి, సాత్ భవులి వంటి అనేక అద్భుత జానపద కథలు మనకు ఒడిశా సంస్కృతిని, జీవన విధానాన్ని చూపిస్తాయి.

ISBN 978-93-5743-074-5

## సృజనాత్మక విద్య గ్రంథమాల
## (Creative Learining Series)

**1. చౌకలో అమూల్యమైన బోధనోపకరణాలు**

LOW-COST, NO COST TEACHING AIDS

*మేరి అన్‌దాస్ గుప్త*

అనువాదం : ఆర్.ఎ. పద్మనాభరావు (2024) పు. 82 ₹ 140.00

బాల్వాడి, అంగన్‌వాడి, నర్సరీ, కిండర్ గార్డెన్ మరియు ప్రాథమిక పాఠశాలల అధ్యాపకులకు ప్రయోగసూచి ఈ పుస్తకం. నిత్యం మనం ఉపయోగించే వివిధ వస్తువులతో తరగతి గదిలో బోధనోపకరణాలను తక్కువ ఖర్చుతో తయారు చేయడానికి చిత్రాలతో వివరించిన పుస్తకం. విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యం పెంపొందించటానికి తోడ్పడమే కాక, తరగతి గదిలో ఉపాధ్యాయులకు ఇది చక్కగా తోడ్పడుతుంది.

ISBN 978-81-237-3643-3

**2. సృజనాత్మక జీవితం కోసం విద్య**

EDUCATION FOR CREATIVE LIVING

*త్సునేసాబురో మాకిగుచి భావాలు, ప్రతిపాదనలు*

సంపాదకులు : దేల్.ఎమ్. బేథేల్

అనువాదం : ఆర్వియార్ (2004) పు. 252 ₹ 70.00

త్సునేసాబురో మాకిగుచి మేధావి, బోధనాశీలి, జపాన్ విద్యా విషయంలో స్పష్టమైన ఆలోచనలు కలిగినవాడు. విద్య ప్రధానంగా ఆనందం అందించేదిగా ఉండాలని ఆయన అభిప్రాయం. విద్య, విద్యార్థుల జీవిత లక్ష్యాల కోసం మిళితం కావాలి. ఆనందానికి ఆధారం జీవితపు విలువలు అయివుండాలి అంటారాయన. ఇది

మాకిగుచి ప్రేరణ దర్శకత్వాన్ని, పురోగామి ప్రతిపాదనలని స్థూలంగా మన ముందుంచుతుంది. ప్రస్తుతం విద్యకు, విద్యా బోధకులకూ కాలం గడ్డుగావుంది. కొన్ని విషయాలు మాకిగుచి నాటికంటే భిన్నంగా లేదు. ధైర్యం, సంస్కరణ సమస్యల సంక్లిష్టత తెలిసిన, ఒక ఆశావహ చైతన్యం ఉన్న బోధకులు ఈనాడు అవసరం.

ISBN 81-237-4185-7

## ఆసియా / పసిఫిక్ సహ ప్రచురణ కార్యక్రమం
## (Asian/Pacific Co-Publication Programme)

**1. చెప్పుకోండి నేనేం చేస్తున్నానో?**

GUESS WHAT I'M DOING

ఎసిసియు

అనువాదం : వి.భానుమూర్తి (2023) పు.48 ₹ 185.00

అంతర్జాతీయ సాక్షరతా సంవత్సరం సందర్భంగా పిల్లల కోసం ప్రచురించిన బొమ్మల కథల పుస్తకం. ఇందులోని కథలు బాలలకు విజ్ఞానాన్ని, వికాసాన్ని అందించడంతో పాటు ఆనందాన్ని కలిగిస్తాయి.

ISBN 978-81-237-0220-9

**2. చెట్లు**

TREES

ఎసిసియు

అనువాదం : ఆర్.ఎ. పద్మనాభరావు (2023) పు.64 ₹ 125.00

నవయువకులకు పర్యావరణం గురించి ప్రచురిస్తున్న పుస్తకమాలలో ఈ పుస్తకం మొదటిది. నీ పరిసరాలతో స్నేహం పెంచుకో. మనం ఒకరికొకరం అవసరం ఈ లోకంలో కాబట్టి వృక్షాలు ఎంత ప్రాణప్రదమో మనకు తెలుసు. అవి లేకపోతే మనం నశిస్తాం. కనుక చెట్లను రక్షించండి! ఈ పుస్తకంలో చెట్లు, వాటిఆకులు, కాయలు–పండ్లు, నీడ మొదలైన వాటి గూర్చి వివరించ బడింది.

ISBN 978-81-237-2718-6

**3. ఆఖరి టికెట్ మరికొన్ని కథలు**

THE LAST TICKET AND OTHER STORIES

*ఆసియా పసిఫిక్ దేశాలకు చెందిన వివిధ రచయితల కథల సంకలనం*

అనువాదం : గోవిందరాజు రామకృష్ణారావు (2020) పు.128 ₹ 115.00

ఆఫ్రో–ఆసియా దేశాలకు చెందిన కటె వాకర్ (ఆస్ట్రేలియా), లాంగ్ జిన్హ్వయా (చైనా), సత్యజిత్ రే (భారత దేశం), టోయిటి మక్లిస్ (ఇండోనేషియా), మినూ కరీం జాదెహ్ (ఇరాన్), మహ్మద్ అలీ మజోద్ (మలేషియా), సెన్‌డిన్ దమ్దిన్ సురెన్ (మంగోలియా), సయ్యద్ ఫతె అలీ అన్వేరి (పాకిస్థాన్), ఎపెఫానియొ జి.మటూటె (ఫిలిప్పీన్స్), మా వాన్ ఖాంగ్ (వియత్నాం) కథల సంకలనమిది.

ISBN 978-81-237-6238-8

**4. గోడ : ఇతర కథలు**

THE WALL AND OTHER STORIES

*ఆసియా పసిఫిక్ దేశాలకు చెందిన వివిధ రచయితల కథల సంకలనం*

అనువాదం : స్వాతి శ్రీపాద (2023) పు.144 ₹ 115.00

ఉత్తమ పఠనాభిరుచి కలిగిన ఆసియా ఫసిఫిక్ దేశాల యువత కోసం సమకాలీన కథలివి. ఆసియా / ఫసిఫిక్ సహ ప్రచురణ కార్యక్రమంలో భాగంగా యునెస్కో ఆసియా సాంస్కృతిక కేంద్రం ద్వారా, ఆసియా ఫసిఫిక్ ప్రాంతం లోని యునెస్కో సభ్యదేశాల సంయుక్త కృషి వల్ల వెలుగు చూసింది. ఇందులో బహుమతి (బంగ్లాదేశ్), నిశ్శబ్ద ప్రేమ (లావోస్), వెండి స్థూపం, (మాల్దీవులు), వలస (నేపాల్), ఒక చిన్న మొటిమ (న్యూజిలాండ్), జోసెఫ్ సరువా (పపువా న్యూ గినియా), చుక్కలు (రిపబ్లిక్ ఆఫ్ కోరియా), గోడ (శ్రీలంక), వెలుగు నిండిన రాత్రి (థాయిలాండ్), వయోలిన్ వాద్యకారుడు గోర్ష్, (జపాన్) కథలు ఇందులో ఉన్నాయి.

ISBN 978-81-237-8774-9

## నవ సాక్షర గ్రంథమాల
## (Neo Literates Series)

**1. సవాసేరు గోధుమలు**

SAVASER GEHUN

*ప్రేమ్‌చంద్*

అనువాదం : కె.ఎస్. వసంతలక్ష్మి (2003) పు.24 ₹ 13.00

కాయకష్టం చేసుకుని నిజాయితిగా బ్రతికే ఒక పేద రైతు జీవితాన్ని కపటి, మోసగాడు, దగాకోరు, జిత్తులమారి, దొంగ భక్తుడైన ఒక పండితుడు సవాసేరు

గోధుమలు అప్పు యిచ్చి ఆ పేద రైతుని ఎలా నాశనం చేశాడో ఇందులో వివరించబడింది. ఆ అప్పు అంతటితో ఆగక కొడుకుల నుండి కొడుకులకు, తరతరాలకు సంక్రమిస్తూనే ఉంటుంది.

ISBN 81-237-1323-6

**2. ఇంధనం కొరత**

INDAN KI MAMI

*చిత్రా నాయక్*

అనువాదం : భీమ్‌సేన్ నిర్మల్ (2003) పు. 12 ₹ 40.00

వంట చెరకు కొరతను నివారించేందుకు గల మార్గాలను, దాని వల్ల ఆరోగ్యానికి కలిగే నష్టాల గురించి, చెట్లు నాటడం వల్ల వచ్చే లాభాల గురించి బొమ్మల ద్వారా సులువుగా అర్థమయ్యే శైలిలో ఈ పుస్తకంలో సవివరంగా చెప్పబడ్డాయి

ISBN 81-237-1349-6

**3. ఇదా ధర్మం**

VAH BECHARA

*జైనేంద్ర కుమార్ జైన్*

అనువాదం : 'భావశ్రీ' (2003) పు. 48 ₹ 15.00

పరమాత్ముని మాటలే ప్రపంచంలో జరిగే సంఘటనలు. ఆ సంఘటనల వల్లనే పాములవాడు తన దినబత్తెం గడుపుకొంటున్నాడు. పాముని తీసుకుని దాన్ని ఆటలాడిస్తూ జీవిక గడిపే ఒక వ్యక్తి కథ ఇందులో చెప్పబడింది. ఇంకా, తెలివి మాలిన ఒక రైతకు సంబంధించిన మరొక ఆసక్తికరమైన కథ కూడాఉంది. నవసాక్షరులకు చక్కని విజ్ఞానాన్ని, వినోదాన్ని, ఆనందాన్ని కలిగించే పుస్తకమిది.

ISBN 81-237-3991-5

**4. అతను యిచ్చిన మాట**

US NE KAHA THA

*చంద్రధర్ శర్మ 'గులేరి'*

అనువాదం : బి. నాగలక్ష్మి (1995) పు. 20 ₹ 6.50

భారతదేశం ఆంగ్లేయుల పాలనంలో ఉండగా జర్మనీ, జపాన్ దేశాల ద్వారా యుద్ధం మొదలైంది. ఆ సమయంలో భారతదేశం నుండి కూడా సైన్యాన్ని యుద్ధానికి పంపారు. యుద్ధంలో భారతదేశ శిక్కుల సైన్యం జర్మనీ సిపాయిలను జయించిన విధానం ఇందులో చెప్పబడింది.

ISBN 81-237-1382-3

**5. ప్రేమ సారాంశం**

PREM KA SAR

*యశ్‌పాల్*

అనువాదం : సి. హెచ్.ఎన్. రెడ్డి (2003) పు. 20 ₹ 9.00

ఒక స్త్రీ ఆమె భర్త కోసం ముప్పై సంవత్సరాలు ఎదురుచూస్తూ అన్ని కష్టాలను భరించి అతని కోసం తన జీవితాన్నంతా అంకితం చేస్తుంది. చివరిగా ఎదురుగా ఉన్న తన భర్త మోసగాడు, కపటని తెలిసి ఏడుస్తూ ఉండిపోతుంది. ఒక స్త్రీ ప్రేమ సాధన ఈ కథ.

ISBN 81-237-1334-2

**6. మన కాళ్ళమీదనే గొడ్డలి**

APNEHI PAIRON PAR KULHARI

*బి.కె. సిన్హా, సుభాష్ చంద్ర*

అనువాదం : దండమూడి మహీధర్ (2003) పు. 24 ₹ 12.00

చెట్లు మనకు జీవనాధారమైనవి. వాటిని నరకకుండా చెట్లు నాటే కార్యక్రమాన్ని అందరూ చేపట్టాలని చెప్పే కథ ఇందులో ఉంది. బొమ్మలతో కూడిన పుస్తకం ఇది.

ISBN 81-237-0723-5

**7. బైజూ మామయ్య**

BAIJU MAMA

*రామకృష్ణ బేనీపూరీ*

అనువాదం : వి. వెంకట శేషయ్య (1995) పు. 24 ₹ 6.50

బైజూ మామయ్య పాత ఖైది. కానీ, అతను చేసిన నేరాలకు కారణాలు ఏమిటి? ఏ పరిస్థితులలో అతడు నేరాలను చెయ్యగలిగాడు? ఇందులో ఈ సంఘానికి అతనికి గల భాగమెంత? వీటన్నిటికి జవాబులు చట్టంలో కనపడవు. అందువల్లనే అతన్ని మళ్లీ జైల్లో పెట్టారు. చక్కగా అర్థమయ్యే రీతిలో వివరించ బడ్డ కథ ఇది.

ISBN 81-237-1319-9

**8. మన శరీరం**

MANAV SHARIR

*రమేష్ బిజలాని*

అనువాదం : భానుమూర్తి (2001) పు. 20 ₹ 9.00

మన శరీరం ఒక యంత్రం వలె పని చేస్తుంది. ఈ యంత్రం ఇతర యంత్రాల కంటే భిన్నమైంది. ఇది దానంతటదే నడవగలదు, ఆలోచించి అర్థం చేసుకోగలదు. స్వయంగా చిన్నదాని నుండి పెద్దదిగా మారిపోగలదు. రక్షించు కోగలదు.

కడుపులో శిశువుగా ఉన్నప్పటి నుండి ఈ యంత్రం పని చేస్తుంది. ఇది నిజంగా ఒక విచిత్రమైన యంత్రం కదూ! ఈ యంత్రాన్ని గురించి చిత్రించబడింది.

ISBN 81-237-1670-1

**9. సత్యాన్వేషణ**

SACH KI KHOJ

*లీలా జార్జి*

అనువాదం : వి. వెంకట శేషయ్య (2004) పు.40 ₹ 10.00

నీవు స్వయంగా ఆశ్రయం పొందు, ఆ తర్వాత ఇతరులకు ఆశ్రయం ఇవ్వు. నీవు స్వయంగా సత్యమార్గంలో నడిచి వేరొకరికి దారి చూపు. నీ జ్ఞానజ్యోతిని నువ్వే వెలిగించు. మృత్యువనేది సహజం, ఆ చింత వదలి అందరూ సన్మార్గంలో నడవండి, మొదలైన బుద్ధుని బోధనలతో ఉన్న పుస్తకం.

ISBN 81-237-1406-6

**10. తాగుబోతు నెంబర్ వన్**

SHARABI NO EK

*ప్రేమ్‌సింగ్ నేగీ*

అనువాదం : బి. నాగలక్ష్మి (2003) పు.16 ₹ 8.00

తాగుపోతు అయినవాడు సారా/ మద్యం దుకాణాలను వదిలిపెట్టడు. తాగుబోతులు ఒకరికొకరు బాగా తెలిసినవాళ్ళే. సారాదుకాణం వద్ద అందరు ఒక తాగుబోతుల లిస్ట్ తయారు చేశారు. దాని మీద పరమ తాగుబోతుల లిస్టు అని రాశారు. ఆ లిస్టులో ఎవరైతే మద్యం తాగి చనిపోయారో వారి పేర్లు తీసివేశారు. ఈ తాగుడు ద్వారా సంసారం ఏ విధంగా చితికి పోతుందో చక్కగా వివరించబడింది.

ISBN 81-237-1775-3

**11. పహిల్వాన్ గారి డోలు**

PAHILWAN KI DHOLAK

*ఫణీశ్వర్‌నాథ్ రేణు*

అనువాదం : ఎ.విజయలక్ష్మి (2024) పు.24 ₹ 30.00

స్వయంకృషితో, ధైర్యంతో ఏ పనినైనా మనం సాధించవచ్చు. స్వయం కృషితో వచ్చే ప్రతిభచే అందరి ఔదార్యాన్ని పొందవచ్చు. దీని మీద ఆధారపడిన కథే ఆ లట్టన్ సింగ్ కథ. చక్కగా సులభశైలిలో, బొమ్మలతో ప్రచురించబడిందీ పుస్తకం.

ISBN 81-237-1355-7

**12. బాపూ కబుర్లు**

BAPU KI BATEN

*ఉమా శంకర్ జోషి*

అనువాదం : వి. భానుమూర్తి (1995) పు. 32 ₹ 7.50

ఏ విషయాన్నైనా నేర్పేటప్పుడు బాపూ అవలంబించే పద్ధతులు అపూర్వమైనవి. గాంధీజీ జీవితంలో కొన్ని ముఖ్య సంఘటనలు ఆదర్శప్రాయంగా, కథలుగా చెప్పబడ్డాయి. ఆయన పాఠాలు నేర్పే పద్ధతి ఇందలో వివరింపబడింది.

ISBN 81-237-1407-3

**13. మహిళ చదువుకున్నట్టయితే?**

MAHILA PADH LIKH LE TO?

*వర్షదాస్ (రూపాంతరం)*

అనువాదం : కె. గురువయ్య (2003) పు. 12 ₹ 33.00

చదువుకున్న స్త్రీలు వారి అభిప్రాయాలని వ్యక్తపరచగలరు. స్వయంగా నిర్ణయం తీసుకోగలరు. సమాజానికి వారు సేవ చేయగలరు. వారి కుటుంబాలకు ఎంతో మేలు కలుగుతుంది. చిత్రాలతో నవశిక్షితులకు అర్థమయ్యే రీతిలో స్త్రీకి విద్య అవసరమని చెప్పే పుస్తకం. ISBN 81-237-1262-8

**14. ఈ బాధ్యత ఎవరిది?**

YEH JAWABDARI KISKI

*బాలకృష్ణ బోకీల్*

అనువాదం : బి. నాగలక్ష్మి (2003) పు. 28 ₹ 11.00

వయస్సు ముదిరినా చదువుకోవాలి. చదువు వల్ల ఎంతో ఉపయోగం ఉంది ఆడ పిల్లలకు చదువు తప్పనిసరిగా చెప్పించాలి. ఆడ పిల్లలు చదువుకుంటే వారి కుటుంబాలకు మేలు కలుగుతుంది. స్వయంగా వారు అన్ని నిర్ణయాలు తీసుకోగలరు. తమ అభిప్రాయాలను వ్యక్తపరచగలరు. ఎంతో సమర్థులు కాగలరు. ఆడ పిల్లలకు చదువు చెప్పించే బాధ్యత ఎవరిది? ఈ బాధ్యత అందరిది. నవశిక్షితులకు అర్థమయ్యే రీతిలో,ఆడపిల్లలకు చదువు అవసరమని చెప్పే పుస్తకం.

ISBN 81-237-1725-8

**15. భూతం వచ్చింది**

BHOOT AYA

*చిత్రా నాయక్*

అనువాదం : కె. ఆర్. కె. మోహన్ (1995) పు. 8 ₹ 5.50

మన కళ్ళ ముందు ఉండి ఎవరైతే నిజాయితీగా పని చేస్తారో వాళ్ళే నిజమైన వాళ్ళు. అటువంటి వారి మీదనే నమ్మకం ఉంచాలి. భూతాల మీద, సాధువుల

మీద నమ్మకం ఉంచరాదని నవ సాక్షరులకు అర్థమయ్యే రీతిలో చెప్పే చక్కని పుస్తకం ఇది.

ISBN 81-237-1403-3

**16. నా గోమాత**

MERI GAAY

*గిజూభాయి బధేకా*

అనువాదం : భీమ్‌సేన్ నిర్మల్ (2020) పు. 28 ₹ 35.00

ఆవును కామధేనువు అంటాము. మన పెరట్లో ఆవువుంటే ఇంటిల్లి పాదికి మంచిపాలు లభిస్తాయి. ఆవు పేడతో పిడకలు చేసుకోవచ్చు. తాజా వెన్నతో మంచి నెయ్యి తయారు చేసుకోవచ్చు. ఒక గ్రామంలోని పూజారి– కామధేనువైన ఆవు కథ ఇందులో చక్కగా చిత్రించబడింది. చక్కని బొమ్మలతో నవసాక్షరులకు విజ్ఞానంతో పాటు ఆనందం, ఉల్లాసం కలిగించే విధంగా ప్రచురించబడింది.

ISBN 81-237-1552-0

**17. మహావీరులు**

PARAMVEER SENANI

*అక్షయ్ కుమార్ జైన్*

అనువాదం : డా.వి. వెంకట శేషయ్య (1996) పు. 32 ₹ 9.00

మన దేశాన్ని అన్ని సరిహద్దు ప్రాంతాల నుండి, యుద్ధం నుండి రక్షించే మన సైన్యం, సైన్యాధిపతుల యొక్క వీర గాధలనూ, త్యాగాన్నీ, వారి యొక్క సేవలనూ నవ సాక్షరులకు కళ్ళకు కట్టినట్లుగా వివరింపబడే పుస్తకం.

ISBN 81-237-1665-6

**18. ఎముకలు విరిగినప్పుడు...**

HADDI TOOTNE PAR

*జితేంద్ర మహేశ్వరీ*

అనువాదం : కె. ఎస్. వసంతలక్ష్మి (1996) పు. 32 ₹ 9.00

సాధారణంగా పల్లెల్లో, పట్టణాలలో ఆడపా దడపా ఏదో ప్రమాదంలో ఎవరికో ఒకరికి ఎముకలు విరుగుతూనే ఉంటాయి. అసలీ ఎముకలంటే ఏమిటీ? ఎముకలు విరిగినప్పుడు సరైన చికిత్స ఎలా చేయించాలి? విరిగిన ఎముకలకు ఆపరేషన్ అవసరమా? ముసలితనంలో ఎముకలు విరిగినప్పుడు ఏం చెయ్యాలి? ఎటువంటి చికిత్స చేయించాలి వంటి సమాచారం పుస్తకంలో ఇవ్వబడింది.

ISBN 81-237-1788-3

**19. మార్పు మా హక్కు**

*రమేశ్ థాన్వీ*

అనువాదం : కె. వసంతలక్ష్మి పు. 16 ₹ 10.00

ఇప్పుడే మేము తెలుసుకున్నాం మార్పులన్నీ మా జన్మహక్కులని. ఎందుకంటే మేము ఏమైనా సాధించగలమని, మా చేతుల ద్వారా స్వయంగా భవిష్యత్తుని మలచగలమనీ. ఆ విధంగా చేయగలమనీ, ఆ విధంగా చేయగలిగే సామర్థ్యం మేము ఈనాటికి సంపాదించాం. స్వయంకృషిపైనా, సామర్థ్యం పైనా మాకు సంపూర్ణ విశ్వాసముందని గుర్తించాం.

ISBN 81-237-4400-X

**20. పిచ్చి కుక్క**

PAGAL MAUT KAHEN YA RABIES

*ఉదయ్ వీర్ సింగ్ రాణా*

అనువాదం : బి. నాగలక్ష్మి (1996) పు. 32 ₹ 8.00

పిచ్చి కుక్క కరిచినందువల్ల ప్రమాదం ఏమిటి? అది కరిచినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? కుక్క కరిచిన వ్యక్తి డాక్టరును సంప్రదించాలా? ఏఏ మందులు వాడాలి? ఏ విధంగా ఈ వ్యాధి వ్యాపిస్తుందో అది వ్యాపించ కుండా తీసికోవలసిన జాగ్రత్తలు–ఇవన్నీ సులభ, సరళరీతిలో చిత్రించబడ్డాయి.

ISBN 81-237-1784-9

**21. మైనా కథలు**

MAINA DIDI KI KAHANIYAN

*జయంత్ కుమార్ త్రిభువన్*

అనువాదం : ఎ. విజయలక్ష్మి (2003) పు. 32 ₹ 11.00

ఈ పుస్తకంలోని రెండు కథలలో పక్షుల ద్వారా మాట్లాడించబడి వివరించిన చిత్రమైన కథలు ఉన్నాయి. రెండు కథల యొక్క సారాంశం కూడా స్త్రీకి విద్య అవసరమని, మూఢ నమ్మకాలు, వరకట్నం లాంటి సాంఘిక దూరాచారాల్ని పోగొట్టాలని చెప్పేవే.

ISBN 81-237-1553-7

**22. పాడి పరిశ్రమ**

DAIRY FARMINGS

జమ్మి కోనేటిరావు పు. 24 ₹ 8.00

పాడి పరిశ్రమ ఇటీవల ఎంతో పురోగతిని సాగించింది. పాలు మంచి ఆహారం.

పసి పాపలకి, పెద్దవారికి సులభంగా అరుగుతాయి. వయసులోని వారికి కూడా మంచివి. పాలనుంచి పెరుగు, వెన్న, నెయ్యి మొదలయినవి తయారవుతాయి. ఇవి ఒంటికి బలాన్నిస్తాయి. పాల ఉత్పత్తిని పెంచేందుకు ఎట్లాంటి పశువులను ఎన్నుకోవాలి, వాటి ఆహారం గురించి, దూడలను గురించి, పాల నిల్వలను గురించి తీసికోవలసిన జాగ్రత్తలు ఈ పుస్తకంలో వివరించడం జరిగింది.

ISBN 81-237-2652-6

**23. నేత్ర సంరక్షణ**

ANKHON KI DEKHBAL

*ఉదయ చంద్ర గుప్త*

అనువాదం : కె.ఎస్. వసంతలక్ష్మి (1996) పు. 28 ₹ 7.50

అంధత్వం ఒక గంభీర సమస్య, అంధత్వం రావడానికి మన అజ్ఞానం, సరైన విషయాలను గురించి సూచనలు, సలహాలు,సమాచార లోపం మొదలైన అనేక కారణాలున్నాయి. మానవ జీవితానికి కళ్ళు ఒక వరం. ఈ సత్యాన్ని మనం గుర్తుంచుకొని కళ్ళను సురక్షితంగా ఉంచుకోవాలి. మనకున్న పంచేంద్రియాలలో కళ్ళు ఒకటి. నేత్ర సంరక్షణను గురించిన అనేక విషయాలు ఇవ్వబడ్డాయి.

ISBN 81-237-1816-0

**24. చెప్పుల తయారీ**

SHOE MAKING

కాలువ మల్లయ్య (2003) పు. 24 ₹ 30.00

స్వయం ఉపాధి కార్యక్రమాలలో చెప్పుల తయారీ పరిశ్రమ ఎక్కువగా ఉపయోగ పడుతుంది. ఈ పుస్తకం నవసాక్షరుల కోసం ప్రచురించబడింది. చెప్పుల తయారీలో ఉండే అనేక కీలక విషయాలు, మెలుకువలు వాటిని ఎలా తయారు చేయాలో, వాటివల్ల ఆదాయం ఏమేరకు వస్తుంది మొదలైన విషయాలు ఈ పుస్తకంలో క్షుణ్ణంగా వివరింపబడ్డాయి.

ISBN 81-237-2479-9

**25. సోన్‌కొండ రహస్యం**

SON PAHARI KA RAHASYA

*చిత్రా నాయక్*

అనువాదం : ఎమ్. కృష్ణకుమారి పు. 28 ₹ 7.00

మొరాదేవి గుడి సోన్‌కొండ మీద ఉంది. అక్కడ ఉన్న పూజారి దొంగ, కపటి. గొప్ప శక్తులు కలవాడని వినికిడి. అక్కడి పారగాన్ ప్రజలను దొంగలు దోచు కుంటారు. చదువులేనందువల్ల ఆ ప్రజలు అమాయకులు. అందువల్ల దొంగలు

వారిని నమ్మించి లాభం పొందుతారు. గ్రామ యువకులు ఏ విధంగా దొంగల్ని పోలీసులకి పట్టియిచ్చింది ఇందులో వివరించ బడింది.

ISBN 81-237-1872-9

**26.** రంగి

KHEMI

*ఆర్.ఎన్. పాఠక్ 'ద్విరేఫ్'*

అనువాదం : బి. నాగలక్ష్మి (2003) పు.20 ₹ 6.00

సారా/మద్యం తాగడంవల్ల సంసారాలు ఏ విధంగా శిథిలమైపోతామో, మూఢ నమ్మకాల వల్ల ఏ విధంగా నాశనం అవుతారో ఈ పుస్తకంలో చక్కగా చిత్రించ బడింది. నవసాక్షరులకు అర్థమయ్యే రీతిలో ఈ పుస్తకం ప్రచురించ బడింది.

ISBN 81-237-1924-5

**27. పట్టు పురుగుల పెంపకం**

SERICULTURE

*వి. వెంకటప్పయ్య* (1999) పు.16 ₹ 7.00

ఆదాయం వచ్చే పనులలో పట్టు పురుగుల పెంపకం ఒకటి. పట్టు పురుగులకు మల్బరీ ఆకు ఆహారం. ఈ ఆకు బాగా లభిస్తేనే పట్టు పురుగులు ఎదుగుతాయి. పట్టు పురుగులను పెంచే పరిశ్రమలోని మెలుకువలు, ఎలాంటి భూములు మంచివి, మల్బరీ ఆకులను ఆశించే చీడ–పీడలు, పట్టు పురుగులు జీవిత చక్రం, పట్టుని ఎలా తీస్తారు ఈ విషయాలను చక్కగా ఈ పుస్తకంలో చిత్రించారు.

ISBN 81-237-2671-7

**28. చేపల పెంపకం**

FISH BREEDING

*జమ్మి కోనేటిరావు* (1998) పు.24 ₹ 7.00

అనాదిగా మనం చేపలను ఆహారంగా తీసికొని తింటున్నాము. పురాణాలలో, చరిత్రలోను వీటిని గురించి వింటున్నాం. చేపలు పట్టి జాలరులు తమ జీవనం కొనసాగిస్తున్నారు. కాని ఇటీవలి కాలంలో ఇతరులు కూడా చేపలను పెంచుతున్నారు. కోట్లాది ప్రజలకు చేపలు ఆహారంగా ఉన్నాయి. చాలా మందికి చేపల పెంపకం వలన ఉపాధి లభిస్తోంది. ఆదాయం కలిసి వస్తోంది.

ISBN 81-237-2526-0

**29. సైకిల్ రిపేరు**

CYCLE REPAIRS

*గాలి ప్రభావతి* (2003) పు. 20 ₹ 7.00

స్వయంఉపాధి పథకం ద్వారా సైకిల్ రిపేరు నేర్చుకొని, సైకిల్ రిపేరు వృత్తిని అవలంబించి తన జీవితాన్ని బాగుపరుచుకొన్న ఒక నవయువతి కథ ఈ పుస్తకంలో వివరించబడింది. తన తెలివి ద్వారా బ్యాంకులో అప్పు తీసుకుంది. తరువాత అప్పంతా తీర్చి, కొంత డబ్బు మిగుల్చుకొంది.

ISBN 81-237-3158-2

**30. తెలివైన అమ్మాయి**

CHATUR LADKI

*చిత్రా నాయక్*

అనువాదం : కె. ఎస్. వసంతలక్ష్మి (2003) పు. 12 ₹ 6.00

రేయింబవళ్ళు కాయకష్టం చేసి నిజాయితిగా బ్రతికే పేద రైతు జీవితాన్ని కపటి, మోసగాడు, దగాకోరు, జిత్తులమారి, దొంగ భక్తుడైన ఒక షావుకారు, పండితుడు, ఒక రైతు వయసొచ్చిన ఆడబిడ్డను మోసం చేసి అప్పిచ్చి, పెండ్లి చేసుకోవటానికి చేసిన పన్నాగాన్ని ఓ యువతి తెలివితో, నేర్పుతో భగ్నం చేసిందో ఈ పుస్తకంలో వివరించబడింది.

ISBN 81-237-1902-3

**31. గొర్రెల పెంపకం**

SHEEP REORING

*వి. వెంకటనర్సయ్య* (1999) పు. 20 ₹ 7.00

ఈ రోజుల్లో గొర్రెల పెంపకం చాలా ప్రాంతాలలో జరుగుతున్నది. గొర్రెలను పెంచితే లాభం. పేదవాని నేస్తం గొర్రె. వీటి పెంపకం వానికి ఆనందం. ఇవి వానికి తోడుగా ఉంటాయి. గొర్రెల వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అవి పాలు, ఉన్ని యిస్తాయి, మాంసానికి గిరాకి ఎక్కువ. చర్మానికి కూడా మంచి గిరాకి ఉంది. గొర్రెను పెంచినందువల్ల ఉండే లాభాలు, వివరాలు వివరింపబడ్డాయి.

ISBN 81-237-2564-2

**32. ఆకుకూరలు–ఆదాయం**

LEAFI VEGITABLES

ఆళ్ళ రాఘవయ్య (1998) పు. 120 ₹ 7.00

పూలు అనాదిగా మన జీవనంతో ముడిపడి ఉన్నాయి. పూలను పూజలలోను, వివాహ సందర్భాలలోను, ఇంకా అనేక ఉత్సవాల సందర్భాలలోను మనం ఉపయోగించుకొంటున్నాము. ఈ పుస్తకంలో మల్లె, గులాబి, బంతి, చామంతి

మొదలైన ఆకుకూరలను ఎలా పెంచాలో, వాటి సాగుకు ఎంత ఖర్చు పెట్టాలి. దానివల్ల ఆదాయం ఎంత వస్తుంది మొదలైన విషయాలు వివరించబడ్డాయి.

ISBN 81-237-2478-0

**33. పూలమొక్కల పెంపకం**

FLORI CULTURE

*సమ్మెట గోవర్ధన్* (1999) పు.22 ₹ 8.00

పువ్వులు అనాదిగా మన జీవనంతో ముడిపడి ఉన్నాయి. పూవులను పూజలలోను, వివాహ సందర్భాలలోను, ఇంకా ప్రతిరోజు అనేక ఉత్సవాల సందర్భాలలోను మనం ఉపయోగించుకొంటున్నాము. పూల మొక్కల పెంపకాల్ని, అవి ఆశించే తెగుళ్ళను, పూల అమ్మకాల్ని ఇంకా అనేక విషయాలను గురించి వివరించడం జరిగింది.

ISBN 81-237-2653-3

**34. మేకల పెంపకం**

GOAT REARING

*వి. వెంకటప్పయ్య* (2003) పు. 16 ₹ 8.00

మేకల పెంపకం చాలా సులువు. దాని వల్ల చాలా లాభాలున్నాయి. మేకను పేదవాడి ఆవు అని అంటారు. మేక పాలు యిస్తుంది. చిన్న పిల్లలకు ఈ పాలు మంచివి. మేకల మాంసానికి గిరాకి బాగా ఉంది. మేకలు బలమైనవి. ఆకులు అలములు తిన్నందువల్ల వాటికి రోగాలు తక్కువగా వస్తాయి. మేకల పెంపకానికి సంబంధించిన విషయాలు ఈ పుస్తకంలో చక్కగా వివరింప బడినవి.

ISBN 81-237-2515-4

**35. కోళ్ళ పెంపకం**

FOULTRY FARMING

*జమ్మి కోనేటిరావు* (2003) పు. 24 ₹ 7.00

ఈనాడు కోళ్ళ పెంపకంపట్ల ఎక్కువ శ్రద్ధ చూపడం వల్ల, ప్రస్తుతం కోళ్ళ పెంపకం ఒక లాభసాటి పరిశ్రమగా విస్తరించి నేడు ఆధునిక పద్ధతుల్లో జరుగుతోంది. ఇది గ్రామాల్లో, పట్టణ శివారుల్లో బాగా వ్యాపించింది. చాలా మంది కోళ్ళ పెంపకం వల్ల ఎక్కువ లాభాలు గడిస్తున్నారు. స్వయం ఉపాధి కార్యక్రమాలలో, యిది ముందుంది. ఈ పరిశ్రమలోని సదుపాయాలూ, ఇబ్బందులూ ఈ పుస్తకంలో వివరించబడ్డాయి.

ISBN 81-237-2483-7

**36. తోటల పెంపకం**

HORTICULTURE

ఆళ్ళ రాఘవయ్య (2000) పు. 32 ₹ 8.00

తోటల పెంపకంలో మంచి ఆదాయం ఉంది. తోటల పెంపకానికి అనుకూలమైన నేల, నీటి వసతి ఉండాలి. మంచి ఎరువులు వాడాలి. మొక్కలకు వచ్చే రోగాలకు తగిన మందులు వాడాలి. అప్పుడు ఫలితం లభిస్తుంది. అదే విధంగానే కూరగాయలు, దుంపలు, పండ్లు మొదలైనవన్నీ తోటల నుండి వస్తాయి. వీటిని సాగు చేయడం ఎలా? అందుకు పెట్టుబడి ఎంత కావాలి? దీనివల్ల ఆదాయం ఎంత లభిస్తుంది? వంటి అన్ని రకాల ప్రశ్నలకు సమాధానాలు సవివరంగా వివరింపబడ్డాయి.

ISBN 81-237-3157-4

**37. ఇలా ఎందుకు?**

AISA KYON

*బాలకృష్ణ బోకిల్*

అనువాదం : టి. మురళీధర్ గౌడ్ (2001) పు. 24 ₹ 7.00

తమ్ముడిని బడికి పంపుతారు. ఎవరు ఇంటికి వచ్చినా బయటికి రావద్దు అంటారు అమ్మానాన్నలు. కానీ, నన్ను బడికి పంపరు. పొలంలో పని చేస్తాను. కాని నాకు కూలి తక్కువ యిస్తారు. ఆడవాళ్ళు అందరికంటే తక్కువగా చూప బడుతారు. పురుషులకు అన్నీ ఎక్కువ. స్త్రీ–పురుషులలో ఇటువంటి వ్యత్యాసాలు ఎందుకు? ఇవన్నీ మార్చవద్దా? ఏం, ఇదంతా మార్చడానికి వీలు లేదా?

ISBN 81-237-3474-3

**38. మిత్రమా చేయూతనివ్వు**

SATHI HAATH BADANA

*లక్ష్మీ కన్నన్*

అనువాదం : జె. భాగ్యలక్ష్మి (2004) పు. 16 ₹ 20.00

ఒకప్పుడు తమ ముసలి తల్లిదండ్రులను దేవుళ్ళతో సమానంగా చూసుకొనేవారు. ఇప్పుడు కాలం మారింది. వృద్ధుల సంఖ్య పెరిగింది. ఇంకా వృద్ధులకు వసతి గృహాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. యిప్పుడిది ఎంతైనా అవసరం. ఏది ఎట్లయినా పిల్లలు–వృద్ధ తల్లిదండ్రులు ఈ సంగతి అర్థం చేసుకోగలిగితే వారి ఇళ్ళు స్వర్గమవుతాయి కదా! దీనినే చక్కగా వివరించిన పుస్తకమిది.

ISBN 81-237-4347-9

**39. మీరా సాహసం**

BAHADOOR LADKI

*గార్గి చక్రవర్తి*

అనువాదం : ఆర్. శైలజ (2023) పు. 16 ₹ 54.00

వరకట్నం ఇవ్వడం, వరకట్నం పుచ్చుకోవడం రెండు నేరమే. పుట్టింటికి వెళ్లి అల్మారా మొదలైనవన్నీ తీసుకురా అంటూ మీరా చెల్లెల్ని వాళకల అత్తగారింట్లో సాధిస్తుంటారు. నువ్వు చస్తే నా కొడుక్కి ఇంకో పెళ్ళి చేసి అన్నీ తెచ్చుకుందును అంటుంది అత్త. మీరా చేసిన సాహసం తన చెల్లెలి ప్రాణాన్ని కాపాడింది. ఈ కథ చిన్న పుస్తకంలో చక్కగా చిత్రించబడింది.

ISBN 81-237-4401-8

**40. ఇద్దరు దొంగలు**

DO THUG

*గౌతమ్ శర్మ వ్యధిత్*

అనువాదం : వేమరాజు భానుమూర్తి (2005) పు. 18 ₹ 6.00

ఒక రైతు తన నెయ్యిడబ్బా యిచ్చి కంసాలిని మోసం చేశాడు. కంసాలి తన బంగారు కత్తిని రైతుకిచ్చి అతన్ని మోసం చేశాడు. ఇద్దరు ఒకరినొకరు మోసగించుకొన్నారు. తర్వాత ఇద్దరూ తమ దగాకోరు బుద్దుల్ని మార్చుకొని నిజాయితిగా పని చేయడం మొదలు పెట్టారు. మంచివాళ్ళుగా బ్రతకడం నేర్చుకొన్నారు. నవసాక్షరులకు మంచి సందేశాన్నిచ్చే కథ ఇది.

ISBN 81-237-4345-5

**41. వదిన సర్పంచి అయింది**

BHABI BANI SARPANCH

*వీరేంద్ర తన్‌వర్*

అనువాదం : ఆర్. శాంత సుందరి (2004) పు. 16 ₹ 10.00

వదిన ఒక సిపాయిలాగా అక్షరాస్యత ఉద్యమంలో పని చేసింది. దానికి లీడరయింది. మహిళామండలి అధ్యక్షురాలు కూడా అయింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్నయ్య పంచాయితీ మెంబరుగాను, వదిన సర్పంచ్‌గానూ పోటీ చేసి ఇద్దరూ గెలిచారు. వదిన సర్పంచ్ అయింది. అందరూ కలిసి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరిచారో చూడవచ్చు.

ISBN 81-237-4346-2

**42. మన బతుకులు మారాలి**

OUR LIVES SHOULD CHANGE

నాయుని కృష్ణమూర్తి (2003) పు. 24 ₹ 7.00

మన బతుకులు మారాలంటే మనం కొంచమైనా చదువుకోవాలి. చదువు కొంటే కొన్ని సంగతులు తెలుస్తాయి. దాని ద్వారా మనం చేసే పని ఏదైనా అందులో నాణ్యత, బుద్ధి కుశలత పెరుగుతుంది. స్వయం ఉపాధి ద్వారా ఏపనైనా చేసుకొని బతికేవాళ్ళ అభివృద్ధి కోసం ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేస్తుంది. వారికి సహాయ పడుతుంది. ఈ పుస్తకంలో చేతివృత్తులకు ప్రభుత్వం ఎంత రుణం యిస్తుంది. ఆ రుణం ఎక్కడ లభిస్తుంది. సారాంశం–మనం చేసేపని తక్కువ పని అని ఎవరూ అనుకోకూడదు.

ISBN 81-237-3156-8

**44. లక్ష్మి**

CHAMPA

లక్ష్మీ కన్నన్

అనువాదం : ఎన్. విజయలక్ష్మి (2004) పు. 16 ₹ 10.00

ఈ పుస్తకం హిందీలో చంపా. తన త్రాగుబోతు భర్త ఆ సారావల్ల చనిపోయిన తరువాత లక్ష్మి(చంపా) ఏ విధంగా తన జీవితాన్ని చక్కదిద్దుకున్నదో చక్కగా వివరించబడింది. పని చేసి ఎలా డబ్బు సంపాదించి ఇల్లు చక్కదిద్దుకోవాలో ఆమె యితర తోటి మహిళలకు కూడా చెప్పి వారికి కూడా ఒక కొత్త జీవితాన్ని చూపుతుంది. చక్కని సందేశాత్మకమైన ఈ కథ వసాక్షరులు మెచ్చే పుస్తకం.

ISBN 81-237-4360-8

**45. గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం**

RURAL EMPLOYMENT GUARANTEE ACT: PRIMER

*నిఖిల్‌డే, జీన్ డ్రెజ్, రీతికా ఖేర్*

అనువాదం : ఈ.ఎస్.నారాయణ (2007) పు. 60 ₹. 12.00

ఈ పుస్తకం గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం 2005 గురించి తెలుపుతుంది. శ్రామికులు, స్వచ్ఛంధ సేవకులు, విలేఖరులు, పరిశీలకులు, ఇతర పౌరులని దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ఉపాధి గ్యారంటి చట్టాన్ని గురించి తెలుసు కునేందుకు ఈ పుస్తకాన్ని సరళ భాషలో రాయడం జరిగింది.

ISBN 81-237-4838-8

**46. బఖ్త్ ఖాన్**

BHAKTH KHAN

ఇక్బాల్ హుస్సేన్
అనువాదం : కస్తూరి రాజశేఖర్ (2009) పు. 24 ₹ 10.00
బఖ్త్‌ఖాన్ 1857 తిరుగుబాటులో ఢిల్లీ సైన్యానికి నాయకత్వం వహించిన వీరుడు. బహదూర్ షాజఫర్ నాయకత్వంలో తొలి స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారిపై సేనల్ని నడిపించి పోరాడిన యోధుడు. ఆ పోరాటంలో జరిగిన కుట్రలు, వీరోచిన పోరాటాలు, అనైక్యత కారణంగా తలెత్తిన అంతఃకలహాలలో ఏ విధంగా పోరాటం వెనుకబడి పోయిందో ఇందులో చూడవచ్చు.

ISBN 978-81-237-5616-5

## నిరంతర విద్య గ్రంథమాల
## (Continuing Education Series)

**1. స్వాతంత్ర్యోదమ గేయాలు** (సంకలనం)
SONGS OF FREEDOM STRUGGLE
సంకలనం: ఐ. పాండురంగారావు (2003) పు. 56 ₹ 9.00
మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి యాభై సంవత్సరాలయింది. చరిత్ర కేవలం సంఘటనలను చెప్తుంది. ఏమి జరిగిందో చెప్తుంది. కాని మన మనస్సులో నాటుకునేటట్లు చేసేది ఆనాటి పాటలు, నినాదాలు, మాటలు, పద్యాలు, కావ్యాలు సాహిత్యం మాత్రమే. ఈ స్వాతంత్ర్యం వెనుక ఎంత తపస్సు, సాధన, నిష్ఠ, ఆవేదన దాగిఉన్నాయో ఈ గేయాలు మనకు తెలియ జేస్తాయి.

ISBN 81-237-3685-1

**2. మన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు**
OUR PLACES OF RELIGIOUS INTREST
*ఐ. పాండురంగారావు* (1997) పు. 80 ₹ 55.00
భారతదేశం ప్రపంచంలోని గొప్ప దేశాలలో ఒకటి. అంతేకాదు, ఆధ్యాత్మిక రంగంలో మన దేశానికి ఒక విశిష్టమైన స్థానం ఉంది. వేదకాలం నాటి ఋషి వాక్కులు ఈనాడు కూడా వినిపిస్తున్నాయి. మానవ సేవ ద్వారా మాధవసేవ ఎలా చెయ్యాలో చెప్పారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి అర్ధ శతాబ్దం అయింది. మన దేశం, మన సంస్కృతి, మన సాహిత్యం, మన ఆధ్యాత్మిక దర్శనం తప్పక

తెలుసుకోవాలి. మతాలు వేరయినా మానవులంతా ఒకటే అన్న మానవతా మంత్రాన్ని జపించాలి. అప్పుడే మన పుణ్యక్షేత్రాలు, పుణ్యతీర్థాలవుతాయి.

ISBN 81-237-2217-7

**3. వైతరణి (సంక్షిప్తం)**

VYTARANI

వాసిరెడ్డి సీతాదేవి (1998) పు. 88 ₹ 12.00

అదృష్టమో, దురదృష్టమో స్త్రీని, ముఖ్యంగా మన దేశంలో ఎందుకూ పనికిరాని బలహీనురాలిగా లెక్కగట్టారు. ఆడబిడ్డ పుట్టగానే హీనంగా/ తక్కువగా చూస్తారు. వంశ గౌరవాలూ, మర్యాదలూ, సంఘం, ఆచారాలూ, విజ్ఞానం, వికాసం, సంస్కారం, సంస్కృతి, నాగరికతా, ప్రపంచం సర్వశక్తుల్నీ కలిపి ఏదీ ఒక జీవితాన్ని ప్రసాదించమను చూద్దాం! అటువంటప్పుడు వాటికి స్త్రీ చుట్టూ కట్టుబాట్లనే కవచాన్ని ఏర్పరచింది. ఆకలి అయితే కూడా స్త్రీ ఆ కవచాన్ని దాటొద్దు. అన్నీ ఆ కవచం లోపలే ఏర్పాటు చేశారు. ఈ దేశంలో స్త్రీ అనుభవిస్తున్న వివక్షత, అవమానాలను, తిరస్కారాలనూ చక్కగా వివరించడం జరిగింది. ఇది వాసిరెడ్డి సీతాదేవి వైతరణి నవలకు సంక్షిప్తరూపం.

ISBN 81-237-2317-4

**4. మదర్ థెరిసా**

MOTHER THERESA

రాధా రమణ్ రాయ్

అనువాదం : ఆర్. శాంతసుందరి (2004) పు. 70 ₹ 12.00

నోబెల్ బహుమతి గ్రహీత మధర్ థెరిసాని పరిచయం చెయ్యాలంటే, ఆమె పీడితులు, నిస్సహాయులు, అభాగ్యులందరికి తల్లి అని చెప్పాలి. ఆమె స్వయంగా అనాధలకు, కుష్ఠరోగులకు, వికలాంగులకు, చావును ఎదురు చూస్తున్న వారికి సేవ చేసింది. మధర్ భారతదేశంలోని మానవతా వాదుల్లో ఒకరు. మన దేశం లోనే కాక ప్రపంచం మొత్తం మీద యిన్ని మానవతా వాదుల వరసలో మొదటి స్థానం ఆమెకే చెందుతుంది. ఈ పుస్తకం విశ్వమాత మధర్ థెరిసా చేసిన సేవలను, ఆమె మహోన్నతమైన వ్యక్తిత్వాన్ని గురించి చక్కగా వివరిస్తుంది.

ISBN 81-237-1316-8

**5. రాజా రామ్మోహనరాయ్**

RAJA RAMMOHAN ROY

*విజిత్‌కుమార్ దత్*

అనువాదం : ఈ.ఎస్. నారాయణ (2002) పు. 96 ₹ 60.00

మనుషుల మూఢత్వం, మూఢనమ్మకాల వంటి సమాజ బంధనాన్ని తొలగించడానికి రాజా రామ్మోహనరాయ్ ఎంతో ప్రయత్నం చేశారు. ఆయన తన అమోఘమైన ప్రజ్ఞ ద్వారా మనిషి అధికారాన్ని పెంచారు. భారతదేశాన్ని ప్రపంచ మంతటితో కలపడానికి ఒక వారధి నిర్మించారు. అదే మన వారసత్వం. రాజారామ్మోహన రాయ్ పనులను, ఆయన చేసిన సంస్కరణలతో పాటు ఆయన జీవిత చరిత్రని అంశాలను గ్రామీణ పాఠకుల కోసం సంక్షిప్త రూపంలో చిత్రించబడింది.

ISBN 81-237-3671-6

**6. సమతా సమర్థకుడు అంబేద్కర్**

SAMATAKE SAMARDAK AMBEDKAR

*వసంతమూన్*

అనువాదం : జె.ఎల్. రెడ్డి (2007) పు. 118 ₹ 65.00

భారత రాజ్యాంగ రచయిత డా. బాబా సాహేబ్ అంబేద్కరు ఒక జాతీయ వ్యక్తి. యావత్తు దేశపు సందర్భంలోనూ, భారత దేశ చరిత్ర సందర్భంలోనూ, సమాజం గురించి ఒక మహత్తరమైన ఆలోచనను ప్రసాదించిన మహాపురుషుడు. డా. అంబేద్కరు విద్వాంసుడు. రచయిత, న్యాయవేత్త, రాజనీతి పారంగతుడు, సంఘసంస్కర్త, విద్యావేత్త, ఇంకా దేదీప్యమానంగా వెలిగే సూర్యుడిలా ఆయన నవతరం ఎదుట ఉదయించాడు. అంబేద్కర్ ఆలోచనా విధానాలు, సంస్కరణలు, మొదలగు వాటిని ఈ పుస్తకం చక్కగా తెలుపుతుంది.

ISBN 81-237-4874- 0

**7. నీటి నిర్వహణ**

PANI KA RAKH RAKAHAV

*శామ్‌జీ భాయి అంటాలా*

అనువాదం : ఈ.ఎస్. నారాయణ (2006) పు. 64 ₹ 12.00

నీరు మన ప్రాథమిక అవసరం. నీటిని మనం ఎంత వాడాలీ, ఎలా వాడాలి అన్నది నేడు తప్పనిసరిగా ఆలోచించాల్సిన ప్రశ్న. అవసరం ఆవిష్కారానికి జనని అన్న సామెతలాగా నీటి సమస్యను నిలరించుకోవడానికి కొత్త మార్గాలు వెదకసాగారు. నీటి సమస్య గురించి పని చేస్తున్న సేవాభావం గల స్వచ్ఛంద సంస్థలకు ప్రజలు సహాయ సమాచారాలు అందిస్తున్నారు. ఈ విషయాలన్ని ఇందులో చక్కగా వివరించబడ్డాయి.

ISBN 81-237-4756-9

# అంతర భారతీయ పుస్తకమాల
## (Aadan - Pradan)

**1. అగ్నిధార**

AAG KA DARIYA

*కురుతులైన్ హైదర్*

అనువాదం : వేమూరి రాధాకృష్ణమూర్తి (1991) పు. 367 ₹ 26.00

కర్మఫలాన్ని గురించి చింతించకుండా, తన బాధలు, అనుభవాలు వెనక్కి చూడక మానవుడు ముందుకి సాగిపోవాలనే మహత్తర సత్యాన్ని విప్పిచెప్పే ఉర్దూ నవల. రచయిత్రికి 1989 సంవత్సరంలో 'జ్ఞానపీఠ్' పురస్కారం లభించింది.

**2. సముద్రం–నీటి చుక్క**

BOOND AUR SAMUNDAR

*అమృతలాల్ నాగర్*

అనువాదం : పోకూరి శ్రీరాములు (1990) పు. 704 ₹ 45.00

సమకాలీన సమాజానికి సముద్రం, వ్యక్తికి నీటి చుక్క ప్రతీకలు అనే విషయాన్ని ఎత్తి చూపుతూ లక్నో పట్టణ జీవిత శోభ, విశేషాలు మనోజ్ఞంగా వర్ణించే హిందీ సాంఘిక నవల ఇది. దీనిని తొలితరం అనువాదకుల్లో ఒకరైన పోకూరి శ్రీరాములు తెలుగులోకి అనువదించారు.

**3. గంగమ్మ–గంగామాత**

GANGAWA-GANGAMAI

*శంకర్ మోకాశ పుణేకర్*

అనువాదం : ఎస్. ప్రభారావు పు. 214 ₹ 7.50

మూడు కుటుంబాల మధ్య జరిగిన సంఘటనల్ని ఆసక్తిదాయకంగా మలచిన ఈ కన్నడ నవల రచనాశైలి, సంభాషణలు వెనుకటి సామాజిక జీవితాన్ని ప్రతిబింబిస్తాయి.

**4. హిందీ ఏకాంకికలు**

HINDI EKANKI

*చంద్రగుప్త విద్యాలంకార్ (సంకలనం)*

అనువాదం : ఆర్. శాంతసుందరి (2024) పు. 214 ₹ 195.00

హిందీ సాహిత్యకారుల కలం నుండి వెలువడిన కొత్త నాటక ప్రయోగాల మచ్చుతునకలు ఈ హిందీ ఏకాంకికలు. హిందీ సాహిత్యంలోని విభిన్న రీతులు, శైలిని ప్రతిబింబించే నాటికల సంకలనం యిది.

ISBN 81-237-0997-0

**5. జీవితం ఒక నాటక రంగం**

JEEVAN EK NATAK

*పన్నాలాల్ పటేల్*

అనువాదం : వేమూరి ఆంజనేయ శర్మ (1991) పు. 214 ₹ 20.00

పల్లెటూరి జీవితాన్ని ప్రతిబింబించే ఈ గుజరాతీ నవల జ్ఞానపీఠ్ పురస్కారాన్ని పొందింది. భీకరమైన క్షామం, మనుగడకై మానవుని పోరాటం, కాలానుక్రమ చరిత్ర ఈ నవలలో హృద్యంగా వర్ణించబడ్డాయి.

**6. పంజాబు కథలు**

PANJABI SHORT STORIES

*హరిభజన్ సింగ్ (సంపాదకులు)*

అనువాదం : పిన్నింటి సత్యనారాయణ పు. 136 ₹ 13.00

ఆధునికత, ప్రాచీన పరంపరల సమాజ సంగమాన్ని ప్రదర్శించే మధ్యయుగం నాటి జానపద కథలు ఇందులో పొందుపరచ బడ్డాయి. ప్రేమ, త్యాగం, భక్తి లాంటి శాశ్వత గుణాలను వర్ణించే తొమ్మిది పంజాబు కథల అనువాదం.

**7. సమిష్టి కుటుంబం**

CHAR DIWAR MAIN

*ఎమ్.టి. వాసుదేవన్ నాయర్*

అనువాదం : ఎన్. దక్షణామూర్తి పు. 214 ₹ 17.00

ఇది కేరళలోని ఒక కుగ్రామంలో జరిగిన సమిష్టి కుటుంబ గాథ. సాంఘిక వ్యవస్థకు, వ్యక్తుల స్వార్థానికి బలి అయిన ఒక అబల కథ. చక్కగా చెప్పుకు పోయిన మలయాళ నవల.

**8. పోతుమ్మా మేక–చిన్ననాటి చెలి**

PATTUMMA KI BAKRI

*మహమ్మద్ బషీర్*

అనువాదం : ఎ. పండరీనాథ్ పు. 132 ₹ 7.00

ఇవి రెండు చిన్న మళయాళం నవలికలు, ఒకటి కడుపుబ్బ నవ్విస్తుంది. రెండవది జీవిత మర్మాన్ని ఎత్తి చూపుతుంది. కేరళ ప్రాంత సంస్కృతి, పరిస్థితులకు ఈ నవలికలు చక్కగా అద్దం పడతాయి.

**9. కథా భారతి : తెలుగు కథానికలు**

(KATHA BHARATHI-TELUGU KATHANIKALU)

ANTHOLOGY OF TELEGU SHORT STORIES

*వాకాటి పాండురంగారావు,*

*పురాణం సుబ్రహ్మణ్య శర్మ* (సంకలనం) పు. 357 ₹ 260.00

గురజాడ నుంచి బయలుదేరిన తెలుగు కథానిక ఇతివృత్తం, శిల్పం, భాష అన్నింటా మార్పు చెంది అచిరకాలంలోనే అది వేగాన్ని తేజస్సును పుంజుకుంది. ఆవిర్భవించాక తక్కువ సమయంలోనే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలుగు కథ ఒక విశిష్టతను సంపాదించుకుంది. సుప్రసిద్ధులయిన 27 మంది తెలుగు కథా రచయితల విశిష్టమైన కథల సంపుటి ఇది.

ISBN 978-81-237-0560-3

**10. అద్దం**

AEENA

*కేశవ దేవ్*

అనువాదం : పులిగడ్డ విశ్వనాథ రావ్ పు. 148 ₹ 17.00

సాంఘిక దురాచారాలనీ, శ్రామిక వర్గాల మధ్య ఘర్షణనీ కళ్ళకు కట్టినట్లు చిత్రించే కథ. మనసుని కదిలించే సంఘటనలతో హృద్యంగా రచింపబడిన మలయాళ నవల.

**11. అనాది అనంతం**

ANADI ANANT

*ఆద్య రంగాచార్య*

అనువాదం : కె. సుబ్బరామప్ప (1991) పు. 228 ₹ 22.00

ఇది స్త్రీ పురుషుల జటిల బాంధవ్యాన్ని భాషలో పొదిగిన అపూర్వ కన్నడ సాంఘిక నవల.

**12. భారతి వచన రచనలు**

BHARATI'S PROSE WRITING

*పి. తూరన్ (సంకలనం)*

అనువాదం : చల్లా రాధాకృష్ణ శర్మ (1991) పు. 116 ₹ 13.50

కవి, దేశభక్తుడు, బుద్ధిజీవి అయిన సుబ్రహ్మణ్య భారతి ఒక్క తమిళనాడునే కాక యావత్ భారతదేశాన్ని తన అపూర్వ సందేశాలతో చైతన్యవంతం చేసిన వచన రచనల తెలుగు అనువాదం.

**13. స్మృతిరేఖలు**

BHULE BISRE CHARITRA

*భగవతీ చరణ్ వర్మ*

అనువాదం : ఐ. పాండురంగారావు (1996) పు. 408 ₹ 30.00

సమిష్టి కుటుంబం విచ్ఛేదంమధ్య వర్గాభ్యుదయం, ధనిక వర్గానికి సామంత వర్గం లొంగిపోవటం, జాతీయ స్వాతంత్ర్యోద్యమం ఈ హిందీ నవలలోని కథా వస్తువు. నాలుగు తరాలకి చెందిన కుటుంబగాథని ఈ నవల అత్యంత మనోహరంగా వర్ణిస్తుంది.

**14. స్వీయచరిత్ర సంగ్రహము : కందుకూరి వీరేశలింగము**

SWEEYA CHARITRA SANGRAHAM:

KANDUKURI VEERESHALINGAM

*సంక్షిప్తం : కొడవగంటి కుటుంబరావు* (2023) పు. 192 ₹ 125.50

నవశక నిర్మాతలలో ఒకరయిన కందుకూరి వీరేశలింగం పంతులు వితంతు పునర్వివాహం మొదలగు వాటిలో సాధించిన విజయాలు, నిరాక్షేపణీయమైన ప్రజాసేవ, దేశసేవను ఈ అమూల్య గ్రంథం తెలుపుతుంది. పంతులు గారి సమయం నాటి సామాజిక జీవనాన్నే కాక, పరిస్థితులను ఇది ప్రతిబింబిస్తుంది. ఇది ఒకరకంగా ఆంధ్రుల సాంఘిక చరిత్ర వంటిది.

ISBN 978-81-237-5398-0

**15. చిక్కవీర రాజేంద్ర**

CHIKKA VEERA RAJENDRA

*శ్రీనివాస*

అనువాదం : ఆయాచితుల హనుమచ్ఛాస్త్రి (1991) పు. 384 ₹ 28.00

జ్ఞానపీఠ పురస్కారం అందుకున్న కన్నడ చారిత్రక నవల. గత రాజ్య వైభవాలని సజీవ పాత్రలలో రమ్యంగా చెప్పుకుపోతుంది.

**16. కొన్ని సమయాలలో కొందరు మనుషులు**

SILA NERANGALIL SILA MANITHARAGAL

*డి. జయకాంతన్*

అనువాదం : మాలతి చందూర్ పు. 282 ₹ 21.00
స్త్రీ పురుష సంబంధ బాంధవ్యాలను అర్థవంతంగానూ, అపురూపంగానూ చిత్రించిన తమిళ నవల. వెండి తెరకెక్కిన జనప్రియ నవల.

**17. దర్బారు రాగం**

RAAG DARBARI

*శ్రీలాల్ శుక్లా*

అనువాదం : ముద్దసాని రామ్‌రెడ్డి (1993) పు. 186 ₹ 48.00
గ్రామాలలో, నగరాలలో ప్రభావితమైన రాజకీయ రాగద్వేషాలు, కౌటిల్యం, వంచన, స్వార్థం, సంకుచితత్వం అన్ని వికారాలు తరతమ బేధాలు ప్రత్యక్షంగా చిత్రింపబడ్డాయి ఈ హిందీ నవలలో. కథా కల్పనాచాతురిలో, భాష విషయంలో, ఇతి వృత్తం ఎంపికలో రాగదర్బారీ దానికదేసాటి.

ISBN 81-237-0584-0

**18. కథా భారతి : తమిళ కథలు**

KATHA BHARATI : TAMILA KATHALU

*మీ. ప. సోమసుందరం (సంకలనం)*

అనువాదం : చల్లా రాధాకృష్ణ శర్మ పు. 218 ₹ 17.00
తమిళుల సంప్రదాయాలతో పాటు పెరిగిన ఆచార వ్యవహారాలు, వారి కళా హృదయం, సాంఘిక జీవితం, మనోభిప్రాయాలు వివరించే ఇరవై ఉన్నతస్థాయి కథల సంకలనం.

**19. మనిషి రూపాలు**

MANUSHYA KE ROOP

*యశపాల్*

అనువాదం : దిట్టకవి రామేశం (1992) పు. 390 ₹ 35.00
మనిషి పరిస్థితులకు కేవలం బానిసయేనని, పరిస్థితులే అతని జీవితాన్ని నడిపిస్తాయని వివరించే చక్కని హిందీ నవల. సంఘంలో ప్రబలివున్న వైరుధ్యాల్ని, తారతమ్యాలనీ కడు సమర్థతతో చిత్రించాడు రచయిత.

**20. గృహ భంగం**

GRIHABHANGA

*ఎస్.ఎల్. భైరప్ప*

అనువాదం : సంపత్ (1992) పు. 410 ₹ 100.00

ఎస్.ఎల్. భైరప్ప ప్రఖ్యాత కన్నడ రచయిత. గ్రామీణ జీవితం కథా వస్తువుగా కొత్త తరహాకు చెందినది ఈ కన్నడ నవల. నిరక్షరాస్యుడు స్వార్థపరుడు అయిన భర్త వైపు, కర్కోటకురాలు అయిన అత్త మరో వైపు జీవితాన్ని నరకమయం చేసిన సంజమ్మ కథ ఇది. కథాకథనంలో, పాత్ర దృష్టిలో, వాస్తవిక జీవిత చిత్రణలో తనకు సాటిలేదని ఋజువు చేసికొన్న ఉత్తమ నవల.

ISBN 81-237-0461-1

**21. మెట్టుకు పై మెట్టు**

EANIPPADIKAL

*తకళి శివశంకర పిళ్ళై*

అనువాదం : ఐ. పాండురంగారావు పు. 500 ₹ 93.00

పూర్తిగా పల్లెటూరి యువకుడైన కేశవ పిళ్ళై, బి.ఎ డిగ్రీ పొందాడు. నానా బాధలుపడ్డ తర్వాత అతనికి ఉద్యోగం దొరకుతుంది. తన తెలివి తేటలను ఉపయోగించుకొని క్రమంగా ఉన్నత పదవులను సాధించి చివరకు ఛీఫ్ సెక్రెటరీ అవుతాడు. తాను పై స్థాయిని అందుకున్న తరువాత తనకు ఉన్నత స్థాయిని అందించిన వారినే దెబ్బకొట్టి వారిని కిందికి నెట్టేస్తాడు. కేరళలోని బాధ్యతాయుత ప్రభుత్వం నుంచి సౌమ్యవాద ప్రభుత్వం దాకా వ్యాపించి ఉన్న పాతికేళ్ళ చరిత్రను తెలియజేసే మలయాళం నవల యిది.

ISBN 81-237-0377-5

**22. రాలిపోయిన చందమామ**

MARAHUA CHAND

*ఉపేంద్ర కిషోర్‌దాస్*

అనువాదం : అలపాటి (1993) పు. 88 ₹ 33.00

ఒక పల్లెటూరిలో నివసించే మధ్యతరగతి బ్రాహ్మణ బాలిక సత్తి (సత్యభామ) దుఃఖానికి, వేదనకి అద్దం పట్టే కథ. వృద్ధుడు, దురాచారుడైన నరహరి అనే భర్త, అతని ఉంపుడుకత్తె సౌరభి కారణంగా ఇంటికి దూరమై పడరాని పాట్లు పడ్డ ఒక అబల జీవితాన్ని చక్కగా చిత్రించిన ఒరియా నవల.

ISBN 81-237-0442-9

**23. ఇటీవలి తమిళ కథానికలు**

RECENT TAMIL SHORT STORIES

*అశోక మిత్రన్ (సంకలనం)*

అనువాదం : మధురాంతకం రాజారాం (1993) పు. 195 ₹ 34.00

ఆధునిక తమిళ సాహిత్యానికి వన్నెలు సమకూర్చి పెట్టిన కొన్ని మేలిమి కథానికలు ఈ సంకలనంలో పొందుపరచబడ్డాయి.

ISBN 81-237-0584-0

**24. జంట నగరాలు**

ATARHAVI AKSHAMSH REKHA

*అశోక మిత్రన్*

అనువాదం : జి. చిరంజీవి (1994) పు. 164 ₹ 34.00

1930–40 సంవత్సరాల మధ్య హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాల్లో జరిగిన కథ ఇది. చారిత్రక సంఘటనలతో, రాజకీయ సత్యాలతో నిండి పాఠకుల్ని ఉత్తేజపరిచే సాంఘిక తమిళ నవల.

ISBN 81-237-0739-8

**25. సగం వెన్నెల రాత్రి**

ADHE CHAND KI RAAT

*గురుదయాల్ సింగ్*

అనువాదం : వి. భానుమూర్తి (1994) పు. 179 ₹ 31.00

ప్రతీకార చర్య ఫలితంగా కారాగార శిక్షని అనువభించి తిరిగి వచ్చిన వ్యక్తికి గ్రామంలో అనేక మార్పులు ఎదురౌతాయి. అలా చోటుచేసుకున్న ఆ మార్పులు, అతని తరువాత జీవితం ఇతి వృత్తంగా మాళవ ప్రాంతంలో నివసిస్తున్న విభిన్న వర్గాలకు చెందిన ప్రజల జీవన సరళిని ఈ పంజాబీ నవల చక్కగా వర్ణించడమే కాక, సమకాలీన స్థితిగతులను తెలుపుతుంది.

**26. గడిచిన కాలం**

కె.పి. కేశవ మేనన్

అనువాదం : ఈశ్వర్ పు. 318 ₹ 81.00

దేశ నాయకుడుగా, సంఘ సంస్కర్తగా, సుప్రసిద్ధ న్యాయవాదిగా, లంకలో భారత రాయభారిగా, సుప్రసిద్ధ పాత్రికేయునిగా వెలుగొందిన మేనన్ జీవిత చరిత్ర. సాహితీ పరిమళం గలది. సాహిత్య అకాడమి అవార్డు పొందిన గ్రంథమిది.

ISBN 81-237-0709-6

**27. సమకాలీన హిందీ కథానికలు**

SAMAKALIN HINDI KAHANIYAN

*ధనుంజయ వర్మ (సంకలనం)*

అనువాదం : వై. బాలశౌరిరెడ్డి పు. 195 ₹ 240.00

సమకాలీన హిందీ కథలోని వైవిధ్యాన్ని సాధ్యమైనంత వరకూ సమగ్రంగా కథా స్వరూపాన్ని ప్రకటించే ప్రయత్నంలో వైచారిక సంబద్ధత, సిద్ధాంత పరమైన ప్రతిబద్ధత, రచనలలోని నవీనత్వాన్ని, సమృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ సంకలనంలోని కథలు ఎన్నుకోవడం జరిగింది.

ISBN 81-237-0738-X

**28. ఐవాన్ ఎ గజల్**

AIWAN-E-GHAZAL

*జీలాని బానో*

అనువాదం : బి. సీతాకుమారి (1998) పు. 371 ₹ 70.00

ఈ నవల ఫ్యూడల్ వ్యవస్థ విలువలపై ఆధారపడిన తన కళను చూసి గర్వపడుతూ క్షీణించిన సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ నవలలోని ప్రధాన భూమికలైన చాంద్, గజల్‌ల విషాద స్త్రీల గాథ కేవలం కుటుంబ పరిధికే పరిమితం చేయబడిందిగాని, దానిని ఏవిధమైన పరిణామంతోగాని ముడిపెట్ట లేదు. స్త్రీ–పురుషుడు, పశుత్వం–వీటి మధ్యగల త్రిముఖమైన సంఘర్షణతో మాత్రం దీనిని మేళవించడం జరిగింది.

ISBN 81-237-2268-9

**29. బిల్లేసుర బకరిహ**

BILLESUR BAKAHARIHA

*సూర్యకాంత త్రిపాఠి 'నిరాలా'*

అనువాదం : బాలశౌరి రెడ్డి (1999) పు.53 ₹ 25.00

నిరాలా గారి మాటల్లో చెప్పాలంటే ఈ నవలిక హాస్య మిళితమైనత ఒక స్కెచ్ మాత్రమే. ఈ నవలిక తన యదార్థ కథాంశం. అభ్యుదయ జీవన దృక్పథం కారణంగా ఈ నవలిక విశేషంగా చర్చింపబడింది. బిల్లేసురుదు పేద బ్రాహ్మణుడు. ఇతను బ్రాహ్మణ సంప్రదాయాలు, కట్టుబాట్ల నుండి విముక్తుడు. మేకలను పెంచుకుంటాడు. అతని దృష్టిలో కులవ్యవస్థ, వర్ణవ్యవస్థ అంతరాలు మన సమాజంలో ఒక బూటకం మాత్రమే! ఈ నవలిక మారుతున్న ఆర్థిక వ్యవస్థలో బూర్జువా సిద్ధాంతాల కుట్ర, పరాజయం, విధిలేని స్థితిని వర్ణించే గాథ!

ISBN 81-237-2550-5

**30. గాంధారి**

GANDHARI

*నా.ధో. మనోహర్*

అనువాదం : ఎ. హనుమచ్ఛాస్త్రి (1995) పు. 119 ₹ 27.00

నిజాం రాజ్యపాలన అస్తమించిన తరువాత ఒకానొక గ్రామంలో వచ్చిన పరివర్తన కథను ఎంతో నిజాయితిగా, ఎంతో విశ్వసనీయంగా ఈ కృతిలో చిత్రించబడింది. రాజకీయ సందర్భాల నేపథ్యంలో అక్కడి సామాజిక ధోరణులు, విభిన్న ప్రవృత్తుల, మనుషుల పరస్పర సంబంధాన్ని సామాజిక దృష్ట్యా రేఖా మాత్రంగా సూచించాడు రచయిత ఈ నవలలో. మరాఠీ సాహిత్యంలో మనస్సుకు హత్తుకుపోయే ఒక జానపద నవల.

ISBN 81-237-1263- 5

**31. బెంగాలీ కథానికలు**

BENGALI SHORT STORIES

*ఎ.కె. ముఖర్జీ (సంకలనం)*

అనువాదం : చల్లా రాధాకృష్ణమూర్తి పు. 260 ₹ 32.00

వర్తమాన కాలానికి చెందిన బెంగాలీ కథల సంపుటి ఇది. ఈ కథల సంపుటి బెంగాలీ కథానికా రసాన్ని సంపూర్ణంగా పంచిపెట్టలేక పోయినప్పటికినీ, రవీంద్రుని తరువాత వచ్చిన బెంగాలీ సాహిత్యంలోని మూల స్వరూపాన్ని తప్పక సూచిస్తుంది.

**32. గంగమ్మ తల్లి**

GANGAMAIYA

*భైరవప్రసాద్ గుప్త*

అనువాదం : పి. రంగనాథ్ (1995) పు. 119 ₹ 25.00

ఏ కోణం నుంచి చూసినా జాతీయ ప్రవృత్తి సహజ సంప్రదాయాలతో ఉట్టిపడుతూ కనిపిస్తుందీ నవలలో. గ్రామీణ జీవితంలో సహజ సంఘర్షణ, దాని వాస్తవికత సంప్రదాయ స్వరూపం ఇందులో చూడగలము. గంగ ఈ నవల కేంద్రబిందువు. ఇందులో గంగ జడ వస్తువుగా కాక వ్యాపక శక్తిగల ఒక చైతన్య స్రవంతిగా విస్తరిస్తుంది. ఇందులో ప్రకృతిలో మనిషికి గల అనుబంధాన్ని చూడగలము.

ISBN 81-237-1161-4

**33. ఇది మన జీవితం**

YEH HAMARI JINDAGI

*దిలీప్ కౌర్ తివానా*

అనువాదం : వి. భానుమూర్తి (1995) పు. 96 ₹ 33.00

పంజాబులోని మాల్వా ప్రాంత గ్రామీణ జీవితాన్ని చిత్రిస్తుందీ పంజాబీ నవల. పల్లె స్త్రీ భానో దుఃఖమయ జీవిత కథ. జీవితంలో అడుగడుగునా పరాజయం

పొందిన భానో కష్టాలతో కృంగి కృషించి పోకుండా ధైర్యంగా ఎదుర్కొంటుంది. ఆమె చుట్టూ ఉన్న సాంఘిక జీవితం, ఆమె భావాలను చక్కగా వివరించారు.

ISBN 81-237-1393-0

**34. గుజరాతీ ఏకాంకిలు**

GUJARATI EKANKI

*సంపాదకులు: ఎ.ఎమ్.రావల్*

అనువాదం : దోనెపూడి రాజారావు (2000) పు.194 ₹ 60.00

గుజరాతీ రచయితలు ఏకాంకిక స్వరూపాన్ని ఏ విధంగా చేపట్టింది, గుజరాతీయుల జిగిత సమయ సందర్భాల ప్రతిబింబం– యివన్నీ నిశితంగా చిత్రిస్తుందీ సంపుటి. కట్టుకథ, చరిత్ర, పౌరాణిక, సంఘటన, ఆధునిక సమాజంలోని వైవాహిక సమస్య, నగర జీవితం, వ్యక్తుల విభిన్న ప్రవృత్తులు, జాతీయోద్యమంలోని సాధకబాధకాలను ఈ పుస్తకంలో అతిరమ్యంగా చిత్రించారు.

**35. ఆకాశం సొంతం**

SARA AKASH

*రాజేంద్ర యాదవ్*

అనువాదం : నిఖిలేశ్వర్ (1999) పు.233 ₹ 65.00

ప్రధానంగా ఒక దిగువ మధ్యతరగతి యువకుడి అస్థిత్వ పోరాటాన్ని వివరంగా వివరించే కథ. సమర్ అనే యువకుడి ఆశలు–ఆకాంక్షలు, ఏదో చేయాలనే తపన, ఆర్థిక–సాంఘిక, సాంస్కారిక పరిమితుల మధ్య జరిగే ఘర్షణ, ఓడిపోతూ–అలసిపోతూ ఏదో ఒకదారి వెతుక్కోవాలనే తపన– వీటన్నింటినీ ఈ నవల్లో యదార్థంగా చిత్రించడం జరిగింది. దైనందిన జీవితం సమస్యల వలయంలో చిక్కుకొని దాని నుండి బయట పడడానికి బదులుగా ఇంకా కుంగిపోతుంది. మానవీయ విలువలు ఏ విధంగా డబ్బుపై ఆధారపడి ఉంటాయో ఇందులో చక్కగా చెప్పారు రచయిత.

ISBN 81-237-2565-9

**36. ఫణీశ్వర్‌నాథ్ రేణు కథలు**

PHANISHWAR NATH RENU KI
SHRESHTH KAHANIYAN

*సంకలనం : భారత్ యాయావర్*

అనువాదం : పి. విజయరాఘవ రెడ్డి (2000) పు.326 ₹ 85.00

ఫణీశ్వరనాథ్ రేణు కథలు నిర్మాణం దృష్ట్యా, ప్రకృతి దృష్ట్యా, శిల్పం, అభిరుచి దృష్ట్యా హిందీ కథారచనా సంప్రదాయంలో క్రొత్తదనాన్ని సంతరించుకొని కన్పిస్తాయి. ఒక నూతన రచనా ప్రక్రియకు ఇవి నాంది పలుకుతాయి. గ్రంథం లోని కథలు ఏదో ఒక ఆలోచన లేక అభిప్రాయం లేక సిద్ధాంతాన్ని ఎన్నుకొని రాసినవి కావు. ఇవి మనల్ని నేరుగా జీవితాల్లోకి తీసుకెళ్తాయి. ఈ కారణంగా ఇదమిద్ధంగా వీటిని విశ్లేషించి ఒక నిర్ణయానికి రావడం మిక్కిలి కష్టసాధ్యం.

ISBN 81-237-2914-5

**37. కథా భారతి : గుజరాతీ కథలు**

KATHA BHARATHI: GIJARATHI SHORT STORIES

*సంకలనం కర్తలు : యశ్వంత్ శుక్ల, అనురుద్ధ్ బ్రహ్మభట్*

అనువాదం : టి. వెంకటాచలం (2000) పు. 208 ₹ 60.00

నవీన గుజరాతీ కథల్లో ఏదో ఒక మనఃస్థితిని చిత్రించడం లేక ఏదో ఒక వేదనని శబ్దబద్ధం చేయడం అనే ఒక ప్రవృత్తి కానవస్తుంది. గుజరాతీ సాహిత్య రంగంలో ప్రసిద్ధి చెందిన రచయితలు. కొత్త సాహితి ప్రకియలు చేస్తున్న కొత్త రచయితలు– వీరి కలం నుంచి వెలువడిన ఇరవై కథానికల సంకలనం యిది. గుజరాతీయుల ఆచార్య వ్యవహారాలు, వారి జీవన సరళి, సంప్రదాయాలు, ఆలోచనా సరళి, ఆధునిక భావాలు మొదలైనవి చక్కగా ప్రతిబింబించే కథలుఇవి.

ISBN 81-237-3045- 4

**38. చైతన్య దేహళి**

CHAITANYA DEHALI

*కల్లూరి శ్యామల (సంకలనం)* (2002) పు. 208 ₹ 80.00

తెలుగు సాహిత్యంలో 20వ శతాబ్దానికి విశిష్టమైన స్థానముంది. ఈ శతాబ్ది మొదట్లో కవిత ఛందో బంధనాలు, సంప్రదాయ సంకెళ్ళు తెంచుకొని వ్యావహారిక భాషోద్యమపుష్టితో అనేక ప్రవాహాలను అంతర్గతం చేసుకుంటూ ప్రస్థానం చేసింది. భావకవిత్వం, అభ్యుదయ, దిగంబర, విప్లవ కవిత్వం, అనుభూతికవిత్వం, దళిత కవిత్వం, స్త్రీవాద ఉద్యమాలు తెలుగు కవితని ప్రజల మధ్య నిలుపుతూ వచ్చాయి.

ISBN 81-237-3963-2

**39. చెదపురుగు**

DEEMAK

*శీర్షేందు ముఖ్యోపాధ్యాయ*

అనువాదం : బొమ్మన విశ్వనాథం (2000) పు. 104 ₹ 35.00

మానవుడు తన వ్యక్తిత్వాన్ని కోల్పోవడం, కోల్పోయిన వ్యక్తిత్వాన్ని తిరిగి పొందటం శీర్షేందు నవలల్లో కానవచ్చే ప్రత్యేక సందేశం. వారి ఆశలకు, ఆదర్శాలకు, ఆకాంక్షలకు వాస్తవిక ప్రపంచం ప్రతికూలంగానే ఉంది. ఈ సత్యాన్ని గ్రహించలేక నిరాశా జీవులై గమ్యం తెలుసుకోలేకుండా వున్నారు. చెదపురుగు ఒక నవ నాగరీక యువకుడి కథ. కథనం, రచనా శైలి పేర్కొనదగినవి. ఈ రచన ద్వారా శీర్షేందు ముఖోపాధ్యాయ బెంగాలీ సాహిత్య జగత్తులో ఉన్నత స్థానం పొందారు.

ISBN 81-237-3135-3

**40. జాగరీ**

JAGARI

*రచన: సతీనాథ్ భాదురీ*

అనువాదం : మద్దిపట్ల సూరి (2000) పు. 217 ₹ 65.00

సాయంకాలం నుంచి రాత్రి తెల్లవారుజాము వరకు గడిచిన భయంకర పన్నెండు గంటలు–ఆ సమయంలో నాలుగు పాత్రలు అడుగులు లెక్క పెట్టుకుంటూ సృష్టించుకున్న నాలుగు రకాల ప్రపంచానుభవం పాఠకుల ముందుంచే ఆసక్తిదాయకమైన నవల ఇది. 1942 రాజకీయ విప్లవం, ప్రజాందోళన వర్ణించే ఈ నవలకు మానవతే కథావస్తువు అనవచ్చు. 1945లో ప్రచురితమైన ఈ నవల బెంగాలీ పాఠకుల్ని విశేషంగా ఆకర్షించిన తొలి రాజకీయ నవల.

ISBN 81-237-3152-0

**41. సమకాలీన కొంకణీ కథానికలు**

SAMAKALIN KONKANI KAHANIYAN

*సంకలనం : పుండలీక్ నారాయణ్ నాయక్*

అనువాదం : ఎమ్.జె. రావు (2001) పు. 302 ₹ 235.00

ఇతివృత్తంలోనూ, సందేశంలోనూ బలం పుంజుకున్నది ఆధునిక కొంకణీ కథ. అది ఈ రోజు జాతీయ స్థాయిలో, భారతీయ కథలలో స్థానం సంపాదించుకొంది. ఇతర భాషల పంక్తిలో సమాన గౌరవం గడించింది. సుమారు 70 సంత్సరాలరాల క్రితం జన్మించిన కొంకణీ లఘుకథ సంఖ్యలోనూ, నాణ్యత లోనూ కూడా పెరిగింది.

ISBN 81-237-3595-5

**42. మహాశ్వేతా దేవి ఉత్తమ కథలు**

MAHASHETA DEVIR CHOTO GALPAO SANKALAN

*మహాశ్వేతా దేవి*

అనువాదం : ఆర్. శాంతా సుందరి (2001) పు. 214 ₹ 75.00

"చాలా కాలంగా జనజాతుల సమాజం గురించి నాలో రగులుతున్న వేదనా జ్వాలలు బహుశా నా చితిమంటల్లోనే శాంతిస్తాయేమో–" భావోద్వేగంతో అన్నారు మహాశ్వేతా దేవి. ఈమె తన సమస్త జీవితాన్ని, సాహిత్యాన్నీ జనజాతులకే అర్పించారు. ఈమె స్వయంగా ఏరికూర్చిన ఈ సంకలనంలోని తొమ్మిది కథల్లో ఎనిమిది కథలు ఆదివాసుల గురించినవే. ఈ కథలకి కేంద్రాలు నాగరిక సమాజానికి దూరంగా ఉన్న ఆటవిక జాతి మనుషులు, వారి జీవితాలు.

ISBN 81-237-3594-4

**43. విషకన్య**

VISHKANYA

*ఎస్.కె. పొట్టెక్కాల్*

అనువాదం : పి.వి. నరసారెడ్డి (2002) పు. 166 ₹ 60.00

విషకన్యలో మానవుడుకి, ప్రకృతికి మధ్య జరిగిన సంఘర్షణ కలయికలో గల మాధుర్యాన్ని రచయిత కావ్యాత్మకంగ నాటకీయ శైలిలో ఆవిష్కరించారు. ఇందులో నాయిక మాధవిలో రచయిత అటు ప్రకృతి, ఇటు కొత్తనేల ఈ రెండు స్వభావాలను చక్కగా ప్రతిబింబి పజేశారు. తిరువాన్కూరు ప్రజలు సలిపిన మహా జీవనయాత్రను రచయిత విలక్షణంగా వర్ణించారు.

ISBN 81-237-3685-3

**44. సంధ్యవేళలో....**

GODHULI (SANJKI BELAME)

*శీలభద్ర*

అనువాదం : జ్యోతిరాణి (2002) పు. 124 ₹ 45.00

'సంధ్యవేళలో' సుప్రసిద్ధ అస్సామీ రచయిత శీలభద్ర ఉత్తమ నవల 'గోధుళి'కి తెలుగు అనువాదం. జీవన సంధ్యా సమయంలో, జీవన చరమాంకమైన వార్ధక్య దశలో తన గతంవైపు ఒక్కసారి వెనుదిరిగి చూసుకొని తాను చేసిన పనులను, తనకు తగిలిన దెబ్బలను బేరిజు వేసుకుంటాడు భూదేవ చౌధురి. సుదీర్ఘకాలం పాటు, జీవించి జీవితం గడిపినా తాను తన జీవితంలో చెప్పుకోదగిన, గర్వించ దగిన గొప్ప పనేదీ చేయలేదన్న వాస్తవాన్ని గుర్తిస్తాడు.

ISBN 81-237-3919-2

**45. కథా భారతి : కన్నడ కథానికలు**

KATHA BHARATI: KANNADA SHORT STORIES

*జి. హెచ్. నాయక్ (సంకలనం)*

అనువాదం : చల్లా రాధాకృష్ణ శర్మ పు. 324 ₹ 41.00

కన్నడ సాహిత్యంలో ప్రత్యేకత సంతరించుకున్న సుప్రసిద్ధ రచయితల కలం నుండి వెలువడిన 25 కన్నడ కథల సంకలనం ఇది. సామాజిక విలువలు, జీవిత సత్యాలు, వ్యక్తి నిస్సహాయత, పరిస్థితుల ప్రభావం అనే విభిన్న కోణాలను చూపెడుతూ చివరి వరకు ఆసక్తికరంగా చదవిచేట్లు చేస్తాయి

ISBN 81-237-1668-0

**46. గంగాతీరపు పక్షి రెక్కలు**

GANGACHEEL KE PANKH

*లక్ష్మీనందన్ బోరా*

అనువాదం : అన్నపురెడ్డి శ్రీరామరెడ్డి (2024) పు. 166 ₹ 135.00

అస్సామీ నవలా రచనల్లో లక్ష్మీనందన్ బోరా ప్రముఖమైన స్థానం. ఆయన రచనల్లో వైషమ్యం ఉంది. గంగాతీరపు పక్షిరెక్కలులో వారి ప్రారంభిక లఘుకథల ప్రతిబింబం కనిపిస్తుంది. ముఖ్యంగా ఎప్పుడైతే ఆధునికతతో ప్రభావితమైన గ్రామదృశ్యం ముందుకు వస్తుందో ఆ సందర్భంలో కనిపిస్తూ ఉంటుంది. అస్సామీ భాష తెలియని పాఠకులు కూడా దీనిని చదివి, తద్వారా అస్సామీ గ్రామీణ జీవిత స్వరూపాన్ని నిర్ణయించి, అవగాహన చేసుకోచ్చు.

ISBN 978-81-237-5676-9

**47. సంధ్యారాగం : వజ్రపు ముక్కుపుడక**

TWILIGHT - THE MARK OF THE NOSE RING

*దలీప్ కౌర్ తివానా*

అనువాదం : జె. చెన్నయ్య (2011) పు. 152 ₹ 80.00

దలీప్ కౌర్ తివానా రచించిన సంధ్యారాగం–వజ్రపు ముక్కు పుడక నవలికలలు వ్యక్తిగతమైన నిస్సహాయతల దృష్ట్యా కనిపించే ఇద్దరు స్త్రీలు హరిజిత్, కిరణ్‌లకు సంబంధించిన కథలు. ఈ నవలికలలో రచయిత్రి దలీప్ కౌర్ తివానా ఈ ఇద్దరు స్త్రీల మనోభావాలను, వారు అనుభవించిన సంఘర్షణను విలక్షణమైన శైలిలో పాఠకుల ముందుంచారు. ఆ పాత్రల ద్వారా స్త్రీలుగా సమాజం విధించిన నైతిక విలువలు, కట్టుబాట్ల పట్ల తమ గాఢమైన అసంతృప్తిని ప్రతీకలు, అంతరంగ భావనల ద్వారా వ్యక్తీరింపజేశారు. కొంత ఆధునికమూ, కొంత సంప్రదాయమూ కలగలిసిన సమకాలీన వాతావరణాన్ని కథనంలో చిత్రించిన నవలికలివి.

ISBN 978-81-237-6018-6

**48. నెల్లూరి కేశవస్వామి ఉత్తమ కథలు**

NELLURI KESHAVASWAMY UTHAMA KATHALU

*సంపాదకులు : గూడూరి సీతారాం* (2010) పు. 231 ₹ 185.00

నెల్లూరి కేశవస్వామి హైదరాబాదు నగరంలో నివసిస్తూ అక్కడి సంస్కృతి, జీవితాలను చిత్రంచిన కథా రచయిత నెల్లూరి కేశవస్వామి. ఈ కథల్లో 17 సెప్టెంబరు, 1948న హైదరాబాదు రాజ్యం ఇండియన్ యూనియన్‌లో విలీన మైన సందర్భం నుండి, అటు తరువాతి హైదరాబాదు ప్రజల జీవన స్థితిగతులు చూడొచ్చు. ఈ చారిత్రక, సామాజిక పరిణామాలను సంక్షుభిత సమాజాన్ని, మానసిక సంఘర్షనను ఒక్క మాటలో చెప్పాలంటే నిజాం రాజ్య యుగాంత పరిణామాలను కేశవస్వామి కథలుగా మలచారు. ఇవి ఊహాజనిత కథలు కావు. సామాజిక పరిణామాలకు సాహిత్య రూపం ఇచ్చిన సామాజిక చరిత్ర. ఈ కథలు హైదరాబాదు రాజ్యం చరిత్రను, సంస్కృతిని, మానవ సంబంధాలను, ఇక్కడి ముస్లింల జీవితాలను అపూర్వంగా చిత్రించాయి.

ISBN 978-81-237-5920-3

**49. కె. సభా ఉత్తమ కథలు**

K. SABHA UTHAMA KATHALU

*సంపాదకులు : కేతు విశ్వనాథరెడ్డి* (2024) పు. 258 ₹ 180.00

కె. సభా భారతదేశంలో గ్రామీణ వ్యవసాయిక జీవన మూలాల్ని చిత్రించిన తొలితరం కథా రచయితల్లో ఒకరు. వ్యవసాయ రంగంలోని సంక్షోభాల్ని, జన జీవన విధ్వంసాన్ని, ప్రకృతి భీభత్సాన్ని, కరువు కాటకాల్ని తన కథల్లో చిత్రించారు. ఈ కథలు పల్లెపట్టు అచ్చమైన భౌగోళిక భౌతిక వాతావరణం, ఆహార అలవాట్లు, పంటలు, సంస్కృతి, రైతు జీవితాలతో ముడిపడ్డ ఇతర వృత్తి జీవితాలు, మానవ సంబంధాల్లోని వైరుధ్య విషాదాలు, దేశీయ మనస్తత్వంలోని విభిన్న కోణాలను ఆవిష్కరించాయి.

ISBN 978-81-237-5954-8

**50. రాజ్‌కమల్ చౌదరి ఉత్తమ కథలు**

RAJKAMAL CHAWDHARY SANKALIT KAHANIYAN

*సంపాదకులు : దేవ్ శంకర్ నవీన్* (2024) పు. 352 ₹ 230.00

రాజ్‌కమల్ చౌదరి ఉత్తమ కథలు ఇరవయ్యవ శతాబ్ది ఆరవ దశకంలో వచ్చిన హిందీ కథ సామాన్యుని మనసును ఎంతగా చూరగొన్నదో తెలుపుతుంది. రైతు,

భిక్షువు, సన్యాసి, వేశ్య, గృహస్తు ఎలా కథా వస్తువయ్యారో, వారివారి మానసిక ఆందోళనలు, వ్యవహారాలు, అనేక సంఘటనలు ఎలా అక్షరబద్ధమయ్యాయో తెలుస్తుంది. ఇందులో హిందీ, మైథిలీ కథలు సంకలనం చేయబడ్డాయి. ఇవి సమకాలీన సమాజంలోని జీవనవిధానం, స్థితిగతులు, పురుష మనస్తత్వం, స్త్రీలు, ఆపన్న జాతుల సామాజిక రక్షణ కేంద్రంగా చేసుకుని వెలువడ్డాయి.

ISBN 978-81-237-6031-5

**51. ఇల**

ILA

*ప్రభాకర్ శ్రోత్రియ్*

అనువాదం : జనపన లక్ష్మీరెడ్డి (2023) పు. 140 ₹. 115.00

'ఇల' ఒకానొక పురాణగాథ ఆధారంగా రచించబడ్డ నాటకం. ఇది ప్రభాకర్ శ్రోత్రియ్ రచించిన తొలి నాటకం. ప్రకృతిపై నియంతృత్వ అధికారం సంపాదించి, దాన్ని తన కోరికను, ప్రణాళికను అనుసరించి నడిపించాలనే ప్రయత్నాల వల్ల కలిగే దుష్పరిణామాలను ఈ నాటకం ఎంతో చక్కగా చూపిస్తుంది.

ISBN 978-81-237-6536-5

**52. పి. యశోదారెడ్డి ఉత్తమ కథలు**

P. YASHODA REDDY UTHAMA KATHALU

*సంపాదకులు : బి.ఎస్. రాములు* (2023) పు. 248 ₹ 215.00

అచ్చమైన తెలంగాణా గ్రామీణ జీవితాలను కల్పనకు, వాస్తవికత మధ్య అంతరాన్ని చెరిపి వేసిన ముత్యాలవంటి కథలివి. వేలాది తెలంగాణా భాషా పదాలను, సంస్కృతి, వైవిధ్యాలను, మాటతీరును, బంగారంలో వజ్రాల్లా తన కథల్లో పొదిగారు యశోదారెడ్డి. భాష, సంస్కృతి, నుడికారం మానవ సంబంధాల పరిణామాల చిత్రణ ప్రధాన లక్ష్యమైనప్పటికీ గ్రామీణ జీవనం, వారి వ్యక్తిత్వాలు, జీవన ప్రమాణాలు దశాబ్దాల తరబడి తెలంగాణలో ఎలా కొనసాగాయో కథల్లో చిత్రించారు డా. పాకాల యశోదా రెడ్డి. స్వాతంత్ర్యానంతర గ్రామీణ సామాజిక పరిణామాలకు ఈ కథలు నిలువెత్తు సాక్ష్యాలు.

ISBN 978-81-237-7122-9

**53. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి ఉత్తమ కథలు**

SRIPADA SUBRAHMANYA SHASTRY UTHAMA KATHALU

*సంపాదకులు : వేదగిరి రాంబాబు* (2024) పు. 228 ₹ 190.00

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి తెలుగు జాతీయత సర్వాత్మనా మూర్తీభవించిన మేటి రచయిత. ఆయన వస్తుపరంగా, భాషా పరంగా తెలుగు కథానికను పరిపుష్టం చేశారు. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చక్కని చిక్కటి తెలుగులో భావ పరంగా, భాషా పరంగా జాతీయత ఉట్టిపడే రచనలు వెలువరించారు. డా.వేదగిరి రాంబాబు కథా రచయిత, విమర్శకులు. సాహిత్య అకాడమీ ప్రచురించిన 'బంగారు కథలు' సంకలనానికి సంపాదకత్వం వహించారు.

ISBN 978-81-237-6556-3

**54. మధురాంతకం రాజారాం త్తమ కథలు**

MADURANTAKAM RAJARAM UTHAMA KATHALU

*సంపాదకులు : సింగమనేని నారాయణ* (2015) పు. 336 ₹ 325.00

రాయలసీమ కథ అనగానే గుర్తొచ్చే పేరు మధురాంతకం రాజారాం. నిర్దిష్టమైన స్థలకాలాల స్పృహతో, ప్రాంతీయ చిత్రణతో, ప్రాదేశిక ముద్రతో, విస్తారమైన జీవితానుభవంతో, వస్తు వైవిధ్యంతో తెలుగు కథకు సరికొత్త రూపురేఖల్ని సమకూర్చిపెట్టి, మంచి, మానవత, కరుణ, దయ,ప్రేమ, ఔదార్యం, నీతి, నిజాయితీ, సంస్కారం, సౌజన్యాలను తన కథల ద్వారా పాఠక లోకానికి దోసిళ్ళతో పంచిపెట్టిన మానవీయ కథకుడాయన. సాహిత్యం కేవలం సాంఘిక దౌష్ట్యాలపై దాడి చేయడమేగాక, మనుష్యుల్లో మంచినీ, మానవతనూ వెలిగించడానికి కూడా దోహదపడాలని కథల ద్వారా నిరూపించారు. సీమ జనజీవిత విన్యాసాలను, ప్రత్యేక భౌగోళిక స్వరూప స్వభావాలను అపూర్వమైన ఛాయా చిత్రాలుగా తన కథా సాహిత్యం ద్వారా ప్రదర్శించిన మధురాంతకం రాజారాం.

ISBN 978-81-237-7405-3

**54. ఇల్లిందల సరస్వతీదేవి ఉత్తమ కథలు**

ILLINDALA SARASWATIDEVI UTHAMA KATHALU

*సంపాదకులు : డా. ముదిగంటి సుజాతా రెడ్డి* (2016) పు. 336 ₹ 325.00

ఇల్లిందల సరస్వతీదేవి నాటి హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం, సంఘసంస్కరణ కార్యక్రమాలు మరియు సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమ నేపథ్యంలో రచనలు సాగించారు. సమకాలీన తెలంగాణ ఉద్యమాలచేత ప్రభావితులయ్యారు. తెలంగాణ విమోచనోద్యమ కాలంలో జరిగిన ఆంధ్ర మహాసభల్లో పాల్గొన్నారు. స్త్రీల సమస్యల చిత్రణయే ప్రధానంగా రచనలు చేసిన సరస్వతీ దేవిగారి ఎంపిక చేసిన కథలివి.

ISBN 978-81-237-7837-2

**55. ఇందులేఖ**

INDULEKHA

*ఓ. చెందు మీనన్*

*అనువాదం :* ఎస్.జయప్రకాశ్ (2016) పు. 372 ₹ 305.00

ఇందులేఖ కేరళలోని మాతృస్వామ్య వ్యవస్థకు చెందిన ఉమ్మడి కుటుంబంలోని సమస్యలను, నాయరు కుటుంబాలలోని స్త్రీల స్థితిగతులను, ఆనాటి సామాజిక నేపథ్యంలో చిత్రించిన నవల. రచయిత ఒ. చందు మీనన్ స్త్రీ విద్యను, ముఖ్యంగా ఆంగ్ల విద్యను బలపరిచారు. కేరళలోని ఒక గ్రామంలో ప్రారంబింపబడిన ఈ కుటుంబ ప్రణయగాథలో ఆనాటి సమకాలీన భారతదేశాన్నంతా చూపించే ప్రయత్నం చేశారు. 1889లో ప్రచురింపబడిన మొదటి మలయాళ నవల.

ISBN 978-81-237-7829-7

**56. భారతీ పురం**

BHARATIPURAM

యు.ఆర్. అనంతమూర్తి

అనువాదం : రంగనాథ రామచంద్రరావు (2024) పు. 292 ₹ 270.00

భారతీపురం యు.ఆర్. అనంతమూర్తి రెండవ నవల. 1972లో అచ్చయ్యింది. ఆధునిక, విద్యా పరివ్యాప్తివల్ల గ్రామీణ యువతరం నుండి ఎదిగి వస్తున్న వర్గంతో పాటు మారుతున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితుల వల్ల సమాజంలోని కులవ్యవస్థ, అస్పృశ్యత లాంటి అంశాలు ఆమూలాగ్రంగా మారిపోతున్నాయి. ఈ నవలలోని నాయకుడు జగన్నాథ కూడా అలాంటి మారుతున్న ఆధునిక సంస్కార వర్గానికి ప్రతినిధి. అంశాన్ని వివరించే తీరు, సామాజిక వాస్తవాలను సవాలుచేసే అభివ్యక్తీకరణ, వస్తువు లోతుల్లోకి వెళ్ళి సమగ్రంగా విశ్లేషించే నైతిక దృక్పథం, తద్వారా ఆధునిక భారతీయ సామాజిక న్యాయం, కుల వ్యవస్థ వంటి అనేక సంక్లిష్టమైన సమస్యలను చిత్రించడంలో ఈ నవల సఫలమైంది.

ISBN 978-81-237-9082-4

**57. ఒంటరై పోతున్నవాళ్ళు**

AKELE HOTE LOG

*స్వాతి తివారి*

అనువాదం : గుడ్ల పరమేశ్వర్ 'ద్వివాగీశ్' (2020) పు. 174 ₹ 175.00

నేటి సమాజంలో మనిషి తన మూలాలకు దూరమైపోతున్నాడు. తెలియకుండానే అతని చుట్టూ ఒక నిగూఢమైన స్తబ్ధత వ్యాపిస్తోంది. తరాల మధ్య భేదాలు

మొదటి నుండీ ఉన్నవే. కాని కుటుంబాల మధ్య తెగిపోతున్న బంధాలు, ప్రాణిరహితమైపోతున్న అడవులు భయాన్నీ, బాధనీ సృష్టిస్తున్నాయి. 'ఒంటరై పోతున్నవాళ్ళు' పుస్తకంలో డా. స్వాతి తివారి ఈ మర్మం నిజస్వరూపాన్ని మన కళ్ళ ముందుంచారు. పెద్దలపట్ల శ్రద్ధా, గౌరవాలు కోల్పోతున్న నేటి సమాజపు ఒంటరి తనపు కష్టాలు, జీవిత విలువల్లోని తొట్రుపాటును సందేశాత్మకమైన శైలిలో రాశారు. ఇది తమదైన ఒక సంవేదన, తమదైన ఒక బాధ, తమదైన ఒక తర్కం, తమదైన ఒక పద్ధతి ఉన్నవాళ్ళ కథ. దీనిని హిందీ తెలుగు రచయిత, అనువాదకులు గుడ్ల పరమేశ్వర్ తెలుగులోకి అనువాదం చేశారు.

ISBN 978-81-237-9081-7

**58. ఒక కంసుని కథ**

KATHA EK KANSKI

దయా ప్రకాశ్ సింగ్

అనువాదం : ఎస్. శేషారత్నం (2021) పు. 106 ₹ 130.00

ఆధునిక హిందీ నాటక సాహిత్యంలో ప్రఖ్యాతి పొందిన నాటకం 'కథా ఏక్ కంస్ కీ.' ఈ నాటకం కేవలం కేవలం పౌరాణిక కంసుని కథ మాత్రమే కాదు. ఇందులో రచయిత కంసుడి ద్వారా చారిత్రక ఘటనలు గుర్తించే ప్రయత్నం చేసారు. అంతేకాక కంసుడి గుణదోషాలతో పాటు అతన్ని మనిషిగా చూపేందుకు కృషి చేసారు రచయిత. కంసుని కథను పౌరాణిక ఆధారాలతో, ఆధునిక కోణంలో విశ్లేషిస్తూ రాయబడిన నాటకం ఇది. దయాప్రకాష్ సిన్హా విశ్రాంత ఐ.ఎ.ఎస్ అధికారి. సంగీత నాటక అకాడమి పురస్కార గ్రహీత.

ISBN 978-81-237-9082-4

**59. నారాయన్ కథలు : ఎంపిక చేసినవి**

NARAYANA TIRAJEDUTHA KATHAGAL(2021) పు. 184 ₹ 275.00

నారాయణ్ నారాయన్ వ్రాసిన 'కొచ్చెరత్తి' (కొండ దొరసాని) నవల కేరళ లోని ఆదివాసి సమూహమైన మల అరయన్మమార్ కొండదొరల గురించి ఒక ఆదివాసి వ్రాసిన మొదటి నవల. ఈ పుస్తకం ఎంపిక చేసిన నారాయన్ కథల సంపుటి. ఇవి ఆదివాసీలకు మాత్రమే ప్రత్యేకమైన వారి జీవితం, భాష, అస్తిత్వ సమస్యలను ప్రధానంగా చిత్రించిన కథలు. ఈ కథలు ఆదివాసీలు వర్ణనా వస్తువులు అనే భావం నుండి విముక్తి కలిగించి వారి సామాజిక స్థితిగతులకు అద్దం పడతాయి. నారాయన్ రచనలు దళిత, ఆదివాసులకు కావ్యగౌరవాన్ని కల్పించడమే గాక,

వారి జీవితాలకు సాహిత్యంలో పెద్దపీట వేసాయి. నారాయన్ మొదటి నవల 'కొచ్చెరత్తి' 1998లో అచ్చయ్యింది. సాహిత్య అకాడమి అనువాద పురస్కార గ్రహీత ఎల్.ఆర్. స్వామి దీనిని తెలుగు చేశారు.

ISBN 978-93-57000043-50000

**60. వ్యాస భారతంలో ద్రౌపది**

VYASABHARATHIL DRAUPADI

ఆర్. హరి

అనువాదం : నలిమెల భాస్కర్ (2024) పు. 156 ₹ 210.00

జీవితంలో తన ప్రమేయం ఏమీ లేకుండానే నిష్కారణంగా అనుభవించాల్సి వచ్చిన అవమానాలను, ఆత్మగౌరవ హానిని అచంచలమైన ధైర్యసాహసాల తోనూ, అనుపమాన సహన గుణంతోనూ ఎదుర్కొన్న ద్రౌపది భారతీయ స్త్రీకి ఒక గొప్ప మాతృక. ఆమె నిస్సందేహంగా ఒక విస్మయం... నిశ్చయంగా ఓ ఆశ్చర్యం. మహనీయురాలైన ద్రౌపది జీవితం గురించి వ్యాసుడు తన లేఖిని నుండి జాలు వార్చిన సత్యసౌందర్యాల కలనేత ఈ గ్రంథం. దీనిని మలయాళంలో బహు భాషావేత్త ఆర్. హరి రచించగా, మలయాళం నుండి తెలుగులోకి పద్నాలుగు భారతీయ భాషల అనువాదకులు, రచయిత డా. నలిమెల భాస్కర్ అనువదించారు.

ISBN 978-93-5743-598-7

## నవలేఖన మాల

## (Navalekhana Mala)

**1. నవలేఖన తెలుగు కథలు**

NAVALEKHANA TELUGU KATHALU

సంకలనం : ఎ.ఎన్. జగన్నాథ శర్మ (2016) పు. 184 ₹ 190.00

జన సామాన్యంలో పుస్తక పఠనాసక్తిని పెంచి, దేశ వ్యాప్తంగా పుస్తక సంస్కృతిని పెంపొందించేందుకు నెలకొల్పబడిన సంస్థ నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా. యువతరంలో పఠన, లేఖనాలు పెంచాలనే సంకల్పంతో ప్రారంభించిన శీర్షిక 'నవలేఖన మాల'. నలభై సంవత్సరాల లోపు రచయితల 20 కథలను ఇందులో ప్రచురించారు. ఈ నవలేఖన తెలుగు కథలు తెలుగు యువ రచయితల కథా

సంకలనం. విలక్షణమైన ఇతివృత్తాలతో సాగిన ఈ కథలు నవతరం ఆలోచనా విధానాన్నే కాక వారి వారి దృక్పథాలను తెలుపుతాయి.

ISBN 978-81-237-7923-2

**2. నవలేఖన కన్నడ కథలు**

NAVALEKHANA KANNADA KATHEGALU

సంకలనం : ఎస్.జి. సిద్ధరామయ్య

అనువాదం : రంగనాథ రామచంద్రరావు (2017) పు. 176 ₹ 170.00

తెలుగులో ప్రచురించినట్టే దాదాపు అన్ని భారతీయ భాషల్లో ట్రస్ట్ నలభై యేండ్లలోపు యువ రచయితలు నవలేఖన కథలను ప్రచురించింది. సమయానుకూలంగా పాఠకుల అభిరుచులకు తగినట్టు పుస్తకాలను ప్రచురించడం ట్రస్టు ఉద్దేశ్యం. యువతరంలో పఠన, లేఖనాలను పెంచాలనే సంకల్పంతో ప్రారంభించిన శీర్షిక 'నవలేఖన మాల'. కన్నడంలోని పలువురు ప్రసిద్ధ యువ రచయితలతో పాటు ఇప్పుడిప్పుడే రాస్తున్న వాళ్ళు కూడా ఇందులో ఉండడం విశేషం. ఇది 14 కథల సంకలనం. విలక్షణమైన వస్తువులు, యువతరం రచనాశక్తి ఎలా ఉందో ఈ సంకలనం మనకు తెలుపుతుంది. దీనికి ఎస్.జి. సిద్ధరామయ్య ముందుమాట రాసి, సంకలనం చేశారు.

ISBN 978-81-237-8006-1

## ఆఫ్రో-ఆసియా దేశాల ప్రచురణలు
## (Afro-Asian Countries Series)

**1. చైనా**

CHINA

*శ్రీమతి చక్రవర్తి*

అనువాదం : ఆర్వియార్ (2024) పు. 262 ₹ 225.00

చైనా ప్రపంచ దేశాలలో ఓ ప్రత్యేక స్థానం పొంది వుంది. చైనా సంస్కృతి చాలా ప్రాచీనమైంది. సామాజిక, రాజకీయ, సాంస్కృతిక స్థాయిల్లో ఎంతో వైవిధ్యంగల చైనా చైనా గురించిన కల్పనలు, గాథలు ఎన్నింటినో ఈ గ్రంథం రూపుమాపి అసలు చైనాను సరైన చారిత్రక నేపథ్యంలో ప్రదర్శిస్తుంది. ఆస్వాదించగల శైలిలోవుండి 21 వ శతాబ్దంలో శీఘ్రగతిలో ఒక ప్రభల అధికార కేంద్రంగా

ఎదుగుతున్న చైనా సమాజం, ఆరోగ్య పరిస్థితులు, విద్య, ఆర్థిక వ్యవస్థ, వృక్ష జంతు జాతులు మొదలైన వాటన్నిటి గురించీ విలువైన పరిశీలన నందిస్తుంది.

ISBN 978-81-237-5539-7

## విశ్వ సాహిత్యం
## (World Literature)

**1. మధు క్షీరాలు**

NOT JUST MILK AND HONEY:

A Anthology of Hebrew Short Stories

*(హీబ్రూ కథా సంకలనం)*

*హేయ్ హోఫ్‌మన్ (సంపాదకులు)* పు. 258 ₹ 205.00

ఈ కథా సంకలనం వలె హీబ్రూ కాల్పనిక సాహిత్యాభివృద్ధి వింతగా ఉంటుంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం స్థాపించబడి ఈ శతాబ్ది చివరి భాగంలో వాడుక భాషగా హీబ్రూ పునరుద్ధరించబడే వరకు హీబ్రూ భాష యితర సంస్కృతులలో ఫరిడవిల్లి వేళ్ళూని పరదేశీ భాషగా రెండు వేల సంవత్సరాలు కొనసాగింది. విషాధ భరితం, అవమానాలు, పీడనము, సర్వనాశనము, యుద్ధము, రాజకీయ మార్పులు సవివరంగా కథలలో చిత్రించ బడినవి.

ISBN 81-237-3879-6

## వివిధ పుస్తకాలు
## (General Series)

**1. స్వాతంత్ర్య సమరం**

FREEDOM STRUGGLE

*బిపిన్ చంద్ర మొదలగు వారు*

అనువాదం : తిరుమలశెట్టి శ్రీరాములు (1999) పు. 280 ₹ 40.00

స్వాతంత్ర్య చరిత్రను సమీక్షించి, ఆ త్యాగధనులకు గౌరవ పురస్కార జోహరుగా రూపొందించిన పుస్తకం. ప్రఖ్యాత భారతీయ చరిత్రకారులు రచించిన పుస్తకం.

ISBN 978-81-237-2918-3

**2. హిందూ మతం అంటే ఏమిటి?**

WHAT IS HINDUISM?

*మహాత్మా గాంధీ*

అనువాదం : ఐ. వేంకట సుబ్బారావు పు. 120 ₹ 100.00

హిందూ మతం అందరికీ తమతమ మతాలననుసరించి భగవంతుణ్ణి ఉపాసించ వలెనని చెబుతుంది. హిందూ మతం యుగయుగాల పరిణతికి ఫలశ్రుతి. హిందూ మతం సజీవమైన మతం. హిందూ మతం జడత్వాన్ని స్పష్టంగా నిరాకరిస్తుంది. గాంధీజీ ఈ విషయాలను ఇందులో వివరించారు.

**3. రాణీ లక్ష్మీబాయి**

RANI LAXMIBAI

*బృందావన్ లాల్ శర్మ*

అనువాదం : శ్రీ సరస్వతీ శర్మ పు. 138 ₹ 13.50

1857 సంవత్సరంలో జరిగిన ప్రథమస్వాతంత్ర్య సమర పోరాటంలో ఉజ్జ్వల రత్నంగా భాసించిన ఝాన్సీరాణి రాణీ లక్ష్మీబాయి సాహసగాథ యిది. నారి అబల కాదని నిరూపించిన కథ. వీరోచితంగా పోరాడిన యుద్ధ వివరాలు, ఆమె జీవిత చరిత్ర ఇందులో వర్ణించబడ్డాయి.

**4. మహాత్మాగాంధీ మనసు**

THE MIND OF MAHATMA

*సంపాదకులు : ఆర్.కె. ప్రభు, యు.ఆర్.రావు*

అనువాదం : జె. భాగ్యలక్ష్మి పు. 518 ₹ 125.00

మహత్మాగాంధి మనసు–పాఠకులకు గాంధీ చింతన, దర్శన, సారాంశాన్ని అందజేస్తుంది. ముద్రణ సమయంలో మూలప్రతి ప్రూఫులు 1944లో గాంధీజీకి అందజేయబడ్డాయి. ఆయన వాటిని చదివారు. అనేక విషయాలలో బుద్ధి కుశలత, వైవిధ్యం గల, ఆసక్తిగల గాంధీజీ మనసు ఈ పుస్తకంలో పొందుపరచబడింది.

ISBN 978-81-237-5540-3

**5. ద్వీపాంతర వాసపు చారిత్రక దస్తావేజు**

KALAPANI KA ITIHASIK DASTAVEZ

*రాంచరణ్‌లాల్ శర్మ*

అనువాదం : కొమ్మిశెట్టి మోహన్ (1997) పు. 94 ₹ 90.00

బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఎందరో దేశ భక్తులను

అండమాన్‌లోని సెల్యులర్ జైలుకు పంపించడం జరిగింది. ఆ భయంకరమైన శిక్ష అనుభవించిన వారిలో రామ్‌చరణ్‌లాల్‌శర్మ ఉన్నారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగించినందుకు వీరిని అండమాన్‌లోని సెల్యులర్ జైలుకు పంపించారు. అక్కడ నాలుగు సంవత్సరాలు శిక్ష అనుభవించి, తన అనుభవాలను రాశారు. దీనిని సుధీర్ విద్యార్థి సంపాదకత్వం వహించారు.

ISBN 978-81-237-5540-3

**6. గురునానక్ వాణి**

GURUNANAK VANI

*భాయి జోద్‌సింగ్*

అనువాదం : వేమరాజు భానుమూర్తి (1997) పు. 168 ₹ 160.00

ఐదువందల యేండ్ల క్రితం పంజాబు పుణ్యభూమిలో జన్మించిన మహాపురుషుడు గురునానక్. జీవితం సర్వభారత సమైక్య సంస్కృతికి ఒక నిరుపమానమైన నిదర్శనం. గురునానక్ లోకుల భాషలో సర్వమానవ సమానత్వాన్ని బోధించారు. జాతి బేధాన్ని, వర్ణవ్యవస్థనీ నిరసించారు. ప్రజాస్వామ్య పునాదులపై నవసమాజాన్ని నిర్మించమని ఉపదేశించాడు. అందులో కృతకృత్యులయ్యారు కూడా. ఆయన ఉపదేశాలు, ప్రవచనాలూ ఈ గ్రంథంలో సంకలనం చేయబడినాయి.

ISBN 81-237-2018-1

**7. నేను చూసిన దేశ విదేశాలు**

DEKHA SAMJA DESH VIDESH

*ప్రతాప్ సెహగల్*

అనువాదం : జె. లక్ష్మిరెడ్డి (2021) పు. 156 ₹ 225.00

యాత్ర లేదా దేశాటనాన్ని సజీవ పుస్తకం అన్నారు. పుస్తకాల నుంచి లభించే జ్ఞానం, జ్ఞానం యొక్క సైద్ధాంతిక పక్షానికి సంబంధించిదైతే, యాత్రల నుంచి వచ్చే జ్ఞానం దాని వ్యావహారిక పక్షానికి సంబంధించింది. యాత్రలు మనకు చరిత్ర, భూగోళం, సంస్కృతి, సంప్రదాయం, భాషా సాహిత్యాలు, వీటి ఎరుక కలిగించడంతో పాఉ మనకు జ్ఞాన చక్షువులు తెరుచుకునేట్లు చేస్తాయి. ఈ రచన పేరుకు తగ్గట్టుగానే దేశాన్ని, కొన్ని విదేశాలను తెలుసుకోవడానికి అర్థం చేసుకోవడానికి రచయిత చేసిన చిరుప్రయత్నం. రచయిత పాఠకుణ్ణి తన వెంట తీసుకుపోవడంలో ఎంత సిద్ధహస్తుడో ఈ రచన చదివితే తెలుస్తుంది.

ISBN 978-93-5491-002-9

# ప్రధానమంత్రి యువ పుస్తకమాల

## (Priminister YUVA Series)

**1. చరిత్రలో ఒక పుట**

CHARITRALO OKA PUTA

*బోనగిరి సుకన్య* (2023) పు. 136 ₹ 205.00

ప్రధానమంత్రి యువ మెంటర్ షిప్ పథకం కింద ఎంపికైన 30 సంవత్సరాల లోపు యువ రచయితల రచనల్లో ఇదొకటి. 1857 తిరుగుబాటు భారత దేశంలో అనేక ప్రాంతాల్లో స్వాతంత్ర్య భీజాలు నాటింది. హైదరాబాద్ లోని బ్రిటిష్ రెసిడెన్సీపై రోహిల్లా వీరుడు తుర్రేబాజ్ ఖాన్ చేసిన తిరుగుబాటు, దానికి ముందు ఆనాటి హైదరాబాద్ రాజ్యం పరిస్థితులు, అంతేకాకుండా ఈ తిరుగుబాటుకు ముందు, వెనుకా సాగిన మరికొన్ని పోరాటాల గురించి చర్చిస్తుంది. హైదరాబాద్ రాజ్యానికి యురోపియన్ల రాక, అనాటి ఆర్థిక, సామాజిక, రాజకీయ, మత పరిస్థితులు మొదలుకుని అనేక అంశాలను చర్చించింది. ఆనాటి హైదరాబాద్ రాజ్యపు అన్ని రాజకీయ, ఆర్థిక అంశాలు, కోణాలు ఇందులో మనకు కనిపిస్తాయి.

ISBN 978-93-5491-621-2

**2. ఆంధ్రలో అజ్ఞాత స్వాతంత్ర్య వీరులు – వీరవనితలు**

ANDHRALO AGNATA SWATANTRYA VEERULU-
VEERA VANITALU

*దేవరకొండ ప్రవీణ్ కుమార్* (2023) పు. 120 ₹ 195.00

బ్రిటిష్ దాస్య శృంఖలాలు తెంచివేసేందుకు వందలాది మంది స్వాతంత్ర్య వీరులు, వీరవనితలు తప ధనమానప్రాణాలను త్యాగం చేశారు. వారిలో కొందరి పేర్లు చరిత్రలో నమోదయ్యాయి. మరి కొందరి పేర్లు ప్రజల నోళ్ళలో నానాయి. మరి కొందరి పేర్లు చరిత్రలో ఎక్కడా నమోదు కాలేదు. అటువంటి అజ్ఞాత వీరుల, వీరవనితల చరిత్రను నమోదు చేసేందుకు ప్రధానమంత్రి యువ రచనల్లో ఇదొకటి. ఈ పుస్తకం ఆంధ్రదేశంలో జరిగిన నాటి భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, చరిత్రలో నమోదు కాని పలువురు తెలుగు ప్రాంత దేశభక్తుల గురించి తెలుపుతుంది. జాతీయోద్యమం, గ్రంథాలయోద్యమంతో పాటు ఆనాటి మద్రాసు ప్రెసిడెన్సీలో జరిగిన అనేక పోరాటాలు, ఉద్యమాలను గురించి చర్చించడమే కాక కొందరు ఆజ్ఞాత వీరులు, వీరవనితల చరిత్రను కొంత నమోదు చేసింది.

ISBN 978-93-5491-622-9

**3. మనం మరిచిన స్వాతంత్ర్య సమరయోధులు**

MANAM MARICHINA SWATANTRYA SAMARA YODHULU

కమ్మరి జ్ఞానేశ్వర్ (2023) పు.96 ₹ 150.00

ప్రధానమంత్రి యువ మెంటర్ షిప్ పథకం కింద ఎంపికైన 30 సంవత్సరాల లోపు యువ రచయితల రచనల్లో ఇదొకటి. ఆనాటి హైదరాబాద్ రాజ్యంలో జరిగిన పలు ఉద్యమాలు, ఆర్య సమాజోద్యమం, గ్రంథాలయోద్యమం మొదలుకుని ఆపరేషన్ పోలో వరకు జరిగిన పలు ఉద్యమాలను ఈ పుస్తకం చర్చించింది. దక్షిణ భారతానికి సంబంధించిన కొందరు వీరులు, వీర వనితలతో పాటు ఉత్తర భారతానికి చెందిన ఉదాదేవి, ఈశాన్య భారతానికి చెందిన కనకలతా బారువా, మాతంగిని హజ్రా వంటి వారి గురించిన ప్రధాన అంశాలు, పోరాట విషయాలను ఈ పుస్తకం తెలుపుతుంది. ప్రధాన పోరాట చరిత్రతో పాటు నిజాం రాజ్యంలోని నిజామాబాద్ జిల్లాలో జరిగిన పలు పోరాటాలు, సంఘటనలు, ఆనాటి స్వాతంత్ర్యయోధుల నుండి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వరకు జరిగిన కొన్ని ముఖ్య సంఘలను కూడా చర్చించింది.

ISBN 978-93-5491-871-1

**4. ప్రజాస్వామ్యం మరియు దాని సంస్థలు**

PRAJASWAMYAM MARIYI DANI SAMSTHALU

మాదాసు ఉదయ కిరణ్ (2025) పు.144 ₹ 215.00

ప్రపంచంలో వివిధ రకాల ప్రభుత్వాలున్నాయి. కానీ వాటిలో ప్రజాస్వామ్య ప్రభుత్వ రూపం విశిష్టమైన గుర్తింపును పొందింది. 195 దేశాలలో దాదాపు 167 దేశాలు ప్రజాస్వామ్యాన్ని అవలంభిస్తున్నాయి. ప్రధానమంత్రి యువలో భాగంగా ఎంపికచేయబడ్డ యువరచయిత వ్రాసిన పుస్తకమిది. ఇందులో ప్రభుత్వ రూపాలు, పురాతన భారతదేశ చరిత్రలో ప్రజాస్వామ్య సంస్థలు, ఆధునిక భారత ప్రజాస్వామ్యం, పార్లమెంట్, ఎన్నికల సంఘం, పంచాయతీరాజ్ వ్యవస్థ మరియు సుప్రీంకోర్టు వంటి విధానాల గురించి మనకు తెలియజేస్తుంది.

ISBN 978-93-6719-772-1

**5. ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగ విలువలు-ప్రభుత్వం**

PRAJASWAMYAM, BHARATA RAJYANGA VILUVALU PRABHUTVAM

పి.వి.ఎస్. తేజ (2025) పు. 220 ₹ 305.00

1950 జనవరి 26న మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. 2 సంవ్సరాల 11

నెలల 18 రోజులు శ్రమించి వ్రాసిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితరాజ్యాంగం. 'ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగ విలువలు – ప్రభుత్వం' అనే ఈ పుస్తకం భారతదేశ ప్రజాస్వామ్య పాలన గురించి, పౌరులు ఉన్నతంగా ఎదగడానికి రాజ్యాంగం వారికిచ్చిన ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాల గురించి, భారత రాజ్యాంగాన్ని గౌరవించి పౌరులు నిర్వర్తించాల్సిన ప్రాథమిక బాధ్యతలను గురించి ప్రస్తావిస్తుంది. ముఖ్యంగా పార్లమెంటరీ తరహా వ్యవస్థను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం గూర్చి విపులంగా తెలియజేస్తుంది.

ISBN 978-93-6719-521-5

# బ్రెయిలీ పుస్తకాలు
## (Braille Books)

**1. భారతదేశ విభజన**
THE PARTITION OF INDIA
*అనితా ఇందర్ సింగ్ అనువాదం : తెలకపల్లి రవి* (2008)

**2. ఉపాధి గ్యారంటీ చట్టం – ఒక ప్రవేశిక**
EMPLOYMENT GUARANTEE ACT : A PRIMER
*నిఖిల్ దే, జీన్ డ్రేజ్, రీతికా ఖేరా అను :బి.బి.జి. తిలక్* (2007)

**3. నవలేఖన తెలుగు కథలు**
NAVALEKHANA TELUGU KATHALU
సంకలనం : ఎ.ఎన్. జగన్నాథ శర్మ

**4. ఇల్లిందల సరస్వతీదేవి ఉత్తమ కథలు**
ILLINDALA SARASWATIDEVI UTHAMA KATHALU
*సంపాదకులు : డా. ముదిగంటి సుజాతా రెడ్డి*

**5. నెల్లూరి కేశవస్వామి ఉత్తమ కథలు**
NELLURI KESHAVASWAMY UTHAMA KATHALU
*సంపాదకులు : గూడూరి సీతారాం*

**6. సమతా సమర్థకుడు అంబేద్కర్**
SAMATAKE SAMARDAK AMBEDKAR
వసంతమూన్ అనువాదం : జె.ఎల్. రెడ్డి

**7. దుర్గాభాయి దేశ్‌ముఖ్**
DURGABAI DESHMUKH
*వకుళాభరణం లలిత–రామకృష్ణ*

## నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా
## బుక్ క్లబ్‌లో సభ్యులుగా చేరండి.
## అన్ని పుస్తకాల కొనుగోలుపై తగ్గింపు పొందండి.

నేషనల్ బుక్ ట్రస్ట్ భారతీయ భాషలు మరియు ఆంగ్లంలో పలు శీర్షికల కింద వివిధ రకాల పుస్తకాలను ప్రచురిస్తూ, అందరికి అందుబాటులో ఉండే ధరలలో అందిస్తున్నది. కాల్పనిక సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, సామాజిక శాస్త్రాలు, విద్య, వైద్యం, సాంకేతిక విద్య వంటి అనేక అంశాలలో వివిధ వయో వర్గాల వారికి ఉపయోగపడే పుస్తకాలను ట్రస్టు ప్రచురిస్తోంది.

పుస్తకాల అందరికి అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ట్రస్టు బుక్ క్లబ్‌ను ప్రారంభించింది. ఇందులో దేశవ్యాప్తంగా 74,000 మంది సభ్యులు ఉన్నారు.

**బుక్ క్లబ్ సభ్యులకు క్రింది సేవలు లభిస్తాయి:**

–సభ్యులకు బుక్ క్లబ్ గుర్తింపు కార్డు ఇవ్వబడుతుంది.

–నే.బు.ట్ర అన్ని ప్రచురణలపై సభ్యులకు 20% తగ్గింపు అన్ని ఎన్.బి.టి విక్రయ కేంద్రాలు, పుస్తక మేళాలు, సంచార పుస్తక ప్రదర్శనల్లో లభిస్తుంది.

–సభ్యులకు నూతనంగా ట్రస్టు ప్రచురించే పుస్తకాల గురించిన సమాచారం ట్రస్టు సమాచార పత్రిక ద్వారా తెలియజేయబడుతుంది.

–సభ్యుల కోరిక మేరకు పుస్తక సూచికలు, న్యూస్ లెటర్లు, ఇతర సమాచారం సభ్యులకు సాఫ్ట్ కాపీల రూపంలో మెయిల్ ద్వారా పంపబడుతాయి.

–వి.పి.పి లో పంపే పుస్తకాలలో రూ.200/- అంతకు తక్కువ అయినట్టయితే పోస్టు ఖర్చులు పూర్తిగా కొనుగోలుదారు చెల్లించాల్సి ఉంటుంది. రూ. 201/- మించి జరిపే కొనుగోలుపై పోస్టు ఖర్చు పూర్తిగా ఉచితం

**నియమ నిబంధనలు:**

–సభ్యులు కాగోరు వ్యక్తులు భారతీయ పౌరులై ఉండాలి, భారతదేశం లోని సంస్థ అయి ఉండాలి.

–వ్యక్తులు సాధారణ సభ్యత్వం రుసుముగా రూ.100/-, సంస్థలు రూ.500/ చెల్లించాలి.

Book Club Membership form